RNI No. APTEL/2003/12253

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Care List Group - 1
Journal Sl. No 34 under
Arts and Humanities
Category

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

Vol : 18 Issue No. 12 (3) Monthly December (3) 2021 ISSN No. : 2456-4702 Rs. : 15/-



జ్వాలాముఖి



మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao
E-mail : parisodhanatelugu@gmail.com

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.

Vol. 18 - Issue. 12 - December (3) 2021 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-

EDITORIAL BOARD

Chief Editor

PITTA SANTHI

M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),(Ph.D).,

C/o. Dr. Busi Venkataswamy

Holy Homes Apartment, Postal colony ,
4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

ADVISORY COMMITTEE

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Dept. of Telugu,
Sri Padmavathi Mahila University,
Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
HOD & Research Guide, Dept. of Telugu
PAS College, Pedanandipadu.
5. **Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Dr. Ponnama Reddy Kumari Neeraja** M.A., Ph.D.
HOD, Dept. of Telugu,
Govt. Degree College, Puttur, Chittor Dist.

ASSOCIATE EDITORS

1. **Dr.N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Asst. Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Madras University,
CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
Board of Studies Chairman,
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.
5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.
6. **Dr. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Dravidian University, Kuppam, Chittor Dist.

11. **Dr. T.SATYANARAYANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept. of Telugu,
Adikavi Nannaya University,
RAJAMUNDRY, East Godavari, A.P.

12. **Mr. D.ESWARA RAO,** M.A.,
Principal,
P.A.S.College, PEDANANDIPADU-522 235,
Guntur, A.P.

13. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

14. **Dr. K. RAVI**, M.A., M.Phil,PhD.
HOD, Dept. of Telugu, C.R. Reddy College,
West Godavari District. A.P.

15. **Dr. G. Swarnalatha,** M.A., PhD.
Asst. Proffesor, Dept. of Telugu,
Govt. Women's College (A), Guntur.

16. **Dr. V. Naga Rajyalakshmi,** M.A., PhD.
Rt Principal,Govt .Degree College,
Chebrole , Guntur, A.P.

17. **Dr. Guntupalli Gowri,** M.A., PhD.
Dept. of Telugu,
Govt. College for Women, Guntur - 522 002.

18. **Dr. Kakani Sudhakar,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu,
S.S.N. College, Narasaraopet - 522 601.

19. **Dr. K. Pushpamma,** M.A., PhD.
HOD, Dept. of Telugu,
SVRM College,
Nagaram - 522 035.

20. **Dr. P. Srinivasa Rao,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Andhra University, Visakhapathan.

21. **Dr. Ch. Praveen Kumar,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Kakatiya University, Warangal.

22. **Dr. N. Rambabu,** M.A., M.Phil., PhD.
Project Senior Fellow, Dept. of Classical
Literature, Nellore.

23. **Dr. G. Sailamma,** M.A., M.Phil., PhD.
Editorial Assistat,
Centre for Publications Dravidian University,
Kuppam, Chittor Dist.

24. **Dr. M. Sangeetha Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

25. **Dr. M. Prasad,** M.A., M.A.(San)., PhD. Diploma in Maliyalam.
School Assistant (Telugu)
Govt. High School,
Rapuru, SPSR Nellore.

26. **Dr. V. Triveni**
Head & Assistant Professor,
Dept. of Telugu Studies,
Telangana University, Dichpally, Nizamabad.

27. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University, Mahabobnagar, Telangana.

LEGALADVISER

Dr. A. GURAVAIAH, ***M.A., L.L.M., PhD.,***
Principal & Research Guide, Dept., of Law, A. C. Law College, GUNTUR - 522 002, A.P.

DTP & PRINTING

TENALI PRAKASH, G.L.S. GRAPHICS, LEMALLE, Guntur. 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet,
GUNTUR - 522 002. Andhra Pradesh. Cell : 7386529274, 7989781963.
E-mail : parisodhanatelugu@gmail.com.Printed at : GLS Enterprises, Kavitha Nagar, Guntur - 522 002. Ph. 94 94 660 509.

జ్వాలాముఖి

జ్వాలాముఖి అసలు పేరు వీరవెల్లి రాఘవాచార్య. జ్వాలాముఖి మెదక్ జిల్లా ఆకారం గ్రామంలో 1938 ఏప్రియల్ 12వ తేదీన వీరవెల్లి నరసింహాచార్యులు, వెంకట లక్ష్మీనర్సమ్మ దంపతులకు జన్మించారు. వీరి విద్యాభ్యాసం హైదరాబాద్‌లోని మల్లేపల్లి, నిజాం కళాశాలలో కొనసాగించారు. నిజాం కళాశాలలో ఎల్.ఎల్.బి. పూర్తి చేశారు. హైదరాబాద్‌లోని గుప్తా సైన్స్, కామర్స్ కళాశాలలో 24 ఏళ్ళు అధ్యాపకునిగా బాధ్యతలు నిర్వర్తించి 1996 సంవత్సరంలో పదవీ విరమణ చేశారు. జ్వాలాముఖి మొదట్లో నాస్తికవాదం, తర్వాత మానవతావాదం, అనంతరం మార్క్సిస్టు ఆలోచనా విధానం వైపు మొగ్గు చూపారు.

'బాల్యానికి రక్షణ, యవ్వనానికి క్రమశిక్షణ, వార్ధక్యానికి పరిరక్షణ కల్పించగల వ్యవస్థే సోషలిస్టు సమాజం' అని విశదీకరించేవాడు. జ్వాలాముఖి విప్లవ భావాలు కలిగిన వ్యక్తి. అందుకే 1975 సంవత్సరంలో విప్లవ రచయిత సంఘంలో చేరాడు. అటు తర్వాత బయటికి వచ్చేసి జనసాహితి సంస్థలో చేరారు. విప్లవ ధోరణితోపాటు కలం అనే కత్తితో సమాజంలోని అన్యాయాల్ని ఎదిరించి పోరాడాడు. 1958 సంవత్సరంలో 'మనిషి', దీర్ఘ కవితకు గుంటూరు రచయితల సంఘం వాళ్ళు కరుణశ్రీ చేతుల మీదుగా ఉత్తమ రచయిత పురస్కారాన్ని అందుకున్నారు. వీరి ఇంతర రచనలు 'వేలాడిన మందారం (నవల), హైదరాబాద్ బాధలు, ఓటిమి తిరుగుబాటు (కవితా సంకలనం), రాంగేయ రాఘవ జీవిత చరిత్ర హిందీ నుండి తెలుగులోకి అనువదించారు. 1968-1970 మధ్య దిగంబర కవుల పేర్లతో కవితా సంపుటాలు రాశాడు. 1971 సంవత్సరంలో విరసం సభ్యుడిగా ఆంధ్రప్రదేశ్ ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ కింద నిఖిలేశ్వర్, చెరబండ రాజులతో ముషీరాబాద్ జైల్లో యాభై రోజులున్నారు.

జ్వాలాముఖి నాస్తికుడిగా, మార్క్సిస్టు మేధావిగా ప్రత్యామ్నాయ సంస్కృతిని అభివృద్ధి చేయడానికి హైదరాబాద్ వంటి నగరంలో ప్రత్యామ్నాయ సాంస్కృతిక కేంద్రం ఏర్పాటు చేయాలని దాని ఆవశ్యకతను గురించి ఉపన్యాసాల్లో చెప్తుండేవారు. జ్వాలాముఖి నాస్తిక హేతువాద కార్యక్రమాలకు వెళ్ళి నాస్తిక ఉద్యమాన్ని పొగడడం విమర్శలకి దారి తీసింది. జ్వాలాముఖిని విమర్శిస్తూ రంగనాయకమ్మ రెండు పుస్తకాలలోను వ్యాసాలు రాశారు. ఈ ఉద్యమాల్లో మార్క్సిస్టు వ్యతిరేక స్వభావం కూడా ఉందని రంగనాయకమ్మ గారి వాదన.

జ్వాలాముఖి రచనలకు గాను అనేక అవార్డులు అందుకున్నారు. ఝాన్సీ హేతువాద మెమోరియల్ అవార్డు, దాశరథి రంగాచార్య పురస్కారం, హిందీలో వేమూరి ఆంజనేయశర్మ అవార్డు మొదలగునవి. జ్వాలాముఖి స్నేహశీలి, ఆర్ద్రహృదయుడు, భోజన ప్రియుడు, ఎక్కడ అన్యాయం జరిగినా ప్రతిస్పందించే సాహితీవేత్త. అటువంటి జ్వాలాముఖి డిసెంబర్ 14, 2008 సంవత్సరంలో కాలేయవ్యాధి, గుండెపోటుతో మరణించారు.

- సంపాదకవర్గం

Contents (విషయ సూచిక)

1.	తెలుగులో శాస్త్ర కావ్యాలు : జ్ఞాన సముపార్జన	- ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు	5
2.	పెన్నేటి పాట - సమకాలీన సామాజిక దృక్కోణం	- డా॥. డి. విజయ కుమారి	11
3.	చిద్రమైన జీవితాలకు ప్రతిరూపం "కాలంబు రాగానే.."	- డా॥. జరుపుల రమేష్	20
4.	"చింతపల్లి ఉదయ జానకి లక్ష్మీ రచనలు - పరిచయం - పరిశీలన"	- దారమ్ శ్రీధర్ బాబు & - డా॥. కచ్చళ్ళ బలరామ్	26
5.	వంగూరి హాస్య కథలు - ఆంగ్లభాషా వినియోగం	- డా॥. బి.లక్ష్మిప్రియ	28
6.	ఆచార్య సుమతీ నరేంద్ర సాహిత్యం - సమాలోచనం	- డా॥. వి. త్రివేణి	33
7.	డాక్టర్. మాలతీ చందూర్ నవలలు - స్త్రీ వ్యక్తిత్వ చిత్రణ	- సురేఖ దుగులూరు & - డా॥. వై. సుభాషిణి గారు	43
8.	తెలుగు సాహిత్యం - జంపన చంద్రశేఖరరావు	- దాములూరి స్వాతి	49
9.	శ్రీ మన్యం రమేష్ కుమార్'తప్పు'కథలోని కుటుంబ, మానవీయ...	- శివయ్య రాజులపాటి	52
10.	చిందు యక్షగాన (జానపద) నాటకం - చిందు యక్షగాన నాటక బృందాలు	- బాదరవేణి నాగరాజు & - డా॥. ఎ. విజయలక్ష్మి	56
11.	తెలంగాణా దళిత కథలు - దళిత జీవనం	- వాణి సునిగంటి	65
12.	మితిమీరిన భాషా - మిశ్రమం (కోడ్ మిస్మింగ్)....	- పి . ప్రకాశ్ & - దీపక్ త్రయంబక్ మోరే	70
13.	రంగనాథ రామాయణం - రాక్షస స్త్రీ మూర్తులు	- ఆది ఆంధ్ర రామాంజనేయులు	85
14.	గద్దర్ జీవితం సాహిత్య ప్రస్థానం	- మందాల భాస్కర్	90
15.	ఆధునిక తెలుగు కవిత్వంలో మినీకవిత	- డా॥. ఎన్. అంబర్ సింగ్	93
16.	తిరుమల గారి మణిపుష్పకం - పతాక దర్శనం	- డా॥. అంజలన్న	96
17.	తెలుగు కావ్య యుగములో అన్యదేశ్య ప్రయోగాలు	- డా॥. చింతల రాకేశ్ భవాని	102
18.	తెలుగు కథల్లో రాజకీయ జీవితం	- డా॥. శంకర్ అనంత	105
19.	ఆదివాసి ఐక్యతా చైతన్య చిత్రాలు - పాలమూరు జిల్లా కథలు	- బి. వెంకటేశ్	109
20.	సాకిరేవు కతలు - పుస్తక సమీక్ష	- బాసాని సీతారాములు	113
21.	జ్ఞాన సృష్టిలో మాతృభాష : సాంకేతికత	- డా॥. గట్ల ప్రవీణ్	118
22.	పాల్కురికి సోమన సాహితీ సేవ	- డా॥. ఎం. మునిరత్నం	122
23.	భద్రాచలం మన్నెం కతలు-గిరిజన జీవితం-సామాజిక స్పృహ	- డా॥. పెండ్యాల లావణ్య & - డా॥. బూసి వెంకటస్వామి	124
24.	హోసూరు తాలూకా జానపద సాహిత్యం - ఒక అధ్యయనం	- బి. విమల	135
25.	Terrain analysis of Golconda fort	- Dr. Meesala Ramakrishna	141
26.	History, Data and Flood : On 1924 Flood of Kerala	- Dr Sebastian Joseph - Meenu Jacob	147
27.	Complex Verb Groups and Tonic Prominence in Telugu	- Dr. K.Balu Naik	158
28.	Growth of education in the Hyderabad State From 1850 to 1956	- Prof. Aravind Kumar	162
29.	हिन्दी कहानी में आधुनिक स्वर	- डा. शीला. टि. नायर	175

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (3) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలుగులో శాస్త్ర కావ్యాలు : జ్ఞాన సమీపార్జన

– ఆచార్య దొర్ల వెంకటేశ్వరరావు, అధ్యక్షుడు, తెలుగుశాఖ, స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్,
యూనివర్సిటి ఆఫ్ హైదరాబాద్, హైదరాబాద్.

శాస్త్రీయంగా నిరూపించే అంశాలతో ఉండే ప్రతి అధ్యయనం శాస్త్రంలో భాగంగానే పరిగణించవచ్చు. అందుకనే కావ్యానికి సంబంధించిన వివిధ అంశాలను - అంటే కావ్య నిర్వచనం, కావ్య హేతువులు, కావ్య ప్రయోజనం మొదలైన వాటన్నిటినీ శాస్త్రీయంగా వివరించే శాస్త్రాన్ని "కావ్య శాస్త్రం" అని అన్నారు. సాధారణంగా భాషా, సాహిత్యాలకు సంబంధించిన శాస్త్రాల గురించి చాలామందికి తెలుసు. అవి తెలుగులో లక్షణ గ్రంథాలు పేరుతో వచ్చాయి. శాసనాలు, తాళపత్రాలలో రాయాల్సిన పరిస్థితి వల్ల శ్లోకాల్లో, పద్యాల్లో అన్ని విషయాల్ని చెప్పేవారు. అలా శాస్త్ర విషయాలు కూడా పద్యాలు చెప్పడం వలన వాటిని శాస్త్ర కావ్యాలు అని పిలుస్తున్నాం. "శాస్త్రం" స్వతంత్రమైన పరిశోధనతో కూడింది కావచ్చు లేదా ఇతర భాషలనుండి తమ భాషలోకి అనువాదం తీసుకుని రాసేది కావచ్చు. అటు వంటి శాస్త్రాన్ని తెలుగులో కావ్యంగా చెప్పిన కొన్ని రచనల గురించి ఈ పత్రంలో వివరించాలని అనుకుంటున్నాను.

కావ్యంలో మనోరంజకత్వం ప్రధానమైతే, శాస్త్రంలో విజ్ఞానం ప్రధానమౌతుంది. అది సాధారణంగా భౌతిక నత్యానికీ, నిరూపణకూ వీలయ్యేదై ఉంటుంది. మానవులకు నిత్యం కావలసిన అనేక అంశాలను ఈ విజ్ఞాన విషయాలు తెలియ జేస్తాయి. చాలామంది ఈ విజ్ఞాన విషయాలను తెలుసుకోవడమే జ్ఞానంగా భావిస్తుంటారు. కానీ జ్ఞానపరిధులను ఏవో కొన్ని శాస్త్ర ప్రమాణాలతో మాత్రమే నిర్ణయించడం కష్టం. కావ్యాల్ని ఆనందం కోసం కొంతమందీ, ఉపదేశం కోసం మరికొంతమందీ చదువుతుంటారు. కావ్యాల్ని చదివి జ్ఞానవంతులైన వాళ్ళు ఎంతోమంది ఉన్నారు. సమాజంలో ఎలా మసులు కోవాలో తెలియడానికి కావ్య జ్ఞానం ఎంతగానో తోడ్పడుతుంది. భౌతిక అవసరాలు తీరడానికి గణితం, భౌతిక, రసాయినిక, జీవ, వృక్షశాస్త్రాలు సహకరిస్తాయి. సమాజ నీతి నియమాలు, చట్టాలు, ప్రభుత్వ పాలనాపరమైన విషయాలు తెలుసుకోవడానికి సాంఘికశాస్త్రాలు మనిషిని జాగృతం చేస్తాయి. మనిషి తన బాగోగుల కోసం తప్పకుండా ప్రపంచంలో జరుగుతున్న అనేక విషయాలు తెలుసుకోవాలి. తన చుట్టూ జరుగుతున్న వాటిని తెలుసుకోవడానికి, దానికి అనుగుణంగా మానవ ప్రవర్తనను గుర్తించడానికి ఈ కావ్యాలు, శాస్త్రాలు ఎంతో అవసరం. సాహిత్య శాస్త్రంలో సమాజంలోని ఒక 'విషయం' సృజనాత్మకంగా మారేటప్పుడు ఉండవలసిన లక్షణాలను శాస్త్రీయంగా వివరించడానికి భాష, ఛందస్సు, అలంకారాలు, సిద్ధాంతాలు తెలిసి ఉండటం లేదా వాటిని ఎలా ఉపయోగించుకున్నారో తెలియడం, దాన్ని తర్వాత తరాల వారికి ఆ 'జ్ఞానాన్ని' అందించడానికి అవి 'శాస్త్రాలు' అయ్యాయి. అంటే ఎక్కడ ఏ శబ్దాన్ని, అర్థాన్ని, లయను, అలంకారాన్ని, రసాన్ని, ఔచిత్యాన్ని పాటించాలో నిరూపణాత్మకంగా వివరిస్తాయి. వాటిని నేర్చుకొని, ఆ నియమాలు పాటించడం వల్ల సృజనాత్మక సాహిత్యం పరిపుష్టమవుతుంది. ఆ సృజనాత్మక సాహిత్యంలో ఉన్న నిగూఢమైన అంశాలు పాఠకులకు తెలుస్తాయి. వాటిని హేతుబద్ధంగా, శాస్త్రీయంగా నిరూపించే వాళ్ళు విమర్శకులు. ఇంతవరకూ చెప్పుకున్న అంశాలన్నీ సాహిత్య పాండిత్యానికి సంబంధించినవి. సాహిత్య తత్వానికి సంబంధించినవి. అందువల్లనే సాహిత్య విమర్శను కూడా శాస్త్రంగా భావిస్తున్నారు. సౌందర్యమలంకార: అని కావ్య సౌందర్యాన్ని వివరించే శాస్త్రాలైన అలంకార శాస్త్రాలు తెలుగులో విరివిగానే వచ్చాయి. అవి భారతీయ

సాహిత్యంలో-ప్రధానంగా సంస్కృతభాషా సాహిత్యాల నుండి తెలుగులోకి వచ్చాయి.

కావ్యాలు, సాంఘికశాస్త్రాలు, భౌతికశాస్త్రాలుగా మూడు ప్రధానమైన విభాగాల్లో అన్ని చోట్లా 'శాస్త్రం' అనే పదం వాడుకలో కనిపిస్తుంది. కావ్య తత్వాన్ని అర్థం చేసుకోవడానికి కావ్యశాస్త్రం (సాహిత్యశాస్త్రం) అవసరం. సమాజంలోని వివిధ చట్టాలు, న్యాయం, రాజ్యాంగం, పాలనా విధానాలు, సమాజంలో పౌరుడి పాత్ర మొదలైన అంశాలన్నీ సాంఘికశాస్త్రాలు బోధిస్తాయి. మానవుడు, పశుపక్ష్యాలకు అవసరమైన ఆహారం, దానిలోని మంచి చెడ్డలు, వ్యవసాయం, ప్రకృతిని మానవుడెలా ఉపయోగించుకోవాలి, విశ్వం, దానితో సమస్త జీవులకున్న అవినాభావసంబంధం, శరీర నిర్మాణం, అది పొందే మార్పులు, వ్యాధులు, ఆ వ్యాధులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఔషధాలు మొదలైన సైన్స్ పరమైన అంశాలన్నీ భౌతికశాస్త్రాలు వివరిస్తుంటాయి. సాధారణంగా ఈ మూడవదాన్నే 'సైన్సెస్' (శాస్త్రాలు) గా అత్యధికులు, సామాన్యుల భావిస్తుంటారు. ఈ మూడవ విభాగామైన సైన్సెస్ (ూఒఱఅవఅఒవం) ని మాతృభాషలో చదువుకోవడం వల్ల వచ్చే జ్ఞానసముపార్జన గురించి లభిస్తున్న కొన్ని ఆధారాలను వివరించే ప్రయత్నం చేస్తాను. కరోనా సమయంలో నాకు లభించిన కొన్నింటిని మాత్రమే దీనిలో ప్రస్తావిస్తున్నాను. దీనిలో లేనంతమాత్రం చేత ఇంక శాస్త్రకావ్యాలు తెలుగులో లేవని భావించవద్దని మనవి చేసుకుంటున్నాను.

సంస్కృత మహాభారతాన్ని నన్నయ తెలుగులోకి అనువాదం చేయడంతో ప్రారంభమైన వ్యవస్థీకృత తెలుగు సాహిత్యం 'శ్రీమదాంధ్రమహాభారతం'లోనే కనిపిస్తుంది. దీని అవతారికలో నన్నయ మహాభారత ప్రశస్తిని చెప్తూ మహాభారతాన్ని శాస్త్రంగా కూడా భావించవచ్చు అన్నారు.

సీ. ధర్మతత్త్వజ్ఞులు ధర్మశాస్త్రంబని,
యధ్యాత్మ విదులు వేదాంతమనియు
నీతివిచక్షణుల్ నీతిశాస్త్రంబని,
కవివృషభులు మహాకావ్య మనియు,
లాక్షణికులు సర్వలక్ష్యసంగ్రహ మని,
యైతిహాసికు లితిహాస మనియు,
బరమపౌరాణికుల్ బహుపురాణసముచ్చ
యం బని, మహి గొనియాడుచుండ.

ఆ. వివిధవేదతత్త్వవేది వేదవ్యాసు
డాదిముని పరాశరాత్మజుండు
విష్ణుసన్నిభుండు విశ్వజనీన మై
పరగుచుండ జేసె భారతంబు.

(ఆదిపర్వం, ప్రథమాశ్వాసం, 32)

భారతంలో కనిపించే రాజనీతి, విద్యావిధానం, పాలనా యంత్రాంగం మొదలైన అంశాలు ఉన్నాయి. తత్వశాస్త్ర విషయాలున్నాయి. అందువల్ల మహాభారతాన్ని 'శాస్త్రం' అన్నారు. అయినప్పటికీ, దీనిలో కావ్యానికి ఉండే ఆనందమే ప్రధానంగా భావించేవారికి 'కావ్యం'గానే కనిపిస్తుంది. కౌరవపాండవుల చరిత్రను చూసేవారికి అది ఇతిహాసం అవుతుంది. మనస్తత్వాల్ని పరిశీలించేవారికి మనోవైజ్ఞానికి విషయాల్ని నిరూపించే ఆధార గ్రంథమవుతుంది.

దీన్ని బట్టి ఒకప్పుడు సామాన్యశాస్త్రాంశాలు, భౌతిక శాస్త్రాంశాలు కూడా కావ్యాల్లో ఇతివృత్తం, పాత్రాను గుణంగా చెప్పేవారని తెలుస్తుంది. ముందుగానే మనం చెప్పుకున్నట్లు తాళపత్రాల్లో రాయాల్సి రావడం, ముద్రణా యంత్రాలు లేకపోవడం, రాసిన వాటిని వక్త-శ్రోత సంబంధంలో జ్ఞానాన్ని ప్రవహింపజేసుకోవాల్సి రావడం వంటి వాటి వల్ల గుర్తుపెట్టుకోవడానికి వీలుగా కేవల శాస్త్రాంశాలు కూడా పద్యాల్లో రాయాల్సి వచ్చేది. ఆ విధంగా శాస్త్రాలు కావ్యాల్లో ఛందోబద్ధంగా అమరిపోయి 'శాస్త్రకావ్యాలు' అయ్యాయి.

పావులూరి మల్లన - సారసంగ్రహగణితం :

నన్నయ కాలంలోనే గణితశాస్త్రాన్ని పావులూరి మల్లన 'సారసంగ్రహగణితం' పేరుతో రాశాడు. దీనికి మూలం

సంస్కృతంలో మహావీరాచార్య (క్రీ.శ.850 ప్రాంతం) అనే గణితాచార్యుడు 'గణితసార సంగ్రహం'. తెలుగులో మొట్టమొదటి వైజ్ఞానిక గ్రంథంగా ఖ్యాతి. కావ్యంలో గణితాన్ని రాసిన తొలి గణిత కావ్య శాస్త్రవేత్త. పావులూరి మల్లన రాసిన 'సార సంగ్రహ గణితము' తొలి భాగాన్ని 1952లో తితిదే ప్రచురించింది. వేటూరి ప్రభాకరశాస్త్రిగారు సంపాదకులు. గణితంలోని ప్రాథమిక సూత్రాలను తెలుగువాళ్లు ప్రాకృత భాషలో సాతవాహనుల కాలం నుండీ నేర్చుకొనేవారని, పండిత భాషలో రాసిన గ్రంథాలను విద్యవంతులు చదువుకునేవారని ఆరుద్ర (మొదటి సంపుటి, తె.అ. పుట: 196) అన్నారు.

శాస్త్రాలు - ఒక వ్యక్తికి, ఒక ప్రాంతానికి చెందినవి కాదు. భాష ఏదైనా దానిలోని 'సత్యం' సార్వజనీనం. అందువల్ల వాటిని తమ తమ మాతృభాషల్లో రాసుకోవచ్చు. అలాగే, సంస్కృతంలో 9 వ శతాబ్దానికి చెందిన మహావీరాచార్యుడు రాసిన 'గణిత సార సంగ్రహం' పావులూరి మల్లన (క్రీ.శ.11శతాబ్దిప్రాంతం) తెలుగు వారి కోసం పద్యాల్లో రాశాడు. పావులూరి మల్లన గ్రంథం పూర్తిగా లభించడం లేదు. లభించినంతవరకు (రెండు భాగాలు). మొదటి భాగం- పరికర్మగణితమని పేర్కొన్నాడు. అంకగణితమందు చేయబడు సంకలన వ్యవకలన గుణన విభాజనములవంటి క్రియ (Operation) అని దీన్ని నిఘంటువు వివరిస్తుంది. సంజ్ఞాధికారంలో భూమి, కుంట, ఉదక, కాల, ధాన్య, కాంచన, తులా ప్రమాణ సూత్రాలు ఉన్నాయి. దీనితో పాటు సంఖ్యా పరిభాష, గుణకారము, పరిభాషలతెలిసే క్రమం ఉన్నాయి. భాగాహారం తదితరపద్ధతులన్నో ఉన్నాయి. సంకలితం, భిన్నగణితం మొదలైన గణిత పద్ధతులు దీనిలో వివరించాడు. ఒక ఉదాహరణను చూద్దాం.

చదరంగంలో గడులు ఉంటాయి. వాటిలో గడి కొక్కటి చొప్పున రెట్టింపు చేసుకుంటూ పోతే మొత్తం 64 గళ్ళలో వచ్చే వడ్ల గింజలెన్ని అవుతాయని ఒక సమస్యనిస్తాడు.

"మొదటలొకటి నిల్పి దానిం
గదియగ దుదికాక రెట్టిగా గూడినచో
విదితముగ బల్కు మాకుం
జదరంగపు టిండ్లకైన సంకలితమొగిన్ దీనికి

సమాధానాన్ని మరో పద్యంలో ఇలా చెప్పాడు కవి.

శరశశి షట్కచంద్ర శరసాయక రంధ్ర వియన్నగాగ్ని భూ
ధర గగనాబ్ధి వేదగిరి తర్కపయోనిధి పద్మజాస్య కుం
జరతుహినాంశు సంఖ్యకు నిజంబగు తచ్చతురంగ గేహ వి
స్తరనగు రెట్టి రెట్టి తగు సంకలితంబు జగత్ప్రసిద్ధికిన్

దీని ప్రకారం శర అంటే అయిదు. (మన్మథుడి శరాలు అయిదు) శశి అంటే ఒకటి. (ఆకాశంలో చంద్రుడు ఒక్కడే) షట్కం అంటే ఆరు. ఈ పరిభాషలో అంకెలను వేసుకుంటూ పోతే జవాబు 18446744073709551615 అని వస్తుందట (ఆరుద్ర, *సమగ్ర ఆంధ్ర సాహిత్యం* తొలిసంపుటి, పుట: 202) మన భారతీయ సంప్రదాయం ప్రకారం వెనుకనుండి అంకెలను వేసుకొస్తే అవిసరి పోతాయిని ఆరుద్ర అన్నారు.

దీన్ని మరింత వివరంగా శ్యామలీయం బ్లాగులో ఒక పండితుడు ఇలా వివరించారు.

"శర అంటే 5. శరములు అంటే మన్మథుడి బాణాలు ఐదు అన్నది ఇక్కడ లెక్క.

శశి అంటే 1. సూర్యచంద్రులు ఒక్కొక్కరే. అందుకే శశి అదే చంద్రుడు అని వచ్చింది కాబట్టి లెక్క 1.

షట్కు అంటే 6. షట్కము అంటే అరు అని సూటిగా చెప్పేసాడు ఇక్కడ.

చంద్ర అంటే 1. ఈ విషయం ముందే చెప్పుకున్నాం కద.

శర అంటే 5. ఇది కూడా ముందే చెప్పుకున్నాం.

సాయక అంటే 5. సాయకము అన్నా శరము అన్నా ఒక్కటే. కాబట్టి 5 అని లెక్క.

రంధ్ర అంటే 9. నవరంధ్రముల కాయము అని ప్రతీతి. అందుచేత రంధ్రములు 9కి గుర్తుగా ఇక్కడ లెక్క 9.

వియత్ అంటే 0. వియత్తు అంటే ఆకాశం. ఆకాశం గగనం శూన్యం అని లెక్క.

నగ అంటే 7. హిమవంతము, వింధ్యము, నిషధము, మాల్యవంతము, పారియాత్రము, గంధమాదనము, హేమకూటము అని కులగిరులు 7. కాబట్టి ఇక్కడ లెక్క 7.

అగ్ని అంటే 3. గార్హ్వత్యాగ్ని, దక్షిణాగ్ని, ఆహవనీయాగ్ని అని అగ్నులు మూడు. కాబట్టి లెక్క 3.

భూధర అంటే 7 అంటే పైన చెప్పిన కులగిరులే. ఇక్కడా లెక్క 7.

గగన అంటే 0. అకాశం గగనం శూన్యం అంటే 0 అని ముందే చెప్పుకున్నాం కదా.

అబ్ధి అంటే 4. ఇక్కడ కొంచెం గందరగోళం ఉంది. మన సప్తసముద్రాలు అని వింటూ ఉంటాం అవి లవణసముద్రము, ఇక్షుసముద్రము, సురాసముద్రము, సర్పిస్సముద్రము, దధిసముద్రము, క్షీరసముద్రము, జలసముద్రము. నాలుగుసముద్రాలు అని వేరే లెక్క ఉంది. మనం ప్రవర చెప్పుకొనేటప్పుడు చతుస్సాగర పర్యంతం గోబ్రాహ్మణేభ్యః శుభం భవతు అని మొదలు పెడతాం కదా. భూగోళంపై నాలుగుదిక్కుల అంచుల వరకూ విస్తరించి ఉన్నసముద్రాల గురించిన సంగతి ప్రస్తావిస్తున్నారు. ఇదీ ఇక్కడి లెక్క. కాబట్టి ఇక్కడి లెక్క 4.

వేద అంటే 4. చతుర్వేదములు అని అందరకూ తెలుసును. అందుకని లెక్క 4.

గిరి అంటే 7. అంటే ముందు చెప్పుకున్న కులగిరులే. మరలా లెక్క 7.

తర్కఅంటే 6. తర్కశాస్త్రం ప్రమాణాల ఆధారంగా నిజానిజాలను లెక్కించుతుంది. ఆ ప్రమాణాలు ఆరు. అవి ప్రత్యక్షము, అనుమానము, ఉపమానము, శబ్దము, అర్థాపత్తి, అనుపలబ్ధి అనేవి. కాబట్టి ఇక్కడ లెక్క 6.

పయోనిధి అంటే 4. పయోనిధి అంటే సముద్రం అని అర్థం. పయోనిధులు ముందు చెప్పుకున్నట్లుగా 4.

పద్మజాస్య అంటే 4. పద్మజుడు అంటే బ్రహ్మ. అతడి అస్యములు అంటే ముఖాలు ఎన్ని? అవి 4 కదా.

కుంజర అంటే 8. పురాణాల ప్రకారం అష్టదిగ్గజాలు అని ఉన్నాయి. వాటి పేర్లు ఐరావతము, పుండరీకము, వామనము, కుముదము, అంజనము, పుష్పదంతము, సార్వభౌమము, సుప్రతీకము. అందుకని ఇక్కడి లెక్క 8.

తుహినాంశు అంటే 1. తుహినం అంటే మంచు. తుహినకరుడు అంటే చంద్రుడు. చంద్రుడికి సంకేతం 1 అని ముందే చెప్పుకున్నాం.

అంకానాం వామతో గతిః అని నియమం. కాబట్టి తుహినాంశు నుండి వెనక్కు అంకెలను పేర్చుకుంటూ వెళ్ళాలి. అలా చేస్తే మనకు వచ్చే ఫలితం 18446744073709551615 అవుతుంది. ఇది 2 గీ 64 -1 కు సమానం.

మొదటి గడిలో ఒక గింజ అంటే 1 ఇది 2 గీ 0 కు సమానం. రెండవగడిలో రెండు గింజలు అంటే అది 2గీ 1 కు సమానం. ఇక మూడవగడిలో దీనికి రెట్టింపు అంటే 4 గింజలు అన్నది 2గీ 2 కు సమానం. ఇలా చివరకు 64వ గడిలో ఉండే గింజల సంఖ 2 గీ 63 అవుతుంది. ఈ గింజలన్నీ కలిపితే వచ్చే రాశి విలువ

2 0 ం 2 1 ం 2 2 ం 2 63

ఈ సంకలనం విలువ గణిత శాస్త్రం ప్రకారం 2గీ 64 - 1 అవుతుంది. అంటే ఆరాశి సంఖ్య 18446744073709551615

ఈ విధంగా పైపద్యంలో 2 గీ 64 - 1 అంత పెద్ద సంఖ్యను ఇరికించి చెప్పటం జరిగింది."

అశ్వలక్షణసారం :

దీన్ని మనుమంచి భట్టు రాశాడు. కొండపల్లి వీర వెంకయ్య పబ్లిషర్స్ రాజమండ్రివారు 1929లో ప్రచురించారు. గౌతమీ గ్రంథాలయంలో దీని తాళపత్రప్రతి ఉంది. వీరి కాలాన్ని సాహిత్య చరిత్రకారులు నిర్ణయించ లేదు. కానీ, సాళువ కంపరాయునికి ఈ శాస్త్రకావ్యాన్ని అంకితం చేసినట్లు ప్రథమాంకురంలో ఉంది. (ఆశ్వాసాలను అంకురాలని ఈ కవి పిలిచాడు.) ఇది ముద్రితం.. ఇది నాల్గు అంకురాల పద్య కావ్యం. మూడు అంకురాలు పూర్తిగాను , నాల్గవ అంకురం అసంపూర్తి గాను వుంది. హయలక్షణవేత్త శాలివాహనుడు అశ్వలక్షణాలను, ఆయు: ప్రమాణాలను సంస్కృతంలో రాసిన దాన్ని తెలుగువారి కోసం రాస్తున్నానని మనుమంచి భట్టు ముందుగానే చెప్పుకున్నాడు.

ఉత్తమజాతి అశ్వం ఆయు: ప్రమాణం ముప్పై రెండేళ్ళు (32) అని దీనిలో (పద్యం:29) రాశాడు కవి. చిన్న తల ఉన్న గుర్రం కేవలం ఐదు సంవత్సరాలకే చనిపోతుందని (పద్యం: 13)లో చెప్పాడు. ఉత్తమ అశ్వాలకు ఉండాల్సిన లక్షణాలను, సుడులను బట్టి చెప్పవచ్చునని వివరించాడు. కొన్ని గుర్రాలను నమస్కరించి దానిపై ఎక్కాలని చెప్పాడు. రంగు, పాదాలు మొదలైనవాటెన్నింటినో ఈ అశ్వశాస్త్రం వివరిస్తుంది. ఒక ఉదాహరణ:

చతురమగు నొసల నాలుగు
వితతముగా నశ్వములకు ఎ పెలసినధ్రువులన్
మతిదలంప మేలునిచ్చును
పదునాలుగు దేశములకు ఆ బట్టముగట్టున్.
(ప్రథమాంకురం, 33)

గుర్రం యొక్క నొసట మీద చతురాకారంగా నాలుగు ధ్రువులు (సుడులు) ఉంటే ఆ గుర్రం యజమానికి పద్నాలుగు దేశాల్ని పట్టం కట్టిస్తుందంటాడు. అంటే మంచి గుర్రమని చెప్తున్నాడు కవి.

రెట్టమతశాస్త్రం :

దీన్ని అయ్యలాఖ్య, భాస్కరాఖ్య అనే ఇరువురు కవులూ అనువాదం చేసి చంపూకావ్యంగా రాసిన రచన కన్నడంలోని 'రెట్టడు" అనే కవి రాసిన ఈ శాస్త్ర గ్రంథాన్ని తెలుగులో అయ్యలాఖ్య, భాస్కరాఖ్య అనే కవులిరువురూ రాశారు. మూలకవి పేరుతోనే దీన్ని "రెట్టమతశాస్త్రము" అని పేరు పెట్టారు. ఇది చంపూ కావ్యం. ఐదు ఆశ్వాసాల్లో ఉంది. సి.వి.కృష్ణా బుక్ డిపో, మద్రాసు వారు 1971 పున: ప్రచురణ చేశారు. రైతులకు ఉపయోగపడే విధంగా వర్షాలు పడే సూచనలు, పంటలు వేయవలసిన రోజులు మొదలైన వాతావరణ విషయాలను వివరించిన శాస్త్రకావ్యం. మోదుగ కాయలో గింజల్ని బట్టి కార్తెనూ, ఆ కార్తెలోఎలాంటి వర్షాలు పడతాయో చెప్పవచ్చునంటాడు కవి. (పద్యం: ప్రథమాశ్వాసం: 63)గోవులు, ఎద్దుల ప్రవర్తనను బట్టి, పక్షులు రాకను బట్టి కూడా వర్షాలు వస్తాయో లేదో చెప్పవచ్చునంటారు కవులు. మోదుగ కాయలో గింజల్ని బట్టి కార్తెనూ, ఆ కార్తెలో ఎలాంటి వర్షాలు పడతాయో చెప్పవచ్చునంటాడు కవి. (పద్యం: ప్రథమాశ్వాసం: 63). ఈ కావ్యంలో గల ఒక పద్యాన్ని ఉదాహరించుకొని వివరించుకుందాం.

సీ. ఎండలు ప్రబలుట యిల వీలుటయు సూర్య
పరివేషమును బండ పాఱినట్లు
గర్జిల్లుటయు మఱి ఘనముగా నుజుముట
మంచు గాలియు నుమ్మ గించుటయును
సన్న పువానయు జలియును నివి పరి
వివరింప వర్ష ధాతువులు మఱియు
నధికాతపము వాయు మహిమాంశుపరిధియు
మేషనిర్దోషంబు మెఱయుటయును

గీ. ననగ నివి పంచధాతువు లండు కొండ
ఆట్టిధాతువు "లెసగిన నధికముగను
వృష్టి గురియును బహుసస్య వితతు నెల్ల
జాల ఫలియించు వేంకట క్ష్మాత లేంద్ర!
(రెట్టమటశాస్త్రం-ద్వితీయాశ్వాసం: 15)

1.తీవ్రంగా ఎండలు కాయుటం,2. నేల పగులుటం, 3.సూర్య డు చుట్టు గుడికట్టుటం. 4.బండినడిచినట్లు గర్జిల్లుటం, 5.విస్తారంగా ఉణమటం, 6. మంచుపడుటం, 7.గాలివీచుటం, 8.ఉక్క పెట్టుటం,9. చిన్న చిన్న చినుకులు రాలుటం, 10.చలి' ఈ పది లక్షణాలు వర్ష ధాతువులు.

చాలా వేడిమి చంద్రుఉడు గుడికట్టుట, 'మేఘములు గర్జిల్లుట, మెఱయుట యివియై దును పంచధాతువులు. ఈ ధాతువులు సరిగ నుండిన వాన " సకాలంలో వర్షాలు పడి పంటలు బాగా పండుతాయి. గోవులు, ఎద్దుల ప్రవర్తనను బట్టి, పక్షలు రాకను బట్టి కూడా వర్షాలు వస్తాయో లేదో చెప్పవచ్చునంటారు కవులు.

అనుభవ పశువైద్యచింతామణి (1957), ఆంగ్లేయ పశువైద్య వస్తుగుణదీపిక :

యేజెళ్ళ శ్రీరాములు చౌదరి రాశారు. ఆయుర్వేద పశు వైద్యాచార్యులు. ఆయన గుంటూరు జిల్లా తెనాలిలో స్థిరపడ్డారు.అంగలూరు గ్రామంలో 1897 లో జన్మించారు. కాలేజీ చదువులతో నిమిత్తం లేకుండానే పశు వైద్య శాస్త్ర రంగంలో ప్రవేశించి అనితర సాధ్యమైన కృషి చేసి "అభినవ సహదేవ" గా దేశ స్థాయి ఖ్యాతిని అందుకున్నారు. పశు వైద్య రంగంలో వివిధ వైద్య గ్రంథాలను రాసారు. పశు వుల వ్యాధుల నివారణకు నూతన ఔషధాలను రూప కల్పన చేసారు.

వేట దశను దాటిన నాటి నుంచి అన్ని సమాజాల లోనూ పశువులను పాలు, మాంసం వంటి ఆహార అవసరాల కోసం, స్వారీ, కాపలా, వ్యవసాయం వంటి ఇతర అవసరాల కోసం పెంచడం ఉంది. ఆ క్రమంలోనే భారతీయ సమాజంలో సాధారణంగా గుర్రాలు, ఆవులు, గేదెలు, ఎడ్లు, గొర్రెలు, కుక్కలు వంటి జంతువులను రకరకాల అవసరాలకై పెంచుతారు. పశుపాలన సమాజంలో అందరూ ఏదోక రూపంలో చేసినా కొందరు మాత్రం ప్రత్యేక వృత్తిగానూ చేపట్టారు. ఆ క్రమంలో జంతువుల పెంపకం ప్రత్యేక శాస్త్రంగా అభివృద్ధి అయింది. ఆ నేపథ్యంలో రాసినదే ఈ రచన.

అశ్వ పరీక్ష (1943) :

దీన్ని, యేజెళ్ళ శ్రీరాములు గారు రాశారు. గుర్రాలపై ప్రయాణాలు సాగించే రోజుల్లో అశ్వహృదయం తెలుసు కుని వర్తించడం, వాటి మంచిచెడులు తెలిసి ఎంచు కోవడం వంటివి నైపుణ్యం స్థాయి నుంచి శాస్త్రం వరకూ అభివృద్ధి చెందింది. అదే నేపథ్యంలో ఈ గ్రంథాన్ని అభినవ సహదేవ బిరుదు పొందిన యేజెళ్ళ శ్రీరాములు రచించారు. భారతీయ అశ్వవైద్యానికి ఆద్యునిగా పేరొందిన శాలిహోత్రుని నుంచి మొదలుకొని పారశీక అశ్వ వైద్యాభివృద్ధి వంటి చారిత్రికాంశములు, అనంతరం అశ్వశాస్త్రానికి సంబంధించిన వివిధ అంశాలతో ఈ గ్రంథాన్ని రూపకల్పన చేశారు. గుర్రాలకు సంబంధించిన ఎన్నో విశేషాలు ఈ పుస్తకంలో ఉన్నాయి. (2990100067412, డిజిటల్ లైబ్రరీ)

మాతాశిశుగీతం (శాస్త్రకావ్యం) దీన్ని ప్రముఖ వైద్యుడు డా.ఎం.అసదుల్లా రాశారు.

గర్భధారణ, ప్రసవంబు, గ్రమత, పురిటి
యాలిపోషణ, శిశువుల పాలనంబు
బాలబాలికా శిక్షణాశీలములను
తెల్పుచుంటి వర్తింపుడు దీక్షతోడ"

అని ఈ కావ్య లక్ష్యాన్ని చెప్పాడు కవి డా. ఎం.అస దుల్లా. అగ్ని క్రీడ (1925) -నందిరాజు చలపతిరావుగారు దీన్ని రాశారు. బాణాసంచా తయారీకి సంబంధించిన రచన ఇది. దీనిలో రకరకాల బాణసంచా వస్తువులు, వాటి నమ్మోళనాలు, తయారీల గురించి ఉంది. 2020050005872 (డిజిటల్ లైబ్రరీ కోడ్).

ఇలా తెలుగులో శాస్త్రకావ్యాలు చాలా కనిపిస్తున్నాయి. జ్యోతిష్యం, సాముద్రికం, గృహవిజ్ఞానానికి సంబంధించిన రచనలు విరివిగానే లభిస్తున్నాయి. ఈ శాస్త్రకావ్యాల్ని అనుసరించి మాతృభాషలో జ్ఞానాన్ని సముపార్జించే అవకాశాలున్నాయి.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (3) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

పెన్నేటి పాట – సమకాలీన సామాజిక దృక్కోణం

– డా॥. డి. విజయ కుమారి, సహాయ ఆచార్యులు, తెలుగు విభాగం, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

మీసరగండ విశ్వరూపాచారి (విద్వాన్ విశ్వం అక్టోబర్ 21 1915లో అనంతపురం జిల్లా తరిమెల గ్రామంలో జన్మించారు. అక్టోబర్ 19 1987లో పరమపదించారు. ఆయన కర్నూలు, పొద్దుటూరులలో సంస్కృత కావ్య నాటకాలంకారాలను, తర్కశాస్త్రాన్ని అభ్యసించారు. మద్రాస్ విశ్వవిద్యాలయం నుండి సంస్కృతంలోను, ఆంధ్రంలోను విద్వాన్ పట్టా తీసుకున్నారు. కాశీ విశ్వవిద్యాలయంలో పరిశోధన చేసి, అనారోగ్యంతో పూర్తి చేయలేక అనంతపురం తిరిగి వచ్చి, రాజకీయాలలో చేరారు. ఆ తరువాత "నవ్య సాహిత్యమాల" ప్రచురణ సంస్థను ఏర్పాటు చేసి, 'నవ్య సాహితి' అనే పత్రికకు సంపాదకత్వం వహించి ప్రజలను చైతన్య పరిచారు. ఫాసిజంపై పుస్తకాలను ప్రచురించినందుకు బ్రిటిష్ ప్రభుత్వం తరిమెల నాగిరెడ్డిని, విద్వాన్ విశ్వాన్ని అరెస్ట్ చేసి, మొదట బళ్ళారిలోని అల్లీపూర్ జైల్లోను, ఆ తరువాత తిరుచిరాపల్లి జైల్లో ఉంచింది. విశ్వం తిరుచిరాపల్లి జైల్లో బెజవాడ గోపాలరెడ్డి దగ్గర బెంగాలీ నేర్చుకున్నారు. అంతేగాక ఆయనకు ఆ జైలులో రాజాజీ, ప్రకాశం మొదలైన నాయకులతో పరిచయం ఏర్పడింది. ఆయన అనంతపురం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయ కార్యదర్శిగాను, అనంతపురం జిల్లా జాతీయ సభకు, జిల్లా లోకజన సంఘానికి, మండల క్షామనివారణ సభకు, జిల్లా ఆంధ్ర మహాసభకు, ప్రధాన కార్యదర్శిగాను, జిల్లా రైతు మహాసభకు ఉపాధ్యక్షుడుగా పనిచేశారు.

1945లో మీజాన్ పత్రికకు అసిస్టెంట్ ఎడిటర్‌గా పనిచేశారు. ఆ తరువాత 3 సంత్సరాలు విజయవాడలో ప్రజాశక్తి దినపత్రికకు అసిస్టెంట్ ఎడిటర్‌గాను, ఆ తరువాత మద్రాస్‌లో బాలభారత విద్యాలయంలో సంపాదకుడిగా పనిచేశారు. 1952 ఆగష్టు 15న ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక ప్రారంభ సమయంలో ఎడిట్ ఇన్చార్జ్‌గా చేరి, 1959 వరకు పనిచేశారు. మరల 1963లో దిన పత్రికకు అసోసియేట్ ఎడిటర్‌గా పనిచేశారు. 1967లో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికకు సంపాదకత్వం వహించారు. 1981 నుండి తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురణల విభాగానికి సంపాదకత్వం వహించారు. ఆ సమయంలోనే కథాసరిత్సాగరం 12 సంపుటాలను తెలుగులోనికి అనువాదం చేశారు. చందమామామలో పంచ తంత్ర కథలను, ద్విపద కావ్యరూపంలో బాపు బొమ్మలతో తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురణగా ప్రచురించారు. బ్రహ్మసూత్రాలు, శంకర భాష్యం నాలుగు సంపుటాలను, అధర్వణ వేదాన్ని అనువాదం చేసి, ప్రచురించారు. ఇంకా అనేక నాటకాలు, కావ్యాలు రాశారు. ఆయన రాసిన కావ్యాలలో 'పెన్నేటిపాట' ఒకటి.

విద్వాన్ విశ్వం 'పెన్నేటిపాట' కావ్యానికి 'పాట' అని పేరు పెట్టడం వల్ల పాఠకుల మనస్సుకి హత్తుకోవడమే గాక, వారి హృదయాలను రంజింపజేసింది. అందువల్లే ఎన్ని దశాబ్దాలు గడిచిన ప్రచారంలో ఉంది. ఈ కావ్యం 1956 మొట్టమొదట ప్రచురింపబడింది. మరల 1974, 2001, 2009లో కూడా ప్రచురింపబడింది. 'పెన్నేటిపాట' రాయలసీమ కన్నీటిగాథ. ఒక మోతుబరి రైతు కుమారుడు రంగడు. అతని తండ్రి నారపరెడ్డి నిరుపేదల పట్ల కామధేనువు వంటివాడు. రాయలసీమలో క్షామం ఏర్పడడం వల్ల, అతని ఆస్తి కర్పూరంలా కరిగి పోతుంది. రంగడికి అతని భార్య గంగమ్మ, ఆమెకి తన భర్త రంగడు. వారిరువురు ఒకరికొకరు తప్ప ఎవరూ లేరు, ఆస్తులు లేవు. ఇరుగు పొరుగు వారి ఇళ్ళలో కొర్రలో, అటుకులో దంచి వారిచ్చే నూకలో, తవుడో తెచ్చుకుంటుంది గంగమ్మ. రంగడు బాల్యం నుండి వెట్టి చాకిరి చేస్తాడు.

వీరి జీవన గమనం ఈ కావ్యంలో ఇమిడి ఉంది. ఈ కావ్యంలో ప్రస్ఫుటమయ్యే అనేక అంశాలలో సమకాలీన సామాజిక స్థితిగతులు ప్రతిబింబిస్తున్నాయి. ఆయా అంశాలు ఈ వ్యాసంలో చర్చించబడ్డాయి.

కాలం మారినా రాయలసీమ ప్రజల జీవితాలలో పెద్దమార్పు లేకపోవడం వల్ల ఈ నాటికి ఈ కావ్యం పాఠకుల చేత ఆదరింపబడుతుంది. దశాబ్దాలు గడిచినా 'పెన్నేటిపాట' సీమవాసుల గుండె చప్పుళ్ళు వినిపిస్తు న్నాయి. ఈ కావ్యంలో సీమ వైశిష్ట్యం, నైసర్గిక స్వరూపం, దాతృత్వం, బాల శ్రామిక జీవనం, ఆహారం, భార్యాభర్తల అనురాగం, వెట్టిచాకిరి, స్త్రీ శ్రమజీవనం మొదలైన అంశాలు వ్యక్తమవుతున్నాయి.

రాయలసీమ వైశిష్ట్యం :

"అచట నొకనాడు పండె
ముత్యాల చాలు
అట నొకప్పుడు నిండె
కావ్యాల జాలు
అచ్చట నొకప్పుడు కురిసె
భాష్యాల జల్లు
విరిసె నటనాడు
వేయంచు విచ్చుకత్తి"

(పెన్నేటి పాట, పుట - 3)

పై వాక్యాలలో ఒకనాటి సీమ వైభవం వెల్లడి అవుతుంది. రాయలసీమ రత్నాలసీమ అన్నది లోక వ్యవహారం. ఒకప్పుడు అక్కడ మేలైన పంటలు పండేవని, గొప్పగొప్ప కవుల కలాల నుండి అనేక కావ్యాలు వెలువడ్డా యని, భాష్యాల జల్లు కురిసిందని కవి తెలియజేశారు. ఈనాటికి ఈ వాక్యాలు అనుసరిణీయాలే. ప్రముఖ సాహిత్య విమర్శకులు, కథా రచయిత రాచపాళెం చంద్రశేఖరరెడ్డి వంటి కవులు, రచయితలు అనేకమంది ఉన్నారు. వారి కలాల నుండి కావ్యాలు జాలువారు తున్నాయి. భాష్యాల జల్లులు కురుస్తూనే ఉన్నాయి.

"కండలేక ఎండిపోయి
బెండు వారినా సరే!
తిండిలేక, తుండు లేక
పండ వారినా సరే!
నిండు మనసు, నిజాయితీ
పండు వయసు, పట్టుదలా
దండి చేయి, ధర్మ దీక్ష
పండించును గుండెలలో"

(పెన్నేటి పాట, పుట - 6)

కండలేక ఎండిపోయి వంగిపోయినా సరే, తినడానికి సరైన ఆహారం లేక, కట్టుకోడానికి బట్టలేక పండవారినా గాని, నిండు మనసు, నిజాయితీ, పట్టుదల, ధర్మదీక్ష, సీమప్రజల గుండెలలో దండిగా పండుతుందని కవి అభి వర్ణించారు. సీమప్రజలలో గల నిండు మనసు, నిజా యతీ, పట్టుదల, ధర్మదీక్ష మొదలైన లక్షణాలు, భావితరాలకు అనుకరణీయాలుగా చెప్పవచ్చు.

నైసర్గిక స్వరూపం :

"నాగకన్యక లిచట
కనబడరు గాని
నాగు బాములు చక చక
సాగునిచట
.....
.....
ఏలాల తాజాల డోలిక లిట లేవు
తిప్ప తీగెల తలతిక్కె గాని
తరుణ ప్రవాళ లతా కుంజములు లేవు
రేణ గంపల పాదరిండ్లే గాని
.....
.....
నారికేళాది వనాంతర స్థలి లేదు
చిట్టీత డొంకల చేటెగాని"

(పెన్నేటిపాట, పుట - 7)

పై గేయంలో రాయలసీమలో ప్రకృతి, పరిసరాలు ఏ విధంగా ఉంటుందో కవి వర్ణించారు. అక్కడ నాగకన్యకలుండరు గాని, నాగుబాములు చకచక పాకుతుంటాయి. గంధర్వ కామినులుండరు గాని, బొంత గద్దలు గుంపు గట్టి ఉంటాయి. ఏటి నుండి సహజసిద్ధంగా వెలువడిన లతా ఊయలలు ఉండవు గాని, తిప్ప తీగలుంటాయి. ప్రకృతి సిద్ధమైన చిగుళ్ళతో కూడిన లతలు, పొదరిళ్ళు లేవు గాని, రేగుకంపల పొదరిళ్ళున్నాయి. ఇక్కడ లలితమైన లవంగ పొదరిల్లుగాని, అందమైన కొబ్బరి తోటలుగాని ఉండవు, చిట్టీతతో కూడిన డొంకలుంటాయని కవి తెలియజేశారు. ఈనాటికి రాయల సీమ భౌతిక స్వరూపం, అదే విధంగా ఉందని చెప్పవచ్చు. సీమ ప్రాంతంలోనే కాదు, వెనుకబడిన ఏ ప్రాంతంలోనైనా పరిసరాలు ఈ విధంగానే ఉంటాయని చెప్పవచ్చు.

దాతృత్వం :

"సై సై నారపరెడ్డి నీ
పేరే బంకరు కడ్డిరా
పారబోస్తివి దాన్యమంతా
ఊరడిస్తివి పేదవోళ్ళను
.....
.....
పప్పూరూ అసీ వర్తం
పరషలో కోలన్న గాళ్ళు
పాడుతాంటే సంచి రూకలు
పారేస్తివి బట్టమీదా సై సై"

(పెన్నేటి పాట, పుట - 13)

పై వాక్యాలలో నారపరెడ్డి దాతృత్వాన్ని తెలియజేస్తున్నాయి. సీమ ప్రాంతంలో పేదవారి కోసం అనేక దాన ధర్మాలు చేసిన నారపరెడ్డి దానగుణం వెల్లడి అవుతుంది. మరొక వాస్తవిక గాథ కూడా ప్రచారంలో ఉంది. బుడ్డా వెంగళరెడ్డి అనే వేరొక సీమవాసి కూడా ఈ ప్రాంతంలో క్షామం ఏర్పడినపుడు తన ఆస్తినంతా నిరుపేదల కోసం వినియోగిస్తాడు. చివరికి అతని భార్యలిద్దరి ఖరీదైన నగలు మరియు అతని సోదరి ఆభరణాలను కూడా పేదల ఆకలి తీర్చడానికి ఖర్చు చేస్తాడు. నేటికీ సీమలో ఇటువంటి వ్యక్తులు తారసపడుతుంటారు. అంతేగాక నారపరెడ్డి చేతికి నరం లేకుండ దానం చేయడం వల్ల, అతని జీవన విధానం వల్ల, అతని కుమారుడైన రంగన్న చిన్నతనం నుండి వెట్టిచాకిరి చేసి బతకవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. సమకాలీన సమాజంలో నారపరెడ్డి వంటి వ్యక్తులకు, ఈ కావ్యం ఒక కనువిప్పు కలిగిస్తుందని కూడా చెప్పవచ్చు.

రంగన్నబాల్యం - వెట్టిచాకిరి :

నారపరెడ్డి కుమారుడైన రంగన్నబాల్యం ఏవిధంగా గడిచిందో విద్వాన్ విశ్వం కళ్ళకు కట్టినట్టుగా వర్ణించారు.

"ఒకరింటి గాటిలో నూరిన గంజెల్ల
నెత్తిపోయుట కెంత యేడ్చినాడో!
ఒకరింటి దొడ్డిలో నుండిన కసవెల్ల
నూడ్చివేయుట కెంత ఉడికినాడో!
ఒకరింటి నట్టింటనున్న కొఱ్ఱలనెల్ల
దంచుట కెంత కంపించినాడొ!
ఒకరింట గంపలకున్న రాగులనెల్ల
విసురుట కెంతగా విసివినాడొ!
ఒకరి ఇంటిలో పిల్లలనూచుటకకు
మరొక్కరింట పక్కలు వేయ
నొక్కరింట అరవ చాకిరీ
చేయుట కొఱకు
ఎంత త దురపిల్లెనో
వాని యింత యెడద!"

(పెన్నేటిపాట, పుట- 21)

పై గేయంలో సీమ ప్రాంతంలో నిరుపేద చిన్నారుల జీవితాలు ఏ విధంగా చిద్రమైపోతున్నాయో వెల్లడి అవుతుంది. అతి చిన్న వయసులో ఉన్న రంగడు ఒకరింటి గాటిలో ఊరిన గంజిని ఎత్తిపోయడానికి ఎంతగానో దుఃఖించాడు. వేరొకరింటిలో కసవుని ఊడ్చడానికి, ఒకరింటిలో కొర్రలను దంచడానికి, మరొకరింటిలో

రాగులను విసరడానికి ఎంత కంపించిపోయాడో, ఎంత విసిగిపోయాడో అని కవి వాపోతున్నారు. అంతేగాక ఒకరింటిలో పిల్లలను ఊచడం, మరొక ఇంటిలో పక్కలువేయడం, వేరొకరింట అరవచాకిరీ చేయడానికి అతని హృదయం ఎంత వేదనకుగురైందో కదా! రంగడి శ్రమ వెనుక దాగి ఉన్న బాధను కవి పాఠకుల కళ్ళకు కట్టినట్టు వర్ణించారు. సమకాలీన సమాజంలో కూడ ఈ విధంగా వెట్టిచాకిరీ చేసే చిన్నారులుంటున్నారు. వారి స్థితిగతులను సరిదిద్దవలసిన అవశ్యకత ఉంది. ఈ అవశ్యకతను పాఠకులకు గుర్తుచేస్తు, సమాజాన్ని చైతన్య పరిచే దిశగా కవి ఈ కావ్యాన్ని రచించారని చెప్పవచ్చు. కరోనా సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన బాలల కూడ ఈ విధమైన వేదనకు గురి అవుతున్నారు.

సీమ ఆహారం :

"కుండలోని సంగటి నంత గోకి తీసి
మూకటిని బెట్టి
మజ్జిగ మునుగ బోసి
పచ్చి మెరపకాయొక్కటి తెచ్చి యిచ్చె
ఉదయ భోజన మతని
కియ్యదియె సుమ్ము!"

(పెన్నేటి పాట, పుట - 25)

సీమ ప్రాంతంలో సంగటిని ఆహారంగా తీసుకోవడం సర్వసాధారణం. ధనవంతులందరూ సన్న బియ్యంతో తయారుచేసిన ఆహారాన్ని తింటూ ఉన్నపుడు సంగటి శ్రామికుల ఆహారంగా గుర్తించబడింది. అదే సంగటి నేడు నాగరికుల ఆహారంగా మారిపోయింది. ముఖ్యంగా కరోనా కాలంలో ఇటువంటి ఆహారం రోగనిరోధక శక్తిని పెంచుతుందన్న ప్రచారం వెలుగులోకి వచ్చింది. నేడు ప్రతి ఒక్కరూ ఈ ఆహారాన్ని స్వీకరిస్తున్నారని చెప్పడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు.

అదే విధంగా సీమలో లభించే పళ్ళు

"కాసేపు రాల్చిన గంపల కొలదిగా
కమ్మని కలివి పండ్లమ్మవచ్చు
కొంత సేపు చాలు కొల్లలు కొల్లలు
బలస కాయలు గంప బట్టవచ్చు
ఇంత సేపే చాలు నెన్నైన రేణగా
యలు కోసుకొని అమ్మనైనవచ్చు
ఒక ఇంతసేపు నోపిక గోసుకొన్న చాల్
సీమచింతలు వడి జేర్చవచ్చు"

(పెన్నేటి పాట, పుట - 31)

రాయలసీమ ప్రాంతంలో సీమ వాక్కాయలు, బలుసు కాయలు, రేగికాయలు, చీమ చింత కాయలు మొదలైనవి లభిస్తాయి. వాటిని ఆహారంగా స్వీకరించడమే గాక, వాటిని అమ్ముకుని జీవనం సాగించే వ్యక్తులు ఉన్నారు. ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలలో కొన్ని కుటుంబాలు ఈ పండ్లను విక్రయించి జీవిస్తుంటారు. ఈ కావ్యం ద్వారా నేటి సమాజంలోని నిరుపేదల జీవనం వెల్లడి అవుతుంది.

భార్యాభర్తల అనురాగం :

పెన్నేటిపాట సీమ కన్నీటిపాట మాత్రమే కాదు. కుటుంబ జీవనం సాఫీగా సాగడానికి అవసరమైన భార్యాభర్తల అనుబంధాన్ని తెలియజేసే అంశాలు కూడా ఉన్నాయి.

"పొంత నీళ్ళు దెచ్చి
రవంత వంగి నిలుచుకొన్న
రంగన్న పైనమిరి నిమిరి
కడుగుచున్న
ఆ యిల్లాలి కరయుగమ్ము
వేయి సంజీవనుల
మేళవింపు సొమ్ము
ఆ నిర్మల ప్రేమ
హస్త సంస్పర్శతో
మానిపోయిన వేమొ
వాని గాయములు
లోని ఒక్కొక యెముక

హీనమై యున్న
వాని తీపులు కొంత
వదిలి నట్లయ్యె"
"ఇన్ని ఇడుములు
నీకోసమే భరించుచుంటినని
అతడనడు
నీ సుఖము కొఱకె
బ్రతుకుచుంటి నటంచు
ఆమె పలుకదెపుడు
మాట లేటికి
మనసులో మరులు పొరల"

(పెన్నేటి పాట, పుట - 35)

రంగన్న అతని భార్య గంగమ్మల మధ్య ఉన్న ఆప్యాయత అనురాగం ఇక్కడ వెల్లడవుతుంది. రంగన్న ఇంటికి రాగానే గంగమ్మ పొంతకుండలో ఉన్న నీటిని తెచ్చి వంగి ఉన్న అతని పై పోసి చేతితో శరీరాన్ని రుద్దగానే, ఆమె హస్త స్పర్శవల్ల, అతని శరీరంపై గల గాయాలన్ని మానిపోయాయట. అంతేగాక ఈ కష్టాలన్ని నీ కోసమే అని రంగన్న గంగమ్మతో చెప్పడు. నీ సుఖం కోసమే బతుకుతున్నానని ఆమె చెప్పదు. వారిద్దరి మధ్యగల ప్రేమానురాగాలే అందుకు కారణం.

"రంగడంటే ఒక్కగంగమ్మ మగడె
గంగన్న అననొక్క రంగన్న పడుచె
రంగన్న బ్రతుకెల్ల గంగమ్మ బ్రతుకె
గంగమ్మ మనసెల్ల రంగన్న మనసె
రంగని గంగన్నాయని,
గంగమ రంగమ్మయనుడు గ్రామప్రజలున్
భంగుల భంగుల పిలుచుట
కంగారునెకాదు, వారి కలయిక దెలుపున్."

(పెన్నేటిపాట, పుట-29)

రంగడంటే గంగమ్మేనేమో, గంగమ్మంటే రంగడేనేమో వారిరువురు వేరు కాదు అన్న విధంగా ఈ భార్యాభర్తలు జీవిస్తూ ఉంటారు. ఆ గ్రామ ప్రజలు కూడా రంగన్నను గంగమ్మ అని, గంగమ్మను రంగన్న అని పిలుస్తుంటారు.

గ్రామస్తులు వారిని ఈ విధంగా పిలవడం వల్ల రంగన్న, గంగమ్మ ఎంత అన్యోన్యంగా ఉంటున్నారో వ్యక్తమవు తుంది.

సమకాలీన సమాజంలో వైవాహిక జీవనాన్ని గడుపు తున్న భార్యాభర్తలు అనుసరించ దగిన అంశంగా పై విషయాన్ని చెప్పవచ్చు. నాగరిక జీవనాన్ని గడిపే స్త్రీ పురుషులు వివాహమైన మరుసటి రోజే విడిపోతున్నారు. అటువంటి వారికి రంగన్న, గంగమ్మల జీవితాన్ని, వారి అనుబంధాన్ని ఉదాహరణగా చూపి, సమాజాన్ని సంస్కరించవచ్చు. ఇటువంటి సాహిత్యం ద్వారా సమాజం సంస్కరింప బడుతుందని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు.

సీమ - వెట్టిచాకిరీ :

ఈ కావ్యంలో రంగన్న చేసిన వెట్టి చాకిరీ కూడ వర్ణింపబడింది.

"గబగబ బువ్వన్
నాలుగు కబళమ్ములు మ్రింగి
రెడ్డిగారింటికి రోజు బరాతము రాగా
.....
పోటు కడవ,
గుండెపోటు వచ్చును
నింపి యెత్తుకున్న మాత్ర
ఇంక నేడు మట్ల లోతు నుంచి
మెట్ల నెక్కుట యన్న,
నెంత కండయున్న, నేమి చాలుబీ
ఎన్ని కడవలు పోసిన
నెంత పెద్ద ఔతుకానాయె కాని
పై కైన రావుబీ
అన్ని నీళ్ళేమి సేతురో ఉన్నవారు
.....

మాటయేగాని వీరిచ్చు మూటలేదు
ఏటి పట్టెల పాలన్న దాటిపోయె,
పూట కొక ముంత మజ్జిగ బోతు రంతె-
పేదవాని కదే అమృతోదనంబు''
(పెన్నేటిపాట, పుట-36)

రంగడు ఉదయాన్నే రెండు ముద్దలు బువ్వ తిని, తాను పనిచేసే రెడ్డి ఇంటికి వెళతాడు. ఆ తరువాత అతడు కడవ భుజాన వేసుకుని లోతైన బావిలోకి దిగి నీరు ముంచి మెట్లెక్కి ఆ కడవను మోసుకుని పైకి వచ్చేటప్పటికి గుండెపోటు వచ్చినంత పని అవుతుంది. ఎంత కండ ఉన్న వారికైనా ఈ పని కష్టమే అని కవి సీమప్రాంతంలోని నీటి కొరతను ఈ కావ్యంలో తెలియ జేశారు. అంతే గాక రంగడు పని చేస్తున్న ఇంటిలో స్నానాల గదిలో ఉన్న నీటి తొట్టిలో ఎన్ని కడవల నీరు పోసినప్పటికి, అది నిండదు. ఈ ధనవంతులు అన్ని నీళ్ళను ఏమిచేస్తారో! అని రంగడు మనోగతంగా అను కున్నట్లు, కవి తన మనోగతాన్ని వ్యక్తం పరిచారు. సమాజంలో నీటిని వృథా చేసేవారికి కవి ఒక సూచన చేశారని చెప్పవచ్చు. ఆయన భవిష్యత్ తరాలకు నీటి ప్రాధాన్యతను తెలియజేశారు. సమకాలీన సమాజానికి తమ బాధ్యతను గుర్తుచేయడమే గాక, చైతన్య పరిచే విధంగా విశ్వం ఈ కావ్యాన్ని రచించారని చెప్పవచ్చు.

''మాటయేగాని వీరిచ్చు మూటలేదు
.....
పూట కొక ముంత మజగ బోతు రంతె
పేదవాని కదే అమృతోదనంబు''
(పెన్నేటి పాట, పుట-36)

సీమప్రాంతంలో శ్రమదోపిడీ జరుగుతుందన్న విషయాన్ని కూడా కవి ఈ కావ్యం ద్వారా పాఠకలోకానికి తెలియజేశారు. ఇంటి పని అంతా చేసే రంగడికి వారిచ్చేది ఒక ముంతడు మజ్జిగ మాత్రమే. ఆ మజ్జిగనే పేదవాడు అమృతంతో సమానంగా భావిస్తాడు. ఈ విధానం వల్ల సమాజంలో ధనవంతుడు, మరింత ధనవంతుడు కావడం, నిరుపేద కడు నిరుపేదగాను మిగిలి పోతు న్నాడని చెప్పవచ్చు.

రంగడు నీరు మోయడం పూర్తి అయిన తరువాత, వడ్లు దంచడం, కొర్రలు విసరడం మొదలైన పనులు కూడ చేస్తాడు.

''లాందరాలు తుడిచి,
లాంపులు ముట్టించి
మిద్దెమీద వరుస మిగులకుండ
మంచములను వేసి,
మనిషెత్తు పరుపులు
దులిపి, పఱచి దోమ తెఱల గట్టె''
(పెన్నేటిపాట, పుట-37)

రంగడు పై పనులన్ని పూర్తి అయిన తరువాత లాంతరు తుడిచి, వాటిని వెలిగించడం, మంచాలు వేయడం, పరుపులు దులపడం, దోమతెరలు కట్టడం మొదలైన పనులు కూడా చేసేవాడు. సీమప్రాంతంలో పని వాళ్ళతో ఎంత వెట్టిచాకిరీ చేయిస్తారో కవి తెలియ జేశారు. రంగడు తన శక్తకి మించిన శ్రమచేసే వాడన్న విషయం తెలుస్తుంది. ఈ ప్రాంతంలో శ్రామికులు దోపిడీకి గురవుతున్నారన్న విషయం వ్యక్తమవుతుంది. ఈ నాటికి ఈ కావ్యం ఆదరింపబడడానికి గల కారణం, ఆధునికంగా ఎంతో అభివృద్ధిని సాధించామని చెప్పు కుంటున్న నేటి సమాజంలో కూడా ఇటువంటి పరిస్థితులు నెలకొల్పబడడమే.

మానవతా దృక్పథం :

సీమ ప్రాంతంలో కొంత మందిలో లోపించిన మాన వత్వాన్ని గుర్తు చేస్తూ కవి కింది వాక్యాలను రాశారని చెప్పవచ్చు.

''ఈ యింట నేమూలనైన
చేయి వెట్టినరాల్ వరాలు
ఈ యిల్లు దాటితేనేమొ
వేయంచులన్ దెగు నరాలు''
(పెన్నేటిపాట, పుట- 38)

"ఇచట త్రేన్పులెకాని విన్పింప వూర్పులు
ఇచట రూకల గల గల లెత్తిపోవు
ఇచట లక్ష్మీ సరస్వతులే వసింతురు
ఇచట లేనిది మానవ హృదయ మొకటె"

(పెన్నేటి పాట, పుట-39)

ఎచట జూచిన చిత్రాలు
"నెన్నో శిల్ప ఖండములు గనిపించు
నెక్కడను మలిన మన్నదేలేదు
కాని, సంపన్న గృహము
చొచ్చి చూచిన
నాత్మయే
శూన్య మిచట"

(పెన్నేటి పాట, పుట-39)

ధనవంతుల ఇళ్ళలో కడుపు నిండినపుడు వచ్చే త్రేన్పులే వినబడతాయి గాని, నిరుపేదల నిట్టూర్పులు వినబడవు. అక్కడ రూపాయల గల గలలే వినబడ తాయి. వారి ఇళ్ళలో లక్ష్మీ సరస్వతులు నివసిస్తారు. కాని ఇక్కడ లేనిది మానవ హృదయమొక్కటె మరియు వారి ఇళ్ళలో రకరకాల చిత్రాలు, ఎన్నో శిల్పాలు, కళాఖండాలు అమర్చబడి ఉంటాయి. వాటి మీద ఎక్కడా మలిన మన్నదే కనబడదు. కాని ధనవంతుల గృహాలలో ఎంత వెదికినా ఆత్మ అన్నదే కనబడదు, అని కవి తన అభిప్రాయాన్ని రంగన్న పాత్ర ద్వారా వ్యక్తీకరించారు.

సమాజంలో మానవత్వం లోపించిన వ్యక్తుల గురించి కవి ఈ కావ్యం ద్వారా ప్రపంచానికి తెలియజేశారు. విద్వాన్ విశ్వం ధనవంతులకి, నిరుపేదలకి సమాజంలో గల వ్యత్యాసాన్ని చాటి చెప్పే ప్రయత్నం చేశారు. తమ సుఖం కోసం రోజంతా వెట్టి చేసే సాటి మనిషికి కడుపు నిండా ఆహారం పెట్టకపోవడం, శ్రమకు తగిన వేతనాన్ని చెల్లించక పోవడం మనిషిగా స్పందించలేని, హృదయం లేని వ్యక్తులుగా కవి వారిని అభివర్ణించారు. వారి ఇంటిలో ఉన్న చిత్రాల మీద, కళాఖండాల మీద మలినమన్నదే ఉండదు. ఎందుకంటే ఆ మలినమంతా వారి హృదయాల మీదే పేరుకుపోయింది. ఇటువంటి సమాజానికి కనువిప్పు కలిగించాలన్న ఆలోచనతోనే కవి ఈ కావ్యాన్ని రచించారని చెప్పవచ్చు. సమకాలీన సమాజంలో ఇటువంటి సాహిత్యం ఆదరింపబడు తుందంటే! ప్రజలు మార్పుని కోరుకుంటున్నారని భావించవచ్చు. ధనవంతులున్న సీమలో వేటాడి వెదకినా నేటి నిరుపేదల నిజరూపు కనబడదని కవి తెలియజేశారు. ఇక్కడ సీమ స్థితి గతులు వెల్లడి అవుతున్నాయి.

స్త్రీ - శ్రమజీవనం :

"అటుకుల దంపకమ్మున
మహాశ్రమ దాయకము
అగ్గిరేగు గుప్పిట
ఉడికించి వడ్ల, నొక పెద్ద పెనమ్మున వేసి
రోటిలో పిటపిటలాడ దంచవలె
పీకల మీదుగనుండు
నల్గు రొక్కటి తరువాత నొక్కటి
చకాచక పోటులు వేయగావలెన్"

(పెన్నేటిపాట, పుట - 50)

స్త్రీలు అటుకులు దంపడానికి ఎంత శ్రమపడి దంచుతారో పై గేయంలో కవి తెలియజేశారు. అగ్గిమీద పెనంలో వేయించి, వేడివేడిగా ఉన్న వడ్లను వెంటనే రోటిలో వేసి నలుగురు స్త్రీలు రోకళ్ళతో వెంట వెంటనే పోటువేసి దంచుతారు. ఆ సమయంలో ఆ స్త్రీల పరిస్థితిని కవి ఈ కింది గేయంలో వర్ణించారు.

"చేతులు బొబ్బలెక్కె,
నలసెన్ బదముల్ దగవుట్టె
గుండెలున్ కూతలు వెట్టె
రక్తము రగుల్కొనె
ముక్కుల నూపిరాడుటే
మోతగనుండ
కన్ను లరమోడ్పులకుం దగవయ్యె,
ఱెప్పపాటే తడవైన

రోకలి పెరిల్లున
రెక్క శరించు రక్కునన్"

(పెన్నేటిపాట, పుట - 50)

అటుకులు దంపే స్త్రీల చేతులు బొబ్బలెక్కుతాయి. వారి గుండె నుండి ఉచ్ఛ్వాసనిశ్వాల శబ్దం వెలువడు తుంది. శరీరంలో రక్తం వేడెక్కుతుంది. వారికి ఊపిరాడ డమే కష్టంగా ఉంటుంది. అటువంటి రెప్ప పాటు కాలంలోనే స్త్రీలు రోకటిపోటు వేసి, తీస్తుండాలి. ఈ విధంగా స్త్రీలు ఒక్క క్షణం కూడా ఆగకుండ చేయి మార్చి మార్చిదంచుతుంటారు.

"నిప్పు చెఱుగు నెండ! దుప్పటే పైకప్పు
మూడు ప్రొవ్వులందు ! మొద్దు మంట
వాయిమీద వాయి! వడి దంపక మ్మింక
చెప్పనేల వారి! తిప్పలంత!"

(పెన్నేటిపాట, పుట-51)

దుప్పటి మాత్రమే పైకప్పు గాగల, నిప్పులు చెరిగే ఎఱ్ఱటి ఎండలో మూడు పొయ్యిలలో గల మొద్దు మంటలో వేయించబడి వాయి మీద వాయిని వడివడిగా దంపే స్త్రీల తిప్పలు చెప్పనలవికానివి. ఆ విధంగా దంపు తున్న స్త్రీలలో గంగమ్మ మాత్రమే చాలా చిన్నదట. ఆమె ఆ వేడిని తట్టుకోలేకపోతుంది అప్పుడు ఒక పెద్ద ముత్తైదువ గంగమ్మను కొంతసేపు సేద దీరమని చెబుతుంది. రంగన్నకు అన్ని విధాల చేదోడు వాదోడుగా ఉండాలని గంగమ్మ భావిస్తుంది.

అతని ఆదాయం అంతంత మాత్రమే. అందువల్లే గంగమ్మ కూడా శ్రమచేస్తుంది. ఒక రోజు గడవడానికి శ్రామిక జీవనం గడిపే స్త్రీలు ఎంత కష్టపడుతున్నారో తెలుస్తుంది.

భాషాంశాలు :

పెన్నేటిపాటలో సీస పద్యాలున్నాయి. ముత్యాలసరాల ఛందస్సు ప్రయోగింపబడింది. కవి ఎక్కువగా వృత్యను ప్రాసాలంకారాన్ని ఉపయోగించారు. ఈ కావ్యంలో శబ్దాలంకారాలు ఎక్కువగా ప్రయోగింపబడ్డాయి. అనేక మాండలిక పదాలున్నాయి.

వృత్యనుప్రాసాలంకార :

ఒకే అక్షరం అనేక సార్లు ఆవృతమైన వృత్యను ప్రాసాలంకారమగును.

ఉదా : "అంగముల నిగ నిగ సా
రంగముల లగువు బిగువు రంగుల సొగసున్"

(పెన్నేటిపాట, పుట-25)

పై పద్యంలో 'గ' అనే అక్షరం అనేక సార్లు ఆవృతమైంది.

మాండలిక పదాలు :

ఔతుఖానా	- స్నానాల గదిలో ఉంచే నీళ్ళతొట్టి
మహడీ	- మేడ
దస్రము	- ప్రామిసరీ నోట్ల కట్టలు
దూడ వయస్సు	- పసితనం, లేతవయసు
కొట్టము	- పాక
కణజం	- ధాన్యం నిల్వ చేసేది
ఆయకము	- తనఖా
మడక	- నాగలి
నల్తూము	- నాలుగు తూములు
పొంత	- పొయ్యి పక్కన మంట తగి లేట్టుగ పెట్టిన కుండ
మిరప గింజలు	- మిరియాలు
జీవాలు	- గొఱ్ఱెలు, మేకలు
పాతర	- ధాన్యం నిల్వచేసే నేల మాళిగలు
లోటా	- పంచపాత్ర, గ్లాసు, టంబ్లరు
మాల పున్నమి	- మహాలయ అమావాస్య
కనుమ	- కొండ దాటడానికి గల ఇరుకు దారి
కలివి కాయలు	- సీమ వాక్కాయలు
కసవు	- చెత్త
రేణు కాయలు	- రేగు పళ్ళు

ఈ విధంగా పెన్నేటిపాటలో అనేక సామాజికాంశాలతో బాటు, చరిత్ర, ఛందస్సు, అలంకారాలు, రసము, భాష మొదలైనవి పరిశీలించదగిన అంశాలున్నాయి. సమాజంలో ఇటువంటి పరిస్థితులు నెలకొని ఉన్నాయి. అందువల్లే ఈ కావ్యం వెలువడి దశాబ్దాలు గడిచినా, పాఠకుల చేత ఆదరింపబడుతుంది. అంటే సమకాలీన సామాజికాంశాలు ఈ కావ్యంలో పొందుపరచబడ్డాయని వ్యక్తమవుతుంది. ఆనాటి నుండి నేటి వరకు సీమలోని నిరుపేదల గుండెచప్పుళ్ళు వినిపిస్తూనే ఉన్నాయి. శ్రమదోపిడీ జరుగుతూనే ఉంది. విద్వాన్ విశ్వం సీమ ప్రాంతంలో అభివృద్ధిని ఆకాంక్షించి ఈ రచన చేశారు. అయినప్పటికీ ఈ కావ్యంలోని వివిధ అంశాలు వెనుక బడిన ప్రాంతాలన్నింటికి అన్వయించుకోదగినవి. విద్వాన్ ఆకాంక్ష నెరవేరాలని ఆశిద్దాం.

ఉపయుక్త గ్రంథాలు

1. కృష్ణకుమారి, నాయని. 2000. తెలుగు జానపద విజ్ఞానం సమాజం - సంస్కృతి - సాహిత్యం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం, హైదరాబాదు.
2. కృష్ణమూర్తి, భద్రిరాజు. భాష - సమాజం - సంస్కృతి. 2014. Neelkamal publication, Hyderabad.
3. విద్వాన్ విశ్వం. 2009. పెన్నేటి పాట. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్.
4. సుబ్బారావు, టి.వి. 2013. తెలుగు వీరగాథా కవిత్వం. శ్రీకృష్ణదేవరాయ రసజ్ఞ సమాఖ్య, బెంగుళూరు.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (3) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

చిద్రమైన జీవితాలకు ప్రతిరూపం "కాలంబు రాగానే.."

– డా॥. జరుపుల రమేష్, హెడ్ & అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం,
ఎస్.ఆర్. & బి.జి.యన్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి) ఖమ్మం.

"In my opinion two things are infinite one is universe and the second one is human stupidity. Doubtful in the case of universe but not about human stupidity" అని ప్రముఖ సైంటిస్ట్ అల్బర్ట్ ఐన్‌స్టీన్ ఒక సందర్భంలో తన అభిప్రాయాన్ని వెలిబుచ్చాడు.

మానవ జీవితానికి అవివేకం అజ్ఞానానికి మారుపేరు. చరిత్రలో అన్ని దశలలో ఈ అజ్ఞానం వెర్రితలలు వేసిన సందర్భంలో వివేక వంతులు, విజ్ఞానులు అనేక పోరాట రూపాల్లో చేసిన ప్రయత్నాలు, కొన్ని సందర్భాలలో శతాబ్దాలు, మరికొన్ని సందర్భాలలో దశాబ్దాల సమయం పట్టింది.

ప్రపంచీకరణ ప్రభావంతో సంకెళ్ళు తెంచుకొని వినీలాకాశంలో భావప్రసారాలు విస్తరించుకొంటున్న తరుణంలో జీవితం వెయ్యేళ్ళు వెనక్కి చూసుకోవలసిన అవసరాన్ని ఈ నాటి కాలపు మనుషులు కల్పిస్తున్నారు. మనిషి సాటి మనిషితో మాట్లాడే కాలం పోయి హత్య చేసే కాలం దాపురించింది. మానవత్వం మంటకలిసిపోయింది. "మనిషి పుట్టినప్పటి నుండీ దాడులూ చంపుకోవడాలే వేల సంవత్సరాల మానవజాతి చరిత్రలో రక్తసిక్తంగా లిఖించబడింది. మనిషి పుట్టింది ఎంత నిజమో మనిషిగా ఇంకా ఏర్పడలేదనేదీ అంతే నిజం" అంటూ అనిశెట్టి రజిత 'కాలంబు రాగానే..' ముందుమాటలో పేర్కొన్నారు. నిజానికి మనిషికి సంఘంతో అవినావభావ సంబంధం ఉండాలి. మానవుడు అనాగరికం నుండి నాగరికంలోకి అడుగుపెట్టానని ప్రకటించాడు. ఎన్నో యుద్ధాలు చేశాడు. ఎన్నో ప్రయోగాలు చేశాడు. చంద్రమండలం పై అడుగు పెట్టాడు. విశ్వానికి తెలియని రహస్యాలనే కనిపెట్టానని ఆనందపడ్డాడు. మనిషి ఆహారం లేకుండా మందులతో బతుకొచ్చు అన్నారు. మనిషి దేవుడ్ని శాసించే శాసనాధికారం కావాలన్నాడు. ఒక మీటతో ప్రపంచనంతా తన ఆధీనంలోకి తెచ్చానన్నాడు. సృష్టికి తానే మూలం అన్నాడు.

కానీ, ఏమీ మారింది, అనాగరికం నుండి నాగరికంలోకి వస్తే 'నాగరికత' మారలేదు. 'సంఘజీవి' అని అంటుంటే కాలం తనలో తాను నవ్వుకోవడం మారలేదు. సృష్టికి తానే మూలం అంటుంటే 'పంచభూతాలు' నవ్వడం మారలేదు. నిచ్చెన మెట్ల సమాజంలో అందరూ సమానులే అంటుంటే పెదవాడి పెదవి నవ్వడం మారలేదు. రాజ్యాధికారం వికేంద్రికరణ అంటే 'పసివాడి' నవ్వు మారలేదు. ఏమీ మారింది, బ్రూణ హత్యలు మారలేదు. లైంగిక దోపిడి మారలేదు. అధికారంతో నిజాలను దాచడం మారలేదు. ప్రియాంక, భూమికల నిజాలను దాచిన ఖాకీ పనితీరు మారలేదు. నిజాలను దాచిపెట్టి, అబద్ధాన్నే 'నిజం' అని ప్రకటించండం మారలేదు. పైవన్నీ నిజాలు కావు, అబద్ధాలని నిరూపించిన కవితా సంకలనమే "కాలంబు రాగానే.." బ్రిటన్ కవి లిట్టన్ స్టాచీ అన్నట్టు "మంచి జీవితం జీవించడం ఎంత కష్టమో, మంచి జీవిత చరిత్ర రాయడం కూడా అంతే కష్టం" అనే మాటకు సమాధానమే ఈ కవితా సంకలనం.

కవిత సంకలన నేపథ్యం :

ఈ కవిత సంకలనాన్ని డిశెంబర్ 03 తారీఖు నాడు వరంగల్ ఆర్ట్స్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సంకలనంలో 35 కవితలు, నాలుగు ముందుమాటలు ఉన్నాయి. ఈ కవితలన్నీ కూడా భూమిక, ప్రియాంకల జీవిత చిత్రణ లోగిల్లోనే చిత్రింపబడింది. భూమిక, ప్రియాంకలు మూడు చెక్కలపల్లి ఆశ్రమ పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువు

కుంటున్నారు. ఇరువురు ఒకరోజు ఇంటిదగ్గర నుండి పాఠశాలకు రావడం ఆలస్యమైతే మాట్రిన్ వారిని పాఠశాల లోకి రానీయకపోవడంతో తిరిగి ఇంటికి వెలుతుండగా నవంబర్ 24న దారిలో వారిద్దరు అదృశ్యమయ్యారు. పర్వతగిరి పోలీసు పరిధిలో మిస్సింగ్ కేసు నమోదు అయింది. సరిగ్గా నెల రోజుల్లో డిశెంబర్ 27 న ఖాదర్‌పేట గుట్ట పై భూమిక, ప్రియాంకల శవాలు బడటపడ్డాయి. ఆ కోణంతో ఈ కవితా సంకలనం బంజారా రచయితల సంఘం ఆధ్వర్యంలో రావడం జరిగింది.

'కాలంబు రాగానే..' కవితలు - సామాజిక విశ్లేషణ:

''ఒక్క నెత్తుటి చుక్క కూడా నేల రాలకుండా సమాజంలో విప్లవాత్మక మార్పులు తేగలిగే శక్తి ఒక్క ప్రజాస్వామ్య వ్యవస్థకు మాత్రమే ఉంది అంటారు ఆధునిక భారతదేశ నిర్మాతల్లో ఒకరైన డా.బి.ఆర్. అంబేద్కర్. అది ఆయన స్వప్నం కూడా. భిన్న జాతులు, తెగలు, మతాలూ కులాలు, సంస్కృతులు వాటి ప్రాతిపదికన ఏర్పడ్డ అసమానతల దొంతరలతో ఉన్న భారతీయ సమాజానికి ప్రజాస్వామ్యం ఒక్కటే శరణ్యమని ఆయన గట్టిగా భావించారు. ఆ మేరకు ఆయన నేతృత్వంలో రూపొందిన రాజ్యాంగంలో అనేక రక్షణలను పొందుపరిచారు. కానీ గడిచిన అరవై ఏళ్ళలో మన పాలకుల ప్రజాస్వామ్యానికి విలువలేకుండా రాజ్యాంగం పట్ల గౌరవం లేకుండా చేసారు. ఇప్పుడు ఆ స్వప్నం ధ్వంసమైపోయింది. ఇవాళ ప్రజలు ఆ ప్రజాస్వామ్య విలువలను కాపాడడం కోసం రాజ్యాంగాన్ని రక్షించు కోవడం కోసం నెత్తురోడి పోరాడవలసి వస్తోంది. ప్రజలకు ధర్మకర్తగా ఉండవలసిన ప్రభుత్వం మీద ప్రాణాలకు తెగించి పోరాడవలసి వస్తోంది. అదీ ఇప్పటి విషాదం'' అని మలుపు సంపాదకవర్గం భావించింది. కాలంబు రాగానే.. పుస్తకాన్ని చదువుతున్నప్పుడు పై అంశాలనే వాస్తవ కోణంలో చిత్రీకరించినట్టు తెలుస్తోంది.

''ఆధునిక విజ్ఞాన శాస్త్రం, అన్ని రంగాల్లోనూ శాఖోప శాఖలుగా విస్తరించి అంతులేని సంపదను సృష్టిస్తున్న ప్పటికీ, ఈ నాటి శ్రమకు ప్రతిరూపాలైన రైతులు, కార్మికులు, గిరిజనులు ఇంకా తమ కనీస జీవితావసరాల కోసం వెదుకులాడుతూనే ఉన్నారు. తిరగబడుతున్న శ్రమజీవి అణచబడుతూనే ఉన్నాడు. ఒకప్పుడు బానిస గానూ, అర్ధబానిసగానూ, కూలీగానూ, కార్మికునిగానూ, వివిధ వృత్తులలో ఉన్నప్పటికీ అనేక విధాలుగా అణచబడ్డాడని'' అక్కినేని చంద్రరావు అభిప్రాయపడ్డాడు.

ఇందులో ఒక్కొక్క కవి రాసిన కవితలు మనసును సుదూరం ప్రాంతంలో తీసుకొని భూమిక, ప్రియాంకలను చూసిన బాధను, హత్యచేయబడ్డారనే నిజాలను ప్రతీకాత్మకంగా చిత్రీకరించారు.

శ్రీనివాస్ రాసిన ''ఇంకొందరు తండా పువ్వులు'' కవితలో

''తండంటే,
దట్టమైన ప్రేమ పొదల గుంపు
కాకి ప్రేమల జాడ, తండంటే
తండంటే తంగేడు పూలనవ్వు!''

(కాలంబు రాగానే..పుట:26)

అంటూ తండా నిజాయితీని, సామాజిక వాస్తావన్ని చిత్రీకరించాడు. ప్రపంచంలో 'పువ్వు'ను పూజించే దేశం, రాష్ట్రం తెలంగాణం అయితే, మొలకలను పూజించేది 'బంజారులే'. ఇలానే..

''తండాలో
తలదూర్చిక
రాజ్యం టంకశాలలో కురిసే
పైసల వర్షానికి
ఆమె...సరుకే!
అంగాంగం అలకరించి, అంగట్లో ఊరించే,
దిగుమతి సంస్కృతి లైంగిక వస్తువే!...
మగాళ్ళు అంతరిస్తున్నారు
మృగాళ్ళు విస్తరిస్తున్నారు'' అంటూనే
అదృష్టవశాత్తు, అమ్మకడుపులోంచి

అవని చేతిలో పడితే, ఆపపిల్లలకు
నాన్నకలకు సంధి కుదిరితే, గుడ్లమ్మ
కూనల, చెత్తకుండి కలచెదిరి పోతుంది'' అనే సామాజిక వాస్తవాన్ని తెలియజేశాడు.

కారల్‌మార్స్ ''మానవుల అస్తిత్వాన్ని నిర్ణయించేది వాళ్ళ చైతన్యం కాదు సరికదా, వాళ్ళ సాంఘిక అస్తిత్వమే వాళ్ళ చైతన్యాన్ని నిర్ణయిస్తుంది'' అన్నారు. కాని మానవుడు అధికారం బలంతో జంతువు కన్న బహిర్గతంగా మారాడు. దానిని ఆపడానికి ఉన్న అధికారం కండ్లకు గంతులు కట్టుకుందనే వాస్తవాన్ని శ్రీనివాస్ పై కవిత ద్వారా సమాజాన్ని హెచ్చరించారు.

ప్రజాస్వామ్య భావాలు అభివృద్ధి చెందిన తర్వాత కుల రహిత సమాజాన్ని ప్రజలు కలగన్నారు. విద్య, విజ్ఞానాలు అభివృద్ధి చెందిన తర్వాత కులం మతం వాటి స్వభావాలు తగ్గుముఖం పట్టాలి. కానీ, మనదేశంలో ఇందుకు భిన్నంగా కులం, మతం, తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ వస్తున్నాయే తప్ప, అది అంతరించలేదు. అది మారనంత కాలం భూమిక, ప్రియాంకల లాంటి పసిమొగ్గలకు జరిగిన హత్యలు, లైంగిక దోపిడిలో మార్పు రాదు.

మహాత్మాగాంధీ గారు 'భారత స్త్రీ ఎప్పుడైతే ఒంటరిగా అర్ధరాత్రి తిరుగుతుందో అప్పుడే దేశానికి స్వాతంత్ర్యం వచ్చినట్టు' అని అన్నారు. కానీ నేడు మనదేశంలో ఏమీ మారలేదు. పై మాటలు చెప్పుకునేడానికి మాత్రమే వాడుతున్నాము తప్ప, ఆచరణలో, ఆలోచనలో వాటిని స్వీకరించడంలేదు. వ్యక్తి చూసే తీరు మారలేదు.

'' వేగంగా మార్పులు జరుగుతున్న కాలం ఇది. కాని స్త్రీలు ఎదుర్కొంటున్న వివక్ష ఒత్తిడిలో మాత్రం మార్పు లేదు. ఇప్పటివరకు ఎంతమంది అభ్యుదయ వాదులు స్త్రీవాదులు గొంతెత్తి అరిచినా ఆకాశంలో సగమై నినదించినా ఆధిపత్య భావజాలాలు కొత్తకొత్త ముసుగుల్లో స్త్రీలను వంచనకు, పీడనకు దోపిడికి గురిచేస్తూనే ఉన్నాయి. జీవన వ్యయం, వేగం పెరిగిన కార్పోరేట్ ప్రపంచంలో స్త్రీ కెరీర్ పోరాటం చేస్తూనే కుటుంబ బాధ్యతలు మోస్తూ చాకిరీచేసే మామూలు గృహిణిగా ద్విపాత్రలు మరింత కష్టంతో పోషిస్తుంది. ఈక్రమంలో జీవితం యాంత్రికమై శూన్యంలో పోరాటమై మనసంతా అస్తిత్వవేదనామయమై ఎన్నో రాహిత్యాల మధ్య స్త్రీ మునిగిపోతున్నదని'' డా. ఎస్.రఘు గారి అభిప్రాయ పడ్డారు.

ఈ సమాజంలో 'సామ్రాజ్యవాదుల దుష్టవాస్తాలు పడనిచోటు లేనట్లే' అనే భావనలో కిరణ్ నాయక్ రాసిన ''తల్లి మనసు'' కవితలో చెప్పాడు. కవితలో ''అదే రోజు సాయంత్రం / తల్లి కోడితో రావలసిన కోడిపిల్ల మాయ మయ్యిందంటూ'' వాస్తావాన్ని చిత్రించాడు. నిజ జీవితంలో కోడిపిల్ల రాకపోతే తల్లి ఎంత వేతుకులాట చేస్తుందో, అవతలి వైపు ఏ క్రూరమృగం ఉన్నా, ప్రాణాలను తెగించి ఎంత పోరాటం చేస్తుందో మనకు తెలిసిందే. కానీ ''హంతకుల్ని తన రెక్కల్లో పొదపుకుని కాపాడిన రాజ్యం విలాసాల్లో మునిగింది'' అన్నప్పుడు అధికారం, డబ్బులు లేని మనం ఏమీ చేయగలం అనే ప్రతీకను వ్యక్తం చేశారు.

నిజ జీవితంలో ప్రతి వ్యక్తి / వ్యక్తులు మనుషుల కంటే జంతువులను, లేదా కుక్కలను ప్రేమిస్తుంటారు. మనిషి అవసరాన్ని బట్టి అవకాశాన్ని బట్టి మారుతుంటారు. కానీ వాటికి పెంచిన విశ్వాసం ఉంటుంది. దాన్ని కవి ఈ కవితలో కండ్లకు కట్టినట్టు చూపించారు.

''ఆడబిడ్డల ఆచూకి కనిపెట్టని
నీతి లేని ఖాకీ కుక్క...
ఖాకీ ఎంత నీతి గల్లదో అని
నీతి గల్ల ఊర కుక్క..'' అని చెప్పారు.

ఈ కవితలో అంతర్నిగూడంగా దాగివున్న వాస్తవాన్ని చిత్రించారు. సమాజంలో సామన్య వ్యక్తి నుండి ధన వంతుడి వరకు పోలీసులను రక్షణగా భావిస్తుంటారు. జీవితంలో ఇదే జరుగుతూ వచ్చింది.జరుగుతుంది. కానీ ఈ కవిత సంకలంలో మాత్రం ఖాకీ కుక్క కన్న ఊర కుక్క ఎంతో నయం అని విశదీకరించారు.

డా. రాజారాం రాసిన ' యాగం మొదలైంది' కవితలో...

" ఇవ్వాళ ఎవరినోల చూసిన/ హత్యచేయబడ్డ మీ పేర్లే/ పత్రికలలో/ మీ హత్యల కథనాలే/ మాట్లాడే వాళ్ళు మాట్లాడుతున్నారు....అంటూనే

"ఇద్దరి హత్యలను / నలుగురి బాధను / నాలుగు కోట్ల మంది/ తమవి అనుకోవాలంటే ఎట్లా/ హత్య చేయబడ్డ వాళ్ళు / తమ కులం వాళ్ళు / తమ జాతి వాళ్ళు / తమ మతం వాళ్ళు / కారు కదా? ! / మనవాళ్ళైతే కాని / మన హృదయాలకు / స్పందనలు రావు/ అంతగా ఎదిగిందీ సమాజం" (పుట: 50) అంటూ మరొక్క నూతన నమసమాజాన్ని కోరుకుంటూన్నారని ఈ కవితలో తెలియజేశాడు.

బూరం అభినవ్ "పోరు ప్రతీకలు" లో

"దోపిడి వర్గ ప్రతినిధి / 'మనోడు' కాలేడనీ /నిబద్ధత లేని నాయకులు /యుద్ధంలో నిలువలేరనీ / సామాజిక స్పృహలేని / వర్గపోరు దొంగల పక్షమేననీ/రాజీలేని ప్రజా పోరుకు / సిద్ధాంత భూమికలయినాయి

షీటీంలు, నిర్భయ చట్టాలు/కలిగినోడి చుట్టాలనీ / పెద్ద.. మంత్రులు, పెద్దపెద్ద సార్లు / పెద్ది రెడ్లను తాకలేరనీ / తెలంగాణ దొరతనాన్ని / పరిచయం చేసే ప్రతీకలయినాయి/ హంతకులు అధికార పక్షమయితే/ పోలీసులు హంతకుల పక్షమనీ/ ప్రజాపక్షం కరువైన చోట/ దళారులు దొరల పక్షమనీ/ఉద్యమ వెలితిని తీర్చే

వెలుగురేఖల రాక కోసం/ఎదురుచూసే... సందర్భ మైనాయి" (పుట:53)

ప్రపంచంలోని పేదరికమంతా ఆడవాళ్ళ బతుకుల్లోనే చూడవచ్చు. ఆ నిర్భాగ్యతను ఏమని నిర్వచించాలో తెలయదు. సమాజంలో జరిగే అత్యాచారాలకకు బలికాబడే సమూనాలూ స్త్రీలే. దీన్ని ఏ విధంగా నిర్మూ లించాలో తెలియదు. విష కీటకాల నడుమ పాముల బుసబుసల్తో కాట్లేసి చుట్టుకొని మింగేస్తుంటే హాహాకారాలు ఆర్తనాదాలతో అంతరించిపోతున్న సగం మానవజాతి అవశేషాలూ... కాలిపోతున్న ఉద్యానవనాలూ ఆడవాళ్ళే.

జైసింగ్ రాథోడ్ రాసిన ' పద్నాల్గేండ్ల స్వప్నాలు' ఖాదర్ పేట గుట్ట / గుండె పగిలిందా/ పర్వతగిరి మేఘూలకు / చిల్లులు పడ్డాయా/ ప్రకృతి బోరున విలపిస్తుంది/ దు:ఖం ప్రవహిస్తుంది/ పద్నాల్గేండ్ల స్వప్నాలను/ కళ్ళారా చూడాలని ఆశపడ్డ భవిషత్తును/ చెల్లా చెదురు చేసింది ఎవరు" (పుట: 58)

బాదావత్ రాజు "ఇట్లు మీ భూమికా, ప్రియాంకలు" కవితలో " ఓ! మానవ సమాజమా / నిరంతర కాల ప్రవాహంలో జరిగిన / అత్యాచార హత్యల లిస్టులో / మా సంఖ్య ఎంత? / చరిత్రలో ఎందరో తల్లులు / అక్కా చెల్లెల్ల లాగే / అఘూయిత్యాలకు గురికాబడ్డ / శరీరాలు / మావికాదు / స్త్రీ జాతివి / పురుష జాతిని కన్నవాళ్ళవి / బాధ ఇప్పుడు / మాది కాదు / కాలం రెండుగా / చీలిపోవాలి / భూమిక ప్రియాంకల / ముందు / ఆ తరువాత...అని ఈ సమాజాన్నికి కొన్ని సవాళ్ళను ముందుంచాడు.

అన్వర్ " ఒక కుక్క - పలు రాజకీయాలు"లో "ఎంతైనా కుక్కలు కుక్కలే/ నాయకులు నాయకులే / భూమిక ప్రియాంకలు అన్యాయంగా బలైన సమ్మక్క - సారక్కలు" అంటూ మానవుడికి పశుపక్ష్యాదులకు తేడాను చూపించాడు. సహజంగా పశుపక్ష్యాదులు వాటి పిల్లలను, తమ జాతి పిల్లలను ప్రేమగా చూసుకుంటాయి. కానీ ప్రపంచీకరణ సమాజలో మానవుడు ఆ విషయాన్నే ఎక్కడ మరుగున పడేశాడు.

సంజీవ్‌దేవ్ "ఏమి నేర్చుకొన్నాడు మనిషి? పుట్టేంత వరకు తల్లిగర్భంలో అధోచేతనావస్థలో ఉండటం నేర్చు కొన్నాడు. ఇంకేమి నేర్చుకొన్నాడు? పుట్టిన తరువాత మరణించేదాకా బ్రతికివుండటం నేర్చుకొన్నాడు. బ్రతకటం అయిన తరువాత చచ్చిపోవటం నేర్చుకొన్నాడు. వీటన్ని టినీ మనిషి మాత్రమే నేర్చుకోలేదు. మనిషి కానట్టి ఇతర జీవులు కూడ నేర్చుకున్నాయి" అని అభిప్రాయపడ్డాడు.

మానవ జీవన గమనంలో సుఖదు:ఖాలు, బంధాను బంధాలు, మమతానురాగాలు కేవలం మానవులకీ, మానవుల మధ్యేకాదు, మానవేతరమైన పశుపక్ష్యాదులతో పాటు, అనేకాంశాల పై వాటిని పెంచుకుంటారు. అవన్నీ తన వెంటరావని తెలిసినా, అవన్నీ తమవేననే తపన పడుతుంటారు. వాటిని మనం సొంతం చేసుకోవాలనుకున్నా వాటి గమ్యాల్ని అవి చేరుకుంటాయి. చివరికి మళ్ళీ మానవులు ఒంటరిగానే అన్నింటిని వదిలేసి పోవలిందే. కానీ ఈ కాలంలో మానవుడు జంతువుల కంటే అథమంగా ప్రవర్తిస్తున్నారే భావాన్ని ఈ కవులు వ్యక్తం చేస్తున్నారు.

జోద కోబల్ " కృతజ్ఞున్ని" "అరాచక రాజ్యంలో / ప్రతీది పోరాటమైన చోట/ నన్ను రణరంగంలో / నిలబెట్టి నందుకు / మీకు కృతజ్ఞున్ని" అని అడిగే ప్రశ్నే సమాజానికి వదలిన వైనం కనిపిస్తుంది.

వరవరరావు "నేను చెప్తూనే ఉంటాను..." కవితలో " మరేం లేదు/ ఏ రాజుకూ రాజ్యానికీ కాదు/ మా ప్రాణానికి మేం పౌరులమని గుర్తించాం/ మృత్యువు తథ్యమని తెలిసి ధిక్కారం నేర్చుకున్నాం/ కష్టం చేస్తాం ఆల్చిప్పల్ని కత్తిరిస్తాం/ ప్రతి ముక్కా ఒక భాగం కాదు/ పరిపూర్ణ మౌక్తికమవుతుంది/ పరాన్నభుక్కులం కాని మేం/ యమునికైనా ఎందుకు భయపడాలి" (వరవరరావు కవిత్వం. 2. పుట : 582) 1990 నాటి కాలం నాడే ఇప్పుడు జరుగుతున్న సంఘటనలను చిత్రింకరించాడు.

వరవరరావు " ఆ ఇద్దరూ" లో " నేనివ్వాళ/ ఈ ఇద్దరు బాలికలను/ ఒకరు భూమి, ఒకరు ఆకాశం అని అంటాను/ భూమి మీద పోరాటంలో/ ఆకాశన్నంటే స్వప్నాల్లో / ఈ భూమికలను ఆవిష్కరించుకుంటాను/ ఈ ప్రియాంక చంద్రవంకలను కాపాడుకుంటాను/ అదృశ్యమైన బాలికల పురైనా/ రక్తమోడుతున్న చెయ్యినీ/ ఊహగా శ్రమగా మలచుకొని/ అత్యాచాల హత్యాచార/ నేరవ్యవస్థను బోనులో నిలబెడతాను/ చిదిమేయబడిన ఆ బాలికల/ భవిష్యత్ స్వప్నాల/ సాక్షిగా ఈ రాజ్యాన్ని/ శిక్షిస్తాను/ అప్పుడు ఈ భూమి ప్రియమైన ఒడి/ నూతన మానవ శిశువు రూపొందే / భూమిక అవుతుంది" (పుట:97) అని అంటాడు. ఈ కవితలో రానున్ను తరాన్ని, వారు చేయాల్సిన గొప్ప పనులను, ఆలోచలను ప్రశ్నలుగా కవి ఈ కవితలో చిత్రించాడు.

మన కార్మికులు, కర్షకులు, చేతివృత్తిదారుల కష్టం వల్లే మనదేశం ఈనాడు ఉన్నత స్థితికి చేరుకుంది. దేశంలోని ప్రతి పౌరుడి భాగస్వామ్యం ఉండేలా మనం నవీన భారతాన్ని నిర్మిస్తున్నాం. శాంతి విలసిల్లే వాతావరణంలో ప్రతీ పౌరుడు ఆత్మగౌరవంతో హుందాగా నివసించే వనరులు పుష్కలంగా ఉండే దేశాన్ని మనం రూపొందిస్తున్నాం. ప్రజాస్వామ్య పద్ధతుల్లో అన్ని సమస్యలకు పరిష్కారం చూపించే భారతావనిని తయారు చేస్తున్నాం. ప్రతీ పౌరుడికి ప్రాథమిక హక్కులు అందే దేశ నిర్మాణం జరుగుతోందని మనం ప్రకటించుకుట్టున్న తరుణంలో ఇలాంటి సంఘటనలు జరగడం బానిసత్వ విధానాన్ని తెలియజేస్తుంది.

ఈ తరంలో జరుగుతున్న స్త్రీల పై దాడిని చూస్తే మనం ఏ సమాజంలో బతుకుతున్నామో అనే ప్రశ్న ఎదురౌతుంది. మారుతున్న సమాజంలో మారడం, అభివృద్ధి చెందుతన్న దేశంలో చెందడం ఏ కోవకు వస్తాయో ఆలోచించాల్సిన బాధ్యత మనందరి పై ఉందని ఈ కవితలు పుస్తకం తెలియజేస్తుంది. ఇప్పటి వరకు హంతుకులనే పట్టుకోని సమాజాన్ని చూసి గర్వపడాలా! సిగ్గుపడాలా! తెలియడం లేదు.

జీవన పోరాటంలో నలిగిపోతున్న మేథోసంపద, పోరాట మార్గాన్ని మార్చుకోవాలి. రాజ్యహింసకు హింస ప్రతిరూపం కాకూడదు. ప్రజలు సమాయత్తంగా ఉంటే పోరాటం ఏ రూపమయినా ధరిస్తుంది. కాని అత్యంత ఆధునిక ప్రపంచంలో, ప్రజా నిరసన ప్రజాస్వామ్య పద్ధతి వరకే పరిమితమవుతున్నది. వర్తమాన ప్రపంచ అనుభవం ఇదే చెబుతోందని ఈ నాటి తరం మేథవులు ఆలోచిస్తున్నారు.

దోపిడీ వ్యవస్థను కాపాడటానికి పెట్టుబడిదారీ రాజ్య వ్యవస్థ, తన ఆయుధాలను ప్రయోగిస్తూనే ఉంటుంది. గతంలో ఇదే జరిగిందని" అక్కినేని రామచంద్రరావు అభిప్రాయపడ్డాడు. ఇప్పుడు హంతకులనే కాపాడటానికి రాజ్యమే తన బలగాన్ని ప్రయోగిస్తుందని ఈ పుస్తకం చెబుతోంది. "ఒక దేశ ప్రజల లేదా, సాంస్కృతిక తెగల లేదా, జాతి, మత సమూహాలను మొత్తంగా గాని, పాక్షికంగా గాని నిర్మూలించే ఉద్దేశంతో పాల్పడిన ఏమైనా ఈ కింది చర్యలు జాతి హననం కిందికొస్తాయిని" అరుంధతీ రాయ్ అభిప్రాయపడ్డారు.

"ఇంతేనా ఈ వ్యవస్థకున్న బాధ్యతాతనం/ మహిళకేమి జరిగినా అది వారి పాపకర్మ ఫలమేనా?/ ఇదేనా ఈ జాతి సంస్కృతిలో దాగి ఉన్న గొప్పగుణం/ స్త్రీమూర్తుల చిత్రాలకు పూజలు, భజన బాకాలు/ నిజజీవితంలో మగువలది నిత్య మృగాల్లతో పోరు యాతనలు/ నీలి చిత్రాలకు సరుకైన/ ముదితల ఆక్రందనలు/ అర్ధనగ్న అంగాంగ ప్రదర్శనలు/ బహిరంగ కోలాహలపు వేడుకలు/ అక్కరకు రాని/ ఆడవాళ్ళ రక్షణ చట్టాలు" అంటూ దాసరి సంజీవ్ కుమార్ తన ఆవేదనను వ్యక్తం చేస్తాడు. కొన్ని సందర్భాల్లో మన చట్టాలు ఉన్నాయా! ఇంకా మనం రాచరిక వ్యవస్థలో ఉన్నామా! ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నమో! అర్థం కాని స్థితిని ఈ కవిత చిత్రించింది.

అందుకే భూమిక, ప్రియాంకల హత్యలకు కారకులెవరు అని అనుకున్నప్పుడు ఈ సమాజం సమాధానాన్ని పదేపదే వెతుకుట్టుంది. అట్టి స్థితి నుండి బయడ పడాల్సిన అవసరాన్ని ఈ కవితల పుస్తకం తెలియజేస్తుంది. జయధీర్ తిరుమలరావు " బహిరంగంగా కేసును మార్చివేసిన యంత్రాంగం/ ఇప్పటికీ రహస్యం వీడలేదు. అది సజావుగా దాయబడుతుంది/ బహిరంగంగా చర్చించ బడుతుంది/ వారి మరణం వెనుక రహస్యం తొలగిపోయే దెప్పుడు/ మనమేమైనా చేస్తామా?" అని అభిప్రాయ పడ్డారు. మనమేమైనా చేస్తామా! అనే మాటలు ప్రతి పౌరుడ్ని ఆలోచించేలాగా చేసింది. కాబట్టి ఆ పసి ప్రాణాలకు జరిగిన అన్యాయాన్ని ఎదరించాలనో, పోరాడాలనో వారి కుటుంబం కోరుకోవడం లేదని ఈ పుస్తక ముందుమాటలో చెప్పారు. హంతకులెవరని తెలిస్తే గిరిజన సమాజం ఎలా ఉండాలో నెర్చుకుంటుందనే దోరణిని కోరుకుంటుంది.

"సామాజిక దొంతరలను తొలగించి/ సమతను కాంక్షించేవారు/ సమర శంఖం పూరించారు/ క్రొత్తగా ఎర్పడ్డ తెలంగాణాలో / న్యాయం అంగడి నరుకుయ్యింది/ అర్థాంతరముగా నిష్క్రమించిన మీ జీవితం / ఈ సమాజానికి గుణపాఠం కావాలని" కిషన్ కవితతో నేను ఈ వ్యాసాన్ని ముగిస్తున్నాను.

ఉపయుక్త గ్రంథాలు :

1. అరుంధతీ రాయ్. 2011. ధ్వంసమైన స్వప్నం. మలుపు ప్రచురణలు.
2. చంద్రరావు, అక్కినేని. 2017. మార్క్సిజం మార్గం2. శ్రీశ్రీ పింటర్స్. విజయవాడ.
3. డా. రఘు, ఎస్. 2017. సమన్వయం (సాహిత్య వ్యాసాలు). మనస్వి ప్రచురణలు: హైదరాబాదు.
4. డా. రమేష్, జరుపుల.2018. తెలుగు నవల - గిరిజన జీవిత చిత్రణ. ఆదిత్య ప్రచురణలు : ఖమ్మం.
5. డా. రాజారాం,జె. 2017. కాలంబు రాగానే...బంజారా రచయితల సంఘం. తెలంగాణా రాష్ట్రం.
6. వరవరరావు. 2017. వరవరరావు కవిత్వం2. స్వేచ్ఛా సాహితి. హైదరాబాదు.
7. శాస్త్రి,వి.ఎన్.వి.కె. 2018. ఆదివాసీ ఆత్మగానం. నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్, హైదరాబాదు.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (3) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

"చింతపల్లి ఉదయ జానకి లక్ష్మీ రచనలు – పరిచయం – పరిశీలన"

– దొరమ్ శ్రీధర్ బాబు
తెలుగు & ప్రాచ్య భాషా విభాగం,
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు.

– డా॥. కర్చవ్వ బలరామ్
తెలుగు & ప్రాచ్య భాషా విభాగం,
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు.

తెలుగు సాహిత్యంలో స్త్రీ వాద సాహిత్యం 1975 తరువాతనే ఒక నిర్ధిష్ట రూపం ధరించింది. పితృస్వామ్య వ్యవస్థలోని అనాగరిక ధోరణుల్ని ధిక్కరించవలసిన అవసరాన్ని గుర్తించడంతో స్త్రీవాద ఉద్యమం మొదలైంది. 1975వ సంవత్సరాన్ని ఐక్యరాజ్య సమితి మహిళా సంవత్సరంగాను, 1976 నుండి 1985 వరకు మహిళా దశాబ్దిగానూ ప్రకటించింది. స్త్రీల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు చేపట్టవలసిన ఆర్థిక సామాజిక రాజకీయ విధానాలను సూచిస్తూ ఎన్నోసార్లు అంతర్జాతీయంగా మహిళా సదస్సులు జరిగాయి. భారత ప్రభుత్వం 2001వ సంవత్సరాన్ని 'మహిళా సాధికారితా' సంవత్సరంగా ప్రకటించి మహిళా దశాబ్దిల్లో స్త్రీ సంక్షేమం కోసం సంక్షేమ పథకాలను ప్రకటించి కొన్ని కొత్త చట్టాలు చేసింది. అయితే వేల సంవత్సరాలు పురుషస్వామ్య వ్యవస్థలో నుండి స్త్రీలు తమ అస్తిత్వాన్ని వెతుక్కొనే పరిస్థితుల్లో గురజాడ అప్పారావు, కందుకూరి వీరేశలింగం పంతులు, కొడవటి గంటి కుటుంబరావు, చలం లాంటి ప్రముఖులు స్త్రీ జీవితాల గురించి చింతించి పరిష్కార మార్గాల కోసం ప్రయత్నించారు. కాని 1980 నుండి ప్రారంభమైన స్త్రీవాద సాహిత్యం అంతకు ముందు వచ్చిన రచయితల సాహిత్యానికి భిన్నమైంది. స్వీయ అనుభవ చైతన్యంతో జీవితాన్ని చూస్తూ స్త్రీ కోసం స్త్రీలే రాయాలన్న భావన క్రమంగా బలం చేకూరింది. నవల, కథ ప్రక్రియల్లో ప్రారంభమైన ఈ కొత్త ఒరవడి "బంది పోట్లు" కవిత ద్వారా కవిత్వరంగంలోనూ ఆరంభమైంది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో స్త్రీవాద కవిత్వానికి స్పందించిన విధంగానే ప్రకాశం జిల్లాలో కూడా మహిళా సాహిత్యమూర్తులు తమదైన శైలిలో స్పందించారు. 1990వ దశకం నుంచి ఈ జిల్లాలో కవయిత్రులు ప్రారంభమై దశాబ్ది కాలం నాటికి పతాక స్థాయికి చేరుకుంది. 2003వ సంవత్సరంలో నవంబరు నెల 16వ తేదీన ఒంగోలులో జరిగిన రాష్ట్ర స్థాయి మహిళా కవి సమ్మేళనంతో మరిం మంది మహిళలు సాహిత్య రంగంలో ప్రవేశించారు. తమ సాహిత్యాన్ని కవిత, కథ, కథానిక, శతకమ, నవలలకు విస్తరింపచేశారు. ఇప్పటి వరకు వచ్చిన వీరి సాహిత్యం స్త్రీల జీవితాల్లోని అన్ని పార్శ్వాలను తడిపింది. ప్రస్తుతం ప్రకాశం జిల్లా మహిళా సాహితీ మూర్తులను గురించి సంక్షిప్తంగా పరిచయం చేసుకొందాం.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో స్త్రీవాద కవిత్వానికి స్పందించిన విధంగానే ప్రకాశం జిల్లాలో కూడా మహిళా సాహిత్యమూర్తులు తమదైన శైలిలో స్పందించారు. 1990వ దశకం నుంచి ఈ జిల్లాలో కవయిత్రులు ప్రారంభమై దశాబ్ది కలం నాటికి పతాక స్థాయికి చేరుకుంది. 2003వ సంవత్సరంలో నవంబరు నెల 16వ తేదీన ఒంగోలులో జరిగిన రాష్ట్ర స్థాయి మహిళా కవి సమ్మేళనంతో మరింత మంది మహిళలు సాహిత్య రంగంలో ప్రవేశించారు. తమ సాహిత్యాన్ని కవిత, కథ, కథానిక, శతకం, నవలలకు విస్తరింపచేశారు. ఇప్పటి వరకు వచ్చిన వీరి సాహిత్యం స్త్రీల జీవితాల్లోన్ని అన్ని పార్శ్వాలను తడిపింది. ప్రస్తుతం ప్రకాశం జిల్లా మహిళా సాహితీ మూర్తులను గురించి సంక్షిప్తంగా పరిచయం చేసుకొందాం.

చింతపల్లి ఉదయ జానకిలక్ష్మీ - పరిచయం :

ప్రకాశం జిల్లా, దొనకొండ గ్రామంలో 1976వ సంవత్సరంలో తల్లిదండ్రులు కళ్యణి, రామ్ ప్రసాద్‌లకు జన్మించారు. ఉదయ జానకిలక్ష్మీ, బాల్యం నుండి విద్యపై ఆసక్తితో ఎమ్.ఏ., బి.ఈడి., పూర్తి చేశారు. సాహిత్య సేవ, సామాజిక సేవలను ప్రవృత్తులుగా కలిగిన రచయిత్రి. ఈ రెండింటినీ నెరవేర్చుకుంటున్నారు. సామాజిక సేవ పట్ల ఆసక్తితో 2011వ సంవత్సరంలో "వింగ్స్ ఇండియా ఫౌండేషన్" స్వచ్ఛంద సేవా సంస్థను నెలకొల్పి, అనాథలు, మహిళల కోసం తన వంతు సహాయం చేస్తున్నారు. అలాగే సాహిత్యం పట్ల ఆసక్తితో తెలుగులో కథలు, కవితలు, కథానికలు, వ్యాసాలు, నాటికలు వంటి ప్రక్రియల్లో రచనలు చేస్తున్నారు. తాను రచయితగా మారటానికి తనపై ఎవరి ప్రభావం లేదని, తనకు తానే ఆసక్తి కలిగి రచనలు చేస్తున్నానంటారు జానకిలక్ష్మీ. ఈమె రచనల్లో ప్రధాన వస్తువులుగా కుటుంబ సమస్యలు, రైతు సమస్యలు కనిపిస్తాయి.

రచనలు : ఈమె కథలు - కథానికలు, కవితలు, నటికలు, వ్యాసాలు రాశారు.

కథలు - కథానికలు :

1. శాంతివనం
2. ఓ రైతు కథ
3. ఊరెళ్ళిపోయింది
4. జీవిత సత్యం

కవితలు :

1. ఫ్లోరింగ్ భూతం
2. నవ సమాజం
3. భారతీయ వనం
4. పిల్లల పూతోట
5. మేలుకో యువతా మేలుకో
6. ఓ స్త్రీ మూర్తివో
7. నల్లజాతి సూరీడా! జోహార్! జోహార్!
8. తల్లీ నీకు పాదాభివందనం
9. ఉగాది కవిత
10. భారతీయ వివాహం

వ్యాసాలు :

1. నేటి మహిళ
2. బాలకార్మిక వ్యవస్థ

నాటికలు :

1. పర్యావరణ పరిరక్షణ
2. సత్యమేవ జయతే

అవార్డులు :

1. ఎన్టీఆర్ కళాపరిషత్ అవార్డు
2. పరిపూర్ణ మహిళా అవార్డు
3. అంబేద్కర్ పూలే రాష్ట్ర స్థాయి అవార్డు
4. ఉగాది పురస్కారం (2013)

ముగింపు :

చింతపల్లి ఉదయ జానకి లక్ష్మీ సామాజిక సేవతో పాటుగా సాహిత్య సేవలో కూడా ప్రత్యేక స్థానం సంపాదించారు. తెలుగు సాహిత్య క్షేత్రంలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటూ రచనలు చేస్తున్నారు. సమాజంలో ఇప్పటికీ కానవస్తున్న రుగ్మతలను తెలుగు సాహిత్యంలో వివిధ ప్రక్రియల ద్వారా కనబరుస్తున్నారు. ఉత్తమ రచయిత్రిగా ఎదగాలనే తపనతో తన రచనా వ్యాసాంగం కొనసాగిస్తున్నారు జానకి లక్ష్మీ. ఈమె కృషికి మెచ్చి అనేక అవార్డులు వరించాయి.

ఆధార గ్రంథాలు :

1. 'శాంతి వనం' కథ - చింతపల్లి ఉదయ జానకి లక్ష్మీ
2. 'నేటి మహిళ' వ్యాసం - చింతపల్లి ఉదయ జానకి లక్ష్మీ
3. అంతర్జాలం

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (3) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

వంగూరి హాస్య కథలు – ఆంగ్లభాషా వినియోగం

– డా॥ ఐ.లక్ష్మిప్రియ, అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్), తెలుగు అధ్యయనశాఖ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.

అన్యరాష్ట్రాలలోనూ, విదేశాల్లోనూ, స్థిరపడిన ఆంధ్రుల్ని ప్రవాసాంధ్రులు అంటారు. మనకి రాష్ట్రేత రాంధ్రులు, విదేశాంధ్రులు కూడా కనిపిస్తారు. తమిళ నాడు, కర్ణాటక, ఒరిస్సా, మహారాష్ట్ర, బెంగాలు, బీహార్, మధ్యప్రదేశ్, గుజరాత్ మొదలగు ప్రాంతాలలోని తెలుగు వారి రాష్ట్రేతరాంధ్రులుగా చెప్పవచ్చు. మారిషస్, బర్మా, జాంబియా, శ్రీలంక, కొలంబో, కెనడా, దక్షిణాఫ్రికా, అమెరికా, మలేషియా మొదలగు ప్రాంతాలలోని వారిని విదేశాంధ్రులు అని అంటారు.

నా పరిశోధనా పత్రం అమెరికాలో వుంటున్న ఆంధ్రుల కథలు గురించి కాబట్టి అమెరికాలో ఆంధ్రులను 3 రకాలుగా విభజించవచ్చు.

1. ఉన్నత విద్యాభ్యాసాలు చేస్తున్న విద్యార్థులు
2. పోస్టు గ్రాడ్యుయేట్ విద్యనభ్యసించి శాశ్వతంగా అమెరికాలో స్థిరపడిన వారు.
3. వృత్తి కళాకారులగా అమెరికా వచ్చిన వారు.

మొదటి వర్గం సాధారణంగా మూడు నుంచి ఐదు సంవత్సరాలు వరకు అమెరికాలో గడుపుతారు. వారిలో చాలా మంది ఆర్థిక అవసరాలను వారికి విద్య నేర్పుతున్న విద్యా సంస్థ భరిస్తుంది.

రెండవ వర్గం వారు అమెరికాలో దీర్ఘకాలం నివసించే వర్గం వీరిలో చాలా మంది విద్యాలయాలలో ఉపాధ్యాయ వృత్తిలోనో, సాంకేతిక పారిశ్రామిక రంగాలలో ఇంజనీరు గానో స్థిరపడిపోయారు. ఇతర వర్గాల కంటే ఎక్కువగా ఈ వర్గము అమెరికా సంఘంలో బలంగా పాతుకుపోయింది.

ఇక మూడవ వర్గం వారు భారతదేశంలో విద్యాభ్యాసం, శిక్షణ పూర్తి చేసి సంపాదన ఉన్న మంచి ఉద్యోగాలు చేసి ఆ తరువాత అమెరికాలో ప్రవేశించిన వృత్తికారులు.

ఉత్తమ కథలకు ఉండవలసిన ప్రమాణాలతో, నిర్మాణాలతో తూకం వేస్తే ఈ కథలన్నీ భయపడి దాక్కుంటాయి. అని హాస్య కథకు వుండవలసిన లక్షణాలన్నీ సమగ్రంగా వున్నాయి అనే విషయాన్ని ఈ కథలు చదివితే మనకు అర్థమవుతుంది. ఈ కథలన్నీ అమెరికాలోని ప్రవాసాంధ్రుల జీవితంలోంచి పుట్టినవే. ఆ కథల్లోంచి కొన్నింటిని తీసుకొని మీ ముందు వుంచుతున్నాను. వంగూరి గారి కథలు చదువుతుంటే అమెరికాలో తిరిగి వచ్చిన అనుభూతి. ఆంగ్లభాష మాట్లాడిన తృప్తి కలుగుతుంది. అనడంలో అతిశయోక్తి లేదు. చెంపల దాకా జట్టు పెంచి, రెండు మూడు నెలల్లో అమెరికా వెళుతున్నారు కదా! అక్కడ అందరూ అలాగే వుంటారని జులపాలు లేకపోతే వెనక్కి పంపేస్తారు, అనుకుని కష్టపడి జట్టు పెంచి ''యా యా'' అంటూ వచ్చి రాని భాషను మాట్లడుతూ... తీరా ఆ పెంచిన జట్టు వల్లనే ఉద్యోగం రాలేకపోయిందని స్నేహితుని మాటల్లో తెలుసుకొని క్షవరం చేయించుకోవడానికి చేసే చిరు యుద్ధాన్ని 'జులపాల' కథ ద్వారా వివరించారు.

రాజు గారు ఎన్నాళ్ళయినా ఉద్యోగం రావడం లేదని అంటూవున్న సందర్భంలో స్నేహితుడు శివరాం ''ఓరేయ్, ఆ వెధవ జుట్టేసుకొని ఇంటర్వ్యూకి వెడితే హ్యూస్టన్‌లో ఉద్యోగం ఎవడిస్తాడూ? వెళ్ళి కాస్త క్షవరం చేయించుకొని రా - అని హిత బోధ చేసాడు. సరే ఉద్యోగానికి ఈ ట్రిక్కు కూడా చేసి చూద్దాం అని వచ్చి రాని డ్రైవింగ్ చేస్తూ వెళ్తుంటేఁఁఁఁఁతీఁఁఁష్ట్రుట్ట్ అనే బోర్డు కనిపించింది. బోర్డులో హెయిర్ అనే పేరు వుంది కదా బార్బర్ షాపు సంగతి తెలియక పోతుందా అని ఆగి అడుగుదామంటే

ఆ షాపు అంతా అద్దాలతో కట్టబడి వుంది. లోపల అంతా కర్టెన్లు తలుపు ఎక్కడ వుందో కనబడి చావడం లేదు, సరే అని ఒక పక్క నుంచి మొదలుపెట్టి తోసి, లాగి, నానా విధాలుగా తంటాలు పడి, మొత్తానికి తలుపు తెరుచుకుంది లోపలికి వెళ్ళితే అంతా చీకటిమయం కళ్ళు నలుముకుంటూ చీకట్లో చూడటం అలవాటు అవు తుందని అనుకుంటుండగానే ఎక్కడ్నించో ఒక చక్కటి ఆడగొంతు వినపడింది "MAY I HELP YOU" అన్నట్లు జాగ్రత్తగా, దీక్షగా, చూస్తే ఎదురుకుండానే ఓ పెద్దబల్ల, ఆ బల్ల వెనకాల కృష్ణ దేవరాయలు సింహాసనం లాంటి కుర్చీ, అందులో ఓ చక్కటి తెల్లటి పిల్ల, నందివర్ధనం పువ్వులా వుంది చూడ్డానికి, ఆ గదిలో సువాసన కూడా అలానే వస్తుంది. ఇదేదో తప్పు చోటుకి వచ్చేము అనుకుని వెనక్కి తిరగబోతుంటే ఆ తెల్ల పిల్ల మళ్ళీ కోకిల లాగా కూసింది "ఏమన్నా సాయం కావాలా?" అని క్షవరం చేయించుకుందామని తిరుగుతున్నాను అని చెప్పబోయ్ అని క్షవరం చేయించుకుందామని తిరుగుతున్నాను అని చెప్పబోయే లోపల ఇప్పుడే కావాలా తరువాత అంది. క్షవరం రేపు కావలసి వస్తే ఇవాళెందుకు వస్తానోయ్ వెర్రిమొహమా అనుకుని ఆ మాట కాస్త మర్యాదగా చెప్పారు రాజు గారు.

సార్! మీ పేరు, అడ్రస్, టెలిఫోన్ నెంబరు ఏమిటీ? అందినంది వర్ధనం. అన్నీ చెప్పారు రాజుగారు, ఇక్కడ సంతకం పెట్టు అని ఒక కాగితం ముక్క ఇచ్చింది జట్టు కత్తిరించడానికి సంతకం గట్రా ఎందుకు ఆస్తి రాయించు కుంటోందా? ఏమోనని జాగ్రత్తగా చదివారు. క్షవరం చేసినప్పుడు, బుర్రకి, మరే అవయాలకు గాని దెబ్బలు తగిలినా కోసుకున్నా నేను వాళ్ళు మీద దావా వెయ్యను అని ఆ కాగితం ముక్క సారాంశం ఖర్మరా అనుకుని సంతకం చేసారు. సోఫాలో చతికిలాపడి కాసేపు నంది వర్ధనం కేసి, కాసేపు పుస్తకాల్లోకి చూస్తుండగా ఎక్కడనుంచో హఠాత్తుగా వాడెవడో ఊడిపడి చెయ్యి ముందుకు చాపి " I am Bob, your barber, are you ready" అన్నాడు, వాడు చూడ్డానికి నవ్వుతున్న యస్వీ రంగారావులా ఉన్నాడు. రెడీయ్‌లేవోయ్ అని చెప్పి అతనితో ఒక గదిలోకి వెళ్ళాక మరో భోజరాజు సింహాసనం లాంటి కుర్చీ చూపించి కుర్చో పెట్టాడు.

ఈ అఖండ గౌరవనాన్ని ఆనందిస్తుండగా, వాడు మెడ దగ్గర ఏదో మీట నొక్కాడు ఠపీమని కాళ్ళు గాల్లోకి తలకాయ సింకులోకి వెళ్ళిపోయాయి. మనకి మాట పేలే లోపుగా నెత్తి మీద వేడి నీళ్ళు, వాడి వేళ్ళు కలిసి, నా క్రాపింగ్ చెడగొట్టేసాయి, ఓహోహో! మనకి మంగళ స్నానాలు చేయిస్తున్నాడు. కాబోలు, అని అసలు పెళ్ళి గురించి ఆలోచిస్తుంటేగా దీశిఎ గాడు మరో కుర్చీలో కుర్చోబెట్టి "ఎలా చేయమంటారు" అని అడిగాడు. దీశిఎ మాట్లాడిన టెక్సాస్ భాష రాజు గారికి అర్థం కాక రాజు గారు నేను మాట్లాడిన తెలుగు, ఇంగ్లీషు వాడికి అర్థం కాక వాడు చూపించిన దోరల బొమ్మలలో ఏదో బొమ్మ చూపించి ఇలా తగలెయ్యి అన్నారు వాడు అరగంట సేపు సకల యంత్రాలతో తంటాలు పడి, రాజు గారి జులపాలు తగ్గించి, మళ్ళీ మర్యాదస్తులలో పడేసాడు.

నెత్తి మీద బరువు దించిన ఫీలింగుతో వెంటనే చొక్కా, చేతులు పైకి మడత పెట్టి చెయ్యి పైకెత్తి చంక చూపెట్టాను. ఇటువంటి తూర్పు గోదావరి జిల్లా సహజ సౌందర్యం అంతకు ముందు వాడు జన్మలో చూడునో మరెందుకో తెలియలేదు గానీ వాడు హఠాత్తుగా నాలుగడు గులు వెనక్కి వేసి 'అదేమిటీ' అన్నాడు" మరి ఇక్కడ కూడా జులపాలున్నాయి 'ఓచ్ అన్నాడు ఆ దీశిఎ గాడు రాజు గారిని వెర్రి వెధవని చూసినట్లు చూసి అమెరికాలో ఇక్కడ క్షవరం చేయరు బాబు అని విశదీకరించాడు. ఈ రోజుకి ఇక ఇంతే సంగతులు అని గ్రహించి మళ్ళీ నంది వర్ధనం దగ్గరికి వెళ్ళగానే, కంప్యూటర్‌లోంచి ఒక కాగితం లాగి "కేష్ ఆర్ చార్జ్" అంది. అమ్మబాబోయ్ 160 రూపాయలే! వినగానే గుండె ఆగిపోయింది. నంది వర్ధనం పర్వత వర్ధిని లాగా కనబడింది చేసేదేమి లేక తిట్టు

కుంటూ బిల్లు కట్టి బయట పడ్డాను (కథాకాలం 1975 అప్పుడు డాలరుకి 8 రూపాయలు).

ఇలా జులపాలు తీయించుకోవడానికి రాజు గారు ఎదుర్కొన్న అనుభవాన్ని ఈ కథలో వివరించారు.

అమెరికా నుంచి విజిట్‌కి వచ్చి ఫోజు కొట్టిన వాళ్ళందరి మీదానూ నాకు కోపం ఉంది అని వంగూరి తన బాధను వెలిబుచ్చిన కథ ఇది భాషాదోషం కథ. ఒక్కడంటే ఒక్కడు నిజం చెప్పిన పాపాన పోయాడు కాదు తనంతట తాను ఇక్కడికి వచ్చేదాకా తెలియదు. అదే మనకి ఇంగ్లీషు మాట్లాడటం రాదు అన్న సంగతి.

అసలు న్యూయార్క్ ఎయిర్‌పోర్టులో దిగగానే అనుమానం వచ్చేసింది. మన సంగతి కస్టమ్స్ వాడు మాట్లాడిన భాష రాజు గారికి మోస్తారుగా అర్థమైంది. కాని రాజు వారు మాట్లాడిందే వాడికి ఎక్కడా అంతుబట్టినట్లు లేదు. Pardon me, I am sorry అనుకుంటూ చెప్పింది పదిసార్లు చెప్పించుకున్నాడు. ఈ పవిత్ర దేశంలో ఎక్కడికి వెళ్ళినా కూరలమ్మే వాడి దాకా ప్రతి వాక్యం వాళ్ళకి అర్థమయ్యే దాకా అయిదు సార్లు చెప్పడం అలవాటయింది. పలక, బలపం కూడా పట్టుకుపోయి మనం చెప్పదలుచుకున్నది రాసి, మూగవాడిలా నటిస్తూ చెప్పవలసి వచ్చేది, విసుగొచ్చేది. అటువంటి పరిస్థితులలో పరిచయం అయ్యాడు ఓ గురువు ఆ (మా) గురువు ఈ దేశంలో వేదవ్యాసుడు లాంటి పురాతన కాలంవాడు. అతడు కాపురం చెయ్యని ghetto (అల్పసంఖ్యాకులు తక్కువగా నివశించేవాడ) లేదు. టాక్సీ డ్రైవరు దగ్గర్నుంచి సెక్యూరిటీ ఆఫీసరు దాకా చెయ్యని ఉద్యోగం లేదు. తాగని తాగుడు లేదు. తెలియని విశేషం లేదు. అనేక సంవత్సరాలు అమెరికా అనుభవంలో పడిపోయినవాడు తనంతట తానే నా స్నేహితుని ఇంట్లో చెయ్యి చాపి అయాం మేంగ పేటీ అన్నాడు. పేరు వినగానే గుజరాతీ వాడా, బీహారు వాడో అనుకుని తెలుగు, ఇంగ్లీషులో మాట్లాడబోయాను. ఓ నవ్వు నవ్వి "నా పేరు మంగపతి లే" అంత కంగారుపడకు అన్నాడు. తెలుగు పేరు 'మంగపతి' అని తెలియగానే రాజావారి మొహం వికసించింది. ఏదో మాటల సందర్భంలో గురూ మనకు ఇంగ్లీషు ధాటిగా వచ్చునను కునేవాణ్ణి అమెరికా వచ్చేదాకా ఇక్కడిలా అయిపోయింది నా బ్రతుకు. ఎవడైనా అమెరికన్ పాపం ాఅఎవతీవ గానే you speak good English అంటే రాజు గారికి నషాళానికి అంటుతుంది. అంటుంటే మగపతి ఓ క్షణం ఆపాడు నీకు ప్రవైటు కావాలి నాయనా అన్నాడు. దివ్యమంగళ విగ్రహం లా మంగపతి చూసి నా కళ్ళు చెమ్మగిల్లాయి. మొదటి పాఠం చెప్తాను విను అన్నాడు గురువు.

"ఏదీ బంగాళదుంపని ఇంగ్లీషులో ఏమంటారు"

"పొటాటో"

"తెలుగులో అట్టే పొడుగుకాని వాణ్ణి ఏమంటారు"

" పొట్టివాడు"

గ్రాంధికం వదిలిపెట్టి మాములు భాషలో ఏమంటారో చెప్పు నాయనా

"పొట్టాడు"

అందులో డు తీసేసి దో అను

"పొట్టాదో" అది నాయనా బంగాళదుంప అంటెను. ఈ పద్ధతిలో ట్రైనింగ్ అయ్యావంటే అమెరికాలో అభివృద్ధికి వస్తావు సుమా అని. అమెరికా భాషలోని యాసను తెలియజేసిన కథ. భాషా దోషం కథ.

పాతికేళ్ళ తరువాత వంగూరి గారు రెండోసారి అదే బార్బరు షాపుకి వెళ్ళి అక్కడ ఈసారి ఎదురైన వింత అనుభవాన్ని రెండో జులపాల కథ ద్వారా వివరించి.

శనివారం రాగానే ఇంట్లో ఎవ్వరికీ చెప్పకుండా స్నానం చేయకుండా ఎందుకు వుంటారు అంటే స్నానం, షాంపూ, జట్టు ఆరబెట్టడం లాంటి కార్యక్రమాలన్నీ ఝఱతీ వాష్‌ఔట్ లోనే జరుగుతాయి అని బయలుదేరాడు. ఈ సెలిబ్రేషన్స్‌కి శ్రీమతిని కూడా తీసుకెళదామని అనిపించింది రాజు గారికి కానీ అమెరికా వచ్చి ఇన్నేళ్లు అయినా అన్నేళ్లు ఇండియాలో వున్నా రాజు గారి భార్య మంగళి

షాపులో అడుగు పెట్టలేదు. జుట్టు కత్తిరించుకోలేదు. ఆఫ్‌కోర్సు దానంతట అదే ఊడిపోతుందని తెలిపి తీర ఇప్పుడు తీసుకువెడితే అక్కడ కత్తులూ, కఠారులూ, బాకులు, చాకులూ చూసి దడుసుకుంటుందేమోనని భయం వేసి ఆ ప్రయత్నం మానుకున్నారు. అయినా వాళ్ళ ఆవిడకి నంది వర్ధనాన్ని పరిచయం చేయడం అంత ఆరోగ్యకరం కాదేమోనని కూడా రాజు గారికి అనుమానం.

ఆ పాత హెయిర్ షాపుకి వెళ్ళగానే రాజు గారికి ఆశ్చర్యం వేసింది ఆ షాపు పేరు చైనా లిపిలో రాయబడి పూర్తిగా మారిపోయింది. పాతికేళ్ళ క్రితం చీకటి, చీకటిగా హైలెవెల్లో వున్న కొట్టు ఇవాళ దేదీప్యమానంగా ట్యూబులైట్ల కాంతిలో ధగధగా వెలిగిపోయింది.

ఆ షాపులోని కన్యలు ఎంతో చాకచక్యంగా పెద్ద ఆయుధాలతో ఒక డజను ఆడ, మగ బుర్రల మీద తంటాలు పడుతున్నారు. కొట్టు ఆకారం భీకరంగానే ఉంది కానీ, ఫండమెండల్ అంటే ఒరిజినల్ బిజినెస్ మాత్రం మారలేదు అని అనుకునే లోపు ఒక అమ్మాయి వచ్చి "వాహైకా డానైన్, హాఫవా" అంది భాష అర్థం కాక రాజు గారు చూస్తూ ఆలోచిస్తూ వున్నారు. అంతలో 'సిదే' 'సిద్దే' అంటే 'సిట్ దేర్' అని స్పష్టంగా తెలిసిపోయింది. వెళ్ళి కూర్చున్నారు. ఎదురుగుండా అద్దం, దువ్వెనలూ, హెయిర్ స్ప్రేలు కుర్చీల క్రింద సవాలక్ష వెంట్రుకలూ చూసి పరవా లేదు. ఇది ఖచ్చితంగా బార్బర్ షాపే అని నిశ్చయం చేసుకున్నారు.

ఆ సింహాసనంలో సెటిల్ అవుతూ ఉండగా ఆ పిల్ల వచ్చి వంగూరి గారి జట్టులో వేళ్ళు పెట్టి, గుచ్చి బరికి కాసేపు ఆకాశంలోకి చూసి ఆలోచించి ఎక్కడో అరలో ఉన్న ఒక కత్తెర, దువ్వెన, లాన్ మూవర్ సైజులో ఉన్న ఒక మర యంత్రం స్పెషల్‌గా సెలెక్ట్ చేసుకుంది. రాజుగారి కోసం, ఇదంతా చూసి ఆయన అనుకున్నారు. పాతికేళ్ళు క్రితంలా నాకు భుజాల దాకా జులపాలు గనుక ఉండివుంటే ఖచ్చితంగా ట్రాక్టరు సైజు ఆయుధం తీసుకునేదేమో అనుకున్నారు. క్షవరానికి ఎంతవుతుందేమి అని అడిగారు ఆ పిల్ల (అమ్మాయి) డానైన్ అంటూ అటుగా అద్దాలపై వున్న మగమనిషి బొమ్మ చూపిస్తూ అంది ఈ మాట రాజు గారికి మొదట ఈ అమ్మాయి అన్న మాటలకి అర్థం కూడా అర్థమైంది. డానైన్ అంటే ఖరీదు ఒక డాలర్ మీద నైన్టీనైన్ సెంట్లు అని 'వాహైకా' అంటే వాంట్ హెయిర్ కట్ అనీ, 'హాఫవా' అంటే హాఫ్ అవర్, అనగా అరగంట పడుతుందనే విషయం కాస్త ఆలస్యంగా అర్థమైంది.

'హా తెలిసెన్ ఇహ కానీమ్' అన్నారు ఆ జట్టుకి రంగు కూడా వెయ్యాలి అని చెప్పారు. ఆ చైనా మాత రాజు గారి తలకాయకి పిచికారితో నీళ్ళు కొడుతూ యథా లాపంగా మరొక చైనా యువతితో వాళ్ళు భాషలో కబుర్లు మొదలుపెట్టింది ఒకప్పుడు రాజు గారి పిల్లలు ఆయన జట్టుకి 'రెయిన్ బౌ' అని పేరు పెట్టారు అని గుర్తు చేసుకున్నారు. ఎందుకంటే ఒక పక్క నల్ల వెంట్రుకలు కొన్ని పూర్తిగా నెరిసిన ఆధునిక వెంట్రుకలు కొన్ని కిందటి నెల వేసుకున్న రంగు వెలిసిపోయిన గోధుమ రంగువి, మిగిలినవి రకరకాల మిశ్రమ రంగులతో రెయిన్ బౌ లా ఉంటుందని వాళ్ళ వేళా కోళం.

రెయిన్ బౌ తో అసలు రంగు ఏది అని తెలియక ఏ రంగు వేయమంటావ్ అని అడిగింది. 'Pure Black' అన్నారు. అంతలో ఆ అమ్మాయి "No poor black, No rich black, Only black" అంది సరేలే ఏదో ఒకటి ఆ నల్లరంగు తగలేయ్ అని చెప్పారు. క్షవరం పూర్తి చేసి ఒక కలరింగ్ బాటిల్ తీసి గిన్నెలో కలిపి రంగరించి వేసింది. అరగంట తరువాత షాంపుతో తల కడిగి ప్రెష్‌గా కుర్చీలో కూర్చోగానే ఎదురుగా ఉన్న అద్దంలో రాజు గారి అందం చూసుకోబుద్ధయింది. చూడగానే గుండె ఆగి పోయింది. ముచ్చెమట్లు పట్టేశాయి.

'కంహో, వాహేపెన్ యూ ఓకే, ఇకాత డాక్టర్ చాంగ్' కంగారు పడింది. కత్తుల రాణి, చూడు. చూడహే నో ఓకే, నో డాక్టర్ చాంగ్ వాంగ్, యు లుకింగ్ మై హెడ్, నా తలకాయ చూడు తల్లీ" గట్టిగా అరిచాడు రాజుగారు భయంతో

ఏమయిందో తెలియదు గానీ జుట్టంతా స్టాట్యూ ఆఫ్ లిబర్టీ ముళ్ళ కిరీటం లాగా ఒక పాతిక భాగాలుగా విడిపోయి నిక్కపొడుచుకొని, డైరెక్టుగా ఆకాశం కేసి చంద్రుడి వైపు చకోర పక్షుల్లాగా చూస్తున్నాయి. చెంపల దగ్గర జట్టు మటుకు హాలివుడ్ నటి జట్టుగా పాయలు, పాయలుగా విడిపోయి భూమాత కేసి చూస్తోంది.

ఓస్ ఇంతేనా దానికేముంది అని ఆ చైనా వనిత దువ్వెనతో మాములగా దువ్వినా ఆ ముళ్ళన్నీ ఠపీమని స్ప్రింగ్ తన్నినట్లు పైకి తన్నుకుపోతున్నాయి. కాసేపు ఈ ఆట ఆడుకొని, రంగువేసిన బాటిల్‌ను తీసుకుని చూస్తే "Specially formulated for Blacks only" n" Englishలో రాసివుంది. అదీ సంగతి అమెరికాలో నల్లవాళ్ళు జట్టు కోసం ప్రత్యేకంగా తయారుచేయబడిన ఆ రంగు పవిత్ర భారతీయులు వేసుకుంటే జరిగే తతంగం.

రాజుగారికి కళ్ళమ్మట నీళ్ళొస్తున్నాయి. ఈ తతంగం అంతా చూసి ఇండియాలో రోడ్డు మీద యాక్సిడెంట్ అయితే జనం అంతా గూమిగూడినట్లు ఆ షాపులో వున్న భారతీయులందరూ అనుకుని ఈ అవకాశాన్ని ఆనందిస్తూ చుట్టూ చేరి తలా ఒక సలహా ఇవ్వడం మొదలుపెట్టారు. అందులో ఒకడు మీకు పెళ్ళయిందా, పిల్లలెందరూ అని అసందర్భమైన ప్రశ్నలు వేశాడు. ఈ వ్యాఖ్యానాలు చేస్తూ వుండగా చైనా పిల్ల తన అనుమాయులతో ఒక మారు మూల శిఖరాగ్ర సమావేశం పెట్టింది. వాళ్ళు తీర్మానం ప్రకారం ఈసారి డబ్బు పుచ్చుకోకుండా రాజు గారి జట్టు పూర్తిగా తీసేయడానికి, మళ్ళీ పెరుగుతుంది. కాబట్టి వచ్చే నెల కూడా ఖర్చు కాకుండా మాములు క్షవరం చేసి కరక్టయిన రంగు వేయడానికి ప్రపోజల్ పెట్టింది. గత్యంతరం లేక ఆ వెంకటేశ్వర స్వామిని తల్చుకుంటూ తలనీలాలన్నీ ఆ చైనా వనితకి సమర్పించుకొని ఆ సిల్వర్ జూబిలీ ఐడియాని మనసారా తిట్టుకుంటూ ఇంటి కొచ్చారు.

ఇంటి తలుపు తీయగానే రాజుగారి ఆవిడ "వచ్చారా, రండి, రండి, నిన్ను శుక్రవారం స్టాక్ మార్కెట్ మళ్ళీ ఆరు వందల పాయింట్లు పడిపోయిందంట. ఇప్పుడు మనం పూర్తిగా గుండు గీయించుకున్నట్లు వెధవ ఇన్‌వెస్ట్‌మెంట్లూ, మీరూనూ అంటూ రాజు గారిని చూసి "నువ్వూ నీ గుండూనూ" అని ఠపీమని తలుపు వేసింది. ఇలా వంగూరి చిట్టెన్ రాజు గారి కథల్లో హాస్యం మరియు ఆంగ్ల భాషా వినియోగం గురించి వివరించాను.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (3) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ఆచార్య సుమతీ నరేంద్ర సాహిత్యం – సమాలోచనం

– డా॥ వి. త్రివేణి, అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు అధ్యయనశాఖ, తెలంగాణ విశ్వవిద్యాలయం, నిజామాబాద్.

ఆచార్య సుమతీ నరేంద్ర ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని తెలుగు విభాగంలో విశ్రాంత అధ్యాపకులు. పూర్వ విభాగాధిపతి. పూర్వ పాఠ్యప్రణాళిక సంఘ అధ్యక్షులు. గొప్ప వక్త. అనర్గళ వచో విన్యాసిని. ఉపన్యాసకళ బాగా తెలిసిన వారు. ఆమె మంచి రచయిత్రి కూడా. ఆమె వెలువరించిన వ్యాససంపుటాలు వ్యాసమతి, భాసమతి, సౌమనస్యం; సిద్ధాంత గ్రంథం 'తిక్కన చేసిన మార్పులు- ఔచిత్యపు తీర్పులు' అందుకు తార్కాణంగా నిలుస్తాయి. ఆమెలో కవితావిష్కరణ కొంత ఆలస్యంగా వెలువడింది. కాని మంచి కవయిత్రిగా రాణించింది. అందుకు ఉదాహరణ ఆమె రచించిన కవితా సంపుటాలు మొలకెత్తిన అక్షరం, అత్తరు సీస. తిక్కన కవిత్వం మీద ఆమెకు సాధికారత ఉంది. అందుకే 'తిక్కన సోమయాజి' అనే నాటకం రచించారు. 2012లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల్లో 'తిక్కన కవిత్వం - విశ్లేషణ' మోనో గ్రాఫ్‌ను రచించారు.

ఆచార్య సుమతీ నరేంద్ర 5 నవంబర్ 1950వ సంవత్సరంలో జన్మించారు. జన్మస్థలం నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట. తల్లిదండ్రులు యశోధర, పోలంరెడ్డి నారాయణరెడ్డి. చిన్నతనంలోనే తల్లిని కోల్పోయారు. తర్వాత అమ్మమ్మ తాతయ్యలైన రంగనాయకమ్మ, యర్రంరెడ్డి బాలకృష్ణారెడ్డి (వై.బి.రెడ్డి) ఆమెను పెంచి పోషించారు. వై.బి.రెడ్డి సాహిత్యాభిమానం గల వ్యక్తి. మంచి సంస్కృతి పరులు. సమకాలీన రచయితలతో సాహితీ సంబంధాలు ఏర్పరుచుకున్నారు. మరుపరి కోదండ రామిరెడ్డి, బెజవాడ గోపాలరెడ్డి వంటి వారితో ఆయనకు సాన్నిహిత్యం ఉండేది. సాహిత్య చర్చా గోష్ఠులు వారి మధ్య కొనసాగుతుండేవి. వీరందరూ సన్నిహిత మిత్రులు కూడా. మంచి సాహిత్య వాతావరణంలో సుమతీ నరేంద్ర పెరిగి పెద్ద అయ్యారు.

పాఠశాల విద్య అంతా ఇందుకూరుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే జరిగింది. బండ్ల వెంకటరమణయ్య తెలుగు పాఠాలు బోధించేవారు. వీరి ద్వారానే ఆమెకు సాహిత్య పరిచయం కలిగింది. ఇంటర్మీడియట్ విద్య విజయవాడలోని మెరిస్టెల్లా కళాశాలలో జరిగింది. హైదరాబాదులోని రాజాబహద్దూరు వెంకట రామారెడ్డి మహిళా కళాశాలలో డిగ్రీ చదివారు. డిగ్రీలో బీఎస్సీ కోర్సును ఎంచుకొని పూర్తిచేశారు. కాని ఆమెకు తెలుగు సాహిత్యం మీదనే ఆసక్తి ఎక్కువ. అందుకే అదే కళాశాలలో ఎం.ఎ. తెలుగు సాహిత్యాన్ని అభ్యసించారు. అందులో తెలుగు శాఖాధ్యక్షులు డా॥ రావి భారతి ఆమెను ఎంతగానో ప్రోత్సహించారు. ఆ ప్రోత్సాహంతోనే ఎం.ఎ. తెలుగులో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించడమే గాక, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మొదటి ర్యాంకును సాధించారు. తర్వాత ఆచార్య జి.వి.సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో 'తిక్కన చేసిన మార్పులు - ఔచిత్యపు తీర్పులు' అనే అంశంపై పిహెచ్.డి. పరిశోధన చేశారు. డాక్టరేట్ పట్టా సాధించారు. ఆచార్య జి.వి.సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో వచ్చిన మొట్టమొదటి సిద్ధాంత గ్రంథం ఇది కావడం విశేషం.

తెలుగు సాహిత్యంలో డాక్టరేట్‌ను సాధించిన ఆమె, కొంతకాలం కస్తూర్బా కళాశాలలో పనిచేశారు. తర్వాత 1984లో ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖలో అధ్యాపకురాలిగా నియమితులై 2010లో పదవీ విరమణ పొందారు. తెలుగుశాఖకు పాఠ్య ప్రణాళికాసంఘం అధ్యక్షులుగా, తెలుగుశాఖ అధ్యక్షులుగా ఎనలేని సేవలందించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియమితులై అసోసియేట్ ప్రొఫెసర్‌గా, ప్రొఫెసర్‌గా పదోన్నతులు పొందారు. జాతీయ / అంతర్జాతీయ సాహిత్య సదస్సులలో అనేక పత్రసమర్పణలు చేశారు. అనేక సదస్సులు నిర్వ

హించారు. ఎందరో విద్యార్థులకు ఎం.ఫిల్., పిహెచ్.డి. పరిశోధనల్లో మార్గనిర్దేశం చేశారు.

శాస్త్రుల రఘుపతి, ప్రతాపరెడ్డి, జయప్రభ, రఘు, ఉమాశశి, జ్యోత్స్నప్రభ, మనోహరి, స్నేహప్రభ, ఇందిరా ప్రియదర్శిని, వరలక్ష్మి, పద్మాక్షి, వీరయ్య, రవీందర్, కమల సుధారాణి, శ్రీనివాసులు, హేమ, భవానీ, లక్ష్మణ రావు, వింధ్యావాసిని, వరప్రసాద్, బాలకామేశ్వరి, శ్రీకాంత్ కుమార్, రమ లాంటివారు ఆమె పర్యవేక్షణలోనే ఎం.ఫిల్, పిహెచ్.డి పరిశోధన చేశారు. కవిత్రయ భారతం, అర్జునుడిపాత్ర, అనర్ఘరాఘవం వంటి సంప్రదాయ సాహిత్యాల మీదనేగాక; కాటూరి, విశ్వనాథ సత్య నారాయణ, రావిశాస్త్రి, సినారె, తిరుమల శ్రీనివాసాచార్య, కూరెళ్ళ విఠలాచార్య, ముదిగొండ శివప్రసాద్, మునిపల్లె రాజు, చింతాదీక్షితులు, ధనికొండ హనుమంతరావు, వాసిరెడ్డి సీతాదేవి, ఇల్లిందల సరస్వతీ దేవి, ముదిగంటి సుజాతారెడ్డి వంటి ప్రసిద్ధ కవులు, రచయితల సాహిత్యం మీద పరిశోధనలకు పర్యవేక్షణ వహించారు. అదేవిధంగా ఆధునిక కవిత్వం, నవలలోగల అంతర్ముఖీనత, వ్యాపారధోరణి, స్త్రీ చిత్రణ, ఉద్యోగినుల సమస్య, వరకట్న సమస్య వంటి వాటిపై పరిశోధకులకు మార్గ నిర్దేశం చేశారు. శాసన సాహిత్యం, గ్రామ నామాలను పరిశోధకులు ప్రత్యేక అధ్యయనం చేసేవిధంగా ప్రోత్సాహాన్ని అందించారు. ఆమె వద్ద పరిశోధన చేసిన చాలామంది వివిధ రంగాలలో స్థిరపడ్డారు. అందులో ఎక్కువశాతం అధ్యాపక, పత్రికా సంపాదక రంగంలో రాణించారు. ఆ కోవలోకే నేను (డా॥ వి.త్రివేణి) వస్తాను. నేను ఆచార్య సుమతీనరేంద్ర పర్యవేక్షణలో పిహెచ్.డి. చేసి డాక్టరేట్ సాధించాను. ప్రస్తుతం తెలంగాణ విశ్వవిద్యాలయంలో తెలుగు విభాగాధిపతిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాను.

మంచి వక్త, పరిశోధకులు, సాహితీ విమర్శకులు అయిన ఆచార్య సుమతీ నరేంద్ర పర్యవేక్షణలో పిహెచ్.డి. పరిశోధన చేయడం నేను గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను. 2005లో 'ముదిగంటి సుజాతారెడ్డి రచనలు - సమగ్ర పరిశీలన' అనే అంశంపై నేను తీసుకున్న పరిశోధనాంశానికి గాను ఆచార్య సుమతీ నరేంద్ర పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టారు. ఆ సమయంలో ఆమె తెలుగు అధ్యయనశాఖకు అధ్యక్షులుగా ఉన్నారు. తెలుగుశాఖను సమాయత్తం చేయడంలో, అధ్యాపకులందరినీ సమన్వయం చేయడంలో చక్కని నేర్పు ప్రదర్శించారు. ఆమె కార్యదక్షతను నేను ప్రత్యక్షంగా దర్శించాను. కార్యక్రమ సరణిలో నిబద్ధతను పాటించే వారు. ఆమెలోగల పట్టుదల, ఏకాగ్రత, కార్య సఫలత అనేవి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయి.

ఆచార్య సుమతీ నరేంద్ర శ్రీనాథ కవితా వైజయంతి పేర సభలు నిర్వహించారు. వీటిని తమ మాతృమూర్తి యశోధర స్మృత్యర్థం నెల్లూరులో ఏర్పాటు చేశారు. ఇవి రెండు దశాబ్దాలపాటు నిర్విఘ్నంగా కొనసాగాయి. సాహిత్యంలో ఉద్దండ పండితులైన వెంపరాల సూర్య నారాయణశాస్త్రి, మరుపూరి కోదండరామిరెడ్డి, దివాకర్ల వెంకటావధాని, సి.నారాయణరెడ్డి, పాకాల యశోదారెడ్డి, ప్రసాదరాయ కులపతి, ఇరివెంటి కృష్ణమూర్తి, కొర్లపాటి శ్రీరామమూర్తి, నేలటూరి రామ దాసయ్యంగార్ వంటి వారు ఈ సభల్లో ప్రసంగించారు. ఈ ప్రసంగాలన్నింటిని ఆచార్య సుమతీ నరేంద్ర 'శ్రీనాథ కవితా వైజయంతి' అన్న పేరుతో సంకలనం చేసి ప్రచురించారు. ఈ సంకలనం రూపొందించడంలో ఆచార్య వెల్దండ నిత్యానందరావు సహకరించారని సుమతీ నరేంద్ర గూర్చి అనుభవాలు పంచుకుంటున్న సందర్భంలో పేర్కొన్నారు. ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖలో సీనియర్ ఆచార్యులుగా ఉన్నారు. ఆచార్య సుమతీ నరేంద్రకు ఆయన శిష్యసమానులు. స్నేహశీలి. నిరంతరం ఆమె వెన్నంటే ఉండేవారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖాధ్యక్షులుగా ఉండి 'వర్తమాన సాహిత్యం - సమకాలీన ధోరణులు', 'పరావస్తు చిన్నయసూరి', 'తాళ్ళపాక

అన్నమయ్య' వంటి సాహిత్యాలపై జాతీయ సదస్సులు నిర్వహించి, ప్రామాణికమైన పత్ర సమర్పణలకు మార్గం సుగమం చేశారు. ఈ సదస్సుల ద్వారా పరిశోధకులకు, అధ్యాపకులకు సాహిత్య పరిశోధనపై అవగాహన కల్పించారు.

ఆచార్య సుమతీ నరేంద్ర నిరంతరం చేస్తున్న సాహిత్య కృషికి పలు సంస్థలు పురస్కారాలు, అవార్డులు, బహుమతులు ప్రదానం చేసి ప్రశంసించాయి. తెలుగు విశ్వవిద్యాలయ కీర్తి పురస్కారాలు, సురవరం ప్రతాపరెడ్డి పురస్కారం, బూదపూరి సుబ్రహ్మణ్యశాస్త్రి పురస్కారం (కడప), కవిత్రయ అవార్డు (నెల్లూరు), ఎర్రనపీఠం అవార్డు (ఒంగోలు), నన్నయ శరత్పూర్ణిమ అవార్డు (రాజమండ్రి), భావరాజు రంగనాయకమ్మ అవార్డు (బెంగుళూరు) వంటివి సాధించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు.

అదేవిధంగా పలు సమాచార ప్రసార ప్రచారాల ద్వారా తెలుగు సాహిత్య విలువలను పునరుద్ధరించారు. టీవీ, రేడియోలో పలు ప్రసంగాలు చేశారు. వివిధ సాహిత్య పత్రికలలో విభిన్నాంశాలపై వ్యాసాలను ప్రచురించారు.

'మహాభారత మాద్యంత మహృద్యము. అయినను వయోభిరుచిభేదమును బట్టి కొందఱాది నభా పర్వములను, కొందఱు విరాటోద్యోగములను, కొందఱు శాంత్యానుశాసనికములను ఎక్కువగా నభిమానింతురు. పలువురు విరాటోద్యోగములకు ప్రాధాన్యమొసంగుదురు. తిక్కన విరాట పర్వారంభమున 'హృదయాహ్లాది చతుర్థ మూర్జిత కథోపేతంబు, నానారసాభ్యుదయోల్లాసి విరాట పర్వము' అని విరాట పర్వమునందలి గుణములు పేర్కొనెను. ఈ విశేషణములన్ని పర్వములకును సాధారణముగను విరాట పర్వమునకు ప్రత్యేకముగను అన్వయించును. ఇతర పర్వములందు కంటె విరాటోద్యోగములందు తిక్కన స్వతంత్ర కల్పనా చాతుర్య మెక్కువగా కనిపించును. తిక్కన భారతమునంతను మూలముతో పోల్చి అందలి మార్పులను, ఔచిత్యపు తీర్పులను సమగ్రముగా ప్రదర్శించు యెవ్వరికైనను మహాభారమనిపించును. అందుకే చి.సౌ సుమతి విరాటోద్యోగ పర్వములు రెండింటిని మాత్రమే గ్రహించి ఆ మార్పు తీర్పులను నేర్పుతో ప్రకటించినది. ఇతర పర్వముల విషయమున నీ మార్గమవలంబింపనెంచు వారికీ సిద్ధాంత వ్యాసమొజ్జబంతి యగుననుటలో సందేహము లేదు. ఆమె దీనిని రచించుటలో చూపిన ప్రతిభా ప్రావీణ్యములట్టివి' (పుట.5) అని కళా ప్రపూర్ణ డా.దివాకర్ల వెంకటావధాని 'తిక్కన చేసిన మార్పులు - ఔచిత్యపు తీర్పులు' పుస్తకానికి ముందుమాట రాస్తూ వ్యాఖ్యానించిన అంశాలు.

డా.జి.వి.సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో వెలువడిన మొట్టమొదటి పిహెచ్.డి. సిద్ధాంత గ్రంథం ఇది. ఆచార్య సుమతీనరేంద్ర భారతీయ ధార్మిక గ్రంథాల పట్ల ఆసక్తి, సాహిత్య అభినివేశం కలది. సాహిత్య పరమైన ఆలోచన, విచక్షణ ఈ సిద్ధాంత గ్రంథం రూపొందించడంలో ఆమెకు తోడ్పడి ఉండవచ్చు. పరిశోధనా మూలాలకు ఈ గ్రంథం ఒక దృష్టాంతంగా నిలుస్తుంది. ఈ గ్రంథంలో సుమతీ నరేంద్ర రెండు ప్రధానమైన అంశాలపై తన దృష్టిని సారించారు. ఒకటి తిక్కన తన భారతంలో అమూలక కల్పనలను నిర్ధారించి, వాటి ప్రాశస్త్యాన్ని ప్రకటించడం. రెండవది ఆ అమూలక కల్పనల్లో గల సందర్భోచిత అంశాలను, ఔచిత్యపరమైన చర్చను విమర్శనాత్మకంగా నిరూపించడం. ఈ రెండింటిలోనూ ఆచార్య సుమతీ నరేంద్ర ప్రత్యేకమైన పరిశోధనా ఒరవడిని, మెలుకువలను ప్రదర్శించారు. ఔచిత్య చర్చ చేసేదిశగా కావ్య లక్షణాలను విగడించారు. కావ్య జీవితం, కావాత్మ, కావ్య శరీరం, కావ్యాంగాలు వంటివి వర్ణిస్తూనే రసం, వర్ణనలు, కల్పనలు, పాత్ర గుణశీలాలను గురించి స్పష్టంగా తెలియజేశారు.

ఈ సిద్ధాంతగ్రంథాన్ని ఆమె ఆరు అధ్యాయాలుగా విభజించారు. సన్నివేశ కల్పనము, ఔచిత్య విభాగ విచారము, వర్ణనల వైశిష్ట్యము, పాత్రచిత్రణ

ప్రాగల్భ్యము, అంగాంగిరస పోషణము, ఉపాఖ్యానోపదేశము. మహాభారతంలోని విరాటోద్యోగ పర్వాలలో తిక్కన చేసిన ఔచిత్యపు మార్పులను విశ్లేషించారు.

మొదటి విభాగంలో సన్నివేశ కల్పనకు సంబంధించిన విషయాలను ప్రస్తావించారు. కల్పనా ప్రయోజనాలైన ఆకృతి, అలంకృతి, నిర్మితి, వ్యాసృతి వంటివి వర్ణించారు. లాక్షణికులు నిర్దేశించిన కల్పనా స్వరూప స్వభావాలను వివరించి, తిక్కన చేసిన అనువాదంలో కల్పనాస్థానాన్ని వివేచించారు. క్షేమేంద్రుడు తన లక్షణ గ్రంథంలో ఔచిత్య విచార చర్చను ప్రస్తావించినప్పుడు ఇరువైఏడు ఔచిత్య భేదాలను పేర్కొన్నారు. ఆచార్య సుమతీ నరేంద్ర వాటిని అయిదు శాఖలుగా వర్గీకరించి వివేచించారు. 'వాక్య, వస్తు, పాత్ర, రస, రచనా' శాఖలుగా విభజించి, తిక్కన చేసిన సన్నివేశ కల్పనలో వృత్తౌచిత్యాన్ని ప్రత్యేకంగా గణించారు. కావ్య ప్రయోజనాన్ని ఆశించి విరాటోద్యోగ పర్వాలలో ఔచిత్యభేదాలను ప్రతిక్షేపించారు.

విరాటోద్యోగ పర్వాలలో 'ఉత్తరను బృహన్నలకు అప్పగించుట, ఉత్తరాభివరణానం, కీచక విరహం, దుర్యోధనుని నీత్యుపాయాలు, పాండవుల ఏకాంత మందిర సమావేశం వంటి సన్నివేశ కల్పనల్లో ఔచిత్య పోషణను సమర్థవంతంగా అధ్యయనం చేశారు. అన్నింటిలో కల్పనా ప్రయోజనాలను పేర్కొన్నారు. 'ఆకృతి, అలంకృతి, నిర్మితి, వాసృతి' వంటివి ఆయా సన్నివేశ కల్పనల్లో ఎంతటి ప్రాధాన్యతను సంతరించుకున్నవో వివరించారు. తిక్కన చేసిన సన్నివేశ కల్పన కథాంశాన్ని పరిపుష్టం చేయడానికి ఎంతగా దోహదం చేసిందో ఆమె చేసిన లక్ష్య లక్షణ సమన్వయం ద్వారా గ్రహించవచ్చు.

రెండవ విభాగంలో ఔచిత్యాంశాలను వర్గీకరించారు. తిక్కన విరాటోద్యోగ పర్వాలలో కల్పించిన అమూలకాంశాలను పేర్కొన్నారు. అందులో వాక్య సంబంధమైనవి, వస్తు సంబంధమైనవి, పాత్ర సంబంధమైనవి, రస సంబంధమైనవి, రచనా సంబంధమైనవి ప్రత్యేకంగా వర్ణించి; ఔచిత్య చర్చ చేశారు. ఇందులోనే వృత్తౌచిత్యాన్ని ప్రదర్శించారు. క్షేమేంద్రుడు ప్రవచించిన ఇరువైఏడు ఔచిత్య భేదాలను తెలియజేశారు. అందులో పదం, వాక్యం, క్రియ, కారకం, లింగం, వచనం, కాలం, నిపాతం, నామం, ఆశీస్సు, ఉపసర్గం, విశేషణం వంటి ఔచిత్య భేదాలను వాక్యసంబంధి శాఖగా; ప్రబంధార్థం, దేశం వంటి ఔచిత్యభేదాలను వస్తు సంబంధి శాఖగా; కులం, వ్రతం, సత్త్వం, స్వభావం, అవస్థ వంటి ఔచిత్య భేదాలను పాత్ర సంబంధిశాఖగా; గుణం, అలంకారం, రసం వంటి ఔచిత్య భేదాలను రస సంబంధి శాఖగా; తత్త్వం, అభిప్రాయం, సార సంగ్రహం, ప్రతిభ, విచారం వంటి ఔచిత్య భేదాలను రచనా సంబంధి శాఖగా విభజించి విరాటోద్యోగ పర్వాలలో సారూపింపజేశారు. క్షేమేంద్రుడు తన సువృత్త తిలకంలో పేర్కొన్న వృత్తౌచిత్యాన్ని సుమతీ నరేంద్ర ప్రత్యేక ఔచిత్య భేదంగా స్వీకరించారు. కావ్యాన్ని వర్ణించేటప్పుడు వివిధ ఔచిత్యాలను ప్రమాణంగా నిర్ణయిస్తారు. వాటిలో పాత్రౌచిత్యం, సన్నివేశ కల్పనం, సంభాషణౌచిత్యం, జాతీయౌచిత్యం, లోకోక్త్యౌచిత్యం, భాషౌచిత్యం, వర్ణనౌచిత్యం వంటివి ఆధునిక విమర్శకులు ప్రత్యేకంగా పాటిస్తారు. సుమతీ నరేంద్ర ప్రామాణిక పరిశోధనకు ఈ విధానం ఉపయుక్తంగా నిలిచింది.

వాక్య సంబంధి ఔచిత్య భేదంలో అధిక్షేప వాక్యాలు, తార్కిక వాక్యాలను ఉదాహరించారు. ఉద్యోగ పర్వంలో భీష్ముడు కర్ణుడిని మందలిస్తూ చెప్పిన పద్యాన్ని సుమతీ నరేంద్ర పేర్కొన్నారు.

'ఉ. చిక్కని పోటు మానిసి వినీ వినువారలు నవ్వనేమిగా
నెక్కుడు మాటలాడెద వహీన పరాక్రమ శాలి యర్జునుం
డొక్కడ యార్వురన్ మనల నుగ్ర రణంబున గెల్చె నిన్న నే
డిక్కడ బల్కులన్ గెలిచె దీనతనిన్ మన రాజు కొల్వునన్ (5-1-253)

అనే పద్యంలో అధిక్షేప ఔచిత్యం ఉందని ఆమె విమర్శించారు. యుద్ధరంగంలో విఫలుడై కూడా తన వాక్శూరత్వాన్ని ప్రకటిస్తూ నిండుసభలో బీరాలు పలుకుతున్న కర్ణుడిని భీష్ముడు ఔచిత్యం వీడకుండా అధిక్షేపించాడనే విషయాన్ని ఆమె వివరించారు. అదే విధంగా తార్కిక ప్రయోగ వాక్యాలను కూడా ఉద్యోగ పర్వంలోనే సుమతీ నరేంద్ర గుర్తించారు. తిక్కన ప్రయోగించిన తర్కబద్ధమైన మీమాంసను ఆమె ఇందులో ఉదాహరించారు.

సారవంతమైన ఆలోచనా విధానానికి, వాక్యాలు సంగ్రహం కావడానికి తిక్కన తార్కిక దృష్టి అనువైందిగా ఆమె ప్రశంసించారు. అందుకే ఉద్యోగ పర్వంలో ధర్మ రాజు పలికిన రెండు పద్యాలు ఆంధ్రావళి ప్రశంసను పొందుతాయని అన్నారు. ఇవి నిర్మాణంలోనూ, విషయం ప్రతిపాదనలోను సజాతీయతను ప్రదర్శిస్తున్నట్టు ఆమె తెలియజేశారు. ఈ రెండు పద్యాలలో నిశ్చయార్థం స్పష్టంగా ద్యోతకమవుతుందన్నారు. అందులో అభిప్రాయ ప్రతిపాదనం, స్థిరీకరణం, పూర్వపక్ష ప్రతి సమాధానం, నిశ్చితార్థ స్పష్టీకరణం అనేవి ప్రయోగింపబడినట్టు వివరించారు. తార్కిక వాక్య సంబంధమైన ఔచిత్య భేదంగా ఉద్యోగపర్వంలో *'పగ యడగించు టెంతయు శుభంబది లెస్స యడుగునే' (5-3-21)* *'కావున శాంతి బొందుటయు కర్జము దానదియట్టులుంతె' (5-3-22)* అనే పద్యాలను ఉదాహరణంగా సుమతీ నరేంద్ర పేర్కొన్నారు.

వృత్తౌచిత్యంలో తిక్కన ప్రత్యేకంగా ప్రయోగించిన ఛందోరీతులను సుమతీ నరేంద్ర పేర్కొన్నారు. స్రగ్ధర, శార్దూలం, మత్తేభం, చంపకం, ఉత్పలం, సీసం, తేటగీతి, ఆటవెలది, కందం వంటి వాటిలో ఔచిత్య వంతమైన వర్ణనలు, రసం, పాత్రల గుణగణాలు తిక్కన ప్రయోగించిన తీర్పును ఆమె వ్యక్తపరిచారు.

మూడవ విభాగంలో 'వర్ణనలు- వైశిష్ట్యం' గూర్చి సవివరంగా తెలియజేశారు. తిక్కన తన కావ్యాన్ని 'ప్రబంధ మండలి' అన్న నేపథ్యంగా సుమతీ నరేంద్ర విరాటోద్యోగ పర్వాలలోగల అష్టాదశ వర్ణనలను ప్రత్యేకంగా పేర్కొన్నారు. వీటిని ప్రకృతి, వస్తు, యుద్ధ వర్ణనలుగా విభజించారు. ప్రకృతి వర్ణనల్లో తిక్కన వర్ణించిన ప్రభాత కాలవర్ణన, సూర్యాస్తమయ వర్ణన, చంద్రోదయ వర్ణనలను పేర్కొన్నారు. వస్తు వర్ణనల్లో కథా వస్తు పరంగా ధర్మరాజు, భీముడు, నకులుడు, సహదేవుడు, ద్రౌపది, అర్జునుడు మొదలగువారి ఇతివృత్తాలకు సంబంధించిన కథాంశం; అదేవిధంగా ఉత్తరాభిమన్యుల వివాహం, శమీవృక్షం నర్తనశాల వర్ణన వంటివి ఆమె విశ్లేషించారు. యుద్ధ వర్ణనల్లో కూడా భీమ మల్లయుద్ధం, భీమ కీచక ద్వంద్వ యుద్ధం, ఉత్తర గోగ్రహణం మొదలైన యుద్ధ విశేషాంశాలను తిక్కన ఎంత ఔచిత్య పరిపోషకంగా ప్రదర్శించారో ఆమె వింగడించారు.

నాల్గవ విభాగంలో 'పాత్ర చిత్రణం - తిక్కన నేర్పు'ను గూర్చి సుమతీ నరేంద్ర పేర్కొన్నారు. మూడు విభాగాల్లో సన్నివేశ కల్పన, ఔచిత్య భేదాలు, వర్ణనలను పేర్కొని ఇందులో పాత్ర చిత్రణను ప్రత్యేకంగా అధ్యయనం చేయడంలో ఆమె మూర్తిమత్వం అవగతమవుతుంది.

తిక్కన విరాటోద్యోగ పర్వాలలో భారత కథకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాడని; ఉపాఖ్యానాలు, ఉపదేశా వంటివి క్లుప్తంగా పేర్కొన్నాడని ఆమె వివరించారు. ఆ నేపథ్యంలోనే విరాటపర్వంలో తిక్కన భారతకథలోనే అంతర్నాటకాన్ని చిత్రించారని, ఎంతో రస స్ఫోరకంగా ప్రదర్శించారని తెలియజేశారు. ఇందులో పాండవులు అజ్ఞాత వేషధారులై నటించగా; భీముడు, ద్రౌపది ప్రధాన పాత్రలుగా ఎన్నదగినవి పేర్కొన్నారు. ఈ పాత్రల్లో తిక్కన చేసిన మార్పులు అధికంగా ఉన్నాయని అన్నారు. బృహన్నలగా అర్జునుడిని వర్ణించినా, ఆ పాత్రలో అధికమైన మార్పులేమి చేయలేదన్నారు. యుద్ధ వర్ణనల్లో తిక్కన చేసిన అర్జునుడి ప్రసక్తిని ఈ విభాగంలో ఆమె పేర్కొన్నారు. ఉద్యోగ పర్వంలోని ధర్మరాజు, శ్రీకృష్ణుడు, సంజయుడు, ధృతరాష్ట్రుడు, దుర్యోధనుడు వంటివి ప్రధాన పాత్రలుగా

ఆమె పేర్కొన్నారు. పాత్ర వ్యక్తిత్వ నిర్మాణం, బహుముఖీనమైన విలక్షణ చిత్రణ ఆయా పాత్రల్లో తిక్కన కనబరిచారని వర్ణించారు. రాజనీతి ప్రాధాన్యత, రాయబారి నేర్పు, తీర్పు, ఓర్పు వంటివి ఈ పర్వంలోనే ద్యోతకమవుతాయని తెలియజేశారు.

అయిదవ విభాగంలో 'రసాభ్యుదయం - రసోల్లాసం' అని తిక్కన కూర్చిన రస ప్రాధాన్యతను సుమతీ నరేంద్ర వివేచించారు. 'విభావానుభావ సంచారీ సంయోగాత్ రసనిష్ఠ:' అని అలంకారికుల నిర్వచనాలను దృష్టాంతాలుగా నిలిపి, తిక్కన రచించిన కథాంశాలలో రస సమీక్షను అర్థవంతంగా ఆమె పేర్కొన్నారు. కావ్యేతిహాసమైన భారతం రసస్ఫోరకమైంది. ఇతిహాస గతమై బహునాయకాశ్రమైంది. అందుకే సుమతీ నరేంద్ర నాయక చిత్తవృత్తిని పేర్కొంటూనే అంగిరస ప్రవృత్తిని వివరించారు. అంగిరస వాదాలు, అన్వయ భేదాలు ప్రత్యేకంగా వివరించారు. ఇందులోనే అంగిరసాన్ని అభ్యుదయంగా, అంగరసాన్ని ఉల్లాసంగా విభజించారు. అంగిరసాభ్యుదయం, అంగరసోల్లాసంగా ఆమె వర్ణిస్తూ అన్నింటిలో విశిష్టతను పొందిన ధర్మవీర స్వభావాన్ని పేర్కొన్నారు.

తర్వాత ఆరవ విభాగంలో తిక్కన కావించిన 'ఉపాఖ్యానాలు - ఉపదేశాలు' సుమతీ నరేంద్ర తెలియజేశారు. కథా సందర్భానికి ఔచితీమంతంగా తిక్కన చేసిన ఉపాఖ్యానాలను - ఉపదేశాలను ఆమె పేర్కొన్నారు. విరాటోద్యోగ పర్వాలలో తిక్కన కొన్ని ఉపాఖ్యానాలను, ధర్మబోధను సూచించి వదిలివేశాడని, మరికొన్ని వృత్తాంతాలను అనలేమి పేర్కొనకుండానే వదిలివేశాడని, ఇంకొన్నింటిని సంగ్రహంగా రచించాడని, మిగిలినవాటిని సారవంతంగా, సంగ్రహంగా సంక్షేపించాడని ఆమె ఆరోపించారు. వాటిల్లో సనత్సు జాతీయం, విదులా సంజయోపాఖ్యానం వంటివి సూచించి వదిలివేసినవిగా పేర్కొన్నారు. దత్తాత్రేయ - సాధ్యుల సంభాషణ, బోయవాడు - పక్షుల కథ, బోయలు -తేనెకథ వంటివి తిక్కన సూచించకుండానే వదిలి వేశాడని అన్నారు. మిక్కిలి సంగ్రహంగా రచించిన భాగాల్లో గరుడ గర్వ భంగం, గాలవోపాఖ్యానం, ఉలూకుని వృత్తాంతం, విదురనీతి, శ్రీకృష్ణ కర్ణ సంవాదం, పురందర విజయోపాఖ్యానం, అంబోపాఖ్యానం వంటి వాటిని సుమతీ నరేంద్ర తీసుకొని చక్కగా వర్ణించారు.

ఆచార్య సుమతీ నరేంద్ర రచించిన వ్యాసమతి, భాసమతి, సౌమనస్యం వంటి వ్యాస సంపుటులు సాహితీ విమర్శకుల పరిశీలనా దృష్టికి తార్కాణంగా నిలుస్తాయి. ప్రస్తుత వ్యాస పరిమితి దృష్ట్యా వ్యాసమంజరిగా పేర్గాంచిన 'సౌమనస్యం' గూర్చి ప్రస్తావించదలిచాను. ఈ వ్యాస సంపుటిలోని మొదటి వ్యాసంలో 'తెలుగులో పురాణేతిహాసాల ప్రాశస్త్యం' గురించి తెలియజేశారు. తెలుగు సాహిత్యంలో అత్యంత ప్రాచీనమైన ప్రక్రియగా పేరుగాంచినవి పురాణాలు. ఇది వ్యాససంకలమైనా; దైవ, క్షేత్ర, స్థల ప్రారబ్ధ ప్రాశస్త్యాలను తెలుపుతున్నాయి. పురాణాలకు సంబంధించిన అత్యంత ప్రాచీన నిర్వచనాలను సుమతీ నరేంద్ర వివరించారు. 'పురాభవమితి పురాణమ్', 'పురాపూర్వస్మిన్ భూతమితి పురాణమ్', 'పురానీయతే ఇతి పురాణమ్', 'పురానవం భవతి పురాణమ్', 'పురాపి నవమ్ పురాణమ్' వంటి నిర్వచనాలను ఇచ్చి పురాణానికి ఉన్న అత్యంత ప్రాచీన ప్రాశస్త్యాన్ని తెలియబరిచారు. ఇంకా ఈ వ్యాసంలో పురాణాలకు పంచలక్షణాలను వివరిస్తూ...'సర్గశ్చ ప్రతిసర్గశ్చ వంశో మన్వన్తరాణిచ వంశాను చరితంచైవ పురాణం పంచ లక్షణం' అంటూ పురాణాల సమగ్రతను వెల్లడించారు. పురాణాల చరిత్ర అద్భుతమైందని, సృష్టి స్థితి లయల కారణ జన్మం పురాణాల ద్వారా తెలుస్తుందని, యుగాల ఆరంభం, మనువు పుట్టుకలకు సంబంధించిన చర్చ నీయాంశాలు పురాణాల కథాక్రమంలో వివరించబడ్డాయని ఆమె తెలిపారు. విశ్లేషణాత్మకమైన విషయాలు ఈ వ్యాసంలో రచయిత్రి పొందుపరిచారు. పురాణాలకు సంబంధించిన సమగ్రమైన విషయాలకు ఈ వ్యాసం ఒక మూలాధారంగా నిలుస్తుందనడంలో అతిశయోక్తి లేదు.

అదేవిధంగా ఇతిహాసం గూర్చి తెలుపుతూ పురాణేతి హాసాల అవిభాజ్య సంబంధాన్ని వర్ణించారు. కథాంశంతో కూడిన ఇతిహాసం లోకరీతిని, నడవడికను తెలుపు తుందని; పురాణం ప్రాచీన యుగధర్మం, నీతి, న్యాయం, సత్యసాధన వంటి విషయాలతో మేళవింపు ఉంటుందని; ఈ రెండింటి రచనా నేపథ్యం తెలుగు సాహిత్యంలో సామాజిక, సాంస్కృతిక, ధార్మిక, మతపరమైన అభివృద్ధికి బాటలు వేశాయని ఆమె పరిశీలనలో అర్థమవుతుంది.

'కవిత్రయ కవితానుశీలనం' లో నన్నయ, తిక్కన, ఎర్రనల కవితా తాత్వికతను అద్భుతంగా వర్ణించారు. ఆదికవి, ఉభయకవిమిత్రుడు, ప్రబంధ పరమేశ్వరుడు వంటి బిరుదులు కలిగిన కవిత్రయం అంతర్గత కవిత్వ రేఖను ప్రసరింపజేసి; భారతంలో నవజీవన కాంతులను వెలుగింపజేశారని ఈ వ్యాసం ద్వారా ద్యోతకమవుతుంది. కవిత్రయం కవితా నాడిని రచయిత్రి అత్యంత సున్నితంగా వివరించారు. కవిత్రయం వారు అనుసరించిన ఛందో వైవిధ్య పద్ధతులను, అలంకార విశిష్టతలను ప్రత్యేకంగా పేర్కొన్నారు. నన్నయ కవితా రీతులను ప్రసన్న కథా కలితార్థయుక్తి, అక్షర రమ్యత, నానారుచిరార్థ సూక్తి నిధిత్వం వంటివాటిని సోదాహరణంగా విశ్లేషించారు. ఈవిధంగా సమగ్రంగా, సంక్షిప్తంగా వ్యాసం రాయగల నేర్పు కేవలం సుమతీ నరేంద్రకే ఉందంటే అతిశయోక్తి కాదేమో!?

'తిక్కన కవితా ఔచిత్యం' మీద పరిశోధన చేసిన నేర్పు ఉండటం వల్ల కావచ్చు సుమతీనరేంద్ర 'తిక్కన కవితా తత్త్వం' అనే వ్యాసం రచించారు. ఆమె ప్రాచీన కవిత్వం మీద సాధికారత ప్రదర్శించిందంటే తిక్కన కవిత్వమే అందుకు సాధనంగా ఉపయోగపడిందని చెప్పవచ్చు. ఈ ఒక్కవ్యాసమే గాక చాలా వ్యాసాలు తిక్కన కవితా సౌశీల్యాన్ని నేపథ్యంగా చేసుకొని వచ్చినవే.

తిక్కన నెల్లూరు ప్రభువులు మనుమసిద్ధికి మహా మంత్రిగా అపర చాణక్యతను ప్రదర్శించిన విషయం విదితమే. ఆయన మహా మనీషి, గొప్ప తాత్వికుడు. తిక్కన కవిత్వం మీద సుమతీ నరేంద్రకు అంతటి అభిమానం ఎందుకు కలిగిందని ఆలోచిస్తే ఇద్దరికి స్థానీయమైన సంబంధం ఉంది. సుమతీనరేంద్ర జన్మస్థలం నెల్లూరు కావడం, తిక్కన నడయాడిన ప్రదేశంలో ఆమె పుట్టి పెరగడం ఆ అభిమానానికి ఒక హేతువుగా మారి ఉండవచ్చు. స్వాభిమానం స్థలాభిమానం విడదీయ రానివి. సుమతీనరేంద్ర ప్రాంతీయమైన ప్రశస్తిని దశదిశలా చాటడంలో, అస్తిత్వ రూపురేఖలను సజీవంగా నిల పడంలో, తిక్కన కవిత్వ విశిష్టతను పరిశీలించి తెలుగు సాహిత్యంలో సుస్థిరతను సాధించడంలో ఆమె చేసిన పరిశోధన, ఈ వ్యాసం నేపథ్యం తార్కాణంగా నిలుస్తాయి. తిక్కన కవిత్వాశయాలు; అనువాద విధానం, భాష, తెలుగుమాటల తీరు, నాటకీయత, రసపోషణ, ధ్వని, వర్ణనలు, ముఖ్యంగా హరిహరనాథ తత్త్వం, భారతంలో అతను ప్రదర్శించిన రచనా విధానం వంటి వాటిని సుమతీ నరేంద్ర సోదాహరణంగా విశ్లేషించారు.

'తిక్కన యుగకవులు' వ్యాసం కూడా చాలా ప్రాశస్త్య మైంది. తిక్కనకు సమకాలికులైన కవులను గూర్చి, వారి రచనా నేపథ్యాల గూర్చి విశ్లేషించారు సుమతీ నరేంద్ర. ఇందులో తిక్కనకు ప్రత్యక్ష శిష్యులున్నారు, పరోక్షంగా సంస్కృతాంధ్ర కవులు కూడా ఉన్నారు. 'ఉభయ కవి మిత్రుడు' అనే బిరుదు ఆయా భాషా కవి పండితులతో మెలిగిన సాన్నిహిత్యం, సందేహ నివృత్తి, కవిత్వ ధారకు సంబంధించిన మెళకువలు విడమరిచి చెప్పడం వల్ల సిద్ధించిందే. సుమతీనరేంద్ర తిక్కనకు సాటిగా వారి సమ కాలికులను నిలపడం ఇందుకు ఉదాహరణగా భావించ వచ్చు. కేతన తిక్కన మూర్తిమత్వాన్ని ఆధారంగా కవిత్వ వర్ణన గావించిన విషయం తెలిసిందే. దశకుమార చరిత్ర అవతారికలో తిక్కనను కవిత్వ చిత్రంగా తీర్చిదిద్ది, మూర్తి మత్వం ఆధారంగా చక్కని రూపునిచ్చిన ఘనతను సుమతీ నరేంద్ర కొనియాడారు. అదేవిధంగా మారన, మంచన, బద్దెన, కృష్ణమాచార్యులు, గోనబుద్ధారెడ్డి, హళక్కి భాస్కరుడు వంటి వారిని సవివరంగా వర్ణించారు.

అందరూ కవిత్వపరంగా ఉద్దండులే. సాహితీ చరిత్రలో ఒక్కో అధ్యాయాన్ని అర్జించిన వారే. వారి కవిత్వ పటుత్వం ద్వారానే తెలుగు సాహిత్యం వికాసం చెందింది. గోనబుద్ధారెడ్డి 'రంగనాథ రామాయణం', హుళక్కి భాస్కరుడి 'భాస్కర రామాయణం' ప్రాశస్త్య విషయాలు తెలుగు సాహిత్యంలో రామాయణ కీర్తి సుమతీ నరేంద్ర ఈ వ్యాసంలో పేర్కొన్నారు.

'మహాభారతంలో స్త్రీ పాత్రలు' ఒక స్త్రీగా సుమతీ నరేంద్ర ప్రాచీన కావ్యేతిహాసాల్లో గల స్త్రీ పాత్రలను అధ్యయనం చేయడం స్వాభిమానికం. సముచితం. సంప్రదాయతను కాపాడేవిధంగా, ప్రాచీన ధర్మాలను పునరుజ్జీవనం చేసేవిధంగా ఆమె ఎప్పటికి పాటు పడుతూనే ఉంటారు. పరిశోధనకు ప్రాచీన కవిని ఎంచుకున్నప్పటి నుంచి ధార్మిక విషయాల పట్ల అభిరుచిని, ఆసక్తిని ఏర్పరచుకున్నారు. తన అస్తిత్వ మూలాలు, కుటుంబ నేపథ్యం, సాంస్కృతిక నేపథ్యం, హిందూ మత ప్రాబల్యం కలిగిన ప్రదేశం నెల్లూరు ప్రాంతం కాబట్టి, అటువంటి లక్షణాలు సుమతీ నరేంద్రలో అంతర్లీన ధర్మాలను వ్యక్తపరుస్తున్నాయి. అందుకే మహాభారతంలో స్త్రీ పాత్రలను అధ్యయనం చేయగల సామర్థ్యాన్ని ఆమె సాధించారు. ఏ సమాజాన్ని సంస్కృతి పరంగా అధ్యయనం చేయాలన్నా ఆ సమాజపు స్త్రీల ఆచార సంప్రదాయాల జీవన నేపథ్యాలను, వ్యవహార శైలి వంటివి పరిశీలిస్తే తెలుస్తుందంటారు పెద్దలు. తద్వారా ఆ సమాజాన్ని ఒక సాంస్కృతిక అంచనా కిందికి తీసుకొని రావచ్చు. ఇటువంటి ప్రాతిపదికను దృష్టిలో పెట్టుకొని సుమతీ నరేంద్ర భారతీయ సమాజాన్ని అధ్యయనం చేయడానికే నాటి భారత స్త్రీ పాత్రలను పరిచయం చేశారనిపిస్తుంది. జ్ఞానం పరంగా, సౌశీల్యం పరంగా, శౌర్యం - ధైర్యం పరంగా, ధర్మం - సత్యం పరంగా ఒక్కొక్క స్త్రీ పాత్ర కనబరచిన తెలివితేటలను, చురుకుదనాన్ని సుమతీ నరేంద్ర విడమరిచి వర్ణించారు. ఇందులో సత్యవతి, గాంధారి, కుంతి, ద్రౌపది, సుభద్ర, ఉలూచి, చిత్రాంగద, హిడింబి, ఉత్తర, సుధేష్ణ, కద్రువ వినతలు, శకుంతల, దమయంతి, సావిత్రి, చంద్రమతి, శర్మిష్ఠ, దేవయాని, మాధవి, సుకన్య వంటి సుప్రసిద్ధ స్త్రీ పాత్రలను గూర్చి సుమతీ నరేంద్ర వర్ణించారు. ఒకే వ్యాసంలో సమగ్రంగా ఇంతమందిని విశ్లేషించడం అంటే ప్రాచీన భారతీయ సంస్కృతిని రికార్డు చేయడంగానే భావించాలి.

'తిక్కన చిత్రించిన ద్రౌపది' అనే వ్యాసం సుమతీ నరేంద్ర అంతకుముందు రాసిన స్త్రీ పాత్రలకు కొన సాగింపుగా రచించి ఉండవచ్చు. భారత స్త్రీ పాత్రల్లో ద్రౌపదికి ఎంతటి ప్రాశస్త్యం ఉందో అందరికి తెలిసిన విషయమే. అపురూప సౌందర్యవతిగా ద్రౌపది తిక్కన చిత్రీకరణలో రూపుదిద్దుకుందని సుమతీనరేంద్ర వివరించారు. గంధర్వ కన్యలకు సాటిగా ద్రౌపది సౌందర్యం కొనియాడబడిందని ఆమె తెలిపారు. ద్రౌపది ధైర్యం, స్థైర్యం పాండవుల వీర పరాక్రమాలకు ఆయువు పట్టుగా నిలిచాయనడంలో అతిశయోక్తి లేదు. సుమతీ నరేంద్ర ద్రౌపదిలో సహనం, వ్యక్తిత్వం, కర్తవ్యదీక్ష, రాజ్యకాంక్ష, శ్రీకృష్ణుని సోదరిగా పరిపూర్ణత్వం సాధించడం వంటివి ప్రత్యేకంగా వర్ణించారు. తిక్కన ద్రౌపదిని నిలువెత్తు విగ్రహంగా నిలబెట్టడంలో ఆయన చూపిన కవిత్వ ధార ఎంత విలువైందో సుమతీ నరేంద్ర వివరించారు. ముఖ్యంగా ద్రౌపది పుట్టుపూర్వోత్తరాలు, అరణ్యవాసం - అజ్ఞాతవాసంలో ఆమె అనుభవించిన కష్టనష్టాలు, జూదంలో ధర్మరాజాదులు ఆమె ఓడిపోయిన సన్నివేశం, విరాట కొలువులో కీచకుడి బారినపడిన ద్రౌపది వంటి దృశ్యాలను కళ్ళకు కట్టినట్టు సుమతీ నరేంద్ర వర్ణించారు. తిక్కన ద్రౌపదిగా ఆమె తన వ్యాసంలో ప్రతిక్షేపించారు. నన్నయ, ఎర్రనాదుల కంటే తిక్కనకే ద్రౌపది అత్యంత ఆత్మీయురాలుగా సుమతీ నరేంద్ర వెల్లడించారు. ఉపపాండవుల విషయంలో కూడా అశ్వత్థామను నిలదీయడంలో ద్రౌపది మాతృవేదనను ప్రదర్శించారు. మొత్తంగా సమగ్ర సౌష్ఠవాన్ని ప్రదర్శించిన తిక్కన కవితా శిల్పం ద్రౌపదిని ఒక చిత్రికగా నిలబెట్ట గలిగిందని ఆమె నిరూపించారు.

తెలుగు సాహిత్యంలో స్త్రీ పరంగా ఆలోచించడంతో స్త్రీవాదం ఉద్భవించింది. ప్రపంచ దేశాల్లో ఏర్పడిన స్త్రీ సాధికారతా విషయాలు తెలుగు సాహిత్యంలో కూడా చోటు చేసుకున్నాయి. ప్రతి విమర్శలోను స్త్రీ చైతన్యాన్ని, స్త్రీ సమస్యలను పరిష్కార మార్గాల పట్ల అనువైన పద్ధతులను ఏర్పరచడానికి అవకాశం లభించింది. విమర్శ - పరిశోధనను వ్యాసం ఆ దిశగా ప్రయత్నం చేయడం ఆధునిక కాలంలో అనివార్యంగా భాసిల్లింది. సుమతీ నరేంద్ర స్వయంగా స్త్రీగా పరాయి స్త్రీలలో గల స్వాభావికతను, మన:స్థితిని అవగతం చేసుకొనే సామనస్యం గలవారు. ఈ వ్యాసరచన కాలం నాటి పరిస్థితులు గానీ, సామాజిక స్థితిగతులు గానీ ఆమె ఈ అంశాన్ని ఎన్నుకోవడానికి కారణం కావచ్చు. 'మహాభారతం - స్త్రీల సమస్యలు' అనే వ్యాసం స్త్రీపరంగా నాటి సమాజం ఏవిధంగా రూపుదిద్దుకుందో అత్యంత నేర్పుతో పరిశీలించారు. 'యత్ర నార్యంతు పూజ్యతే రమంతే తత్ర దేవతా:' వంటి ఆర్యోక్తులకు అనుసరణీయంగా నాటి సాంస్కృతిక జీవనం ఉన్నా; సామాజికంగా భారతంలో స్త్రీలు అనుభవించిన సమస్యలను సుమతీ నరేంద్ర వెల్లడించారు. 'భారతంలో ఉన్నది లోకంలో ఉంది. లోకంలో ఉన్నది భారతంలో ఉంది' అనే ప్రసిద్ధ ప్రవచనాలను మదించినప్పుడు లోకంలో ఉన్న ప్రతిబంధకాలు, ప్రతిక్షేపణలు నాటి స్త్రీలను శాసించే ఉంటాయి. బాల్య వివాహాలు, వివాహ వ్యవస్థ, పతివ్రతా లక్షణాలు, స్త్రీ పురుషుడి సొంత ఆస్తి, వైధవ్యం, కన్యాశుల్కం - వరకట్నం వంటి అంశాలన్నింటినీ సోదాహరణంగా సుమతీ నరేంద్ర వివరించారు.

'ఆముక్త మాల్యద - కథన వైశిష్ట్యం' వ్యాసం సుమతీ నరేంద్ర విమర్శా ప్రకర్షకు నిదర్శనంగా భావించవచ్చు. శ్రీకృష్ణదేవరాయ శైలి నారికేళపాకం. ఉత్కృష్టమైన కవిత్వ కారిన్యాన్ని అత్యంత సులువుగా అధ్యయనం చేసి కథన వైశిష్ట్యాన్ని తెలియజేశారు. 'ఆముక్త మాల్యద' లోగల కథాంశం పట్ల చరిత్రకారులు ప్రత్యేకమైన శ్రద్ధ ఆసక్తి కనబరుస్తుంటారు. ఎందుకంటే 'ఆముక్తమాల్యద' ప్రబంధం చోళదేశంలోని నాటి సామాజిక స్థితిగతులకు దర్పణం పడుతుంది. నాటి ఆంధ్ర కర్ణాట ప్రదేశాలలోగల ప్రజల ఆచార వ్యవహారాలను, జీవన స్థితిగతులను ప్రత్యక్షంగా వెల్లడిస్తుంది. అందుకే పరిశోధకులు, చరిత్రకారులు నాటి సామాజిక రాజకీయ విషయాలను రికార్డు చేయడానికి ఈ ప్రబంధాన్ని పునాదిగా స్వీకరిస్తారు. సుమతీ నరేంద్ర రచించిన ఈ వ్యాసం కథనపరంగా ఆముక్త మాల్యదను ఆవిష్కరించింది. విష్ణుచిత్తుడు, గోదాదేవి, యామునాచార్యుడు, ఖాండిన్యకేశిధ్వజులు, మాలదాసరి వంటి వారితో చక్కని ఇతివృత్తాలను పొందుపరచబడి ఉన్న ఆముక్తమాల్యదను రచయిత్రి విమర్శనాత్మకంగా పరిశీలించారు. ఈ వృత్తాంతాలకు ఆధారంగా నిలిచిన విష్ణుపురాణం, వరాహ పురాణం వంటి కథనాంశాలతో విశ్లేషించడం రచయిత్రి నిశితదృష్టికి సాపేక్షంగా నిలుస్తున్నాయి.

'సౌమనస్యం' వ్యాస సంపుటిలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది 'ప్రాచీన తెలుగు సాహిత్యంలో చిత్రలేఖనం'. ఇది చాలా విశిష్టమైన వ్యాసం. సుమతీ నరేంద్ర అన్ని వ్యాస సంపుటాలలోనే ఈ వ్యాసం ప్రత్యేకతను సంతరించుకుంది. సాహిత్యం సన్నిహితమైంది. 'స: + హితం' - సాహిత్యం అనే నిర్వచనం తెలిసిందే. కాని కళలతో సాన్నిహిత్యం సాహిత్యానికి ఎలా? అనే విషయాన్ని ఈ వ్యాసంలో సమగ్రంగా తెలుసుకోవచ్చు. లలిత కళలతో సాహిత్యానికి సారూప్య ధర్మం ఉంది. చిత్రలేఖనం, శిల్పం, నృత్యం, సంగీతం వంటి కళలు సాహిత్యంలో అవినాభావ సంబంధాన్ని కలిగి ఉంటాయి. ఇవన్నీ సోదర కళలు. సాహిత్యం వస్తు విధేయమే కాదని సుమతీ నరేంద్ర అభిప్రాయం. జీవకళతో కూడిన వస్తువు చిత్ర నేపథ్యాన్ని కలిగి ఉంటుందనేది ఆమె పరిశీలనాదృష్టి. కావ్యంలో ప్రతి సన్నివేశం వర్ణించేటప్పుడు ఏదో ఒక దృశ్యం పాఠకుల మనోఫలకం మీద కదలాడుతుంది. ప్రాచీన తెలుగు

సాహిత్యం కళలకు పుట్టినిల్లు. అనివార్యంగానే కళావంత మైన వస్తు సంస్కృతిని కవులు తమ కావ్యాల్లో పొందు పరిచారు. కళా సంస్కృతులను వ్యాస నిర్దేశాలకు అను గుణంగా సుమతీ నరేంద్ర వెల్లడించిన సన్నివేశాలు ఆయా చిత్రీకరణకు జీవం పోస్తున్నాయి. నన్నెచోడుడి 'కుమార సంభవం'లో గల ఒక పద్యం ఈశ్వరుడిని కళ్ళముందు చిత్రించినట్టుగా ఆమె పేర్కొన్నారు. ఇంకా హరివంశం, ఉషా పరిణయం, కాశీఖండం, శృంగారనైషదం, క్రీడాభి రామం, కవి కర్ణ రసాయనం వంటి కావ్యాలలో గల శిల్ప, చిత్రకళ రసహృదయులకు ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయని ఆమె వివరించారు.

ఆధునిక భావజాలం కలిగిన ఆచార్య సుమతీనరేంద్ర ఆ నేపథ్యంలోనే ఆధునిక వస్తు సంస్కృతికి దర్పణం పట్టే కవితా సంపుటాలు 'మొలకెత్తిన అక్షరం', 'అత్తరుసీమ' రచించినా వ్యాసపరిమితి దృష్ట్యా వీటిని వివరించలేక పోతున్నాను. ఈ కవితా సంపుటాలలో నిండా సుమతీ నరేంద్ర అనుభూతి గీతికలే విహరిస్తాయి. ఇవి నిత్య చైతన్య జ్వలితమైన వీరి స్వభావానికి ప్రతీకలుగా నిలుస్తాయి. వస్తు ధ్వనికి, భావోద్వేగానికి నిదర్శనాలుగా ప్రతిబింబిస్తాయి. ఈ కవితల్లో విభిన్న వస్తు వైవిధ్యంతో పాటు సంఘటనా కౌశలం, సంవేదనం, అనుభవం అన్నింటికీ మించి మహోన్నత జీవన వ్యక్తిత్వం దర్శింప బడింది. అస్మిత, అస్తిత్వాలకు పథ నిర్దేశం చేయబడింది. జీవన తాత్వికతనంతా ఈ కవితా సంపుటాలలో నిక్షిప్తం చేసిన కవయిత్రి విభిన్న సంఘటనల వైవిధ్య సమా హారంగా అల్లారు. తన మనస్సులో కలిగిన సంస్పందన లకు వచన కవిత్వంలోనే వివరణాత్మకమైన విశ్లేషణ చేశారు. మొలకెత్తిన భావాలకు కవిత్వంతోనే ఊపిరి సెగలను అందించారు. సమాజంలో అడుగడు గున ఎదురవుతున్న సమస్యలెన్నింటికో తానొక చక్కని పరిష్కారదిశగా పయనించారు.

ఆచార్య సుమతీ నరేంద్ర మంచి పరిశోధకురాలిగా, సద్విమర్శకురాలిగా, కవయిత్రిగా, నాటక రచయిత్రిగా, సంపాదకురాలిగా సాహిత్య చరిత్రలో ఘనమైన స్థానం సాధించారు. అన్నిటికీ మించి ఉత్తమ అధ్యాపకురాలిగా ప్రాచీన, ఆధునిక తెలుగు సాహిత్య క్షేత్రంలో సేద్యం చేసి, ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగుశాఖలో మొల కెత్తిన అక్షరాలెన్నింటికో జీవధారగా నిలిచారు.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (3) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

డాక్టర్. మాలతీ చందూర్ నవలలు – స్త్రీ వ్యక్తిత్వ చిత్రణ

- సురేఖ దుగులూరు
పరిశోధక విద్యార్థిని, యస్.పి.యమ్.వి.వి, తిరుపతి.

- డా॥. వై. సుభాషిణి గారు
అసిస్టెంట్ ప్రొఫెసర్, యస్.వి.యమ్.వి.వి., తిరుపతి

ఆంధ్రప్రభ వార్తాపత్రికలో 'ప్రమదావనం' శీర్షికతో ఐదు దశాబ్దాలకు పైగా ఒక కాలమ్ నిర్వహించి, తెలుగు పత్రికా ప్రపంచాన్ని తెలుగు సీమలోని ప్రతి ఇంటి వైపుకు తిప్పి, తెలుగు పత్రికల్ని మహిళల వైపుకు మరల్చిన జన హృదయ నేత్రి, తొలి తెలుగు కాలమిస్ట్, అనువాదకురాలు, నవలా రచయిత్రి, కథారచయిత్రి మాలతీ చందూర్ గారు. నూట యాభైకి పైగా కథలు, ఇరవై ఐదుకు పైగా నవలలు రాసి తెలుగు సాహితీవనంలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న సాహితీ-మన మాలతీ. మాలతీ చందూర్ బహుముఖ ప్రజ్ఞాశీలి. పండిత పామరులకు అర్థమయ్యేలా రచనలు చేసి పాఠకుల్ని ఆకట్టు కోవడం ఈమె ప్రత్యేకత. మాలతీ చందూర్‌గారు కృష్ణాజిల్లా నూజివీడులో జన్మించి, ఆడపిల్లలకు చదువెందుకు? అనే రోజుల్లోనే 8వ తరగతి వరకు చదివి, తమ మేనమామ చందూరి నాగేశ్వర రావును వివాహం చేసుకొని మాలతీ చందూర్ అయ్యింది. వివాహానంతరం భర్త పోత్సాహంతో యస్.యస్.ఎల్.సి. చదివింది.

ఈమె సాహిత్య కృషికి అనేక అవార్డులు లభించాయి. వాటిలో 1987లో 'భూమిపుత్రి' నవలకు లభించిన ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు, 1993లో 'హృదయనేత్రి' నవలకు లభించిన కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు ప్రముఖమైనవి. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందిన రెండవ తెలుగు రచయిత్రి మాలతీ చందూర్ గారు. మాలతీ చందూర్ గారు స్త్రీ పక్షపాతి. మాలతీ చందూర్ దృష్టిలో స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం కావాలి. స్త్రీ వ్యక్తిత్వ వికాసానికి ఆర్థిక స్వాతంత్ర్యమే తొలిమెట్టు అన్నది మాలతీ చందూర్ గారి అభిప్రాయం. ఈమె నవలలు జీవంతో తొణికిసలాడుతాయి.

మాలతీ చందూర్ నవలలు - స్త్రీ వ్యక్తిత్వ చిత్రణ:

మాలతీ చందూర్ నవలల్లో స్త్రీ వ్యక్తిత్వం ఎలావుందో తెలుసుకునే ముందు వ్యక్తిత్వం అంటే ఏమిటో తెలుసు కోవాలి. వ్యక్తిత్వం అంటే వ్యక్తి ం తత్వం. అంటే ఒక వ్యక్తి వివిధ సందర్భాలలో, వివిధ సమస్యలు ఎదురైనప్పుడు, వివిధ ఆటుపోట్లు చుట్టు ముట్టినప్పుడు ఎలా ప్రవర్తిస్తాడన్నదే ఆ వ్యక్తి యొక్క వ్యక్తిత్వం. దీనినే Britannika నందు Margaret Mead గారు ఇలా నిర్వచించారు.

"Personality, a characteristic way of thinking, feelilng and behaving. Personality embraces moods, attitudes, and opinions, and is most clearly expressed in interactions with other people. It includes behavioural characteristics, both inherent and acquired that distinguish". అలాగే "వ్యక్తి ప్రవర్తనను అంచనా వేసే లక్షణాలుగా" రేమండ్ కాటిల్ గారు తన లక్షణ ఆధారిత వ్యక్తిత్వ సిద్ధాంతాలలో వ్యక్తిత్వాన్ని నిర్వహించారు. వ్యక్తిత్వాన్ని Wikipedia నందు "Personality is defined as the characteristic sets of behaviours, cognitions and emotional patterns that evolve from biological and environmental factors" నిర్వచించారు.

మాలతీ చందూర్ నవలల్లో స్త్రీలు ప్రధాన పాత్రలుగా ఉండడంతో పాటు, స్త్రీ పాత్రల పేర్లే నవలల పేర్లుగా ఉండటం గమనించవచ్చు. ఉదాహరణకు జయలక్ష్మి, కృష్ణవేణి మొదలైనవి. ఈమె నవలల్లో కొన్ని మహిళా పాత్రలుంటే, కొన్ని తప్ప మిగతావన్నీ అటు విద్యార్థిగానో, ఉద్యోగం చేస్తూనో, విభిన్న రంగాలలో ప్రవేశించి తమ శక్తి సామర్థ్యాను నిరూపించుకొని, పేరు ప్రతిష్టలు సంపాదించుకున్న పాత్రలు కనిపిస్తాయి. మాలతీ చందూర్ స్త్రీకి

మితిమీరిన స్వేచ్ఛను అంగీకరించదు. కుటుంబ స్త్రీకి అధిక ప్రాధాన్యం ఇస్తుంది. కుటుంబానికి కట్టుబడిన స్త్రీ పాత్రలు తమకంటూ సంఘంలో గౌరవాన్ని సంపాదించుకోవడం కన్పిస్తుంది.

అలాగే సాంప్రదాయం పేరుతో తరతరాలుగా వస్తున్న కుటుంబ వ్యవస్థ స్త్రీల అభివృద్ధికి అడ్డంకిగా నిలవడం, కొందరు అడ్డంకులను ఎదుర్కొని నిలబడడం, అడ్డంకుల్ని ఎదురించలేక కొందరు ఆత్మహత్య చేసుకోవడం కనిపిస్తుంది. వీరి నవలల్లో స్త్రీ రచయిత్రిగా, విద్యార్థిగా, డాక్టర్‌గా, సినీతారగా, గృహిణులుగా, డాన్సర్స్‌గా, సూపరింటెండెంట్‌గా రేడియో ఆర్టిస్టులుగా, లాయర్లుగా, టీచర్లుగా, లెక్చరర్స్‌గా వివిధ రంగాలలో స్థిరపడి, విభిన్న వ్యక్తిత్వాల్ని ప్రదర్శించడం గమనించవచ్చు. మాలతీ చందూర్ నవలల్లో స్త్రీ వ్యక్తిత్వాన్ని ఆరు కోణాల్లో పరిశీలించవచ్చు.

1. పురుషాధిపత్యానికి బలైన సున్నిత వ్యక్తిత్వం కలిగిన స్త్రీలు
2. పురుషాధిపత్యాన్ని ఎదురించే వ్యక్తిత్వం గల స్త్రీలు.
3. ఎలాంటి సమస్యల్ని అయినా ఎదుర్కొని నిలబడే వ్యక్తిత్వం గల స్త్రీలు.
4. వృత్తి పట్ల అంకిత భావంతో పనిచేసే వ్యక్తిత్వం గల స్త్రీలు.
5. ఆపదలో వున్న వారిని ఆదుకునే వ్యక్తిత్వం గల స్త్రీలు
6. ఇతరులను ఇబ్బంది పెట్టే వ్యక్తిత్వం గల స్త్రీలు

ఒక స్త్రీని పుట్టుకతో తండ్రి, వివాహంతో భర్త, వృద్ధాప్యంలో పిల్లలు సంరక్షిస్తూ కొన్ని ఆంక్షలకు, కట్టుబాట్లకు గురి చేస్తుంటారు. ఈ కట్టుబాట్లను స్త్రీ సహజమైనవి గానే భావిస్తుంది. అయితే పురుషుని ఆధిపత్యాన్ని స్త్రీల పై రుద్దినపుడు, కొందరు ఎదిరించి, తమ వ్యక్తిత్వాన్ని నిలుపుకుంటే సున్నిత వ్యక్తిత్వం గల కొందరు ఎదిరించలేక బలి అవుతాడు. మాలతీ చందూర్ నవలల్లో అలా బలైన స్త్రీ పాత్రలు "క్షణికం" నవలలో రాజ్యలక్ష్మి, చంపక, చదపురుగులు, నవలలో చంపకం, ఎన్ని మెట్లెక్కినా నవలలో సుభద్ర సుగుణ, శకుంతల, సద్యోగం నవలలో మధురం, ఆలోచించు నవలలో శ్యామల, స్వామీజీ సవిత తల్లి అయిన 14 సంవత్సరాల యువతి మొదలయినవారు.

'క్షణికం' నవలలో తల్లిదండ్రులు లేక సవతి తల్లి అన్నల పెంపకంలో పెరిగిన రాజ్యలక్ష్మి బి.ఎ. చదివిన రమణా రావును వివాహం చేసుకుంటుంది. అత్త, మామ, ఆడ పడుచులతో కూడిన ఉమ్మడి కుటుంబం వీరిది. ఆడపడుచు సుబ్బులుతో అక్రమ సంబంధం గల వీర్రాజు ఒక రాత్రి సుబ్బులు కోసమని వచ్చి రాజ్యలక్ష్మి గదిలో దాక్కుని వుండగా ఇరుకుటుంబ సభ్యులు రాజ్యలక్ష్మిని అనుమానించి, బయటకు పంపేస్తారు. వీర్రాజు క్షణికావేశంతో రాజ్యలక్ష్మిపై అత్యాచారం చేస్తాడు. చెయ్యని తప్పును భరించలేక, అవమానాలు పడలేక ఆత్మహత్య చేసుకొని చనిపోతుంది రాజ్యలక్ష్మి.

'చంపకం-చదుపురుగులు' నవలలో చంపకం కూడా సున్నిత మనస్కురాలే. తండ్రి మరణంతో తల్లి, అన్నల పెత్తనాన్ని మౌనంగా భరిస్తూ ఉద్యోగం చేసి కుటుంబాన్ని పోషిస్తూ, కుటుంబ సభ్యుల కుట్రలవల్ల తనను ప్రేమించిన హీరాలాల్ ప్రేమను తెలుసుకోలేక, అన్నకు కాబోయే భార్య, కమల చేసిన కుట్ర వల్ల ముఖం కాలి అంద విహీనురాలై తాను ప్రేమించిన రాజారావును వివాహం చేసుకోలేక తన జీవితాన్ని కుటుంబానికి అంకితం చేసి కుటుంబ సభ్యులనే చెదపురుగుల మోసాన్ని సహించలేక ఆత్మహత్య చేసుకుటుంది.

సద్యోగం నవలలో లా చదివిన మధురం కూడా విద్యావంతురాలైనప్పటికీ 45 సంవత్సరాల వయస్సు ఆరుగురి పిల్లల తండ్రి అయిన రామస్వామి మాటలకు ఆకర్షితురాలై, గర్భందార్చి మోసగింపబడుతుంది. అలాగే ఆలోచించు నవవలలో శ్యామల కూడా పిల్లల కోసం పరువు మర్యాదల కోసం భర్తను భరిస్తుంది. ఇదే నవలలో

ఒక చిన్న పాత్ర అయిన స్వామీజీ సవితి తల్లి వయస్సు 14 సంవత్సరాలు. ఈమెను 60 సంవత్సరాల వయస్సు, పది మంది పిల్లలకు తండ్రి అయిన స్వామీజీ తండ్రికిచ్చి తల్లిదండ్రులు వివాహం చేస్తారు. ముసలి మొగుడి అనుమానపు చేష్టలు భరించ లేక ఆత్మహత్య చేసుకొని చనిపోతుంది. ఎన్నిమెట్లెక్కినా ..... అనే నవలలో సుభద్రని, అయిదుగురు పిల్లల్ని పట్టించుకోకుండా చెడు తిరుగుళ్ళు తిరుగుతున్న భర్తని మార్చలేక భర్త యొక్క బాధ్యతల్ని సూటిపోటి మాటలతో గుర్తు చేస్తుంటుంది. ఇది స్త్రీ వ్యక్తిత్వంలో ఒక భాగం. వీరంతా సున్నిత వ్యక్తిత్వం కలిగి పురుషాదిపత్యంకు బలి అయిన వారే.

అయితే, "స్త్రీ జీవితాన్ని కుటుంబం కోసం, భర్త కోసం బుగ్గిపాలు చేసుకున్నప్పుడు, తనను సమాజం ఎదగనివ్వనపుడు, స్త్రీ తన నిరసనను అత్మ హత్యగా చూపింది. అయితే ఇది సరైన మార్గమా? అని ప్రశ్నస్తే నిరసన వ్యక్తం చేసిన ఆత్మహత్య ఎంతమందిని మార్చగలదు" అన్న ఆచార్య మధుజ్యోతి గారి మాటలు అక్షర సత్యాలు.

ఏ రచయిత అయినా సామాజిక చైతన్యం కోసమే రచనలు చేస్తారు. మరి మాలతీ చందూర్ పైన పేర్కొన్న పాత్రల ద్వారా జీవితంలో కష్టాలు వచ్చినప్పుడు ఆత్మ హత్యే శరణ్యం అనే ప్రతికూల సందేశాన్ని పాఠకులకు ఇచ్చినట్లు అనిపించినప్పటికీ, మాలతీ గారే ఆ ఒడిదుడుకుల్ని ఆత్మహత్య ద్వారా కాకుండా, జీవించి కూడా ధైర్యంగా ఎదుర్కొనే ఆత్మస్థైర్యం గల స్త్రీ పాత్రలను సృష్టించి ఆత్మహత్యే మార్గం కాదు అనే అనుకూల సందేశాన్ని పాఠకులకు ఇచ్చారు.

పురుషుని బాధ్యతారాహిత్యానికి బలై పరిస్థితులకు కట్టుబడి కుటుంబ భారాన్ని మోస్తూ బ్రతికే స్త్రీలే సమాజంలో ఎక్కువగా కనిపిస్తారు. అతి తక్కువ మంది మాత్రమే ఎదిరించి తమ జీవితాన్ని ఆనందమయం చేసుకుంటారు. ఇలా పురుషాదిపత్యాన్ని ఎదిరించిన పాత్రలుగా 'రేణుకాదేవి' ఆత్మకథలో రేణుకాదేవి 'నద్యోగం' నవలలో సుమిత్ర 'కృష్ణవేణి' నవలలో మంజుల, సుశీల, 'జయలక్ష్మి' నవలలో వేలాయుధం భార్య, కుమార్తె కమల, 'భూమిపుత్రి' నవలలో కనకదుర్గ మొదలైన వారు కనిపిస్తారు.

'రేణుకాదేవి' ఆత్మకథ నవలలో రేణుకాదేవి బాలనటి స్థాయి నుండి కథానాయిక స్థాయికి ఎదిగి బాగా సంపాదించుకుంటూ ఇండస్ట్రీలో మంచి పేరు గడిస్తుంది. పెళ్ళికి ముందు ఈమె సంపాదనను అమ్మ, అన్నలు అనుభవిస్తే పెళ్ళి తరువాత భర్త అనీల్ బాబు, అతని కుటుంబ సభ్యులు అనుభవిస్తూ ఈమెను ఒంటరిని చేస్తే ఈ స్థితిని ఎదిరించి అక్కడ నుండి భీమిలి చేరి ప్రకృతి అందాలను అనుభవిస్తూ ఆస్తినంతా సేవా సదానానికి చెందేలా విల్లురాసి కన్ను మూసింది. అయితే చలం అన్నట్లు "వివాహవ్యవస్థ గౌరవం ఎవరి వ్యక్తిత్వాన్ని వారు కాపాడుకోవడంలో వుంది. అది కలిసి వుండటం కంటే దూరంగా వుండి జీవించటంతో సాధ్యమవుతుంది". ఇక్కడ చలం చెప్పినట్లు రేణుకాదేవి తన వ్యక్తిత్వాన్ని పోగొట్టుకుంటూ, కుటుంబ హింసను అనుభవించి, అస్థితిని ఎదిరించి, బయటపటి కొంత మానసిక ప్రశాంతతను పొంది తన వ్యక్తిత్వాన్ని నిలుపుకుంది.

'నద్యోగం' నవలలో సుమిత్ర ప్రేమకు ఆకర్షణకు తేడా తెలియక ఎదురింటి కుర్రాడితో ఒంటినిండా నగలతో పారిపోయి, ముంబాయి చేరి తనను తీసుకెళ్ళిన వ్యక్తి అమ్మాయిల్ని అమ్ముతాడని తెలుసుకొని, అతని నుండి తప్పించుకొని తల్లిదండ్రులను చేరుతుంది. తండ్రి ఆదరణతో లా చదివి, లాయర్ వెంకట్రామన్ దగ్గర జూనియర్‌గా చేరి మంచిపేరు సంపాదించుకుని వెంకట్రామన్‌కు ప్రొఫెషనల్ పార్టనర్‌గా మారిన సుమిత్రను చూస్తే "కెరటం నాకు ఆదర్శం. లేచి పడుతున్నందుకు కాదు, పడినా తిరిగి లేస్తున్నందుకు' అన్న స్వామి వివేకానంద మాటలు గుర్తు చేస్తున్నట్లుంది. ఒక మగవాడి చేతిలో మోసపోయినా తండ్రి ఆదరణతో స్థిరపడిన సుమిత్ర వ్యక్తిత్వ చిత్రణ నేటి స్త్రీలకు ఆదర్శం.

కృష్ణవేణి నవలలో మంజుల అత్యాచారానికి గురియై గర్భందాల్చి పుట్టబోయే బిడ్డకోసం తండ్రిని సైతం ఎదురించింది. తల్లి ఆవేదనకు ప్రతిరూపంగా మంజుల పాత్రను చిత్రించింది రచయిత్రి. అలాగే జయలక్ష్మి నవలలో వేలాయుధం భార్య కూడా భర్త బాధ్యతల్ని విస్మరిస్తే కన్నబిడ్డల భవిష్యత్తు బంగారు బాటలో పయనించాలని వారిపై శ్రద్ధతో భర్తను కూడా లెక్క చేయకుండా పిల్లల శ్రేయస్సు కోసం కష్టపడే స్త్రీగా చిత్రించ బడింది. వేలాయుధం కుమార్తె కమల మేనమామ అండతో తండ్రిని ఎదిరించి స్కూలు ఫైనల్ పాసయ్యి ట్రైనింగ్ పూర్తి చేసి టీచరుగా పనిచేస్తుంది. మేనమామ చనిపోవడంతో తండ్రి అనుమానాలు ఎక్కువై మూడో పెళ్ళివాడికిచ్చి పెళ్ళి చేయాలని నిశ్చయించినపుడు చాలా బాధపడుతుంది. తండ్రిని ఎదిరించి తాను ఇష్టపడిన షణ్ముగాన్ని అందరి అంగీకారంతో వివాహమాడి జీవితాన్ని సుఖప్రదం చేసుకుంటుంది. 'భూమిపుత్రి' నవలలో కనకదుర్గ తండ్రి మరణంతో తల్లితో కలిసి పెదనాన్న దగ్గరకెళ్ళి జీతంలేని పనిమనిషిగా వుంటుంది. తల్లి మరణంతో మూడోపెళ్ళి వానికిచ్చి పెళ్ళిచేయాలని పెదనాన్న నిర్ణయిస్తే ఎదిరించి తన బావ రామకృష్ణతో పట్నం చేరి వివాహం చేసుకొని ధనాపేక్ష లేకుండా మనుషులకు ప్రాముఖ్యతనిస్తూ అందరి ఆదరాభి మానాల్ని సంపాదిస్తుంది. వారి తెలివితేటలకు ముగ్గుడై సంజీవరావు గురుకుల విద్యాలయంలో కనకదుర్గ దంపతులకు ఉద్యోగం ఇప్పిస్తాడు. వీరంతా చాక చక్యంగా పురుషాధిపత్యాన్ని ఎదిరించి తమ జీవితాన్ని సుసంపన్నం చేసుకున్న వ్యక్తిత్వం గల వారుగా కనిపిస్తారు.

ఎలాంటి సమస్యలనైనా ఎదుర్కొని ఓర్పుతో, నేర్పుతో వాటి నుంచి బయటపడి జీవితంలో స్థిరపడిన స్త్రీ పాత్రలూ మనకు మాలతీ చందూర్ నవలల్లో కనిపిస్తాయి. ఉదాహరణకు 'రేణుకాదేవి ఆత్మకథ' నవలలో రాధ, మేఘాల మేలి ముసుగులో విశాలాక్షి, సావిత్రమ్మ, రాగరక్తిమ, నవలలో చిట్టి (వసంత) వైశాఖ నవలలో నిరుపమ, ఏమిటీ జీవితాలు నవలలో సురేఖ మొదలైన పాత్రలు.

'రేణుకాదేవి ఆత్మకథ' నవలలో రాధ అనే యువతి రేణుకాదేవిని ఆదర్శంగా తీసుకుని సినిమాల్లో నటించా లని మద్రాసు పారిపోయి రేణుకాదేవి భర్త అనీల్ బాబు మోసానికి బలై గర్భందాల్చి రేణుకాదేవి సలహాతో సమస్య లన్నింటినీ ఎదుర్కొని ఉద్యోగం చేస్తూ ఆర్థిక స్థితి గతులను మెరుగుపరుచుకుంటుంది.

'మేఘాల మేలిముసుగు' నవలలో సావిత్రమ్మ పెద్ద కుటుంబం నుండి వచ్చినా, ఆర్థిక ఇబ్బందుల వలన ఆమెను యాభై సంవత్సరాల ఉమాపతి పుత్ర సంతానం కోసమే పెళ్ళిచేసుకుంటాడు. పెళ్ళైన ఐదేళ్ళకు సావిత్రమ్మ గర్భం దాల్చుతుంది. అప్పటికి ఉమాపతి చనిపోతాడు. ఒకపక్క సవతిపోరు, మరోపక్క బిడ్డ బాగోగులు చూసు కొని, సమస్యల్ని ఎదుర్కొని నిలిచింది. రాగరక్తిమ నవలలో కథానాయక చిట్టి, అసలు పేరు వసంత. చిట్టి తల్లి దండ్రులకు ఆరుగులు పిల్లలు. పిల్లలే లేని రామారావు అనసూయ దంపతుల దగ్గర చిట్టి పెరిగి బాగా చదివి లెక్చరర్ అవుతుంది. తండ్రి మరణంతో కుటుంబ బాధ్యతల్ని మోసి తమ్ముళ్ళని, చెల్లెల్ని వృద్ధిలోకి తెచ్చి తిరిగి రామారావు దంపతుల దగ్గరకెళ్ళి వారు నిర్ణయించిన ప్రభాకరంను వివాహం చేసుకొంటుంది. చిట్టి విద్యా వంతురాలు కాబట్టి సమస్యలకు భయపడి పారి పోకుండా, వాటిని ఎదుర్కొని విజయాన్ని సాధించింది.

'ఉద్యోగం పురుషలక్షణం' అన్నది అప్పటి మాటైతే, అధునిక కాలంలో స్త్రీలు ఇల్లు, పిల్లలు, ఉద్యోగం ఒంటి చేత్తో నడిపిస్తూ, అన్నింటా రాకెట్‌లా దూసుకెళ్తూ మీకంటే మేమేమాత్రం తగ్గం అంటూ ఒకప్పటి వంటింటి కుందేళ్ళుగా వక్రీకరించబడ్డ స్త్రీలే ఈనాడు వృత్తి పట్ల అంకితభావంతో పనిచేస్తూ దేశాల్ని ప్రపంచాన్ని శాసించే స్థాయిలో ఉన్నారనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. ఇలాంటి స్త్రీలు మాలతీ చందూర్ నవలల్లో కూడా సజీవంగా కన్పిస్తారు. స్త్రీ అంటే ఇలానే వుండాలి అని

అందరూ అనుకునేలా స్త్రీ పాత్రల్ని మలిచారు మాలతీ చందూర్‌గారు. ఉదాహరణకు 'జయలక్ష్మి', 'కృష్ణవేణి' నవలల్లో కృష్ణవేణి, రాగరక్తిమ నవలలో జానకీ భాయి శిశిర వసంతంలో నీరజ మొదలైనవారు. జయలక్ష్మి, కృష్ణవేణి నవలల్లో కృష్ణవేణి పాత్ర వృత్తిపట్ల నిస్వార్థంతో పనిచేస్తూ, సమాజాన్ని ఉద్ధరించాలని, సర్వస్వం కోల్పోయి చతికిల పడిన స్త్రీలు జీవితాల్లో వెలుగు నింపాలన్న ఆశయంతో వారికి జీవన మార్గాన్ని ఏర్పరచాలన్న లక్ష్యంతో కృష్ణవేణి ఎం.ఏ సైకాలజి, సోషియాలజీలలో స్పెషల్ కోర్స్ చదివి, ఉద్యోగంలో చేరి, హోం సూపరింటెండెంట్ స్థాయికి చేరుకుని "స్త్రీకి కూడా శరీరం వుంది - దానికి వ్యాయామం ఇవ్వాలి. ఆమెకు మెదడు వుంది - దానికి జ్ఞానం ఇవ్వాలి. ఆమెకు హృదయం వుంది - దానికి అనుభవం ఇవ్వాలి" అన్న చలం మాటలను జ్ఞప్తికి తెచ్చేలా స్త్రీ మనసును అర్థం చేసుకుని కమల, కళావతి, మంజుల లాంటి మహిళల జీవితాన్ని వెలుగు వరిచి ఆదర్శవంతమైన వ్యక్తిత్వం గల స్త్రీ పాత్రగా నిలిచింది.

'రాగరక్తిమ' నవలలో జానకీ భాయి పాత్ర మరో కలికితురాయి. తన కుటుంబంలో ఎన్ని సమస్యలున్నా, వాటినన్నింటిన అధిగమించి, డాక్టరై తన జీవితాన్ని వృత్తికి అంకితం చేసింది. "శిశిర వసంతం" లో క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ డైరెక్టరుగా పనిచేసిన నీరజ కూడా పేషంట్ల పట్ల ప్రేమ చూపుతూ తన వృత్తికి వన్నె తెచ్చింది.

"ప్రార్థించే పెదవులకన్నా సాయం చేసే చేతులు మిన్న" అంటారు పెద్దలు. సాయం చేయడానికి కల్మషం, స్వార్థం లేని మనస్సు వుంటే చాలు. అలాంటి మంచి మనస్సు కలిగి సాయం చేసిన స్త్రీ పాత్రలు కూడా మాలతీ చందూర్ నవలల్లో మనకు దృష్టాలే. ఉదాహరణకు 'కలల వెలుగు' నవలలో సినిమా ఆర్టిస్ట్ అవ్వాలని వచ్చి కెమారామెన్ రామచంద్రన్‌తో పరిచయం ఏర్పర్చుకుని, అతిని చేతిలో మెసపోయి శారీరక, మానసిక హింసకు గురైన పద్మలతకు సాయం చేసిన సుజాత పాత్ర, చంపకం చెదపురుగులు నవలలో కుటుంబ సభ్యుల మోసాలకు బలై, పెళ్ళి చేసుకోకుండా ఒంటరిగా బ్రతుకుతున్న చంపకానికి తోచిన సాయం చేసి, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కల్పించిన మానవతా మూర్తి శాంతాదేవి పాత్ర. 'శతాబ్ది సూరీడు' నవలలో కమల కూతురు పద్మకు ఉన్నత చదువులకు సాయం అందించి, కమలకు ధైర్యం చెప్పి చేదోడు, వాదోడుగా నిలిచిన సూరీడు / చిన్నక్క పాత్ర. 'రెక్కల చుక్కలు' నవలలో నిస్సహాయ స్థితిలో వున్న స్త్రీలకు సాయం చేయాలనే వ్యక్తిత్వంతో ఎం.ఏ ఎకనామిక్స్ చదివి, లెక్చరర్‌గా పని చేస్తున్న సారామిల్సన్ పాత్ర. 'ఏది గమ్యం? ఏది మార్గం? అనే నవలలో కథానాయికకి స్నేహితురాలైన రోసి ఉన్నత వ్యక్తిత్వం గల డాక్టరుగా మనకు కనిపిస్తుంది. ఇలా ఎన్నో పాత్రల ద్వారా కష్టాల్లో ఉన్న సాటి స్త్రీలకు సాయం చేసి స్త్రీకి స్త్రీ యే శత్రువు' అన్న మాట వాస్తవం కాదని నిరూపించారు మాలతీ చందూర్.

ప్రతి వ్యక్తికీ బలం - బలహీనత రెండూ వుంటాయి. ఇతరులను ఇబ్బందులకు గురిచేసి, ఆనందించే వ్యక్తిత్వం గల స్త్రీ పాత్రలు కూడా మాలతీ చందూర్ నవలల్లో కన్పిస్తాయి. ఉదాహరణకు 'రేణుకాదేవి ఆత్మకథ' నవలలో రేణుకాదేవి అక్క, రేణుకాదేవి తల్లి, రేణుకాదేవి ఆడపడుచు, రేణుకా దేవి భర్త అనీల్‌బాబుకు మేనకోడలైన శ్యామల పాత్ర మొదలైనవి. రేణుకాదేవి అక్క, రేణుకాదేవి భర్తతోనే అక్రమ సంబంధం నడిపితే, రేణుకాదేవి తల్లి కూతురుకు పెళ్ళిచేస్తే సంపదంతా పోతుందని భావించి కూతురుకు మనఃశాంతి లేకుండా చేసింది. రేణుకాదేవి ఆడపడుచు, ఆమె కూతురు శ్యామల కూడా రేణుకా దేవిని ఇబ్బంది పెట్టినవారే. అలాగే 'మనసులోని మనసు' నవలలో ప్రధానపాత్ర సుందరమ్మ కూడా తనమాటను కాదని, తండ్రిని చూడడానికి వెళ్ళిన కోడలు శాంతమ్మను కొడుకుకి దూరం చేస్తుంది. 'చంపకం చదపురుగులు' నవలలో కమల అందగత్తె అయిన చంపకం పై యాసిడ్ పోసి చంపకాన్ని అంద విహీనురాల్ని చేస్తుంది. వీరంతా స్త్రీకి స్త్రీయే శత్రువు అను మాటను నిజం చేసిన వారుగా కన్పిస్తారు. సమాజంలో ఎన్నిరకాల వ్యక్తిత్వాలు గల

స్త్రీలున్నారో అన్ని వ్యక్తిత్వాలు గల స్త్రీ పాత్రలు మాలతీగారి నవలల్లో చిత్రించబడ్డాయి. 'స్త్రీత్వం' లోని అన్ని కోణాలు ఈమె నవలల్లో కన్పిస్తాయి. స్త్రీ పట్ల ప్రత్యేక దృష్టిగల మాలతీ గారు స్త్రీని పిరికి స్వభావిగా, ఆత్మ విశ్వాసిగా, ధైర్య సాహసాలకు చైతన్యానికి, అభ్యుదయానికి ప్రతీకగా స్త్రీ వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దినట్లు తెలుస్తుంది.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (3) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలుగు సాహిత్యం – జంపన చంద్రశేఖరరావు

– దొమ్ములూరి స్వాతి, పరిశోధక విద్యార్థి, తెలుగు మరియు ప్రాచ్యభాషా విభాగం,
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్, గుంటూరు.

తెలుగు సాహిత్యంలో నవలకు ఆద్యుడుగా భావించే ది కందుకూరి వారు. జంపన చంద్రశేఖరరావు తెలుగు సాహిత్యంలో అనేక నవలలను రచించడం జరిగింది. అవి నేటి కాలంలో చిన్న చిన్నవిగా ఉన్నప్పటికీ సాహిత్య విలువలు కలిగి ఉన్నాయి. జంపన రచించిన రచనల్లో మనకు ప్రస్తుతం అందుబాటులో రెండు భాగాలుగా ఉన్న నవలలు ఉన్నాయి. జంపన నవలల్లో చాలా మటుకు అందుబాటులో లేకపోయినప్పటికీ జంపన కుమార్తె సేకరించి ఉంచిన అనేక నవలలు మనకు రెండు భాగాలుగా అందుబాటులో ఉన్నాయి. ఆమె సేకరించిన నవలలను విశ్లేషణకు స్వీకరించడం జరిగింది. జంపన రచనల్లో మనకు అందుబాటులో ఉన్న నవలలు తీసుకుని వాటిలో మళ్లీ మరికొన్నింటిని మాత్రమే విశ్లేషణకు గ్రహించడం జరిగింది.

అసలు జంపన రెండు భాగాల్లో మనకు లభించిన నవలలు కొన్ని మాత్రమే. వాటిలో మొదటి భాగంలో ఆరు నవలులున్నాయి. అవి నిర్దోషి (1942), కన్నతల్లి (1943), ఆహుతి (1943), హారతి (1943), పతిత (1943), భగ్నజీవి (1944), అనేవి ఇక రెండవ భాగంలోని నవలలు మొత్తం ఎనిమిది అవి జీవితాశ (1944), స్టూడెంట్ (1944), జన్మభూమి (1944), క్షామం (1945), గుమస్తా (1946), నెలజీతం (1946), శాస్త్రాలెందుకు...? (1946), మొక్కుబడి (1946) వంటివి ఉన్నాయి.

వీటిలో మొదటి భాగంలోని నవలలో నిర్దోషికి ముందు మాటగా మనం ఆంధ్రులం అని మొదలు పెట్టి బానిసలం, మనదేశం అనే వాస్తవాన్ని తన నవలా బానిస దేశంగా ఉన్న మన దేశాన్ని గురించి రాశారు. మనది క్షుద్బాగ్ని చల్లార్చుకోలేని అభాగ్యదశి.... అని చెబుతారు. ఈ దశలో వివాహానికి కన్యాదాత ఎముకలు పటపటమని కొరుకుతూ 'కట్నం...కట్నం అని విరుచుకు పడడం న్యాయం కాదు... కట్నం ఈయలేదని పెండ్లి కూతురును విడిచివేయడం కళ్యాణానంతరం ఆమె సౌశీల్యాన్ని శంకించడం, కఠిన హృదయులై ఆమెను విడిచివేయడం కన్నీరు కార్పించటం - ఇది న్యాయమా? సంఘ శ్రేయమా? ఈ విషయాలను చర్చిస్తూ ఈ నిర్దోషి అనే నవల రచించారు.

జంపన నవల మరొకటి కన్నతల్లి దానిలో కన్నతల్లి లాలిత్యాన్ని, అనురాగాన్ని ప్రకటిస్తారు. ఈ నవలలో కన్నతల్లికి సంబంధించిన ఒక ఆల్బం గురించి చెబుతూ ఇందులో కన్నతల్లి అని అచ్చువేసి ఉంది. అందరి కన్నులు వికసించాయి. అట్టమీద, పాపాయినెత్తుకున్న సుశీల చిత్రం. ఆ చిత్రం క్రింద బారత స్త్రీ జన్మ మాతృత్వము నందే సాఫల్యమగును - అని వ్రాసి ఉంది. మొత్తం మీద ఆ ఆల్బంలో సుశీల ఫోటోలు, సుశీల దినచర్య అంతా రాసి ఉంది. సురేష్ వారింట్లోనే ఉండిపోయాడు. మరొక పాత్ర సుబ్రహ్మణ్యం. సుబ్రహ్మణ్యం తల్లికిపుడు ఇద్దరు పరిచారకులు అని జబ్బంతా పోయింది. లార్డులా షికారు కొడుతున్నాడు వీధుల్లో. ఇలా వీరానందంతో ఉంటే కన్నతల్లి భర్త సుధీర్, ఇంకా సునీత మొదలైన వారంతా అయోమయ ప్రపంచంలో ఉన్నారు. ఇలా చెబుతూ కన్నతల్లి నవలను ప్రారంభిస్తారు జంపన చంద్రశేఖరరావు పలు నవలలను ప్రస్తావిస్తారు. జంపన చంద్రశేఖరరావు రచించిన నవలలు తెలుగు సాహిత్య రంగంలో ప్రముఖ మైనవిగానే భావించాలి. ఆనాడు చాలా మంది రచయితలు ముఖ్యంగా కొవ్వలి, చలం వంటి రచయితలు జంపన సమకాలీన రచయితలు.

ఇటువంటి రచయితల సమకాలీనతతో జంపన రచనలు చేయడం ప్రారంభించారు. జంపన రచనలు

కొవ్వలి వంటి రచయిత వ్రాసినట్లు కాలక్షేపం రచనలు కావు. కొవ్వలి రచనలు కేవలం కాలక్షేపం రచనలే అని చెప్పుకోవచ్చు.

జంపన, కొవ్వలి వంటి రచయితలు ఆనాడు రైలులో ప్రయాణించే ప్రయాణికులకు కాస్తంత కాలక్షేపం కోసం రాసినప్పటికీ వీరి రచనలు తెలుగునాట విశేష ప్రభావం చూపాయి. వీరి రచనల కాలంలో ముఖ్యంగా రెండవ ప్రపంచ యుద్ధం ఎదురైన ఆర్థిక మాంద్యం ప్రపంచం మొత్తాన్ని అతలాకుతలం చేసింది. ఆ ప్రభావం తెలుగు వారి పై కూడా పడింది. దానిని జంపన తన రచనల్లో ప్రస్తావించారు.

పూర్వం రోజుల్లో రైలు ప్రయాణం చేసేవారు తమ ప్రయాణ సమయంలో కాలక్షేపం కోసం నవలలు, పేపర్లు కొనుక్కొని చదువుకుంటూ కాలక్షేపం చేసేవారు. అలాంటి సమయంలో కొవ్వలి, జంపన వంటి వారి నవలలు కొని చదువుతూండేవారు. అలాంటి నవలల్లో జంపన రచించిన నవలలు బాగా అమ్ముడయ్యేవి. వీటిల్లో జంపన నవలలు కేవలం కాలక్షేపం కోసమే కాకుండా జంపన నవలల్లో సబ్జెక్టు ఉండేది. రెండు ప్రపంచ యుద్ధాల మధ్యకాలంలో మానవుల్లో ప్రగతి నిరోధక ఇజాలు ఆవిర్భవించింది, అభ్యుదయ శీల సాహిత్యం. సాహిత్యంలో వచ్చిన పెను మార్పులను సైతం ప్రకటించేది జంపన సాహిత్యం. ఈ సాహిత్యం కళలలో తలెత్తిన అసహజ, అసంబద్ధ ఇజాల నుండి - ధోరణుల నుండీ రక్షణ కవచాన్ని ఏర్పాటు చేసుకొనే దశలో ప్రపంచ అభ్యుదయ దృష్టికోణం ఆవిష్కృతమైంది.

ఇదంతా తెలుగు సమాజంలోనూ కన్పించింది. భూస్వామ్య వ్యవస్థ చిట్టచివరి శ్వాస నుండి పెట్టుబడిదారీ వ్యవస్థ ఊపరి తీసుకుంది. సాహిత్యంలో అప్పటి వరకూ ప్రపంచంలో తలెత్తిన అన్ని కోణాలను ఇక్కడ ప్రతిధ్వనులుగా వినిపించాయి. ఆనాటి వరకూ మొలకెత్తుతున్న పెట్టుబడిదారీ వ్యవస్థ తన ప్రభావాన్ని చిన్న చూపు చూస్తూ నగరం వైపుగా పరుగులు పెట్టడం జరిగింది. చెప్పాలంటే ఇది నగరాలలో ఇమడలేని స్వభావం, గ్రామాలు వదలాలన్న ఆశల మధ్య యువత నిష్క్రియాశీలమైంది. కాలం గడపడానికి చదవదగ్గదేదైనా సరే అన్న దాన్ని ఆహ్వానించింది. రచయితలు కూడా దాన్ని ఆహ్వానించారు. అవకాశాన్ని అందిపుచ్చుకున్నారు. అంతేగాక ప్రచురణ సంస్థలూ తాము తక్కువనిపించుకోలేదు.

స్వాతంత్రోద్యమంలో సామాజికంగా ప్రాచుర్యం పొందిన హరిజనోద్యమం, స్త్రీ స్వాతత్రోద్యమం కూడా చిన్న చిన్న ఉద్యమాలుగా తెలుగునాట కొనసాగాయి. ఈ శతాబ్దంలో పెట్టుబడిదారీ వ్యవస్థ కూడా విశేష ప్రాచుర్యం పొందింది. అదే రచన కూడా తెలుగు నాట ప్రాధాన్యం సంతరించుకుంది. అంతేగాక తెలుగునాట వచన రచన మూడు పువ్వులూ ఆరు కాయలుగా కొనసాగింది.

పెట్టుబడిదారీ సమజాం ఒక పక్క, సోషలిస్టు సమాజం మరొక ప్రక్క ఉద్యమ పంథాలో కొనసాగుతుండగానే మూడో శిబిరంగా వలస రాజ్యాధిపత్యాల నుండి విముక్తి కోసం ఎదురు చూసే మరొక ఉద్యమం ఊపందుకుంది. ఈ మూడింటి మధ్యన పాత్రలను కల్పించి, వాటితో తనకనుకూలంగా కథలలో, నవలలో కల్పించడం విశేషాంశంగా పరిగణించవచ్చు.

ఆనాటి సామాజిక రచనల్లో ప్రముఖస్థానం సంపాదించుకున్న వారిలో గుడిపాటి వెంకటాచలం, కొవ్వలి లక్ష్మీ నరసింహారావు, ఆ తర్వాత ఆ స్థాయిలో రచనలు సాగించిన వారిలో జంపన చంద్రశేఖరరావు కూడా ఒకరని చెప్పవచ్చు. చలం రచనలన్నీ సామాజికంగా పేరు పొందినప్పటికీ, కొవ్వలి లక్ష్మీ నరసింహారావు రచనలు కాలక్షేపానికి రాసిన నవలలే, కథలే ఉన్నప్పటికీ కొవ్వలి లక్ష్మీ నరసింహారావు రచనలతో జంపన రచనలు పోటీ పడేవి అనడంలో ఎలాంటి సందేహం లేదు.

కొవ్వలి లక్ష్మీ నరసింహారావు రెండు రోజులకు ఒక నవల రచించేవారు. జంపన కూడా అంతటి స్పీడ్‌గా

రచనలను రాయడం జరిగింది. వీరు వందల కొద్దీ రచనలు చేశారు. వచనాన్ని అందంగానూ, సూటిగానూ తమతమ అభిప్రాయ ప్రకటనను అనువుగా తమ రచనలను మలిచారు. వీరి ధోరణిని సాంప్రదాయ వాదులు అవహేళన చేశారు కూడా. అయినప్పటికీ వీరు ఇరువురూ ఏ మాత్రం లెక్కచేయలేదు.

కొవ్వలి లక్ష్మీనరసింహారావు రచనలను కాలక్షేప సాహిత్యం అన్నారు, లేక రైల్వే సాహిత్యం అని కూడా ఈసడించుకుంటూ పిలిచేవారు. అంటే రైళ్ళలో ప్రయాణించే ప్రయాణీకులు ఎక్కువగా కొంటూ ఉండే రచనలుగా సాంప్రదాయ వాదులు ప్రచారం సాగించారు. అయితే రచనలను కొనసాగించే కొవ్వలి లక్ష్మీనరసింహారావు, జంపన చంద్రశేఖరరావుల రచనలను మాత్రం తెలుగు పాఠకులు ఘనంగా ఆదరించారనడం మాత్రం ఖచ్చితం.

కొవ్వలి లక్ష్మీ నరసింహారావు, చలం, జంపన చంద్రశేఖరరావు వీరు ముగ్గురు వివిధ రంగాలలో తమ ముద్రను చాటుకున్న వారే. కొవ్వలి మాత్రం సినిమా రంగంలో అనేక సినిమాలకు ఖతలను రచించడం జరిగింది. కొవ్వలి సినిమా రంగాన్ని ఒడిసి పట్టుకున్నారు. అనేక వందల రచనలు రచించారు.

జంపన సుమారు ఐదవందలకు పైగా రచనలు చేశారు. అంతేగాక వీరు సినిమాలకు చెందిన అనేక కథలను రాయడం జరిగింది. జంపన చంద్రశేఖరరావు అనేక సినిమాలకు దర్శకత్వం కూడా చేయడం జరిగింది. జంపన చంద్రశేఖరరావు వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు. అయినప్పటికీ తెలుగు రచనలను కొనసాగించి సాహిత్య రంగంలో కూడా తనదైన ముద్ర వేసుకున్నారు. ఆ రోజుల్లో కొవ్వలి, జంపనల రచనలన్నీ ఎక్కువగా రాజమండ్రి, ఏలూరు పుస్తక ప్రచరణకర్తల ప్రోత్సాహంతో తెలుగు పాఠకుల ఆదరణ పొందాయి. ఆయా ప్రచురణ కర్తలు కొవ్వలి లక్ష్మీ నరసింహారావు, జంపన చంద్రశేఖరరావు నవ పత్రికా ప్రటనలనే ఎక్కువగా పొందుపరుస్తూ ఉండేవి. అయితే కొంత కాలం తర్వాత వీరు తమతమ సొంత ప్రచురణ సంస్థలను కూడా రూపొందించారు. తమ సొంత ప్రచురణ సంస్థల ద్వారా వీరు రచనలు కొనసాగించారు.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (3) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

శ్రీ మన్యం రమేష్ కుమార్ 'తప్పు' కథలోని కుటుంబ, మానవీయ సంబంధాల పరిశీలన

- శివయ్య రొజులపాటి, పరిశోధక విద్యార్థి, ఆంధ్ర విశ్వకళా పరిషత్.

గణిత ఉపాధ్యాయునిగా పనిచేస్తూ, అక్షర సేద్యం చేస్తున్న సాహితీవేత్త శ్రీ మన్యం రమేష్ కుమార్, విజయనగరం జిల్లా నెలిమర్ల వాసి. వివిధ దిన, వార, మాస పత్రికలల్లో తరచుగా వీరి కథలు అచ్చవుతూనే ఉన్నాయి. వీరు, రేడియో కోసం విరివిగా కథలు వ్రాసి చదివే కథకులు కూడా. తమ కథలకు పలు పురస్కారాలు కూడా అందుకున్నారు.

కథా సంగ్రహం :

అడ్డాలనాడు పిల్లలు గానీ గడ్డాలనాడు కాదు - అన్న చందంగా ఉండే అనేక కథల్లో ఒకటిగా ఉంది ఈ కథ, ముగింపులోని మలుపు దాకా. నిజం, తల్లిదండ్రులు ముఖ్యమే, కట్టుకున్న అర్ధాంగీ ముఖ్యమే. ఆ ఇద్దరినీ సమన్వయం చేసుకోవడం కుటుంబీకుడికి నల్లేరు మీద నడక ఎంతమాత్రం కాదు.

ఈ కథలోని తల్లి తన కొడుకుని అర్థం చేసుకుంటూనే, కోడలి నిరాదరణని సహిస్తూనే కొడుకు దగ్గరే జీవితం వెళ్ళమారిపోవాలని చూస్తూ ఉంటుంది, ఏ కన్నతల్లి అయినా (తండ్రి అయినా) అట్లే అనుకోవడం లోక సహజం. కనకపోయినా తల్లిదండ్రులు అయినవాళ్లూ అదే కోరుకుంటారు. ఈ కథలోని మలుపు అక్కడే ఉంది.

ఆనంద్, రాధమ్మ కొడుకే గానీ అంతకు మించి, తన భార్యకు భర్త అంటేనే సరిపోతుంది. ఇంతకు మించి అతని గురించి పరిచయం అక్కరలేదు. చిన్నతనంలో అడుగుతుంటారు, నీకు అమ్మంటే ఇష్టమా, నాన్నంటేనా... అని. పిల్లలు ఎవరో ఒకరిని ఎంచుకుంటారు, బాల్య చేష్ట కదా. కానీ ఆనంద్ ''నేను మీ ఇద్దరి కొడుకునేగా అమ్మా'' అన్న మాటని ఇప్పుడు మునలితనంలో తలపోసుకుంటూ నిట్టూరుస్తూ ఉంటుంది రాధమ్మ.

అమ్మ కొడుకువా, ఆలి మొగుడివా అంటే ఏం చెప్తాడు.. ఆలోచన, విచక్షణ శక్తులు లేని, ఈ కథలోని, ఆనంద్ లాంటి కొడుకు? సరిగ్గా ఈ బాధతోనే - కోరుకున్న చదువు చెప్పించలేదని కొడుకు నిత్యం చూపించే అసంతృప్తిని, ఇద్దరక్కలతోనే ఆగిపోయుంటే తాను పుట్టి ఉండేవాడిని కాను కనక చదివించాల్సిన భారం తప్పేది కదా అనే కొడుకు ఉక్రోషాన్ని, ఏదోలా మేనత్త దయవల్ల సమకూరిన ఇల్లు ఉండబట్టి గానీ తలిదండ్రులుగా తన కోసం వాళ్లేమీ ఉద్ధరించలేదనే నిరాశాపూరిత దెప్పిపోటు మాటల మూలంగానూ - అంతంత మాత్రంగా ఉండే ఒక దిగువ మధ్యతరగతి తండ్రి ఆరోగ్యం చెడి ఈ లోకంనుండి వెళ్ళిపోతాడు. తల చెడిన రాధమ్మ, కొడుకు, కోడలితో సొంత గూటిలోనే కానిదానిలా, ఎవరికీ పట్టని దానిలా, ఇంట్లోవాళ్లకి అదనపు బరువులా భారంగానే రోజులు లెక్కిస్తూ ఉంటుంది. భర్త ఉండగానే ఆడపడుచు చేకూర్చిన సాయంతో కూతుర్ల పెళ్లిళ్లు అవ్వడం ఒక్కటే రాధమ్మకు పెద్ద ఊరట.

ఈ వయసులో ఉద్యోగమో, ఊళ్ళు ఏలాల్సిన అవసరమో లేదు కనక కళ్ళు మసకలొచ్చినా కళ్ళజోడు మార్పించాల్సిన అవసరం గానీ, అసలు కళ్ళు చూపించుకోవాల్సిన ఆగత్యం గానీ అక్కరలేదన్న కోడలి మాటకు, అమెకు ఎదురు చెప్పలేని కొడుకు మౌనానికి కుమిలిపోయి, తానే వెళ్ళి ఉచిత వైద్య శిబిరంలో కొత్త కళ్ళజోడు తెచ్చుకున్న దురదృష్టం రాధమ్మది.

మనవడి పాలడబ్బాలు, ఇత్యాది ఖర్చులు పెరిగాయి కాబట్టి, తాను కూతుళ్లని అడిగి నెల నెలా ఎంతో కొంత తెచ్చుకుంటే బాగుంటుందనే కొడుకు-కోడళ్ళ మాటకి

కళ్ళు తిరిగి, గొంతు పెగలక పెగలక పెగుల్చుకొని 'అత్తారింటికి పంపిన ఆడపిల్ల ఇంటినుంచి డబ్బులు అడగడం ఎక్కడైనా ఉంటుందా' అని, చివరికి వృద్ధాశ్రమంలో అయినా చేరడానికి సిద్ధం తప్ప అలాంటి పని చేయనంటుంది రాధమ్మ. మరీ భారం అనుకుంటే చంపేయమంటుంది. కొడుకు విసుక్కుని వెళ్ళిపోతాడు.

కథని ఇక్కడి దాకా చదివాక, చాలా ఇళ్ళల్లో ఉండేదే కదా అనిపిస్తుంది. రాధమ్మ తమ్ముడు రామం రావడంతో జరిగిన సంభాషణలో బయటపడ్డ నిజంతో కథ ముగుస్తుంది, వివరించి చెప్పకపోయినా అది మేలు మలుపే అని శ్రోతకి అర్థం అవుతుంది. అదేంటంటే...

అక్క చెప్పిన మాటలు విన్న రామం, ఒకింత కోపంగానే మాట్లాడుతాడు అక్కతో... ఆనంద్ అక్కలిద్దరూ పెళ్లిళ్లు అయినా, తల్లి ప్రేమను, పెంచిన కష్టాల్నీ మర్చిపోలేదు. తమ తమ్ముడి వైఖరి, మరదలి ముఖం విరుపు చూసి..విని ఆ పెడసరం మాటలు పడడం కంటే, తల్లి తమ ఇద్దరిలో ఎవరి దగ్గరున్నా ఫర్లేదని, ఆ ఆడపిల్లలిద్దరూ ఎప్పుడూ చెప్తుండే మాటని మరోసారి గుర్తు చేస్తాడు. కనీసం ఈ సొంతిల్లుని ఒక వాటా అద్దెకిచ్చి మరో వాటాలో ఉంటే, కూతుళ్ళు వచ్చి పోతుంటారు, ఇబ్బంది ఉండదని చెప్తాడు. మరి కొడుకు కోడలి సంగతి ఏమిటి?

రామం మాటల్లోనే... ఆనాడు ఎవరో వీళ్ళ పూరి గుడిసె ముందు వదిలిపోయిన అనాథ బిడ్డని చేరదీయకుండా ఉంటే, ఆ బిడ్డ చూపుని 'అయ్యో, మీరే నా అమ్మానాన్న..నన్ను వదిలేయకండి..నన్ను పెంచుకోండి' అని అన్నట్టుగా ఊహించేసుకోకుండా ఉండుంటే, కన్నబిడ్డలా సాకినా, ఇంతలేసం కనికరం లేకుండా, కనీసం తల్లిదండ్రులనే మమకారం లేని ములుకుల్లాంటి పలుకులు వదులుతుంటుంటే కూడా తట్టుకుంటున్నారే.. అలా చేయకుండా ఉండి ఉంటే - ఈనాడు ఈ క్లేశం ఉండేది కాదు. రామం మాటల్లో ఏం తెలుస్తోంది, ఆనంద్ గొప్ప తల్లిదండ్రుల నీడలో పెరిగిన అనాథ మొక్క అని కదా!

కథ ఇంకొంచెం ఉంది. తమ్ముడు రామంతో రాధమ్మ మాటలు- "నువ్వు చెప్పిందంతా నిజమే.. కానీ నువ్వు చెప్పిన లెక్కలు నేనెప్పుడూ వేసుకోలేదు. ఎందుకంటే నేను వాడి అమ్మను. వాణ్ణి కనకపోయినా వాడి అమ్మను నేనే. మేము తప్పే చేశాం. కానీ అది వాణ్ణి పెంచుకోవడం కాదు.. ఎందుకంటే భవిష్యత్తులో ఏం జరుగుతుందో అప్పుడు మేం ఊహించలేదు కదా.. చిన్ననాటి అమాయకత్వం, తల్లిదండ్రుల పట్ల అభిమానం, ప్రేమ అలాగే నిలిచి వుండిపోతాయని భావించాం.. బహుశా అదే మా తప్పు..!"

'చాటుగా ఈ మాటలు విన్న ఆనంద్ కళ్ళు మాత్రం వెచ్చటి కన్నీటి బిందువులను వర్షిస్తున్నాయి' - అనే వాక్యంతో కథ ముగుస్తుంది. మారిన కసాయి గుండె కరిగితే నీరవుతుంది, అది కన్నీరై ప్రవహిస్తుందని విని ఉంటాం కనుక ఇకపై రాధమ్మ సంతోషంగా జీవితం వెళ్ళబుచ్చి ఉంటుందనే ప్రశాంతత శ్రోతకి తృప్తినిస్తుంది.

కుటుంబ, సామాజిక స్థితిగతులు :

సమాజంలోని మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాల్లోని డబ్బు ఇబ్బందులు, ఫలితంగా మనుషుల మధ్య ఎడబాట్లు, లోలోపలి ఆంతర్యాలు, నిస్సహాయతలు, నిరాశలు ఇవి ఈ కథలో సంభాషణల్లో చెప్పికొన్నీ, చెప్పకుండానే కొన్ని విడమర్చి చెప్పనక్కర లేకుండానే తెలిసిపోతున్నాయి.

బంధాలన్నీ ఆర్థిక బంధాలే అన్న అర్థశాస్త్రం, మనుషుల అనుబంధాల్ని చాలా కర్కశంగా నిర్వచిస్తుంది. అందుకు ఆర్థిక అశక్తత కారణం అయినా కూడా, కనీసం కుటుంబ బంధాలు బలహీనమయ్యే దుస్థితి, కష్టంలోనూ ఒకరి కొకరుగా ఉండాలనే ఇంగితం లేని మానసిక స్థితి - వీటికి గల కారణాలని, అందుకు పరిష్కారాలని చర్చించాల్సిన ఒక కోణాన్ని కొందరు శ్రోతల్లో అయినా కలిగిస్తుంది ఈ కథ.

నిజానికి ఇది వాస్తవిక సమకాలీన పరిస్థితులకు అక్షర రూపం.. ఆ తర్వాత వాగ్రూపం. సమాజంలోని అనేక కుటుంబాల ఇబ్బందులకు ఒక ప్రతిరూపమే అయినా కూడా, లేమి లోనూ ప్రేమను చూపిన ఒక వాత్సల్యం కనిపిస్తుంది. మరి ఆ మంచి గుణం తామే పెంచిన బిడ్డకి ఎందుకు అబ్బలేదని అంటే, సమాధానం కష్టం... కాదు గానీ, బాగా చదవాలి, ఇంకా ఎదగాలి అనుకొన్నప్పుడు కుటుంబ పరిస్థితులు నిస్సహాయమై అడ్డుపడ్డప్పుడు మనిషిలోని మమత కరిగిపోయి నిష్కారం బయటపడుతుంది. అదే కదా, చిన్నప్పుడు ప్రేమగా ఉన్న ఒక కొడుకు-ఒక తమ్ముడు పరిమితులతో కూడుకున్న బ్రతుకుని స్వీకరించలేక, ఉన్న స్థితిని గ్రహించలేక, అందుకు కారణం ఎక్కువ సంపాదించ లేని, కావలసినంత సత్తువ అందించ లేని తల్లిదండ్రుల్నే తప్పు పట్టాడు. అలా మారిపోతాడని ఊహించని తమ పెంపకమే 'తప్పు' కావొచ్చని అప్పుడు తండ్రి, ఇప్పుడు తల్లి అనుకోవడానికి కారణం అయింది ఈ అసమాన పరిస్థితుల వల్లే.

సుదూరంగా ఆలోచిస్తే... ప్రతి విద్యార్థికీ కేవలం చదువు చెప్పటం కాకుండా, వాళ్ళ నైతిక సామర్థ్యాన్ని బలోపేతం చేయలేకపోతున్న బడి చదువులు, కళాశాలల పోటీలు, స్వావలంబన అనేది రాయడానికీ, వినడానికీ ఉన్నంత సొంపుగా అమల్లో లేదనే వాస్తవాన్ని కూడా ప్రస్తుత సమాజంలో, విద్యా-ఉద్యోగ వ్యవస్థల్లో చూస్తున్నాం.

మనోచిత్రణ :

పగలంతా వివరీతంగా మండించిన ఎండకు పరిహారంగానేమో అన్నట్టు సాయంత్రమయ్యేసరికి ప్రకృతి ఒక్కసారిగా చల్లబడింది. వర్షం వచ్చే సూచనలు మొదలయ్యాయి - ఇది కథ ప్రారంభం...

వాళ్ళ మాటలన్నీ వింటున్న ఆనంద్ మనసులో ఎలాంటి సంచలనం కలుగుతోందో తెలీదుగానీ అతడి కళ్ళు మాత్రం వెచ్చటి కన్నీటి బిందువులను వర్షిస్తున్నాయి - ఇది ముగింపు వాక్యం.

చాలా ప్రతీకాత్మకంగా కుదిరాయి రెండు సంద ర్భాలూ. కథలో వాతావరణానికి కూడా కాస్త మనోచిత్రణ అద్దిపెట్టారు రచయిత. రాధమ్మ గుండెల్లోని గుబులు, బయటి వేడి ఇవి బాధలు అయితేబీ చల్లని గాలుల సాయంత్రం మానసిక దౌర్బల్యాన్ని కరిగించి, కన్నీళ్లతో కడిగేసి, తేలికైన హాయైన ముగింపుని ఊహించమంటూ ముందే వర్ష సూచన చేసారు. శుభం పలికితేనే సంతోషించే సగటు మనుషులు ఉన్న లోకం కదా ఇది, ఎప్పటికైనా, రచయిత కూడా మనలోని మనిషే కదా మరి. కష్టాలు, కన్నీళ్లు ఏకరువు పెట్టడమే కాదు, ఊహించని చిన్న మలుపుతో చక్కని ముగింపు ఇచ్చారు. కథ విన్న శ్రోత ఊరడిల్లుతాడు.

"నువ్వు అమ్మ కొడుకువా, నాన్న కొడుకువా కన్నా..?" అని రాధమ్మ అంటే, "నేను ఇద్దరికీ కొడుకునే కదమ్మా..." అన్న అమాయకపు సమాధానం చూడండి. 'కన్నా' అన్న పిలుపులో తల్లి మనసు తడి, "ఇద్దరికీ కొడుకునే కదా" అనడంలో గడుసుదనం కంటే పసితనపు అమాయకత్వమే వినిపిస్తుంది అందరికీ. బాల్యంలోని అద్భుతమైన ముచ్చటలే ఇవి.

"ఒక్కసారి కళ్ళ డాక్టర్ దగ్గరకి తీసుకెళ్ళరా" అని అడగటానికి తల్లి పడ్డ ఆవేదన చూస్తే, పెరిగి పెద్ద అయ్యాక మారిన కొడుకు మనస్తత్వం ఇట్టే తెలిసిపోతోంది. పనిగట్టుకొని కొడుకు మాటలు, తల్లి ఆరాటాలు, కోడలి నొసటి విరుపులు చెప్పనక్కరలేకుండానే ఆ ఇంటి మనుషుల మానసిక అశాంతి, పరిస్థితి అవగతం అయిపోతున్నాయి.

"ఇప్పుడు కళ్ళడాక్టరు దగ్గరికి తీసుకెళ్తే టెస్టులు, కొత్త కళ్ళజోడు అని బోల్డు ఖర్చు.. ఆవిడిప్పుడు ఉద్యోగాలు చెయ్యక్కర్లేదు.. వూళ్ళు ఏలక్కర్లేదు.. కొద్దిగా మసక వస్తే ప్రమాదం ఏమీలేదు లెండి" - ఇవి కోడలి విదిలింపు మాటలు. కావచ్చు, తిండి, బట్ట కూడా లెక్కబెట్టుకొని నడిపించాల్సిన సంసారంలో ఉన్న అసంతృప్తులు ఇలానే ఉంటాయి కావచ్చు. కానీ చివరికి.. తన భర్త తల్లిని, తల్లి

వంటి అత్తగార్ని చీదరించి పారేసినట్టు మాట్లాడితే, అవి ఎదుటి మనిషికి చివుక్కున గుచ్చుకునేలా, ములుగర్రతో కొట్టినట్టుగా తగులుతాయి కదా.

ఎటొచ్చీ, ఒకరి పంచన బతకాల్సి వచ్చింది కాబట్టే రాధమ్మకి ఈ కష్టం. ఇది ఆర్థికంగా స్థిరమైన కుటుంబాల్లోనూ కనిపిస్తూ ఉంటుంది. కారణం, ఇంకో మనిషి పాడ గిట్టకపోవడం. తాను, తన జీవిత భాగస్వామి, తన పిల్లలు తప్ప, తమకీ జీవితాన్నిచ్చిన పెద్దల ఆలనా పాలనా తమ ఆనందాలకి అడ్డు అనుకునే అపోహ. ఇందుకు లేమి కూడా తోడైతే అది ఇంకాస్త బయట పడుతుంది. కలిమి అన్నిటినీ కప్పేస్తుందనీ, బయటకి అందంగా ఉంటుందనీ కాదు. కలిమి- లేని పోని పై పై మర్యాదలు ప్రదర్శిస్తూ ఉంటే, లేమి- ఏ మొమాటమూ లేకుండా విప్పి చెప్పేస్తుంది, అంతే. అందుకే కోడలు, "మాకంటే వాళ్ళ బతుకులే బాగున్నాయి.. వాళ్ళపెళ్ళిళ్ళు చేసి మనమే కదా చితికిపోయాం" అనగలిగింది, తాను ఆ ఇంట అడుగు పెట్టేనాటికే ఆడపిల్లల పెళ్ళిళ్ళు అయిపోయినా కూడా.

"నీ కోడలు సలహా ఇచ్చిందని అడిగాను. నా పరువు తియ్యకు.. కొడుగ్గా నాకు తప్పదు కదా.." ఆనంద్ మాట విసిరాడు గానీ, ఆమె తన తల్లి అని గానీ, తన మాట బల్లెమై ఆమె మనసుకి గాయం అవుతుందని గానీ ఆలోచించలేకపోయాడు. కారణం, పేరుకుపోయిన అసంతృప్తి. తమ సలహా తల్లి పాటించనందుకు అసహనం. ఫలితం విష బాణం లాంటి మాటలు.

"తప్పు చేశామేమో రాధా..?" అని పదే పదే భర్త అంటూ ఉండిన మాటలు ఇప్పుడు రాధమ్మకు అస్తమానూ తలపుకు వస్తూనే ఉన్నాయి. అందుకే రామంతో "చిన్నప్పటి అమాయకత్వం ఎప్పటికీ నిలిచిపోతుందను కోవడమే మా తప్పు" అని అనేలా చేసాయి.

అయితే, పరోక్షంగా ఆ సంభాషణ విన్న ఆనంద్, తన బతుకు, వాళ్ళిచ్చిన జీవితం అని గ్రహించి కన్నీటితో తనను తాను కడుక్కోసాగాడు, మార్పు... అందులోనూ సంతోషాన్నిచ్చే మార్పు అభిలషణీయం కదా. ఏ కాలంలో అయినా ఇలాంటి కుటుంబాలు, సగటు మనస్తత్వాలు మనకు తారసపడుతూనే ఉంటై, మంచిని పెంచి మమతను పంచే పని చేస్తే అది ఆ కుటుంబానికీ, సమాజానికీ, మొత్తం వ్యవస్థకీ హితం చేకూరుస్తుంది.

ముగింపులో ఓ మాట :

కథ చదివినా, విన్నా - ఆ కథా వస్తువుని ఎంచుకోవడంలోనూ, ఎత్తుగడలోనూ, నడిపించడంలోనూ, ముగించడంలోనూ కథకుడు సఫలం అవ్వాలంటే, పాఠకుడికి లేదా శ్రోతకి మధ్య ఉన్నది ఒకే ఒక్కటి - అక్షరం. కావాలనుకుంటే పాఠకుడు ఇంకోసారి, మరోసారి చదువుకోగలడు. శ్రోతకి ఆ అవకాశం లేదు, వింటున్నప్పుడే కళ్ళకి కట్టినట్టు తోచాలి. అదే కథకుని విజయం. ఆ పరంగా పరిశీలిస్తే ఈ కథ శ్రోత మనసుని తాకిందనే చెప్పుకోవచ్చు. కథలోని మానవీయ కోణం శ్రోత హృదయాన్ని కదిలించిందనే నమ్మవచ్చు.

తల్లిదండ్రుల పట్ల కొడుకు ప్రేమ, నిరాసక్తత, అయినా అతని పట్ల తలిదండ్రులకు తరగని ప్రేమబీ అత్తగారి పట్ల కోడలి నిరాదరణ - కుటుంబ సంబంధాల్ని వెల్లడిస్తున్నాయి. అదే సమయంలో, తాము కనకపోయినా చేరదీసి, కొడుగ్గానే పెంచి పెద్ద చేసిన ఆ తల్లిదండ్రుల మానవీయత- కథ ముగింపులో శ్రోతల గుండెని తడిమి ఆర్ద్రత కలిగిస్తుంది.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (3) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

నిజామాబాద్ జిల్లా రంగస్థల నాటకం - ఒక అధ్యయనం

చిందు యక్షగాన (జానపద) నాటకం – చిందు యక్షగాన నాటక బృందాలు

- బాదరవేణి నాగరాజు
ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

- డా॥. ఎ. విజయలక్ష్మి
ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

చిందు యక్షగాన (జానపద) నాటకం :

"జానపద విశ్వాసాలను, ఆచార సంప్రదాయాలను, ఒక తరం నుండి మరొక తరానికి ఒకరి నుండి మరొకరికి ప్రసారం చేసే ముఖ్య వాహికలుగాను, అనుసంధాన కర్తలు గాను, కొన్ని ప్రత్యేకమైన కులాలకు, తెగలకు చెందిన వ్యక్తులు వ్యవహరిస్తారు. వారే వృత్తి గాయకులు. వారు తాము పాడే పాటల ద్వారా చెప్పే కథల ద్వారా జానపదులకు వినోదాన్ని, విజ్ఞానాన్ని కలిగిస్తారని" డాక్టర్ చింతల యాదయ్య గారు అభిప్రాయపడ్డారు.

వతన్ ఉన్నా, లేకున్నా. త్యాగం సంప్రదాయం ఉన్నా, లేకున్నా. ఆశ్రిత కులం అయినా, కాకపోయినా. ఏ కులమైతే తమ వంశపారంపర్యంగా నాటకాల్ని ప్రదర్శిస్తుందో, ఏ కులమైతే నాటక రంగానికి అంకితం అవుతుందో, ఏ కులానికి చెందిన నాటక కళాకారులైతే తమ కట్టడిగా, పారంపర్యంగా, నాటక ప్రదర్శనలు చేస్తారో,వారి నాటక సమాజాన్ని కులవృత్తి నాటక సమాజం అంటారు. వీరంతా ఒకప్పుడు కేవలం నాటక ప్రదర్శనల పైనే ఆధారపడి జీవించేవారు. నిజామాబాద్ జిల్లాలోని ఎన్నో కులాలు జానపద నాటక రంగానికి జీవం పోశాయి. అందులోనూ ఆశ్రిత కులాలు ముఖ్య భూమికను పోషించాయి అని చెప్పడం అతిశయోక్తి కాదు. అలా నిజామాబాద్ జిల్లాలో అనాది నుంచి జానపద నాటక రంగానికి బంగారు బాటలు వేసిన వారుగా చిందు యక్షగాన నాటక కళాకారుల గురించి చెప్పవచ్చు.

"ప్రదర్శనా కళగా చిందు భాగోతానిది ఒక విలక్షణ రూపం. పాత్రల వేషధారణ,పాటలు, పద్యాలు, తగిన నాట్యం, హాస్యం, ఇట్లా చిందు భాగోతం అన్ని కళల కలయిక. చిందు కళాకారుల ధారణ శక్తి అపూర్వం. చాలా సందర్భాల్లో స్థిరమైన వాచకాలున్నా, అప్పటి కప్పుడు సందర్భాన్నిబట్టి సంభాషణలు రూపొందుతాయి. అలాగే అనేక భాగోతాల పాఠాలు అందరికీ కంఠతా రావడం గొప్ప విషయం" అని "...జనాభాలో ఓ ముఖ్య ఉత్పత్తి కుల సముదాయం తన భావజాలాన్ని ప్రచారం చేయడానికి, మీడియా పాత్ర వహించడానికి, ఒక ఉపకరణంగా వ్యవస్థీకరించబడ్డదే చిందు అనే ప్రదర్శక కులం.వీళ్ళ వలతే ప్రదర్శన"[3] అని కె.ముత్యం గారు పేర్కొన్నారు.

"అసలైన జానపద నాటకం చిందు భాగవతం అని చెప్పడంలో సందేహమక్కరలేదు" అని డాక్టర్ పొద్దుటూరి ఎల్లారెడ్డిగారు పేర్కొన్నారు.

"ఈ యక్ష గానములు నాటకముల వంటివి. ఈ దృశ్య రచనములందు సంగీతాభినయములు రెండునూ సమ్మేళనమందినవి. ఈ యక్షగానముల తొలి స్వరూపం పూర్తిగా గానాభినయము లతో ఉన్నట్లున్నది. వీనికి తరువాత నాటకత్వమలవడినది....నా యభిప్రాయమున నిట్టివే రానురాను యక్షగాన రూపమున, దృశ్య ప్రబంధం రూపమును మరింత పెంచుకునియుండును" అని బిరుదురాజు రామరాజు అభిప్రాయపడ్డాడు.

"మాదిగలకు వీరు (చిందు వారు) అర్ధి బిడ్డలు. ఈ అర్ధి బిడ్డలు (వ్యవహారంలో ఆర్తి బిడ్డలు) అనేది కుల సంబంధాలను తెలిపే ఒక పారిభాషిక పదం. కులం బిడ్డలు అని వ్యవహారం కూడా ఉంది. చిందులు, మాదిగ బిడ్డలు అయితే మాదిగలు వీరికి తల్లిదండ్రు లతో సమానమైన పోషకులన్నమాట....ఆశ్రితులైన చిందు

వాళ్ళు వారి కళారూపాన్ని ప్రదర్శించడం ద్వారా వారి కులవైన మాదిగలకు సేవ చేస్తున్నారు.'' అని తెలుస్తున్నది.

చిందు కళాకారులు వారి పేరుకి ముందు ''చిందు'' శబ్దం చేర్చడం పరిపాటి. చిందువారి ఒక్కో కుటుంబం, ఒక్కో మేళంగా మారి యక్షగాన నాటక ప్రదర్శనలు ఇస్తుంది. ఒక్కో మేళంలో బాలలు మొదలుకొని 70, 80 ఏళ్ల వృద్ధుల వరకు నాటక ప్రదర్శనల్లో పాల్గొంటారు. వీరు సంచారం చేస్తూ, వారి వతన్ గ్రామాలలో తిరుగుతూ, మాదిగలను త్యాగం అడుగుతూ, నాటక ప్రదర్శనలు ఇస్తూ జీవనం సాగిస్తారు.

వీరి నాటక ప్రదర్శన ప్రారంభం అయ్యేటప్పుడు మేళంలోని సభ్యులంతా రంగస్థలంపై గణపతి, సరస్వతుల ప్రార్థన చేస్తారు. ఆ తర్వాత ఆ మేళంలోని చిన్న పిల్లలకు నట శిక్షణ కొరకు ''అంబ కీర్తన'' చేయిస్తారు. వారికి బాలకఅష్ణుడి వేషంవేయించి తబలా శబ్దానికి, పాటకు అనుగుణంగా రంగస్థలంపై చిందులు వేయిస్తారు.బాలకఅష్ణుడి వేషం తర్వాత రంభ వేషం వస్తుంది. అదే సమయంలో ఆ నాటకంలోని పాత్రధారులందరూ తెరవెనుక వేష రచన చేసుకుంటారు. ఆ తర్వాత ప్రధాని పాత్ర ప్రవేశిస్తుంది. ఆ తర్వాత నాయకి పాత్ర ప్రవేశిస్తుంది. ఈ రెండు పాత్రలు తెర ముందుకు వస్తాయి. ఈ ఈ రెండు పాత్రలు ఆ రోజు ప్రదర్శించే నాటకాన్ని గురించి, నాటకానికి హాజరైన ప్రముఖుల గురించి, చెప్తాయి. సాంప్రదాయ రూపకంలోని సూత్రధారుడు, నటి అనే పాత్రలకు ఇవి పూర్వ రూపాలు అని చెప్పవచ్చు. దీన్ని సాంప్రదాయ రూపక విభాగంలో ప్రస్తావన అంటారు. ఆ తర్వాత ఒక్కో ప్రధాన వేషధారి రంగస్థలంపై ప్రవేశించి, నాటకాన్ని రక్తి కట్టిస్తారు.

వీరి ప్రదర్శనలో మరొక ముఖ్యమైన భాగం ఎల్లమ్మ ఆట ప్రదర్శన. దీంట్లో భాగంగానే వీరు జాంబ పురాణాన్ని ప్రదర్శిస్తారు. ''మాదిగలు తమ వాదనలు వినిపించడానికి తమ కులం సాంఘికంగా దేనికన్నా తక్కువ కాదని వాదించడానికి చాలా పకడ్బందీగా చేసిన వ్యూహమే చిందు వారి జాంబ పురాణం ప్రదర్శన....కొన్ని శతాబ్దాల క్రితమే తమ వాదనకు బలంగా ఇలాంటి అద్భుతమైన వ్యూహాన్ని సృష్టించడం చిందువారి మేధస్సును తెలియ జేస్తుంది. ఒక బలమైన సాంఘిక నిరసనను అత్యంత బలమైన కళారూపంగా మార్చడం చిందు కళా రూపంలో ఉన్న గొప్పతనం'' అని పులికొండ సుబ్బాచారి గారు అభిప్రాయపడ్డారు.

జాంబపురాణం మాదిగల ఔన్నత్యాన్ని తెలిపే పురాకథ. ఇది ప్రధానంగా మాదిగల కుల పురాణం. దీనికి గోసంగి వేషం అనే పేరు కూడా ఉంది. ఇది చిందు వారు ప్రదర్శించే మిగతా యక్షగాన నాటక ప్రదర్శనల్లా కాకుండా రెండే రెండు పాత్రలైన మాదిగకి, బ్రాహ్మణుడికి మధ్య జరిగే సంవాదం రూపంలో ఉంటుంది. ఇదే దీని ప్రత్యేకత. ఇది గ్రామంలోని అన్ని కులాల మధ్య ప్రదర్శించబడుతుంది. ఈ అవకాశం కోసమే చిందు కళ ఏర్పడిందనడం నిర్వివాదాంశం.

''చిందు కళాకారుల వేషధారణలో అలంకరణకు ప్రాధాన్యం ఎక్కువ. ఈ అసాధారణమైన అలంకరణ మన దేశంలోని ఇతర కళారూపాల నుంచి చిందు భాగవతాన్ని వేరు చేస్తున్నది. నిజామాబాద్ చిందు కళాకారుల ఆహార్యానికి ఇతర జిల్లాల కళాకారుల ఆహార్యానికి వ్యత్యాసం ఉంటుంది. మొడలోని ఆభరణాలు మోకాళ్ళ వరకు పొడుగూతా ఉండడం ఆర్మూర్ (నిజామాబాద్) చిందు కళాకారుల ప్రత్యేకత.'' అని గుడిమళ్ల భరత్ భూషణ్ పేర్కొన్నాడు.

చిందు కళాకారులు ధరించే ఆభరణాలను పొనికి కర్రతో చేస్తారు. వీటిని నిజామాబాద్ జిల్లాలోని చిందుల పులింటి పెద్ద పీరాజి, పులింటి గోపాల్, చిందుల శ్యామ్, పులింటి పెద్ద గంగాధర్, పులింటి నడిపి గంగాధర్, పులింటి పీరయ్య మొదలగువారు తయారు చేస్తారు. వీరు చిందు వారికి అవసరమయ్యే ఆభరణాలని పొనికి కర్రతో చెక్కి వాటిపై మేడిపాలతో తయారుచేసిన

జిగురుని పూసి దానిపై బంగారు వర్ణపు కాగితాన్ని అతికించి ఆభరణాలను తయారు చేసేవారు.

చిందువారు అర్ధాలం (గంటశాపి)తో వేకవ్ వేసుకునేవారు. ఆముదపు నూనె పోసిన ఓ మట్టి ప్రమిదను వెలిగించి దాని నుంచి వచ్చే మసిని ఒక పాత్రకి అంటుకునేలా చేసి, ఆ మసిని అంతా సేకరించి దానికి కొబ్బరి నూనె కలిపి కాటుక ని తయారు చేసుకుని ప్రదర్శన సమయంలో కళ్ళకి కాటుక లాగా పెట్టుకునేవారు. ఇలా చేయడం వల్ల అందంతో పాటు ఆరోగ్యం కూడా వస్తుందనేది వీరి నమ్మకం.

నిజామాబాద్ జిల్లాలోని ఈ చిందు కళని రాష్ట్రాల సరిహద్దులు దాటించి ఆ ఆదిమ కళకి ఓ ప్రత్యేకమైన గుర్తింపు తీసుకువచ్చిన వ్యక్తి మాడవేడి నారాయణ. ఈయన 1988వ సంవత్సరంలో 'రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడి'గా, 1990వ సంవత్సరంలో 'జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడి'గా 'రాష్ట్రపతి అవార్డు' అందుకున్నాడు. "తెలుగు ప్రజల ప్రాచీన సాహిత్య,సంగీత, కళా రూపమని చెప్పుకోదగ్గది చిందు భాగవతం మినహా వేరొకటి కనిపించదు. దాన్ని వెలుగులోకి తెచ్చిన వ్యకి నారాయణ. ఆయన కఅషి అభినందించదగ్గది" అని నటరాజ రామకృష్ణ గారు అన్నారు.

1981-82 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, చిందు వారిపై చేయించిన డాక్యుమెంటేషన్, మాడవేడి నారాయణ పర్యవేక్షణలోనే జరిగింది. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు 1986 సంవత్సరం నవంబర్ నెలలో మూడు వారాలపాటు 'జాతీయ సాంస్కఅతిక ఉత్సవాలని 'అప్నా ఉత్సవ్' పేరుతో ఢిల్లీలో నిర్వహించారు. "జులాయిలను సినిమాల నుండి జానపద కళ వైపు మళ్ళించడానికి, వరకట్న హత్యలకు దారి తీసే వినియోగదారీ సంస్కఅతిని దాని ఆత్మ లేని తనం నుంచి మానవీయత వైపు మళ్ళించడానికి, ఈ ఉత్సవాన్ని ఏర్పాటు చేశామన్నారు." అప్పటి ప్రధాన మంత్రి సహాయకులు మణిశంకర్ అయ్యర్.

ఈ ఉత్సవాల్లో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన 4,500 మంది జానపద కళాకారులు పాల్గన్నారు. మన రాష్ట్రం నుండి వెళ్ళిన కళా బఅందాలలో నిజామాబాద్ జిల్లాకి చెందిన చిందుల ఎల్లమ్మ చిందు యక్షగాన నాటక బృందం ముఖ్యమైనది. మాడ వేడి నారాయణ గారు నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న 16 మంది ప్రసిద్ధమైన చిందు కళాకారులతో చిందు ఎల్లమ్మ నాయకత్వంలో ఒక నాటక బృందాన్ని ఏర్పాటు చేశాడు. ఈ బృందాన్ని న్యూఢిల్లీలోని తీన్‌మూర్తి భవన్‌లో రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ, ప్రధాని రాజీవ్ గాంధీ, రష్యా అధ్యక్షుడు గోర్బచేవ్ ఆయన భార్య చెల్సా మొదలగు ప్రముఖుల ముందు ప్రదర్శింపజేసి వారి ప్రశంసలు పొందేలా చేశాడు.

ఆనాటి ఆ 16 మంది కళాకారుల బృందంలో 1.పులింటి గోపాల్ (మచ్చర్ల) 2. చిందు ఎల్లమ్మ (అమ్దాపూర్) 3.పులింటి రాజలింగం (జాగిర్యాల్) 4.పులింటి బాబురావు (దర్గ మల్లారం) 5.పులింటి పెద్ద గంగాధర్ (మచ్చర్ల) 6.గజ్జెల గంగాధర్ (చిట్టాపూర్) 7.పులింటి సాయిలు (ఖానాపూర్) 8. పులింటి శ్యామ్ (మునిపల్లి) 9.గడ్డం రాజేశ్వర్ (వడ్యాట్) 10.పులింటి నడిపి గంగాధర్ (రాంచంద్ర పల్లి) 11.చిందు నీలమ్మ (మచ్చర్ల,దేగాం) 12.చిందు బాబయ్య (అమ్దాపూర్) 13.గడ్డం చిన్న శ్యామ్(నాగపూర్) 14.పులింటి ఎల్లయ్య (కౌల్ పూర్) 15.చిందు సుశీల(మాక్లూర్) 16.చిందు కమల మొదలైన చిందు కళాకారులు ఉన్నట్లు వడ్యాట్‌కి చెందిన చిందు కళాకారుడు గడ్డం రాజేశ్వర్ తెలిపాడు.

నిజామాబాద్ జిల్లా చిందు యక్షగాన నాటక బృందాలు :

చిందు వారి కుటుంబమే ఒక నాటక బఅందంగా, నాటక మేళంగా పరిగణిస్తారు. "నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న చిందు జనాభా 5200. ప్రస్తుతం నిజామాబాద్ జిల్లావ్యాప్తంగా 34 చిందు కళా బృందాలు

ఉన్నాయి. అందులో రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో కళా ప్రదర్శనలు ఇవ్వడానికి 12 చిందు కళా బృందాలు ఉన్నాయి.మిగిలిన కళా బృందాల వారు ఆయా వతన్ గ్రామాల్లో ప్రదర్శనకే పరిమితమయ్యారు.'' అని నిజామాబాద్ జిల్లా చిందు సంఘం అధ్యక్షుడు నంబూద్రి ప్రసాద్ తెలిపాడు.

ప్రస్తుతం నిజామాబాద్ జిల్లాలోని చాలా చిందు కళా బృందాలు వివిధ కారణాల వల్ల తమ ప్రదర్శనలను నిలిపి వేశాయి. జిల్లాలో గతంలో ప్రదర్శనలు ఇచ్చిన, ప్రస్తుతం ప్రదర్శన ఇస్తున్న మరియు ప్రదర్శనలు ఆపివేసిన చిందు యక్షగాన నాటక బృందాల గురించి చర్చించడమే ఈ వ్యాసం ముఖ్య ఉద్దేశం.

పులింటి బాబయ్య చిందు యక్షగాన నాటక బృందం:

ఈ బృందంబోధన్ మండలం అమ్దాపూర్ గ్రామానికి చెందినది. ఈ బాబయ్య చిందుల ఎల్లమ్మ తాతగారు ఈయనకి పులింటి చిన్నయ్య, పులింటి నబయ్య (నబీ సాబ్), నమ్మాళు, చిన్న బాబయ్య, అనే నలుగురు కుమారులు. ఎక్కెమ్మ, ఎల్లమ్మ అనే ఇద్దరు కూతుర్లు ఉన్నారు. వీరు వీరి కుటుంబ సభ్యులందరూ కలిసి అప్పట్లో చిందు యక్షగాన నాటకాల్ని ప్రదర్శించేవారు.

చిందు ఎల్లమ్మ యక్షగాన నాటక బృందం :

ఈ బృందం బోధన్ మండలంలోని అమ్దాపూర్ గ్రామానికి చెందినది ''నిజామాబాద్ జిల్లాకు చెందిన చిందు ఎల్లమ్మ బృందం మిక్కిలి ప్రఖ్యాతి కన్న బృందం'' అని బిరుదురాజు రామరాజు పేర్కొన్నారు.

''60 సంవత్సరాల వయస్సుకు పైబడిన ఒక వఅద్ధ కళాకారిణి చిందు భాగవతం కళాకారులలో నేడు ఉంది. ఆమె ముఖం కళా సరస్వతి లాగా కలకల లాడుతూ ఒక వింత తేజస్సుతో మెరిసిపోతూ ఉంటుంది. ఆమె నేత్రాలలో ఒక దివ్యకాంతి గోచరిస్తూ ఉంటుంది. ఆమె మనతో మాట్లాడుతూ ఉన్నా, ఏదో ఒక దేవతా మూర్తిని సందర్శిస్తున్నట్టుగా ఆ మూర్తి యొక్క వర ప్రసాదంగా ఆమె జన్మించినట్టుగా ఉంటుంది. ఆమె ఎవరోకాదు చిందు భాగవతం కళారత్నం ఎల్లమ్మ ఆమె రేణుక దేవి వరప్రసాదమని నేను భావిస్తాను. ఆమె స్త్రీ, పురుష పాత్రలు రెండూ సమర్థవంతంగా పోషించ గలదు. 60 సంవత్సరాలు గల ఆ వృద్ధురాలు 16 సంవత్సరాల చిత్రాంగిలా కవ్విస్తూ చేసిన ఆ అభినయం, ఆ కులుకు, ఆ హొయలు, ఆ ప్రణయం, ఆ సిగ్గు, ఆ లజ్జ, ఆ ప్రౌఢేయత, ఆ తెగింపు, ఆ వాక్చాతుర్యం, ఆ సౌందర్య ప్రదర్శన, వీటితో బాటు ఆ రాజఠీవి అత్యంత అద్భుతం. ఆమెలోని వఅద్ధాప్యం ఎటు పోయిందో'' అని నటరాజ రామకఅష్ణ చిందు ఎల్లమ్మ గురించి అన్నారు.

చిందు ఎల్లమ్మకి పెళ్లి అయ్యేనాటికి వీరి మేళంలో 30 మంది ఉన్నారు ఆ తర్వాత పదేళ్ల తర్వాత ఊళ్ళని పంచుకోవడం వల్ల వీరి నాటక సమాజంలో 20 మంది అయ్యారు. ఎల్లమ్మకి 50 సంవత్సరాలు వచ్చేంతవరకు వీరి మేళంలోకి ఎవరిని రానివ్వలేదు. వీరు వేరే ఏ మేళంలోకి పోలేదు. 35 మంది సభ్యులు గల వారి కుటుంబంలో బాలలు 18మంది ఉండేవారు. ఎల్లమ్మ బఅందం 1979 లో నిజామాబాద్ కలెక్టరేట్‌లో మొదటిసారి అధికారిగా ప్రదర్శన ఇచ్చింది. ఎల్లమ్మ అ తండ్రి నబయ్య (నబీ సాబ్)కి ఎల్లమ్మ, పోసాని అనే ఇద్దరు భార్యలున్నారు. వీరిలో ఎల్లమ్మకి గంగారాం, చిందుల ఎల్లమ్మ, నడిపి గంగవ్వ, రామవ్వ అనువారు పుట్టగా పోసానికి బాబమ్మ, ఎల్లుబాయి, చంద్రమ్మ, నీలమ్మ, తులసమ్మ, చిన్న బాబయ్య అనేవారు పుట్టారు. వీరందరూ ఎల్లమ్మ మేళంలో ఉండేవారు.

ఆ తర్వాత జిల్లాకు చెందిన ఉత్తమ చిందు కళాకారులతో ఏర్పాటు చేసిన చిందు యక్షగానం నాటక బఅందానికి చిందు ఎల్లమ్మ నాయకత్వం వహించారు. ఎన్.టి. రామారావు గారు చిందుల ఎల్లమ్మ యక్షగాన నాటక ప్రదర్శనలను చాలా ఇష్టపడేవాడన్న విషయం తెలిపే సంఘటన 1984వ సంవత్సరంలో హైదరా

బాదులోని తెలుగు లలిత కళా తోరణం ప్రారంభ సమయంలో జరిగింది. ఆ కార్యక్రమానికి వస్తున్న ఎన్టీఆర్ పై పూలు చల్లుతూ అక్కడి కళాకారులు స్వాగతం పలికారు. ఆ సమయంలో కళాకారులు విసిరిన పూలలోని ఓ పువ్వు తొడిమ ఎన్టీఆర్ కంటికి తాకి ఇబ్బంది పెట్టింది. అయినా సరే, డాక్టర్లు చెప్పిన వినకుండా ''లేదు ఎల్లమ్మ బృందం ప్రదర్శించే కళ ఎంతో భీకరంగా ఉంటది. నేను చూడాల్సిందే''[14] అని వారి ప్రదర్శన చూసి వాళ్లకు పారితోషికం ఇచ్చి ప్రశంసించారట.

ఈ బృందం ప్రదర్శించే సారంగధర యక్షగాన నాటకంలో రాజరాజ నరేంద్రుడుగా చిందుల శ్యాం, సారంగధరుడుగా చిందుల శ్రీనివాస్, చిత్రాంగిగా చిందుల ఎల్లమ్మ, రత్నాంగిగా చిందుల వెంకటరత్నం, చెలికత్తెగా చిందుల రాజేశ్వర్ పాత్రపోషణ చేసేవారు.

చిందుల (మునిపల్లి) శ్యాం యక్షగాన నాటక బృందం:

ఈ బృందం జక్రాన్ పల్లి మండలం మునిపల్లి గ్రామానికి చెందినది. ఈయన నిజామాబాద్ జిల్లాలోనే సీనియర్ చిందు కళాకారుల్లో ఒకడు. ఈ బఅందంలో నర్సయ్య, కఅష్ణయ్య, గంగాధర్, భారతి, ఇందిరా, రత్నాంగి, అంజమ్మ, అంజలి, పెద్ద అంజలి, చెంబురాణి, పద్మ, సరస్వతి, సుదర్శన్, రూప, మమత, మొద లగువారు సభ్యులుగా ఉన్నారు

చిందుల శ్యాం, చిందు కళ ఆభరణాలను, గవ్వల దర్శనాలను తయారు చేయడంలో నిష్ణాతుడు. ఈ బృందానికి మునిపల్లి, మంథని, మగ్గిడి, సుర్భిర్యాల్, శ్రీరాంపూర్, మిర్దాపల్లి, రాంపూర్, ఖానాపూర్, సిరిపురం, ఇస్సాపల్లి మొదలైన గ్రామాలు వతన్ గ్రామాలుగా ఉన్నాయి. వతన్ గ్రామాలు అంటే చిందు వారికి వంశ పారంపర్యంగా వస్తున్న హక్కు గల గ్రామాలు అని అర్థం. ఈ గ్రామాలకు వెళ్లి అక్కడున్న మాదిగ వారిని ధనమో, ధాన్యమో అడిగి (ఇలా అడగడాన్ని త్యాగం అంటారు) చిందు యక్షగాన నాటకాలు ప్రదర్శించే గ్రామాలు అని అర్థం.

చిందుల పెద్ద బాబయ్య యక్షగాన నాటక బృందం :

ఈ బృందం బోధన్ మండలంలోని అమ్దాపూర్ గ్రామానికి చెందినది. ఈ చింతల పెద్ద బాబయ్య చిందుల ఎల్లమ్మ మేనల్లుడు. ఎల్లమ్మ అన్నగారైన పులింటి గంగారాం కుమారుడు.చిందుల ఎల్లమ్మ తర్వాత ఆ బఅందం ఈయన ఆధ్వర్యంలోనే కొనసాగుతున్నది. ఈ బఅందంలోఎల్లయ్య, నరసయ్య, తిరుపతి, రాజయ్య, గంగారాం, గంగసాయిలు, పెద్ద గంగారాం, రాములు, చిన్న బాబయ్య, యాదగిరి, శంకర్, నడిపి బాబు, శివ కుమార్, వసంత్ మొదలైన కళాకారులున్నారు.

అమ్దాపూర్, ఠానా కలాన్, ధర్మారం, మంగళ్ పాడ్, ఎడపల్లి, జానకంపేట్, గుండారం, లక్ష్మాపూర్, మల్కా పూర్, అనంతగిరి, జలాల్పూర్, నిజామాబాద్, పెంట కుర్డ్, సాలంపాడ్, దోమలెడ్డి, ఎరాజ్ పల్లి, ఊట్పల్లి, కుర్నాపల్లి, ముత్తు కుంట మొదలైన గ్రామాలు ఈ బఅందానికి వతన్ గ్రామాలు.

చిందుల పులింటి గోపాల్ యక్షగాన నాటక బృందం :

ఈ బృందం ఆర్మూర్ మండలం దేగాం గ్రామానికి చెందినది. ఈ బృందాన్ని చిందునీలమ్మ యక్షగాన నాటక బృందం అని కూడా పిలుస్తారు. ఈ బఅందంలో చిందు గోపాల్, నీలమ్మ, పెద్ద గంగాధర్, నడిపి గంగాధర్, గజ్జెల వెంకటి, గజ్జెల లచ్చారాం, మొగులమ్మ, సుభద్ర, గంగన్న, లింగన్న, పీరయ్య మొదలగు కళాకారులున్నారు. గూపన్ పల్లి నుండి నందిపేట్ వరకు ఉన్న గ్రామాలు వీరి వతన్ గ్రామాలు అని చిందుల పీరయ్య తెలిపాడు.

చిందుల గోపాల్ తన బృందంతో గుత్ప గ్రామంలో ప్రదర్శనలు ఇస్తున్న సమయంలో గడ్డం మనోజ్ (మనోహర్)రెడ్డిగారు, గోపాల్ చిన్న కొడుకు, పీరయ్యను వెంటబెట్టుకుని అక్కడికి వెళ్ళాడు. అక్కడి ప్రదర్శనలో చిందు నీలమ్మ నటన చూసి ముగ్ధుడై పోయాడు. 1978,79 ప్రాంతాల్లో ఈ గడ్డం మనోజ్ (మనోహర్ రెడ్డి) గారు చిందుల నీలమ్మ నటన, గాత్రశక్తి గురించి నటరాజ

రామకృష్ణ గారికి తెలిపాడు.ఆ తర్వాత నీలమ్మ బృందాన్ని హైదరాబాద్ తీసుకెళ్లి నటరాజ రామకఅష్ణగారికి పరిచయం చేశాడు. ఆ సమయంలో నీలమ్మ బఅందం సారంగధర యక్షగాన నాటకంలోని ఒక ఘట్టాన్ని ప్రదర్శించింది. ఇందులో చిత్రాంగిగా చిందుల నీలమ్మ, సారంగధరుడుగా పెద్ద గంగాధర్, ప్రధానిగా గజ్జెల లచ్చారాం,రాజరాజ రేంద్రుడిగా గజ్జెల వెంకటి పాత్రధారణ చేయగా గోపాల్ మద్దెలని, నడిపి గంగాధర్ హార్మోనియంని వాయించారు. ఇంకా గోపాల్ భార్య మొగులమ్మ, చెల్లి సుభద్ర, ఈ ప్రదర్శనకి వంతలుగా ఉన్నారు. ఈ ప్రదర్శనను చూసిన నటరాజ రామకఅష్ణ ఎంతో ప్రశంసించి,శాలువాతో సత్కరించి పంపాడని పులింటి పీరయ్య పేర్కొన్నాడు.

చిందుల నీలమ్మకి 2004 సంవత్సరంలో ప్రతిభా పురస్కారం లభించింది. "చిందుల ఎల్లమ్మ వలనే నీలమ్మ కూడా మంచి కళాకారిణి. కళ పేరు చెప్పగానే ఆమె సర్వం మరిచిపోయి ఆమె కనుల ముందు ఏవేవో పురాణ స్త్రీల రూపాలను చూస్తున్నట్లుగా వాటిని గూర్చి మనకు వర్ణిస్తూ, ఉత్సాహంతో ఉరకలు వేస్తూ మాట్లాడు తుంది. ఆటలో కాని, పాటలు కాని, పాత్రలు అభినయిం చడంలో కాని, ఆమెలో అతి చురుకుదనం, నైపుణ్యం కనిపిస్తుంది." అని నటరాజ రామకఅష్ణ తన ఆంధ్ర ప్రదేశ్, 'నిజామాబాద్ జిల్లాలో చిందు,జోగుల నఅత్యరీతులు' అనే పుస్తకం(పుట.9)లో పేర్కొన్నట్లు జి.లక్ష్మీపతి పేర్కొన్నాడు.

గడ్డం రాజేశ్వర్ చిందు యక్షగాన నాటక బృందం :

ఈ బృందం మోర్తాడ్ మండలంలోని వడ్యాట్ గ్రామానికి చెందినది. ఈ బృందాన్ని "శ్రీ ఉమా రాజేశ్వర్ బఅందం" అని కూడా పిలుస్తారు. నిజానికి ప్రతి చిందు బఅందం, వారి బృందంలోని ముఖ్యమైన వ్యక్తి పేరు మీదుగా పిలువబడుతుంది. కానీ చిందు బృందానికి ఇలా ప్రత్యేకమైన పేరు ఉండటం అరుదని చెప్పవచ్చు. ఈ బృందానికి 'వడ్యాట్ రాజేశ్వర్ చిందు బృందం' అనే మరో పేరు కూడా ఉంది. ఈ బృందంలో గడ్డం దేవన్న, రాజేశ్వర్, నటరాజ్, భారతి, చంద్రశేఖర్, రాజ్యలక్ష్మి, సత్యరాజ్, హిమరాణి మొదలైన కళాకారులు ఉన్నారు.

వడ్యాట్, అంక్సాపూర్, పోచంపల్లి, పడగల్, కొత్తపల్లి, వేంపల్లి, దొన్కల్, మోర్తాడ్,చౌట్ పల్లి, బషీరాబాద్, దొంచంద, తడ్ పాకల్, గుమ్మిర్యాల్ మొదలైన గ్రామాలువీరి వతన్ గ్రామాలు.

కృష్ణా పుష్కరాల సమయంలో అక్కడ సాంస్కఅతిక ప్రదర్శనలు ఇవ్వడానికి ప్రభుత్వంవారు ఈ బఅందాన్ని గద్వాలకు పంపింది. అక్కడ ఈ బృందం చిరుతొండ నాటకం, గంగా కళ్యాణం మొదలైన యక్షగాన నాటకాల్ని ప్రదర్శించింది.

చింతల సాయన్న చిందు యక్షగాన నాటక బృందం :

ఈ బృందం నవీపేట మండలంలోని అబ్బాపూర్ (ఎం) గ్రామానికి చెందినది. ఈ బృందంలో చింతల సాయన్న, గంగారాం, మురళి, లాలు, శ్యాం, భూమవ్వ, అరుణ, సుభద్ర, స్వరూప, గడ్డం గంగాధర్, సాయి కుమార్, సాగర్, గంగారాం, పరశురాం, కాశీరాం, భూమయ్య, లక్ష్మి, మీనా, రాములు మొదలైన కళాకారు లున్నారు.

అబ్బాపూర్, కోస్లి, ఫకీరాబాద్, అభంగపట్నం, కూనపల్లి, రెంజల్, నీల, సాటాపూర్, కందకుర్తి, జన్నెపల్లి, మోకన్ పల్లి, నాగపూర్, కమలాపూర్, పాల్దా, సిర్నాపల్లి, బినోల, నాళేశ్వర్, తుంగిని, నిజాంపూర్, లింగాపూర్ మొదలైన గ్రామాలతో పాటు మహారాష్ట్రలోని సమ్రాల, కీని మొదలైన గ్రామాలు కూడా వీరి వతన్ గ్రామాలు. అని చింతల సాయన్న తెలిపాడు.

నంబూద్రి ప్రసాద్ చిందు యక్షగాన నాటక బృందం :

ఈ బృందం, నిజామాబాద్ జిల్లా చిందు కళాకారుల సంఘం అధ్యక్షుడు మరియు రాష్ట్ర చిందు కళాకారుల సంఘం ఉపాధ్యక్షుడు అయిన నంబూద్రి ప్రసాద్

పర్యవేక్షణలో చిందు యక్షగాన నాటకాల్ని ప్రదర్శిస్తుంది. ఈ బృదంలో దర్గ మల్లారంకి చెందిన పులింటి గంగాధర్, బాబురావు, కిష్టబాయి, కౌల్ పూర్ గ్రామానికి చెందిన ఎల్లయ్య, బందయ్య, హరి, కఅష్ణయ్య, కౌసల్య మొదలైన కళాకారులున్నారని, పులింటి గంగాధర్ తెలిపాడు.

ఒకప్పుడు నంబూద్రి ప్రసాద్ తండ్రి పులింటి నరసయ్య (కుంటి నర్సింలు) ఆధ్వర్యంలోఒక చిందు యక్షగాన నాటక బృందం పని చేసేది. ఇందులో బందయ్య, రామకృష్ణ, సుశీల, చిన్నమ్మ అనే కళాకారులు ఉండేవారు. పులింటి నరసయ్య నందిపేట్ దగ్గరి అన్నారం గ్రామంలో మైరావణ యక్షగానం నాటకం ప్రదర్శిస్తున్నప్పుడు , పులింటి నరసయ్య హనుమంతుని వేషం వేశాడు. ఈయన చెల్లెలు సుశీల జోర్దండి పాత్రని ధరించింది. వీరు రాత్రంతా నాటకాన్ని ప్రదర్శించారు. తెల్లవారుజామున కూడా నాటక ప్రదర్శన కొనసాగుతున్నది. తన పాత్రని ప్రదర్శించిన తర్వాత మరో నటుడు వేరే పాత్రని రంగస్థలంపై ప్రదర్శిస్తుండగా, ఆ విరామంలో పులింటి నరసయ్య రంగస్థలానికి ఓ పక్కగా వెళ్ళి తన కల్లు సీసాలోంచి కొంచెం కల్లు తాగి వచ్చి రంగస్థలంలో తబలా వద్ద కూర్చుని తన పాత్ర కోసం ఎదురు చూస్తూ ఉన్నాడు. అతను అలా చూస్తూ చూస్తూనే అకస్మాత్తుగా రంగస్థలం పైనే పడిపోయి మరణించాడు. నిజామాబాద్ జిల్లా రంగస్థల నాటక చరిత్రలో రంగస్థలం పైన మరణించిన తొలి కళాకారుడిగా పులింటి నరసయ్యని చెప్పవచ్చు.

ఈ బృందం ఓసారి డాక్టర్ నర్సింగ్‌రావు అనే ప్రొఫెసర్ గారి ఆహ్వానం మేరకు హైదరాబాదులోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రదర్శన ఇవ్వడానికి వెళ్ళింది.అక్కడ జరిగిన ఓ కార్యక్రమంలో అల్లిరాణి యక్షగానం నాటకం ప్రదర్శించాల్సిందిగా కోరారు. అందుకు కేవలం పది నిమిషాల సమయం ఇస్తున్నట్లు ఆ కార్యక్రమానికి హాజరైన గోరేటి వెంకన్న గారు తెలుపగా, ఈ బృందం సభ్యులు సరే అంటూ రాత్రి తొమ్మిది గంటలకి ప్రారంభించారు. ఆ యక్షగాన నాటకం అందరికీ నచ్చడంతో ఆ ప్రదర్శన తెల్లవారు జామున నాలుగు గంటల వరకు కొనసాగింది. మొదట కేవలం పది నిమిషాల సమయం మాత్రమే ఇవ్వబడిన ఆ ప్రదర్శన అక్కడి ప్రేక్షకులను ఏడు గంటలపాటు కూర్చునేలా చేసింది. ఆ ప్రదర్శన తర్వాత గోరేటి వెంకన్న ఎంతగానో మెచ్చుకున్నాడని నంబూద్రి ప్రసాద్ తెలిపాడు.

దర్గ మల్లారం, కౌల్ పూర్, మునిపల్లి, రామచంద్ర పల్లి, బోధన్, ఉమ్మాపూర్, బాద్గుణ, మాక్లూర్, మాదాపూర్, గుంజిలి, తల్వేద, చిందాజ్ పల్లి, అత్తాపూర్, అన్నారం, వెంకటాపూర్, లక్కంపల్లి, షాపూర్, మారంపల్లి, కొండాపూర్, నందిపేట్ మొదలైనగ్రామాలు వతన్ గ్రామాలని నంబూద్రి ప్రసాద్ మరియు పులింటి గంగాధర్‌లు పేర్కొన్నారు. అంతేకాకుండా ఈ బఅందం రవీంద్రభారతిలోనూ, లలిత కళా తోరణంలోనూ, ఢిల్లీ, మద్రాస్, వరంగల్, కడప, గుంటూరు, విశాఖ పట్నం, నెల్లూరు, కాకినాడ, తిరుపతి వంటి నగరాలలోనూ ప్రదర్శనలు ఇచ్చినట్లు పులింటి గంగాధర్ తెలిపాడు.

దేవదాస్ చిందు యక్షగాన నాటక బృందం :

ఈ బృందం భీంగల్ మండలం జాగిర్యాల్ గ్రామానికి చెందినది. ఈ బృందంలో పులింటి దేవదాస్, ఆమూర్తి, రాజగంగు, అనసూయ, లక్ష్మి, ఎల్ల గంగారాం, దేవ లింగం, సందీప్, తులసిదాస్, భాస్కర్ మొదలైన కళాకారులు ఉన్నారు. జాగిర్యాల్, సుంకెట్, కుప్కల్, మెండోరా, తాళ్ల రామడుగు, బాబానగర్, కారెపల్లి, వేల్పూర్, వెంకటాపూర్, మొదలైనవి వీరి వతన్ గ్రామాలు.

ఈ బృందానికి ముందు ఇక్కడ దేవదాస్ తండ్రి చిన్న రాజలింగం ఆధ్వర్యంలో ఓ యక్షగాన నాటక బృందం పని చేసేది. ఈ బృందంలో రాజలింగం, లాలు, పెద్దులు, రాజమల్లు, గంగారాం, సంజీవ్,

పెద్ద గంగారాం, చిన్న గంగారాం, వీరయ్య మొదలగు ఇరవై మంది కళాకారులు ఉండేవారని, దేవదాస్ తెలిపాడు.

పులింటిమెట్ పల్లి నారాయణ చిందు యక్షగాన నాటక బృందం :

ఈ బృందం నందిపేట్ మండలంలోని బాద్గుణ గ్రామానికి చెందినది. ఈ బృందంలో మెట్ పల్లి నారాయణ, సాగర్, సంజీవ్, చిరంజీవి, లక్ష్మి, సాయమ్మ, విమల, హన్మమ్మ, మొదలైన కళాకారులున్నారు.

పులింటి నడ్పి గంగారం చిందు యక్షగాన నాటక బృందం :

ఈ బృందం నవిపేట్ మండల కేంద్రానికి చెందినది. ఈ బృందంలో నడ్పి గంగారాం, పుటాలు,నడ్పి గంగాధర్, సాయిలు, కృష్ణ, రాజు, రాములు, ఎల్లయ్య, విజయ్, మొదలైన కళాకారులు ఉన్నారు.

పులింటి పెద్ద బాబయ్య చిందు యక్షగాన నాటక బృందం :

ఈ బృందం జక్రాన్ పల్లి మండలం లోని పుప్పాల పల్లిగ్రామానికి చెందినది. ఈ బఅందంలో పెద్ద బాబయ్య, లక్ష్మి, నమ్మాలు, ప్రేమల, భారతి, అరుణ, కన్నయ్య,సత్తి, నందిని, సుల్తాన్, మంజుల మొదలైన కళాకారులు ఉన్నారు.

పులింటి రాజేశ్వర్ చిందు యక్షగాన నాటక బృందం :

జక్రాన్పల్లి మండలం బ్రాహ్మణ్ పల్లికి చెందిన పులింటి రాజేశ్వర్ తనకు స్వంత బఅందం లేనప్పటికీ తన వతన్ గ్రామాలకు వేరే బఅందాలను ఆహ్వానించి, తన పేరు మీద యక్షగాన నాటక ప్రదర్శనలు ఇప్పిస్తు న్నాడు. ఈయనకి కుమారులున్నప్పటికీ వారు చిందు కళని కొనసాగించడం లేదని, నిర్మల్, నవీపేట్, ప్రాంతాల నుండి, వారి బంధువులైన కళాకారుల్ని రప్పించి, తన వతన్ గ్రామాలైన అంకాపూర్, బ్రాహ్మణపల్లి, తొర్లికొండ, పల్లికొండ, రావుట్ల, గోవింద్ పల్లి, ఆర్మూర్, పెర్కిట్, క్యాసారం,మొదలైన గ్రామాల్లో యక్షగాన నాటక ప్రదర్శనలు ఇప్పిస్తున్నానని తెలిపాడు.

నిజామాబాద్ జిల్లాలో చిందు యక్షగాన నాటక ప్రదర్శనకి స్వస్తి పలికిన బృందాలు :

ఆధునిక యుగంలో సమాజంలో వస్తున్న మార్పులు, అనాదిగా, సాంప్రదాయంగా వస్తున్న ఎన్నో కళారూపాలకు విఘాతం కలిగిస్తున్నాయి. సామాజిక, ఆర్థిక, స్థితిగతుల ప్రభావం వల్ల నేడు ఎన్నో కళారూపాలు కనుమరుగవు తున్నాయి. అలా కనుమరుగయ్యే కళల జాబితాలోకి చిందు యక్షగాన నాటకం కూడా చేరుతోంది. నిజామా బాద్ జిల్లాలో ఇప్పటికే ఎన్నో బఅందాలు తమ చిందు యక్షగాన నాటక ప్రదర్శనకి స్వస్తి పలికాయి. అలా వివిధ కారణాల వల్ల ప్రదర్శనల్ని ఆపివేసిన బృందాలను గురించి నవీపేట్ మండలం అబ్బాపూర్(ఎం) గ్రామానికి చెందిన చిందు కళాకారుడు చింతల సాయన్న ఈ పరిశోధకుడితో తెలిపాడు.

చిందుల పులింటి చంద్రమ్మ చిందు యక్షగాన నాటక బృందం :

ఈ బృందం నవీపేట్ మండలం తడగాం (సుభాష్ నగర్)కి చెందినది. ఈ బృందం చంద్రమ్మ నాయ కత్వంలో పనిచేసేది. ఈ బృందంలో చంద్రమ్మ, రాములు (పెద్ద కొడుకు), కృష్ణ (నడిపి కొడుకు), చంద్రశేఖర్ (చిన్న కొడుకు), గుడ్ల గంగారం (సోదరుడు), పోశెట్టి (సోదరుడు), గోపాల్ (సోదరుడు), కాంతమ్మ (చెల్లి), శంకర్ మొదలైన కళాకారులు ఉండేవారు. ఈ బఅందం ప్రదర్శనలకి స్వస్తి పలికింది.

చిందుల పరశురాములు చిందు యక్షగాన నాటక బృందం :

ఈ బృందం కోటగిరి మండలం ఫకీరాబాద్‌కి చెందినది. ఈ బృందంలో పరశురాములు, శ్యాం, మురళి, గంగాధర్, రాజు, నాగమ్మ, సరస్వతి, రూప,

మీనా మొదలైన కళాకారులు ఉండేవారు. ఈ బృందం కూడా ప్రదర్శనలకు స్వస్తి పలికింది.

చిందుల పల్లె పోశెట్టి చిందు యక్షగాన నాటక బృందం:

ఈ బృందం రెంజల్ మండల కేంద్రానికి చెందినది. ఈ బఅందంలో పల్లె పోశెట్టి, మొగులమ్మ, సాయన్న, మొగిలయ్య, రాజమణి, సుజాత, గడ్డం పోశెట్టి మొదలైన కళాకారులు ఉండేవారు.

గడ్డం పోశెట్టికి పక్షవాతం రావడం చేత, ప్రస్తుతం ఈ బృందం ప్రదర్శనలివ్వడంలేదు.

గడ్డం గంగారం చిందు యక్షగాన నాటక బృందం :

ఈ బృందం నవీపేట్ మండలానికి చెందినది. ఈ బఅందం నాయకుడైన గడ్డం గంగారం గారు పొట్టి గంగారాం గా ప్రసిద్ధి చెందారు. ఈయన అద్భుతమైన స్త్రీ వేషధారి. ఈయన బృందం కూడా ప్రదర్శనకు స్వస్తి పలికింది.

చిందు బాబయ్య చిందు యక్షగాన నాటక బృందం :

ఈ బృందం బోధన్ మండలం అమ్దాపూర్‌కి చెందినది. ఈ బృందంలో బాబయ్య, తిరుపతి, గంగారాం, పెద్ద పెద్దులు, చిన్న పెద్దులు, చిన్నమ్మ, చిన్నకళ, పెద్దకళ మొదలైన కళాకారులు ఉండేవారు. ఈ బృందం కూడా ప్రదర్శనలకి స్వస్తి పలికింది.

''నవీపేట్ మండలం అభంగపట్నం గ్రామానికి చెందిన మా చిన్నాన్న చింతల కాశీం వతన్ గ్రామాలకైతే కళా ప్రదర్శన చేసే వారే లేరు. నవీపేట్ మండలంలో 50 చిందు కుటుంబాలు ఉన్నాయి. వారు చిందు కళని దూరం చేసుకుని, భవన నిర్మాణ కార్మికులుగా పొట్ట పోసుకొని బతుకుతున్నారు. నాకు తెలిసినంత వరకు ఈ బృందాలు ఆగిపోయాయి. ఇంకా తెలియనివి ఎన్నో ఉన్నాయి.'' అని చింతల సాయన్న ఈ పరిశోధకుడితో తెలిపాడు.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (3) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలంగాణా దళిత కథలు – దళిత జీవనం

- కొఱి సునిగంటి, తెలుగు ఉపాధ్యాయులు, రంగారెడ్డి.

ప్రపంచంలో శాస్త్ర సాంకేతికత వల్ల, పాశ్చాత్య దేశాల్లో సంభవించిన అనేక మార్పుల వల్ల పారిశ్రామిక విప్లవం వచ్చింది. ఆ పారిశ్రామిక విప్లవం తెచ్చిన వస్తూత్పత్తి వల్ల పాశ్చాత్య దేశాల్లో ఆధునికత ప్రవేశించింది.దాంతో అన్ని రంగాల్లో నూతన ధోరణులు ప్రవేశించాయి.ప్రసార సాధనాల అభివృద్ధి జరిగి ఆధునిక సాహిత్య ఆవిర్భావం జరిగింది. ఆంగ్లభాషా సాహిత్య పరిచయం వల్ల భారత దేశంలో కూడా ఆధునికత ప్రవేశించింది. దీని ప్రభావం ఆధునిక సాహిత్య ప్రక్రియలపై పడింది. ఇలా కవిత్వం, నవల, నాటకంతో పాటు వచ్చిన ఎన్నో సాహిత్య ప్రక్రియల్లో ముఖ్యమై ప్రక్రియ కథ.

మానవ జీతానికి ప్రతిబింబం సాహిత్యం అనుకుంటే ఆ మానవ జీవితాన్ని నిర్దేశించే అంశాలైన సాంఘిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతికాంశాలు మనిషి చుట్టూ పెన వేసుకొని ఉంటాయి. ఆ అంశాలను చాల మంది రచ యితలు వారి కథల్లో అద్భుతంగా చిత్రించారు.

ఆధునిక కాలంలో తెలుకు కథ రకరకాల సామాజిక సమస్యల్ని, రుగ్మతల్ని చిత్రిస్తూ వచ్చింది. మన సమాజం విభిన్న చీలికల సమూహం. విభిన్న మతాలు, జాతులు, కులాలు, వర్ణాలు, తెగభేదాలు ఉన్నాయి. అందుకే దేశాన్ని బాగా పట్టి పీడిస్తున్న సమస్యల్లో 'కుల వ్యవస్థను' ప్రప్రథమంగా చెప్పుకోవాలి. కూడులేకపోయినా బతకవచ్చు గానీ కులం లేకుండా బతగ్గలమా! అనేంత బలంగా ప్రజల్లో కులపట్టింపులు పాతుకుపోయి ఉన్నాయి. ఇంతటి బలీయమైన సమస్యను తెలుగు కథకులు తమ కథల్లో చిత్రిస్తూ వచ్చారు. 1930ల తరువాత శ్రీపాద, కరుణకుమార లాంటి వాళ్ళు దళిత జీవితాన్ని అడపాదడపా కథలుగా మలిచారు. నిజానికి దళిత కథ అన్నపుడు దళిత జీవితాన్ని ప్రతిబింబించే కథనా? లేదా దళితులు మాత్రమే రాసిన కథలా? అనే ప్రశ్నలు మొదలవుతాయి. కథ ఆరంభ, వికాస దశల్లో దళితేతరులు దళిత జీవితాన్ని కథలుగా మలిచారు. 1970ల దశకంలో దళితుల జీవితాన్ని దళితులే ప్రతిభా వంతంగా, అనుభవపూర్వకంగా చిత్రించగలరని కొలుకలూరి ఇనాక్ గారు "ఊరబావి" కథనందించి నిరూపించారు.

అనేక రంగాల్లో దళితులు ఇంకా వెనుకబడే ఉన్నారని చెప్పవచ్చు. సమాజంలో అస్పృశ్యతకులోనై, అంటరాని తనానికి బలైన వారిని, సాంఘికంగా, ఆర్థికంగా, రాజ కీయంగా, సామాజికంగా వెనుకబడి, దోపిడీకి, పీడనకు, అణచివేతకు గురువుతున్న వారిని "దళితులు" అని చెప్పవచ్చు. అలాంటి వారి జీవితాలను చిత్రించిన కథలనే 'దళిత కథలు' అంటారు. ఈ వ్యాస పరిధి దృష్ట్యా నేను దళితులు మాత్రమే రాసిన కథల్ని దళిత కథలుగా గుర్తించి, వాటినే విశ్లేషించడానికి ప్రయత్నిస్తాను. ఈ కోణంలో చూసినపుడు స్వాతంత్ర్యానంతరమే దళితులు చదువుకొని సాహిత్య సృజనకు పూనుకొన్నారని తెలుస్తోంది. బలమైన, ప్రతిభావంతమైన దళిత కథలు, కథా సంపుటాలు తెలుగులో స్వాతంత్ర్యానంతరమే వెలువడ్డా యన్నది నిర్వివాదాంశం.1909వ సం? నుండి దళిత సాహిత్యం ఎక్కువగా వెలువడిందని చెప్పవచ్చు.

తెలంగాణ కథను 1970లో విప్లవోద్యమం బాగా ప్రభావితం చేసింది. పీడితుల పక్షాన నిలిచి విప్లవోద్య మానికి బాసటగా నిలుస్తూ రచయితలు కథలు రాశారు. విప్లవ రచయితల సంఘం సభ్యులు కానివారు కూడా ఆ ఉద్యమ ప్రభావంతో కథలు రాశారు. విప్లవోద్యమ ప్రేరణతో వచ్చిన తెలంగాణ కథలను మూడు రకాలుగా విభజించవచ్చు. అవి- రైతాంగ పోరాట కథలు, గిరిజన

పోరాట కథలు, కార్మిక పోరాట కథలు.అల్లం రాజయ్య, తుమ్మేటి రఘోత్తమ రెడ్డి, బి.యస్. రాములు, ఉప్పల నరసింహం, గోపి, ఇంకా పలువురు రైతాంగ పోరాట కథలు రాశారు. సాహు వంటి వారు గిరిజన పోరాట కథలు రాశారు. సాంస్కృతిక రంగంలో పీడిత వర్గాల ధిక్కారాన్ని కాలువ మల్లయ్య 'వెలి' వంటి కథల్లో చిత్రించారు. పి. చంద్, కార్మిక సింగరేణి కార్మికుల బతుకులను, వారి పోరాటాలను చిత్రించారు. బి.యస్. రాములు రాసిన 'అడవిలో వెన్నెల' అడవి కాసిన వెన్నెల అనే నానుడిని తిరగేసి చెప్పి గిరిజన పోరాట చైతన్యాన్ని చిత్రించిన కథ. ఇది దృక్పథానికి సంబంధించి వచ్చిన మార్పును చిత్రించి ఒక కొత్త ఒరవడిని పెట్టింది. 'బద్‌లా' వంటి కథా సంకలనాలు విప్లవోద్యమ స్ఫూర్తితో వచ్చాయి. ఒకానొక సందర్భంలో విప్లవ కథ తప్ప తెలంగాణలో మరో కథ లేదనే అభిప్రాయాన్ని ఈ కథలు కల్పించాయి. ఈ కథలు ప్రజల భాషకు, యాసకు పట్టం కట్టాయి. అయితే, ఇవి విప్లవోద్యమంలోకి ప్రజలు అనివార్యంగా వెళ్లినట్లు చిత్రించాయి. ఒక రకంగా ఆదర్శప్రాయమైన కథలు. విప్లవోద్యమ ప్రచార సాధనాలుగా ఈ కథలు పనికి వచ్చాయి. విప్లవోద్యమ సాహిత్యం అంతగా రాని సందర్భంలో తెలుగు సాహిత్యంలో స్త్రీ, దళిత వాదాలు వచ్చాయి. తెలంగాణలో దళిత వాద కవిత్వం వచ్చి నంతగా కథ రాలేదు. స్త్రీవాద విషయానికి వస్తే కూడా మనకు ముగ్గురో, నలుగురో మహిళా రచయితలున్నారు. వీరిలో గీతాంజలి, ముదిగంటి సుజాతా రెడ్డి విరివిగా రాస్తున్నారు. ముదిగంటి సుజాతా రెడ్డి 'విసుర్రాయి' అనే కథాసంకలనంలో తెలంగాణ స్త్రీల వేదనలను, వారి పట్ల వివక్షను చిత్రించారు. సుజాతా రెడ్డి కథలు కోస్తా స్త్రీవాద కథలకు, తెలంగాణ స్త్రీవాద కథలకు మధ్య గల తేడాను చూపుతాయి. ఆ తర్వాత ఆమె 'మింగిన పట్నం' అనే కథా సంకలనం వెలువరించారు. ఈ సంకలనంలో పీడిత ప్రజల వేదనలను ఆమె చిత్రించారు. నగరాల్లోకి పాకిన భూసమస్యను, కబ్జాలను, వాటి వల్ల బడుగు జీవులు అనుభవిస్తున్న పీడనను ఆమె చిత్రించారు. ప్రభుత్వ విధానాల వల్ల పేదలు ఎలా నిరాశ్రయులవుతున్నారో 'గుడిసెలు, గుడిసెలు' వంటి కథల్లో ఆమె చిత్రించారు. ఇక, గీతాంజలి స్త్రీవాద కథా రచయితల్లోనే ఎన్నదగిన వారు. పేద మహిళలు అనుభవిస్తున్న ప్రత్యేక పీడనను, వారి ప్రత్యేక సమస్యలను ఆమె చిత్రిస్తూ వస్తున్నారు. బతుకు తెరువు కోసం పల్లె విడిచి పట్నం చేరి పని మనుషులుగా మారిన స్త్రీల కష్టాలను, కన్నీళ్లను ఆమె చిత్రిస్తున్నారు. ఆమె 'సంటిది' కథ ఈ రీత్యా ఎన్నదగింది. ఇక, ప్రధానంగా కవి అయిన షాజహానా 'సిల్‌సిలా' ఒకే కథ రాశారు. ముస్లిం స్త్రీల ప్రత్యేక వేదనలను స్త్రీ దృక్పథంతో ఆమె కథలో చిత్రించారు. శివజ్యోతి అనే రచయిత్రి 'మరక' అనే కథ రాశారు.

తెలంగాణలోని ఒక అగ్రకుల కుటుంబంలో స్త్రీ ఆచారాల పేరుతో బందీ అయిన తీరుకు ఆమె ఈ కథలో అద్దం పట్టారు. ఒక రకంగా పి. యశోదారెడ్డి మార్గాన్ని సుజాతారెడ్డి, గీతాంజలి తెలిసో తెలియకో అనుసరిస్తూ వస్తున్నారు.

విప్లవోద్యమ సాహిత్యం వన్నె తరిగిన తర్వాత కాలువ మల్లయ్య తెలంగాణ గ్రామీణ జీవితాలను, సామాజిక సంబంధాలను, సామాజిక పరిణామ క్రమాన్ని తన కథల్లో చిత్రిస్తూ వస్తున్నారు. ఆయన పుంఖానుపుంఖంగా కథలు రాస్తున్నారు. బహుశా, తెలంగాణలోని ఏ అంశం కూడా ఆయన కథల నుంచి తప్పించుకుని పోవడం లేదు. విప్లవోద్యమ ప్రభావంతో 'పాలు' కథా సంకలనం వెలువ రించిన బి.యస్. రాములు తెలంగాణ పల్లె ప్రాంతంలోని సామాజిక పరిణామ దశను, వివిధ పోరాటాల నేపథ్యంలో సంభవించిన సమాజిక మార్పుల ఫలితమైన మానవ సంబంధాలను తన కథల్లో చిత్రిస్తున్నారు. 'వారసత్వం' వంటి కథలు ఆయన రాజకీయ పోరాటాల ఫలితాలను బహుజన, దళిత దృక్కోణం నుంచి చిత్రించే ప్రయత్నం చేస్తాయి. వస్తువు శిల్పాన్ని నిర్ణయిస్తుందని నమ్మి తెలంగాణ యాసలో, భాషలో పోరాట కథలు రాసిన

అల్లం రాజయ్య, తుమ్మేటి రఘోత్తమ రెడ్డి కథల్లో శిల్పపరమైన మార్పును చూస్తాం. విప్లవోద్యమ నేపథ్యంలో సంభవించిన సామాజిక మార్పులు మధ్యతరగతిపై చూపిన ప్రభావాలను, తెలంగాణలో చోటు చేసుకున్న మానవ జీవిత విధ్వంసాలను, ఫ్యూడల్ వ్యవస్థ అంత రించిపోవడం వల్ల ఉత్పన్నమైన పరిస్థితులను వారు తమ కథల్లో చిత్రిస్తున్నారు.

దళితుల యొక్క జీవితాన్ని సాహిత్యంలో వాస్తవికంగా చిత్రించిన వారిలో కొలుకలూరి ఇనాక్ ను ప్రధములుగా చెప్పవచ్చు. అలాగే బోయ జంగయ్య, ఎండ్లూరి సుధాకర్, మొదలయినవారున్నారు. ఇనాక్ గారి 'ఊరబావి', 'అప్పుశ్యగంగా, 'కట్టడి కొలువులు' మొదలయిన కథా సంపుటాలు, ఎండ్లూరి సుధాకర్ గారి 'మల్లె మొగ్గల గొడుగు' కథా సంపుటాలు, గోగు శ్యామల రాసిన కథలు దళిత నేపథ్యం ఉన్న కథలు. నందిని సిధారెడ్డి రాసిన కథ "చిత్ర కన్ను".ఈ కథలో ధనికులు మాదిగలపై ఎలా ప్రతీకారం తీర్చుకుంటారో చిత్రించాడు. కాలువ మల్లయ్య దళిత బహుజనులను చైతన్యపరిచే ఎన్నో కథలు రాశాడు. గుండె డప్పు కనకయ్య"దోషులెవరు", డప్పాల రమేష్ "దునియాల", సిద్దెంకి యాదగిరి"పంచుకోండి" మొదలై నవి దళితుల సమస్యలను చిత్రిస్తూ వచ్చిన కథలు. తెలంగాణాలో వెలువడిన కథలను గమనిస్తే ముఖ్యంగా కనిపించే విషయాలు అంటరానితనం, అభివృద్ధి ఫలాలు అందుకోవలసిన తీరు, రాజకీయాల్లో దళితుల స్థానం, కుల వృత్తుల కనుమరుగు వారిపై చిన్న చూపు చూడటం, అంధ విశ్వాసం, స్త్రీలపై లైంగిక హింస, కులాంతర వివాహాలు, అగ్రవర్ణాల, దొరల దౌర్జన్యాలు, పేదరికం, ఆకలి బాధలు, వెట్టి తనం మరియు ఆత్మగౌరవాన్ని చిత్రించిన కథలు, దళిత విముక్తి కథలు ముఖ్యమైనవి కనిపిస్తాయి. జూపాక సుభద్ర రాసిన "శుద్ధి చెయ్యాలే" కథ ఉత్తమ పురుష కథనంతో రాసింది. ఈ కథలో కథానాయకురాలు దళిత మహిళ. ఆమెకు ప్రభుత్వ కళాశాలలో ఉద్యోగం వచ్చింది. కాని ఆమె అక్కడ ఎలా ఉండాలనేది ఇందులోని ఇతివృత్తం. దళితులకు ఎక్కడా ఉండటానికి అద్దెకూడా దొరకని స్థితికి ఆమె బాధపడు తుంది. సమాజంలో గౌరవ ప్రదమైన అధ్యాపక వృత్తిలో ఉండి కూడా ఎలా అంటరాని తనానికి గురయ్యిందో చిత్రించింది. ఇది ఒక దలితురాలి కథనే కాదు ఇలా అనేక విషయాల్లో దళితులు అనేక రకాలుగా వివక్షను అంటరానితనాన్ని అనుభవించిన కథల్లో ఇది ఒక ఉదాహరణ మాత్రమే.యం. భార్గవీరావు వెలువరించిన 'ఇంకానా ఇకపై సాగదు' అనే కథా సంకలం కూడా ముఖ్యమయింది.పిల్లినైనా ఇంట్లో బంధించి హింసిస్తే తన శక్తినంతా కూడదీసుకొని తిరగబడతుంది అన్నట్లు తెలంగాణలో దళితులు, బహుజనులు కూడా అటు రజాకార్లను, ఇటు గ్రామ జాగీర్దార్లను ప్రతిఘటించారు. ఈ నేపథ్యంలోనే పి.వి.నరసింహారావు విజయ కలం పేరుతో రాసిన గొల్ల రామవ్వ కథ 1949 ఆగస్టు 15 సంచిక కాకతీయ పత్రికలో ప్రచురితమైంది. ఈ కథలో రజాకార్ల బారి నుంచి రామవ్వ ఒక యువకుణ్ణి రక్షించిన సాహసాన్ని రచయిత నిసర్గ సుందరమైన శైలిలో చిత్రించారు. యువకుని చేత గొల్లవేషం వేయించి గుడిసెలో తన మనుమరాలి పక్కన పడుకోబెడుతుంది. తన మాటలతో రజాకార్లనే హడలగొట్టి వాళ్ళు పారిపోయేలా చేస్తుంది. ఆవిధంగా యువకుణ్ణి కాపాడు తుంది. కథలో గొల్ల రామవ్వ తెలంగాణ మాండలికంలో మాట్లాడిన మాటలు ఎంతో బలాన్నిచ్చాయి.

తెలంగాణ నిజాము ఏలుబడిలో వుండడం వల్ల ప్రజాజీవనంలో కొన్ని ప్రత్యేక పరిస్థితులు కనిపిస్తాయి. ఉన్నత వర్గాల వారి జాగీర్దార్లకు దగ్గరగా వుండేవారు. వారిద్వారా నిజాము ప్రభుత్వానికి కూడా దగ్గరకాని దళిత, బహుజనులకు అటువంటి అండ లేనే లేదు. వాళ్ళు నిజాము పోలీసుల దోపిడీకి గురయ్యారు. ఈ దోపిడీని సురవరం ప్రతాపరెడ్డి రాసిన 'గ్యారా కద్దూ బారా కొత్వల్ (పదకొండు సొరకాయలు పన్నెండుగురు పోలీసులు) కథలో రైతులు తాము ఎంతో కష్టపడి చేసిన ఉత్పత్తిని

నిజాము పోలీసులు దౌర్జన్యంగా లాక్కుపోవడాన్ని వ్యంగ్యంగా, శక్తివంతంగా చిత్రించారు.

తెలంగాణలో వివిధ ప్రక్రియల్లో గొప్ప రచనలు రావడం వెనుక అక్కడి ఉద్యమాలు ప్రధానంగా దోహదం చేశాయి. ఈ ఉద్యమాల్లో దళిత, బహుజనులు సాహసోపేతంగా పాల్గొన్నారు. నిజాము వ్యతిరేక పోరాటంలో వారి సాహస కార్యాలను ముఖ్యంగా తొలి తరం కథా రచయితలు గొప్పగా చిత్రించారు. అనంతర తరానికి చెందిన రచయితలకు నక్సలైట్ ఉద్యమంలో భూమి కోసం భుక్తి కోసం సాగిన పోరాటం కథావస్తువైంది. ఈ కథల్లోనూ దళితులు, బహుజనుల త్యాగాలు చిత్రించ బడ్డాయి.

నాలుగు జిల్లాలకు విస్తరించి వున్న సింగరేణి బొగ్గు గనుల్లో కార్మికుల హక్కుల కోసం సాగిన ఉద్యమాల్లో దీనికి ప్రత్యామ్నాయంగా గిరిజన పోరాటాలు కూడా కథలుగా వచ్చాయి. మరోవైపు తెలంగాణదళితులు పాల్గొన్నారు. పోరాటాల్లో వారు చూపిన తెగువ, చేసిన త్యాగాలు, వారు సాధించిన విజయాలపై కథలు వచ్చాయి. తుమ్మేటి రఘోత్తమ రెడ్డి, అల్లం రాజయ్య, లక్ష్మీపతి, కాలువ మల్లయ్య వంటి రచయితలు సింగరేణి కథలు రాశారు. తెలంగాణా నుంచి బొంబాయి ఆ పరిసర ప్రాంతాలకు వలస వెళ్ళిన పేదల బాధలపై అనేక కథలు వచ్చాయి. ముఖ్యంగా నిజామాబాద్, కరీంనగర్, అదిలాబాద్ తదితర జిల్లాల నుంచి నేత కుటుంబాలు బట్టల మిల్లుల్లో ఉపాధికోసం తరలివెళ్ళారు. జీవనం గడవక పొట్టచేత బట్టుకొని వలసవెళ్ళక తప్పని పరిస్థితులొకవైపు. తల్లి తండ్రి, ఊరూ వాడా వదలి దూరదేశం వెళ్ళలేక మరోవైపు పడ్డ వేదనను చిత్రిస్తూ కథలు రాసిన వారిలో బి.ఎన్.రాములు, జూకంటి జగన్నాథం, ఆడెపు లక్ష్మీపతి వంటి వారున్నారు.

తెలంగాణాలో దళితుల వెతలకు కొదవలేనట్లే దళితుల పట్ల సాటివారు చూపిన నిరాదరణ, అసహ్యక దోపిడిని అత్యంత సహజంగా చిత్రిస్తూ, బోయ జంగయ్య వంటివారు కథలు రచించారు. దళితులు తమ పై జరుగుతున్న అణచివేతను ఎలుగెత్తి చాటుతూ కథలు రాయడం వెనుక డాఎఎ బి.ఆర్. అంబేద్కర్ సంఘాల చైతన్యం వుంది. పొట్టకూటికోసం పాములను కరిపించు కుంటూ, పాములనాడిస్తూ, బతికే పాములోడి భార్యను బలాత్కరించిన దొరపై దేశదిమ్మరులంతా ఏకమై దాడి చేస్తారు. 'పాము' పేరుతో భూపాల్ రాసిన ఈ కథ దళితుల చైతన్యాన్ని ప్రతిబింబించింది. హరిజనులకు హోటళ్ళలో వేరే గ్లాసులు, వేరే మంచినీటి బావులవంటి సమస్యలు చిత్రించిన సి.హెచ్. మధు కథ 'బావి, ఉద్యమాల వెలుగులో ఎన్నేళ్ళయినా మారవి తన దుర్భర జీవితాన్ని తలచుకొని ఇక తిరుగుబాటే శరణ్యమని కాలువ మల్లయ్య రాసిన 'పాలేదు. కూడా మంచి దళిత కథగా పేరుపొందింది.

తెలుగు సాహిత్య ప్రక్రియలు ప్రబలంగా లేనినాడే, తెలుగు పత్రికలు ఎక్కువగా లభించనినాడే తెలంగాణలో కథ వ్యాప్తిలో వుంది. నిజాముకాలంనాటి ప్రజల జీవన దైన్యం, సజీవమైన సంస్కృతి, పీడనను ప్రతిఘటించే దృష్టి కథల్లో ప్రతిబింబించింది. దళితుల, బహుజనులు, మైనారిటీల జీవితాల్లోకి వెళ్ళి ఎన్నో అంశాలను అక్షరబద్ధం చేసికొంది. 'ముక్కోటి బలగమోయి' అనే సురమౌళి కథ, 'తామరపూలు' దాశరధి రంగాచార్య కథ, 'మనమే నయం', కాళోజీ నారాయణ రావు కథ, 'యుగాంతం' నెల్లూరి కేశవస్వామి కథ, 'పరిగె' వట్టికోట ఆళ్వారుస్వామి కథ వంటివి చెప్పుకోదగినవి.

తెలంగాణా కథల్లో మరొక ప్రత్యేకాంశం ఇక్కడి మాండలికం. ఇక్కడి ప్రజల ఆర్థిక వెనుకబాటుతనం, అసలు సిసలైన జానపద సంస్కృతిలోని ఆశు సంప్రదాయం, ప్రతీకలు అన్నీ తెలంగాణా కథల్లో వాడుకోవడం జరిగింది. తెలంగాణా రచయితల్లో ఎక్కువమంది శ్రామిక కులాలనుంచి వచ్చినవారే. వీళ్ళు తీసుకునే కథావస్తువులు కూడా శ్రామికవర్గ జీవనానికి సంబంధించినవే. కాబట్టి

ఈ ప్రాంతంలోని దళితులు, బహుజనుల జీవనాన్ని ఇక్కడి రచయితలు తమ కథల్లో నిసర్గ సుందరంగా ఆవిష్కరించారు.

ఇతర ప్రాంతాలనుంచి రాజకీయంగా వచ్చిన బహుజనవాదం అనేది కథల్లో కూడా బాగా ప్రతిఫలించింది. రాజకీయంగా బహుజనులు కూడా ముందుకు వచ్చి తమ వర్గానికి జరుగుతున్న అన్యాయాల గురించి ఎక్కువగా మాట్లాడడం తెలంగాణా రచయితలపై ప్రభావం చూపుతోంది.ఈవిధంగా తెలంగాణ పల్లెల్లో వచ్చిన మార్పులను ముఖ్యంగా అట్టడుగు వర్గాలు, పట్టణాల్లో పనులు చేసుకొని అందరిలా జీవించడాన్ని, పల్లెల్లో ఆ వర్గాలను పీడిస్తూ పనులు చేయించుకున్న ఉన్నత వర్గాలు, పట్టణాల్లో ధనార్జనాపేక్షతోనో, ఉపాధి కోసమో అన్ని పనులు చేయడం చిత్రించారు కథకులు. ఇలాగే చాలా కథల్లో ఈనాటి సమాచార సాంకేతిక పరిజ్ఞానం, ప్రపంచీకరణవంటి ఆధునికాంశాలతో సమాజంలో వచ్చిన మార్పుల్ని తెలంగాణా కథ ఎప్పటి కప్పుడు రికార్డ్ చేసింది.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (3) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

మితిమీరిన భాషా – మిశ్రమం (కోడ్ మిక్సింగ్) మన మాతృభాషలపై ప్రభావం : ఒక విషయ పరిశీలన

- పి . ప్రకాశ్
హైదరాబాద్ విశ్వవిద్యాలయం,
హైదరాబాద్.

- దీపక్ త్రయంబక్ మోరే
అసిస్టెంట్ ప్రొఫెసర్, హైదరాబాద్ విశ్వవిద్యాలయం,
హైదరాబాద్.

భారతదేశంలో అనేక శతాబ్దాలుగా అనేకరకాలైన భారతీయ భాషలు వెల్లివిరసాయి, కాని సంస్కృతం తప్ప ఏ అమ్మనుడి కుడా ఇతర ప్రాంతీయ అమ్మ నుడులకు ముప్పుగా ఉండేవికావు. ఎనిమిదవ శతాబ్దంలొ వచ్చిన అనేకమంది పాశ్చాతులు భారతదేశానికి పలు రకాల లక్ష్యాలతో అడుగుపెట్టినారె. వారిలో కొంతమంది, ఉదాహరణకు ఢిల్లీసూల్తాన్లా నుంచి ఆంగ్లేయుల వరకు వారందరు ఆధిపత్యం కొరకువారు వారి వారి మాతృ భాషలోనే పరిపాలను భారతదేశంలో కొనసాగించారు, కాని వారి పరిపాలన వారివారి మాతృభాషలోనే అమలు పరిచారు. వాటిలోముఖ్యమైనవిఅరబిక్, పెర్షియన్, ఉర్దూ మరియు ఆంగ్లం చెప్పుకోదగినవి. ఆంగ్లంతో పోల్చి చుస్తే పెర్షియన్, అరబిక్మరియు ఉర్దూ యొక్క ప్రభావం భారతీయ భాషలపై తక్కువ ప్రభావం ఉందని చెప్ప వచ్చు.

బహుభాషా మరియు ద్విభాషా మాట్లాడే వారిలో భాషా-మిశ్రమం (కోడ్-మిక్సింగ్) అనేది చాలా సాధారణమైన ప్రక్రియ, వారిలో, విద్యావంతుల విభాగంలో, చదువుకోని వారికంటే, చదువుకున్న వారిలోనే కోడ్-మిక్సింగ్ ఎక్కువగా కనిపిస్తుంది. దానికి గల ముఖ్య కారణాలు అనేకం ఉన్నప్పటికీ, విద్యావంతులలో ఇదిఎ క్కువగా కనబడటానికి గల ఒక ముఖ్య కారణం వారు ఆంగ్లమాధ్యమనికి మారిపోవడమే వలనె అని చెప్పవచ్చు. అంటే కోడ్-మిక్సింగ్ అనేది, బహుభాషలు కలిగి ఉన్నా మన లాంటి దేశంలో అది సర్వసాధారణం అని చెప్పవచ్చు. కాని ఇక్కడ మనం ఒక ముఖ్యమైన విషయాన్ని గమనించాలి, ఆంగ్లం కంటే ముందు మన మాతృభాషలో అప్పుడప్పుడు అవసరానుగుణంగా మరోకా భాష పదాలను వాడే వాళ్ళం. కాని అది మన మాతృ భాషలో సమనపదం లేనప్పుడు గాని లేదా వేరువేరు కారణాల వలనో ఇతర భాషపదాలను వాడేవాళ్లం. కాని ఆంగ్లభాష వచ్చిన తరువాత మనభాషలో ఎన్నోపదాలు ఉన్నప్పటికి అనేక కారణాల వలన ప్రాథమిక పదాల (బేసిక్వొకాబులరీ) కోసం ఆంగ్లానికి మారిపోతున్నారు. ఇది భారతీయ భాషల మధ్యల జరిగే కోడ్-మిక్సింగ్కంటే భారతీయ భాషలకు మరియు ఆంగ్లానికి మధ్యల జరిగే కోడ్-మిక్సింగ్మన మాతృభాషకు రానురాను ఒక పెద్దముప్పు పొంచి ఉందని చెప్పావచ్చు.

ప్రపంచీకరణకు మరియు సాంకేతిక అభివృద్ధికి ఆంగ్లమే జ్ఞానానికి మాతృక అనే భావన ప్రజలలో బలంగా ఉండడం వల్ల ఆంగ్లంపై మక్కువ ఎక్కువైంది. ఈ కారణాలను ప్రజలు అమ్మనుడి నుండి ఆంగ్లంవైపు మొగ్గుచూపుతున్నారు. ఈక్రమంలో అనేకవందల ఆంగ్లపదాలు మన అమ్మనుడులలోకి మనకు తెలియకుండానే వచ్చి చేరుతున్నాయి. ఇది ఇలానే కొనసాగితే రాబాయేకాలంలో మన అమ్మనుడల ఉనికి పెద్దముప్పు చేకూరే అవకాశం ఉంది. ఇదే విషయాన్ని రావ్ (2016) నొక్కిచెప్పినారు. ప్రస్తుతవ్యాసం తెలుగు మరియు మరాఠీభాషలలో ఆంగ్లపదాలప్రభావం మరియు ముప్పువాటి నుంచి మన అమ్మనుడులకు పొంచి ఉన్న ముప్పును అధ్యయనం చేయడమే ఈపత్రం యొక్క ముఖ్య ఉద్దేశం.

అధ్యయన విధానం :

మేము హైదరాబాద్విశ్వవిద్యాలయంలో చదివే దాదాపుగా ఇరువైమంది తెలుగు మరియు మరాఠీ మాట్లాడేవారి నుండి డేటాను సేకరించాము. వారిలో అండర్గ్రాడ్యుయేట్లు, పోస్ట్గ్రాడ్యుయేట్లు మరియు పరిశోధన విద్యార్థులు కలిగి ఉండే విధముగా చూసుకున్నాము. నాలుగు క్షేత్రాలకు సంబందించిన అనగా, కార్యాలయక్షేత్రం, గృహక్షేత్రం, వైద్యక్షేత్రం మరియు రవాణాక్షేత్రాల నుంచి, తెలుగు మరియ మరాఠీ భాషకు సంబంధించిన వక్తల నుంచి డేటాను సేకరించాము.

విశ్లేషణ పద్ధతి :

పైనపేర్కొన్న విధంగా పదజాలం నాలుగు క్షేత్రాల నుంచి సేకరించిన తరువాత, మేము తెలుగు మరియు మరాఠీ వక్తలు (స్పీకర్లు) వారు ఎంత మోతాదులో వారి వారి మాతృభాషలో పదజాలం ఉన్నగానీ వారు ఆంగ్ల భాషకు ఎలా మారుతున్నారు అనేది విశ్లేషించడం జరిగింది. ఇక్కడ అంటే వారివారి మాతృభాషలో ప్రత్యామ్నాయ పదాజాలం ఉనప్పటికి, వారు స్థానిక పదానికి బదులుగా ఆంగ్లపదాలను వాడుతున్నారు అని చూపిస్తుంది. అంటే వారువారు అప్పుడప్పుడు వారు తెలుగు-ఇంగ్లీష్, మరాఠీ-ఆంగ్లపదాలను వాడుతున్నారు అని చూపిస్తుంది. ఇంకా/లేదా/లేకపోతే ఆ ఆంగ్లపదానికి వారివారి మాతృభాషలో ప్రత్యామ్నాయ పదంలేదు అని చూపిస్తుంది.

కార్యాలయ క్షేత్రం :

క్ర. సం	ఆంగ్ల పదాలు	తెలుగు పదాలు	భాషా-మిశ్రమం	నిలుపు కోవడం	మరాఠీ పదాలు	భాషా-మిశ్రమం	నిలుపు కోవడం
1.	పేపర్	పేపర్ (కాగితం)	15/20 75%	5/20 25%	పేపర్ (కాగద్)	20/20 100%	0/20 0%
2.	ఆఫీస్	ఆఫీస్ (కార్యాలయం)	20/20 100%	0/20 0%	ఆఫీస్ (కార్యలయ్)	20/20 100%	0/20 0%
3.	అప్లికేషన్	అప్లికేషన్ (వినతిపత్రం)	20/20 100%	0/20 0%	అప్లికేషన్ /ఆర్జ్	18/20 90%	2/20 10%
4.	మీటింగ్	మీటింగు (సమావేశం)	20/20 100%	0/20 0%	మీటింగ్ (బైటక)	20/20 100%	0/20 0%

5.	టైమ్టేబల్	టైమ్టేబల్ (సమయపట్టిక)	20/20 100%	0/20 0%	టైమ్టేబల్ (వేళపత్రక్)	19/20 95%	1/20 5%
6.	కంప్యూటర్	కంప్యూటర్ (సంగనకం)	20/20 100%	0/20 0%	కంప్యూటర్ (సంగనక్)	20/20 100%	0/20 0%
7.	ప్రింటర్	ప్రింటరు (ముద్రణయంత్రం)	20/20 100%	0/20 0%	ప్రింటర్ (చపాయియంత్ర)	20/20 100%	0/20 0%
8.	గమ్	గమ్ (బంక, జిగురు)	20/20 100%	0/20 0%	గమ్ (గొంద్)	17/20 85%	3/20 15%
9.	ఫోన్	ఫోన్ (చేరావాణి)	20/20 100%	0/20 0%	ఫోన్ (దురధ్వని)	20/20 100%	0/20 0%
10.	కాంపరేన్స్	కాంపరేన్స్ (సమావేశం)	20/20 100%	0/20 0%	కాంపరేన్స్ (పరిషద్)	20/20 100%	0/20 0%
11.	చెర్	చేరు /కుర్చి	8/20 40%	12/20 60%	చెర్ /ఖుర్చి	6/20 30%	14/20 70%

12.	స్టాంప్	స్టాంపు/ముద్ర	20/20 100%	0/20 0%	స్టాంప్ / శిక్కా	15/20 75%	5/20 25%
13.	స్టాఫ్	స్టాపు /సిబ్బంది	20/20 100%	0/20 0%	స్టాఫ్ /కర్మదారి	15/20 75%	5/20 25%
14.	బోర్డ్	బోర్డు	20/20 100%		బోర్డ్ (పళా)	17/20 85%	3/20 15%
15.	పైల్	పైల్ (దస్త్రం)	20/20 100%	0/20 0%	పైల్	20/20 100%	
16.	టేబల్	టేబులు (బల్ల)	20/20 100%	0/20 0%	టేబల్	20/20 100%	0/20 0%
	తెలుగులోకోడ్మిక్సింగ్పాతాలలో		303/320 94.68%	17/320 5.31%	మరాఠీలోకోడ్మిక్సింగ్పాతంలో	287/320 89.68%	33/320 10.31%

పైన పేర్కొన్న కార్యాలయ క్షేత్రంలో వారివారి మాతృభాషలో ఆంగ్లపదాలకు ప్రత్యామ్నాయ పదాలుఅందుబాటులో ఉన్నప్పటికీ, వారు ఎక్కువ మోతాదులో ఆంగ్లపదాలనే వాడుతున్నారు. ఇక్కడ మనం గమనించినట్లయితే, తెలుగు వక్తలు (స్పీకర్లు) దాదపుగా 94.68% పైగా ఆంగ్లభాష పదాలనే వాడుతున్నారు ఇంకా కేవలం 5.31% వక్తలు మాత్రమే అప్పుడప్పుడు ఆంగ్ల పదాలను సమానంగా మాతృభాష పదాలను కుడా వాడుతున్నారు. ఇంకా మరాఠీ భాష విషయానికి వస్తే వారు దాపుగా 89.68% వక్తలు మరాఠీ ప్రత్యామ్నాయం పదాలు ఉన్నపటికీ వారు కుడా ఎక్కువ మోతాదులో ఆంగ్లానికి మారిపోయారు. ఇంకా ఆంగ్లంతో పాటుగా మరాఠీ పదాలను వాడే వారి శాతం కేవలం 10.31% మంది మాత్రమే వాడుతున్నారు.

గృహక్షేత్రం :

క్ర.సం	ఆంగ్ల పదాలు	తెలుగు పదాలు	భాషా-మిశ్రమం	నిలుపు కోవడం	మరాఠీ పదాలు	భాషా-మిశ్రమం	నిలుపు కోవడం
1.	కిచేన్	కిచెన్ /వంటగది	20/20 100%	0/20 0%	కిచేన్ (స్వయంపాకఘర్)	18/20 90%	2/20 10%
2.	ప్లేట్స్	ప్లేట్స్ (పళ్ళెం)	20/20 100%	0/20 0%	ప్లేట్స్ (తాళి)	20/20 100%	0/20 0%
3.	బాస్కెట్	బాస్కెట్ (బుట్ట)	20/20 100%	0/20 0%	బాస్కెట్ (తోపలి)	15/20 75%	5/20 25%
4.	బాత్రుమ్	బాత్రుమ్ (స్నానగది)	20/20 100%	0/20 0%	బాత్రుమ్ (స్నాహగ్రుహ)	20/20 100%	0/20 0%
5.	డస్ట్బిన్	డస్ట్బిన్ (చెత్తబుట్ట)	15/20 75%	5/20 25%	డస్ట్బిన్ (కదారాపేటి)	12/20 60%	8/20 40%
6.	కాట్	మంచం/కాట్	12/20 60%	8/20 40%	కాట్/పలంగ్	11/20 55%	9/20 45%

7.	బేడ్రుమ్	బేడ్రుమ్ (పడకగది)	20/20 100%	0/20 0%	బేడ్రుమ్ (సయ్యగ్రుహా)	20/20 100%	0/20 0%
8.	మ్యాట్	మ్యాట్ (దాప)	15/20 75%	5/20 25%	చటయ్/ మ్యాట్	4/20 20%	16/20 80%
9.	పిల్లో	పిల్లో /మెత్త	10/20 50%	10/20 50%	ఉశీ/ పిల్లో	3/20 15%	17/20 85%
10.	బ్లాంకెట్	బ్లాంకెట్/ దుప్పటి	10/20 50%	10/20	చాదర్/ బ్లాంకెట్	8/20 40%	12/20 60%
11.	క్యాలెండర్	క్యాలెండర్ (పందాంగం)	20/20 100%	0/20 0%	క్యాలెండర్ (దినద్రిక)	20/20 100%	0/20 0%
12.	గ్లాస్	గ్లాసు	20/20 100%	0/20 0%	గ్లాస్ (పేలా)	20/20 100%	0/20 0%
13.	మగ	మగ్గు	20/20 100%	0/20 0%	మాగ	20/20 100%	
14.	బకెట్	బకెట్టు	20/20 100%	0/20 0%	బక్కెట్ (బాదలి)	20/20 100%	0/20 0%

15.	సాసర్	సాసర్	20/20 100%	0/20 0%	బసి	0/20 0%	20/20 100%
16.	కప్	కప్పు	20/20 100%	0/20 0%	కప్	20/20 100%	0/20 0%
తెలుగులోకోడ్మిక్సింగ్భాతాల లో		282/320 88.12%	38/32 0 11.87%	మరాఠీలోకోడ్మిక్సింగ్భాతం లో		231/32 0 72.18%	89/32 0 27/81 %

పైన పేర్కొన్న గృహక్షేత్రంలో మేము సేకరించిన పదజాలంలో ఆంగ్ల పదాలకు వారివారి మాతృభాషలో ప్రత్యామ్నాయ పదాలు అందుబాటులో ఉన్నప్పటికీ, తెలుగు మరియు మరాఠీ వక్తలు (స్పీకర్లు) ఎక్కువ మోతాదులో ఆంగ్లపదాలనే వాడుతున్నారు. తెలుగు విషయానికి వస్తే, వారు దాదాపుగా 88.12% తెలుగు వక్తలు తెలుగులో ఆంగ్లానికి ప్రత్యామ్నాయా పదాలు అందుబాటులో ఉన్నప్పటికీ వారిలో 88.12% ఆంగ్ల పదాలనే వాడుతున్నామని చెప్పారు. మరాఠీ పరిస్థితి కూడా అంతే ఉంది, మరాఠీలో వారిలో కుడా ఆంగ్లపదాలకు బదులుగా మరాఠీ పదజాలం ఉన్నాగాని, వారిలో 72.18% ఆంగ్లపదాలనే వాడుతున్నారు.

వైద్యక్షేత్రం :

క్ర. సం	ఆంగ్ల పదాలు	తెలుగు పదాలు	భాషా-మిశ్రమం	నిలుపు కోవడం	మరాఠీ పదాలు	భాషా-మిశ్రమం	నిలుపు కోవడం
1.	డాక్టర్	డాక్టర్ (వైద్యుడు)	20/20 100%	0/20 0%	డాక్టర్ (వైద్య)	20/20 100%	0/20 0%

2.	నర్స్	నర్సు	20/20 100%	0/20 0%	నర్స్ (పరిచారిక)	20/20 100%	0/20 0%
3.	అంబులెన్స్	అంబులెన్సు	20/20 100%	0/20 0%	అంబులెన్స్ (రుగ్ణవాహికా)	19/20 95%	1/20 5%
4.	చెక్‌అప్	చెక్‌అప్ (పరిక్షించడం)	20/20 100%	0/20 0%	చెక్‌అప్ (తపాస్ని)	20/20 100%	0/20 0%
5.	ఫి	ఫి/రుసుము	20/20 100%	0/20 0%	ఫి (శుల్క)	20/20 100%	0/20 0%
6.	కాన్సర్	కాన్సరు	20/20 100%		కాన్సర్ (కరకరోగ్)	20/20 100%	0/20 0%
7.	హ్యార్ట్‌అ ట్యాక్	హార్ట్‌అట్యాక్/గుండె పోటు	16/20 80%	4/20 20%	హార్ట్‌అట్యాక్ (హృదయవికారాదా ఝటకా)	18/20 90%	2/20 10%
8.	డెలివరి	డెలివరి/కనటం	20/20 100%	0/20 0%	డెలివరి/ ప్రసూతి	19/20 95%	1/20 5%
9.	ఇంజేక్సన్	ఇంజేక్సన్ /సూది	18/20 90%	2/20 10%	ఇంజేక్సన్ (సుయి)	18/20 90%	2/20 10%

10.	పేషెంట్	పేషెంట్ /రోగి	20/20 100%	0/20 0%	పేషెంట్ (రుగ్ణ)	20/20 100%	0/20 0%
11.	మెడికల్	మెడికల్ (మందులదుకాణం)	20/20 100%	0/20 0%	మడికల్ (ఔషధాలయ్)	20/20 100%	0/20 0%
12.	మెడిసిన్	మందులు/మాత్రలు	8/20 40%	12/20 60%	ఔషధ్/ మెడిసిన్	4/20 20%	16/20 80%
13.	డోజ్	డోజ్	20/20 100%		డోస్ (మాత్ర)	20/20 100%	0/20 0%
14.	ఆపరేషన్	ఆపరేషన్ (శస్త్రచికిత్స)	20/20 100%	0/20 0%	ఆపరేషన్ (శస్త్రక్రియా)	20/20 100%	0/20 0%
15.	ఫీవర్	ఫీవర్/జ్వరం	10/20 50%	10/20 50%	టాప్	0/20 0%	20/20 100%
16.	కోల్డ్	కోల్డ్//జలుబు	20/20 100%		సర్ది	3/20 15%	17/20 85%
తెలుగులోకోడ్ - మిక్సింగ్భాతాలలో		292/320 91.25%	28/320 8.75%	మరాఠీలోకోడ్మిక్సింగ్భాతంలో		261/320 81.56%	59/320 18.43%

వైద్యక్షేత్రంలో కోడ్-మిక్సింగ్గమనించినట్లయితే, తెలుగు మరియు మరాఠీ వక్తలు (స్పీకర్లు) దాదపుగా ఎక్కువ మోతాదులో వైద్యరంగంలో కుడా ఆంగ్లపదాలనే వాడుతున్నట్టు ఈ అధ్యయనం చెబుతుంది. తెలుగు విషయానికి వస్తే అన్ని ఆంగ్లపదాలకు తెలుగులో ప్రత్యామ్నాయా పదాలు ఉన్నాగాని వారిలో దాదాపుగా 91.25% కోడ్-మిక్సింగ్-కి మారిపోయారు. కేవలం 8.75 మాత్రమే అప్పడప్పుడు ఆంగ్లపదానికి బదులుగా తెలుగును వాడుతున్నారు. ఇకా మరాఠీ విషయానికి వస్తే, తెలుగుతో పోల్చుకుంటే వారు కొంచెం ఎక్కువ మోతాదులోనే ఆంగ్లానికి బదులుగా మరాఠీ పదాలు వాడుతున్నారు. తెలుగులో 91.25% వక్తలు తెలుగుకి బదులుగా ఆంగ్లపదాలను వాడితే, మరాఠీలో దాదాపుగా 18.43 వక్తలుమరాఠీ పదాలు వాడితే కేవలం 81.56% వక్తలు ఆంగ్లపదాలను వాడుతున్నారు.

రవాణాక్షేత్రం :

క్ర.సం	ఆంగ్ల పదాలు	తెలుగు పదాలు	కోడ్-మిక్సింగ్	నిలుపు కోవడం	మరాఠీ పదాలు	కోడ్-మిక్సింగ్	నిలుపు కోవడం
1.	రోడ్	రోడ్డు, రహదారి	20/20 100%	0/20 0%	రోడ్ / సడక్	20/20 100%	0/20 0%
2.	ఇంజిన్	ఇంజిన్ (యంత్రం)	20/20 100%	0/20 0%	ఇంజిన్ (యంత్ర)	20/20 100%	0/20 0%
3.	కార్	కారు	20/20 100%	0/20 0%	కార్	20/20 100%	0/20 0%

4.	స్కూటర్	స్కూటరు	20/20 100%	0/20 0%	స్కూటర్	20/20 100%	0/20 0%
5.	బస్	బస్సు	20/20 100%	0/20 0%	ఎస్.టి/ బస్	90%+10 %	0
6.	కాన్సర్	కాన్సరు	20/20 100%		కాన్సర్ (కరకరోగ్)	20/20 100%	0/20 0%
7.	హ్యార్ట్అ ట్యాక్	హార్ట్అట్యాక్/గుండె పోటు	16/20 80%	4/20 20%	హార్ట్అట్యాక్ (హృదయవికారాదా యుటకా)	18/20 90%	2/20 10%
8.	డెలివరి	డెలివరి/కనటం	20/20 100%	0/20 0%	డెలివరి/ ప్రసూతి	19/20 95%	1/20 5%
9.	ఇంజేక్సన్	ఇంజేక్సన్ /సూది	18/20 90%	2/20 10%	ఇంజేక్సన్ (సుయి)	18/20 90%	2/20 10%
10.	పేషెంట్	పేషెంట్ /రోగి	20/20 100%	0/20 0%	పేషెంట్ (రుగ్ణ)	20/20 100%	0/20 0%

10.	లైసెన్స్	లైసెన్స్	20/20 100%	0/20 0%	లైసెన్స్ (పరవాన)	20/20 100%	0/20 0%
11.	ఇంసురేన్స్	ఇంసురేన్స్/భీమా	20/20 100%	0/20 0%	ఇంసురేన్స్ / విమ	20/20 100%	0/20 0%
12.	స్పీడ్బ్రేకర్	స్పీడ్బ్రేకర్	20/20 100%	0/20 0%	స్పీడ్బ్రేకర్ (గతిరోధక్)	20/20 100%	0/20 0%
13.	సిగ్నల్	సిగ్నల్	20/20 100%	0/20 0%	సిగ్నల్	20/20 100%	0/20 0%
14.	ట్రాఫిక్	ట్రాఫిక్	20/20 100%	0/20 0%	ట్రాఫిక్	20/20 100%	0/20 0%
15.	బస్టాండ్	బస్టాండు (బస్సుప్రాంగణము)	20/20 100%	0/20 0%	బస్టాండ్ (బస్థానక్)	20/20 100%	0/20 0%

16.	దివైదర్	దివైదరు	20/20 100%	0/20 0%	దివైదర్ (దుభాజక)	20/20 100%	0/20 0%
తెలుగులోకోడ్మిక్సింగ్భాతాలలో		320/320 100%	0/320 0%	మరాఠీలోకోడ్మిక్సింగ్భాతంలో		320/320 100%	0/320 0%

రవాణారంగంలో పైన పేర్కొన్న మూడు రంగాల్లో కంటే రవాణారంగంలో తెలుగు, మరాఠీ భాషల్లో ప్రత్యామ్నాయ పదజాలం లేనందున, ఈ రెండు భాష ల్లోనూ వందశాతం కోడ్మిక్సింగ్కనిపిస్తుంది.

విశ్లేషణ

పైన ఉదహరించిన నాలుగు క్షేత్రాలలోని పదాలను క్షుణంగా పరిలించినట్లయితే, వ్యవహారకర్తలు స్థానిక పదాలుఉన్నప్పటికీ దిగుమతి చేసుకున్న పదాలనే విరివిగా తెలుగు మరియు మరా ఠీభాషలలో మిశ్రమంగా వాడుతున్నారు ఇది ఒకవిధంగా మన మాతృభాషకు రానురాను ఒకపెద్ద ముప్పుగా భావించవచ్చు. దిగుమతి చేసుకున్న ఆంగ్లపదాలు స్థానిక పదాలను భర్తిచేయక పోయినట్లయితే, అప్పుడు, మనం దిగుమతి చేసు కున్నగాని అది మన మాతృభాషకి ఏవిధంగా అయినా హాని చేయదని చెప్పగలం.

పదాలు దిగుమతి చేసుకున్నప్పుడు వ్యవహారకర్తలకు భాష వాడుకలో పదాలను ఎన్నుకొనే స్వేచ్ఛ ఉంటుంది. వారు స్థానిక పదాలను విరివిగా ఎన్నుకున్నట్లయితే అది భాష ఉనికికి ఎంతగానో దోహదం చేస్తుంది. అలా కాకుండా దిగుమతి చేసుకున్న పదాలను విరివిగా వ్యవహార భాషలో మిశ్రమంచేసి వాడినట్లయితే దీనిని దీర్ఘకాలంలో కచ్చితంగా పెనుముప్పుగా మరియు భాష ఉనికికే ప్రశ్నార్థకంగా మారవచ్చు. కాని మన అమ్మనుడల వ్యవహారకర్తలు స్థానికభాషపదాలకు ప్రాముఖ్యత ఇచ్చి నట్లయితే దీర్ఘకాలంలో ఎంత దిగుమతి చేసు కున్నప్పటికీ భాష యొక్క ఉనికి ప్రశ్నార్థకంగా మారదు. దీనితో పాటుగా యువ తరానికి ఆంగ్లపదాల దిగుమతి మరియు మిశ్రమం వలన వచ్చే ప్రమాదాన్ని వివరించ గలిగినట్లైతే చాలా వరకు అమ్మనుడలను రక్షించుకోవచ్చు.

తెలుగు మరియు మరాఠీ భాషల్లో కోడె-మిక్సింగ్

పైన పేర్కొన్న నాలుగు క్షేత్రాల నుంచి కోడె-మిక్సింగ్ ఈ రెండు భాషలో గమనించినట్లయితే, ఈ రెండు భాషలు కుడా ఆంగ్లభాషల పదాలను మీతిమిరి వాడుతున్నారుఅని చెప్పవచ్చు. ఈ క్షేత్రాలలో వాడుతున్న పదజాలంను గమనించినట్లయితే కోడ్-మిక్సింగ్లో ఆంగ్లపదాలకు మారిన (షిఫ్ట్) శాతానికి, కోడె-మిక్సింగ్కాకుండా నింపుకుంటున్న (రీటేనింగ్) పదజాలం శాతాన్ని గమనించినట్లయితే, ఈ రెండింట్లో మధ్య చాల వ్యత్యాసం కనిపిస్తుంది. ఈ వ్యవహారం ఇలానే కొన సాగితే, ఈ మితిమీరిన కోడె-మిక్సింగ్మన మాతృభాషలకు ఒకవిధంగా ముప్పు తెచ్చిపెట్టె ప్రమాదం ఉంది అని ఈ అధ్యయనం చెబుతుంది. ఈ రెండు భాషలలోకోడ్-మిక్సింగ్గమనించినట్లయితే కింది విధంగా ఉంది.

క్ర/సం	క్షేత్రం	తెలుగు		మరాఠీ	
		భాషా-మిశ్రమం	నిలుపుకోవడం	భాషా-మిశ్రమం	నిలుపుకోవడం
1	కార్యాలయక్షేత్రం	303/320 94.68%	17/320 5.31%	287/320 89.68%	33/320 10.31%
2	గృహక్షేత్రం	282/320 88.12%	38/320 11.87%	231/320 72.18%	89/320 27/81%
3	వైద్యక్షేత్రం	292/320 91.25%	28/320 8.75%	261/320 81.56%	59/320 18.43%
4	రవాణాక్షేత్రం	320/320 100%	0/320 0%	320/320 100%	0/320 0%
తెలుగు-మరాఠీలోకోడ్-మిక్సింగ్కొత్తంశాతంలో		1197/1280 93.51%	83/1280 6.48%	1099/1280 85.85%	181/1280 14.14%

ముగింపు

పైన వివరించిన విశ్లేషణ ప్రకారం ఆంగ్లభాష పదాలను విరివిగా దిగుమతి చేసుకోవడం మరియు అవసరానికి మించి స్థానిక పదాలను ఆంగ్లపదాలతో భర్తిచేసి, మన వ్యవహారంలో మన మాతృభాష పదాలకు బదులుగా ఆంగ్లపదాలను వాడటం వలన మన స్థానిక పదాలు అంతరించి పోవడమే కాకుండా, దిగుమతి చేసుకున్న పదాలను విరివిగా మిశ్రమంగ వాడటం వలన ఆ పదాలు మన అమ్మనుడులలో క్రియాశీలకంగా మారి పెద్దపెను ముప్పుగా మారకముందే మనం వచ్చే ప్రమాదాన్ని పసిగట్టి మేల్కోవాలి. మేము పైన చెప్పిన విధంగా కోడ్-మిక్సింగ్మన మాతృభాషలకు ఏవిధంగా ముప్పు కలిగించాబోతుంది అనే విషయాన్ని గమనిం చాము. కానీ, కోడ్-మిక్సింగ్ ప్రభావం రెండు రకాలుగా ఉంటుంది

అని చెప్పవచ్చు. మన మాతృభాషలో సమాన పదజాలం లేనప్పుడు, దిగుమతి చేసుకున్న పదజాలం అది మన అమ్మనుడులకు ముప్పుకాదు. కాని మన మాతృభాషలో పదజాలం ఉండి, అప్పుడు ఆంగ్లనికి మారితే అది రానురాను మన అమ్మనుడులకు ఎప్పుడో ఒకసారి పెద్దప్రమాదం తీసుకొచ్చే అవకాశం ఉంది అని చెప్పవచ్చు.

ప్రస్తావనలు

1. ఉమామహేశ్వరరావ్, జి. (2016). తెలుగు రాష్ట్రాల్లో భాషా సంక్షోభం, తెలుగుట్రస్టు, విజయవాడ.
2. గ్రాస్ హేచ్. (2006), ఏన్సైక్లోపిడియా ఆప్లాంగ్వేజ్ అండ్లింగ్విస్టిక్స్, కేత్రైన్ (ఇ.డి) ఏల్స్వేర్.
3. మాహుతియన్ ఏస్. (2006) కోడ్స్విచ్చింగ్ అండ్మిక్సింగ్, కేత్రైన్ (ఇ.డి) ఏల్స్వేర్.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (3) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

రంగనాథ రామాయణం – రాక్షస స్త్రీ మూర్తులు

– ఆది ఆంధ్ర రామాంజనేయులు, పరిశోధక విద్యార్థి, తెలుగు మరియు తులనాత్మక సాహిత్య శాఖ,
శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, అనంతపురము.

భారతదేశంలో రామాయణం, భారతం, భాగవతాలు విశిష్టమైన గ్రంథాలు. రామాయణం సంస్కృతంలో వాల్మీకి రచించారు. అనేక భారతీయ భాషలలో కవులు అనువాదించారు. తెలుగులో మొదటి రామాయణం రంగ నాథ రామాయణం. ఇది దేశీయ కవితా శైలీలో ఉండడం వల్ల సామాన్య ప్రజలను ఆకట్టుకుంది.

మన పురాణాలలో స్త్రీలదే ప్రధాన పాత్ర. ఇంకా చెప్పాలంటే, అసలు స్త్రీల మూలంగానే రామాయణం, భారతం వంటి కథలు నడిచాయి. రామాయణంలో సీత, కైక, మంథర, మండోదరి, శూర్పణఖా, త్రిజట పాత్రలు లేకపోతే కథే లేదు. అలాగే మహాభారతంలో ద్రౌపది పాత్ర లేకపోతే మహాభారత యుద్ధం జరిగేది కాదు. రామా యణంలో పురాణ పురుషుడైన శ్రీరాముడి సతిమణి సీతాదేవికి ఎంత ప్రధాన్యం, గౌరవం ఉందో, దుష్టరాక్షస రాజైన రావణుడి భార్య మండోదరికి కూడా అంతే ప్రధాన్యం ఉంది.

నేటి కాలంలో ఆదర్శ కుటుంబం. ఉమ్మడి కుటుంబా లకు రామాయణంలోని పాత్రలు సాక్ష్యంగా నిలుస్తాయి. రామాయణంలో అనేక దేవ, దాన, వానర, మానవ పాత్రలు ఉన్నాయి. అందులోని రాక్షస స్త్రీ పాత్రలు మండోదరి, సరమ, సులోచన, త్రిజట పాత్రల మనస్తత్వం, స్వభావాలను తెలుసుకోవడం ఈ వ్యాసం ముఖ్య ఉద్దేశం.

మండోదరి :

రామాయణంలో సీత పాత్ర ఎంత పవిత్రమైనదో అంతే పవిత్రమైనది మండోదరి. నీతిని, ధర్మాన్ని, కర్త్య వ్యాన్ని, ప్రబోధం చేయగల మనస్తత్వం కలది మండోదరి. రావణుడి భార్య మండోదరి మయుడి కుమార్తె. తల్లి హేమ అనే దేవకన్య. మండోదరి అనగా "మండనం యస్యస ఉదరం" అంటే సన్నని నడుము కలది అని అర్థం. తెలుగులో మండోదరి అనగా భూమి వంటి ఉదరం కలది. అనగా సంతాన సాఫల్యత గల ఉదరము అని అర్థం.

"అహల్య ద్రౌపద సీతా తారా మండోదరీ తథా
పంచకన్యాత స్మరేన్నిత్యం మహాపాతక నాశనం"

ఈమె మహా పతివ్రత, పంచకన్యలలో ఒకరు. ఈమె పేరుని తలుచుకుంటే చేసిన తప్పులు, పాపాలు పోతాయని అని పురాణాలు చెపుతున్నాయి. ఈమె కొడుకు ఇంద్రజిత్తు, కోడలు సులోచన. మండోదరి సౌందర్యవతి, గుణవతి, తన అందానికి, గుణానికి, అభిరుచికి, ఐశ్వర్యా నికి తగిన భర్తను పొందాలని కలలు కన్నది. మయుడు కూడా ఆమెకు తగిన వరుడుని చూసి వివాహం చేయా లని మండోదరిని వెంటబెట్టుకొని చాలా ప్రదేశాలలో, చాలామందిని చూశాడు. ఒక రోజు మయుడు మండోదరితో అరణ్య మార్గంలో వెళుతూ ఉండగా వేటకు వచ్చిన రావణుడు ఈమెను చూసి ప్రేమించి వివాహం చేసుకుంటాడు.

మండోదరి లంకేశ్వరునికి అర్ధాంగి, లంకా సామ్రాజ్యానికి పట్ట మహిషి. ఆమె జీవితంలో అనేక భోగా లను అనుభవించింది. భర్త సాధించిన విజయాలలో పాలుపంచుకుంది. అతని బల పరాక్రమాలను పొగి డింది. ఇంద్రజిత్తు వంటి మహావీరునికి తల్లి అయింది. ఆ స్త్రీమూర్తికి అంత కంటే ఏమికావాలి? అలా జీవితం సాపిగా సాగుతున్న సమయంలో రావణుడు కామాందు డయ్యాడు. రంభను, వేదవతిని వేదించాడు. దేవ దాన గాంధర్వ మహర్షుల కన్యలను, వారి భార్యలను ఎత్తుకు

రావడం. పతివ్రతలను హింసించి శాపగ్రస్తుడైనాడు. వీటిని చూసిన మండోదరి తన భర్త చివరికి ఏమౌతాడో అని ప్రతిక్షణం భాదపడుతుండేది. ఆమె సమయం దొరికినప్పుడల్లా అతనికి హితబోధ చేస్తుండేది. రావణుడు ఎంత చెప్పిన వినేవాడు కాదు. చివరికి అతని ప్రవర్తనలో మార్పువచ్చి, కామం పారాకాష్ట పొందింది. రావణుడు తన చెల్లెలు శూర్పణఖ మాటలు విని సీతను అపహరించాడు. ఆరోజు నుండి లంకానగరానికి గ్రహణం పట్టింది అని సీతాదేవి మహా పతివ్రత శిరోమణి. రాముడు అసాధారణ మానవుడని అని శూర్పణఖా చెపులు ముక్కు కోయబడ్డాయని ఖరదూషణాదులను చంపాడని సీతను లోంగదీసుకోవాలని రాక్షన స్త్రీలను రావణుడు రాయభారంగా పంపాడని, ఇది అంతా ఏదో పీడకలలా ఉందని మండోదరికి చెలికత్తెలు చెప్పాగా, మండోదరి మనస్సు బాధపడింది.

పతివ్రతల శోక శాపలు వల్ల ప్రాణాలు పోతాయని భర్తను హెచ్చరించింది. అతడు మండోదరి మాటలను పూర్తిగా పెడచెవిన పెట్టాడు. 'తాను ముల్లోకాలను జయించానని తనకు మరణం లేదని నన్ను చూస్తే మృత్యువు భయపడుతుందని' చెప్పెవాడు. రామునికి సీతను అప్పగించి యుద్దం చేయకుండా సంధి చేసుకోమంటే తోక త్రొక్కిన పాములాగా మీదకు వచ్చేవాడు. దశకంఠుడు మండోదరి మందిరానికి ఎక్కువ రావడం లేదు. ఏప్పుడు చూసిన మంత్రులతో మంతనాలే చేసేవాడు. యుద్ధవ్యూహాలను, సైన్యాన్ని సమీకరించడం, ఎప్పుడు ఎదో ఆలోచనలలో ఉండేవాడు. ఎప్పుడైన మండోదరి, సీతా గురించి ప్రస్తావన చేస్తే ఆమెకు అవకాశం కల్పించేవాడు కాదు. ఆమె లోలోపల కుమిలి పోతూండేది.

రామరావణ యుద్ధంలో పేరు పొందిన రాక్షసులందరు మరణించారు. చివరకు రావణుడు తన కుమారుడైన ఇంద్రజిత్తును యుద్ధానికి పంపగా మండోదరి తన కొడుకు మరణిస్తాడేమోనని భయపడింది. ఇంద్రజిత్తు తన మాయాయుద్ధ నైపుణ్యంతో వారిని జయించాడని రావణుడు మండోదరికి చెప్పాడు, ఆమే సంతోషపడింది. మరుసటి రోజు ఇంద్రజిత్తు లక్ష్మణుని చేతిలో మరణించాడు. రావణుడు తన కోడుకు మరణానికి చాలా బాధపడ్డాడు. మండోదరి గుండెలు పగిలేలా ఏడ్చింది. రావణుడు ఆమె కన్నీళ్ళను తుడిచి తానే స్వయంగా యుద్దానికి వెళ్ళి లక్ష్మణుని మీద బ్రహ్మాస్త్రాని వేయగా దాని దెబ్బకు మూర్చపోయాడు. లక్ష్మణుడు సంజీవని వల్ల మూర్చ నుంచి బయటకు రాగానే రావణుడు పాతాళహోమం చేశాడు. ఆ సమయంలో హోమం భగ్నం చేయాలని అంగదుడు మండోదరిని హోమ స్థలానికి ఈడ్చుకోని వచ్చాడు.

"అంగదు డంగద నంచి తాంగదుడు
అంత:పురంబున కరిగి యాదైత్యు
కాంతా నివాసంబు కరమర్థిజోచ్చి..... (7098)

మండోదరి ఎంత ఏడ్చిన వినకుండా రావణుడి హోమస్థలానికి అంగదుడు ఈడ్చుకోని రాగ అది సూచిన రావణుడు హోమస్థలం నుండి బయటకు వచ్చి రామున్ని చంపుతాను. లేదంటే సీతను చంపుతానని బెదిరించగా అంగదుడు మండోదరిని విడిచి వెళ్ళాడు. మండోదరి తన భర్తకు రాముని గొప్పతనమును చెప్పింది.

"జనకుండు మొదలుగా జగమెల్ల బొగడ
ఘనశక్తి విరిచె శంకరు శరాసనము".....(7180)

రావణుడు యథాప్రకారం మండొదరి మాటలను వినకుండా మరోకసారి యుద్దానికి వెళ్ళాడు. యుద్దంలో రాముని చేతిలో మరణించాడు. రావణుడి మృతదేహం మీద పడి మండోదరి ఏడ్చింది. రావణుడు ఇంద్రియాలను జయించినవాడు. అ ఇంద్రియాలే సీతను ఎత్తుకోని వచ్చేలా చేసింది కదా అని ఇతర భార్యలు చెప్పి ఏడ్చారు. రావణా! ఈ రోజు నీకు ఈ పరిస్థితికి కారణం మహాసాద్వీ సీత. ఆమె అందంకి నాకంటే ఎక్కువనా? చెప్పండి? మీరు కామంతో ఆమెను చూశారు కనుక కావున నీకంటికి అమె అందంగా కనపడింది. 'పతివత్రాశోకం ఊరికే పోదు'

అని చెప్పి ఆమె బాధపడింది. చివరికి విభీషణుడు కూడా మండోదరి పాదాలపై పడి విలపించాడు. రాముడు విభీషణుడిని ఓదార్చి, తర్వాత రావణుని భార్యలను కూడా ఓదార్చాడు. రావణునికి దహన సంస్కారాలను చేయమని చెప్పాడు.

మండోదరి రావణుడి పట్టపు మహిషి అయినందువల్ల మిగిలిన భార్యలు చేయలేని హితభోధ ఆమే ధైర్యంతో పలుమార్లు చేసింది. మండొదరి, బహు భార్యత్వాన్ని విధిలేక సహించినప్పటికీ, రావణుడి సంస్థానానికి ప్రమాదం వస్తుందని గ్రహించి, రావణుడికి ధర్మాన్ని గుర్తు చేసింది, రానున్న పరిణామాలను ఊహించింది, వివరంగా చెప్పింది. తక్షణమే కర్తవ్యాన్ని సూచించింది. తన భర్త, కుమారుల సామర్థ్యలపై ఆమెకు నమ్మకం ఉన్నప్పటికీ విధిపట్ల, శత్రువు గోప్పదనం పట్ల ఆమె అవగాహన చేసుకుని రానున్న ప్రమాదాన్ని ముందుగానే పసిగట్టింది. తన భర్త చేస్తున్నది ప్రతిది తప్పే అని తెలిసి రామునితో యుద్ధం చేయడం కంటే సంధి చేసుకోవడం మంచిదని, చివరి వరకు చెప్పుతూనే వచ్చింది. భార్య భర్త వద్ద ఎలా ఉండాలో, ఎలా సరిదిద్ది మంచి మార్గంలో నడపాలో అన్న విషయాన్ని మండొదరి రావణునికి తెలియచేసింది. ఆమె ఒక భర్తకు, ఒక భార్య ఏవిధంగా ఉండాలో ఏ విధంగా నడుచుకోవాలో అనే విషయాన్ని మండోదరి పాత్ర మంచి ఉదాహరణగా మనకు కని పిస్తుంది. ఒక వ్యక్తిగా, స్త్రీగా, భార్యగా, మండోదరి సాంప్రదాయ బద్దంగా నడుచుకున్నది. గతాన్ని ఒక కలగా భావించింది. తనలో తను లీనమైపోయింది. మండోదరి ఒక మహోదాత్త స్త్రీమూర్తి, ఆమె సహృదయత వలన రామాయణంలో ప్రత్యేక స్థానాన్ని అలకరించింది.

సరమ :

సరమ విభీషణుడి భార్య. శైలూషుడనే గంధర్వరాజు కుమార్తె. ఈమె కూతురు త్రిజట. రావణుడు సీతను అపహరించి అశోకవనంలో పెట్టినప్పుడు సీతతో స్నేహ భావంతో ఉన్న మహిళ. లంకానగరంలో జరిగిన యుద్ధ విశేషాలను జానకికి వివరించేది.

రామ రావణ యుద్ధం ప్రారంభం కావడానికి ముందే శుకసారణుల కపిసైన్యపు విశేషాలు రావణుడికి సరమ చెప్పింది. అది విన్న రావణుడు విద్యుజ్జిహ్వాడిని పిలిచి "శాంబరీ మాయ"తో శ్రీరాముడి తలను, ధనస్సును సృష్టించి సీతకు చూపించాడు, ఆది చూసిన సీత బాధపడింది. ఆ తరువాత రావణుడు వెళ్ళిపోయాడు. శ్రీరాముని శిరస్సు, విల్లు, మాయమై పోయాయి. అక్కడే ఉన్న సరమ సీత దగ్గరకు పోయి ఓదార్చింది.

వనిత! నీ ముందర వైచిన శిరము
దనుజుని మాయగా దల పోయవలదె?

నటుగాన రామున కాపదలేదు!
కుటీల కుంతల! నీవు గుందంగ వలదు॥.....(1700)

సరమ సీతతో జరిగినవి అన్ని రాక్షసుని మాయే. శ్రీరాముడు క్షేమంగా ఉన్నాడని చెప్పింది. సరమ ధార్మికురాలు రావణుడి అకృత్యాల పట్ల తన భర్తలాగానే ఆమెకు కూడా గౌరవం నదాభిప్రాయం లేదు. శ్రీరాముడి వ్యక్తిత్వం పట్ల సరమకు గౌరవం ఎక్కువ ఉండేది. అందుకే మనసు విరిగి రోదిస్తున్న సీత దగ్గరకు వెళ్ళి, రహస్యాలను వివరించింది. సీత మనస్సును కుదట పరచిన ఆత్మీయురాలు సరమ.

సులోచన :

సులోచన ఇంద్రజిత్తు భార్య. మండోదరి రావణుల పెద్ద కోడలు. నాగరాజు శేషుని కుమార్తె. ఆత్మస్థైర్యంతో అసాధ్యాలను సుసాధ్యం చేసిన మహాపతివ్రత. రణ రంగంలో రామలక్ష్మణులను ఇంద్రజిత్తు నాగపాశ బంధనం చేశాడు. గరుత్మంతుడు రావడంతో నాగ పాశాలు విడిపోతాయి. ఆరోజు రాత్రి సులోచనకు వచ్చిన కలలో ఒక భయంకరాకృతి తన భర్తను చంపినట్లు చూసింది. ఆ సులోచన కలలో జరిగిన విషయాన్ని ఇంద్ర జిత్తుకు చెప్పింది. రావణుడు సీతను తీసుకురావడం తప్పని, రావణునితో యుద్ధం మానకోమని ప్రాదేయ పడింది. తనకు వచ్చిన దుస్వప్నం ఒక అపశకునమని చెప్పినా ఇంద్రజిత్తు వినలేదు. మరుసటిరోజు రావణుడి

మాట జవదాటని యుద్ధానికి వెళ్ళి ఇంద్రజిత్తు లక్ష్మణుని రాముని చేతిలో మరణించాడు. ఇంద్రజిత్తు మరణ వార్త విని సులోచన శోక సంద్రములో మునిగి మూర్ఛవచ్చి పడిపోయింది. చాలా సమయానికి సులోచనకు (సృహా) తెలివి వచ్చింది. భర్తను తలచుకోని విలపించింది. సులోచన తండ్రి వివాహ సమయంలో ఇంద్రజిత్తుకు చెప్పిన మాటలు ఆమెకు గుర్తుకు వచ్చాయి.

"నీవు జయకాంక్ష దలచితివేని
సరవి కార్యంబులు సతితోడదెల్పి"..... (5789)

ఇంద్రజిత్తు యుద్ధానికి వెళ్ళేముందుగా ఆమెకు చెప్పకుండా వెళ్ళడని బాధపడింది. అంతేకాకుండా తన తండ్రి ఆమెకు ఒక శిరోరత్నమిచ్చి, సముదాయించి చెప్పిన మాటలు అన్ని గుర్తుకు వచ్చి ఏడ్చింది. సులోచన తన పిల్లలను రప్పించుకోని వారు ఎడుస్తూంటే వారిని ఏడవకండని చెప్పి మంచి గుణాలతో మెలగండని దివించింది. భర్త లేని ఈ లోకంలో తాను ఉండడం న్యాయం కాదని, తాను తన భర్తతో పాటు మరణిస్తానని చెప్పింది. ఈ విషయాన్ని తన మామ రావణుడికి అభిప్రాయాన్ని తెలిపింది. సులోచన తన భర్త మృత దేహాన్ని తెప్పించమన్నది. రావణుడు తన నిస్సహాయతను వ్యక్తం చేశాడు. ఆమె తన మామ పరిస్థితిని అర్థం చేసుకుంది.

"తేలేను నేనని ధీరత్వ మెడలి
యీలీల ననగాల హేతువోయనుచు".....(5816)

సులోచన ఆకాశమార్గంలో రాముడున్న చోటికి పోయింది. వానర ప్రముఖులు ఆమె తేజస్సును చూసి ఆశ్చర్యపోయారు. రాముని ముందు రథం దిగింది. సులోచనను సుగ్రీవుడు ఏవరని అడిగాడు ఆమె తన వివరాలను చెప్పింది. నా భర్త ఇంద్రజిత్తును చంపడం వల్ల తనకు వైదివ్యం ప్రాప్తించిందని అలా తాను బ్రతికి ఉండును అని తనకు పతిబిక్ష పెట్టుమని రామున్ని వేడుకున్నది.

"మరల బ్రాణములిచ్చి మన్నించునాకు
పురుష భిక్షము పెట్టి భువిననున్ను నిలుపు".... (5861)

సులోచన మాటలను విని కరిగిపోయిన రాముని మనస్సులో ఆమె పట్ల జాలి, కరుణ, దయ కలిగి ఆమె కోరిక తీర్చాలని ఆలోచించాడు. అది గమనించిన హనుమంతుడు 'బ్రహ్మ వరాన్ని గౌరవించాలి అని సులోచనకు నచ్చ జెప్పి పంపించి వేయమని' సూచించాడు. శ్రీరాముడు సులోచనకు మరో జన్మలో ఆమె కోరిక తీరుతుందని వైకుంఠ ప్రాప్తి కలుగుతుందని దీవించాడు. సులోచన సంతోషపడి తన భర్త మృతదేహాన్ని తెప్పించమని కోరింది. సుగ్రీవుడు ఆమె పతివ్రత కాబట్టి వెళ్ళి తన భర్తతో మాట్లాడమని చెప్పాడు. సులోచన రణరంగంలో మరణించిన ఇంద్రజిత్తు మృతదేహంపై పడి ఏడ్చింది. తన శక్తితో ఇంద్రజిత్తుకు "జీవం" వచ్చి మాట్లాడాలని ప్రార్థించింది. ఇంద్రజిత్తు కన్నులు తెరచి ఆశ్చర్యంగా ఆమెతో మాట్లాడాడు.

"తనదు ఋణాను బంధము గూడియున్న
నెనసి యుందుకు నరులింతుల గూడి

ఇంద్రజిత్తు వేదాంత రహస్యాన్ని పలికి కనుమూశాడు. శ్రీరాముని అనుమతితో తన భర్త మృతదేహం తీసుకోని పోయి. లంకానగరంలో ఒక చోట ఉంచి తన పిల్లలను పిలిపించింది. వారికి తన సహగమన నిర్ణయం చెప్పింది. వారిని అదిశేషుని ఇంటికి వెళ్ళమని చెప్పింది. మళ్ళీ రావణుడిని దర్శించి, ఇంద్రజిత్తు శరీరాన్ని తెచ్చిన విషయం చెప్పి రామలక్ష్మణుల గొప్పతనాన్ని వివరించింది. రావణుడి నోటి నుంచి మాటలు రాలేదు. సులోచన సహగమనానికి అనుమంతించాలని రావణుడిని కోరింది.

రావణుడు ఆమెకు ఏమి చెప్పలేక నిర్జీవుడై ఆమె ఇష్టం వచ్చినట్లు చేయమన్నాడు. సులోచన వెళ్ళి ఇంద్రజిత్తు శరీరానికి అలంకరణ, పూజలు చేసి, చితిపై ఉంచింది.

"యచ్చపు భక్తితో నా చితిమీద
బరగ ప్రవేశించి ప్రాణేశునురము

సులోచన ఇంద్రజిత్తుతో కలసి పుణ్యలోకాలు చేరింది. ఎక్కువగా ప్రస్తావనకు రాని సులోచన పాత్ర అవసరమై

నప్పుడు, తొందరగా తను చేయవలసిన పనులన్ని సమయస్ఫూర్తితో చేసింది. రావణుడితోగాని, శ్రీరాముడితో గాని పోరాడవలసిన సమయంలో వెనుకడుగు వెయ్య లేదు. తన మనస్సుకు నచ్చిన కోరికలను నేరవేర్చు కోవడంలోను, తక్షణ కర్తవ్యం నిర్ణయించుకోవడంలోను, ఆమె ప్రజ్ఞ అపూర్వం. తన నిర్ణయాలను అమలు పరచు కోవడంలో ఆమె చూపిన తెగువ, సాహసం రావణా సురుడికి, శ్రీరామలక్ష్మణులకు నోటిమాట రాకుండా చేసింది. సులోచన మహాసాధ్వి, స్త్రీరత్నం. సంప్రదాయ లను పాటించడంలో మండోదరిని మించిన మహిళా మూర్తి. ఆమె వ్యక్తిత్వం అనన్య సామాన్యం, ఆమె చరిత్ర ఆదర్శప్రాయం, స్ఫూర్తి మంతం.

త్రిజట :

రామాయణంలో త్రిజట పాత్ర చాలా చిన్నదైనా మరచిపోలేనిది. ఈమె విభీషణుడి కూతురు. త్రిజట రాక్షసస్త్రీల అందరికి ముందు ఉండి నాయకురాలై నడిపించేది. రావణుడు సీతను ఎత్తుకొని వచ్చి అశోక వనంలోని శింశుపావృక్షం క్రింద ఉంచాడు. సీతకు కావలాగా త్రిజటను ఉంచాడు. ఈమె రాక్షస స్త్రీ అయినప్పటికీ మంచి స్వభావం కలది. హనుమంతుడు లంకకు వచ్చి సీతను వెతుకుతూ అశోకవనంలోని శింశు పావృక్షం పైన నుండి చూస్తూండగా అసమయంలోనే రావణుడు రావడం చూసిన త్రిజట సీతను జాగ్రత్త అని చెప్పింది. ఆమెకు ఆ రోజు రాత్రి వచ్చిన కలను సీతకు, రాక్షస స్త్రీలకు చెప్పింది.

ఇంద్రజిత్తుకు రామలక్ష్మణులకు మధ్య జరిగిన యుద్ధంలో రామలక్ష్మణులు నాగపాశ బంధనం కావడం కారణంగా వారు నీర్వీర్యులై పడిపోయిన సమయంలో దశగ్రీవుడు త్రిజటను పిలిపించాడు. తరువాత పుష్పక విమానంలో మైథిలిని తీసుకొని వెళ్ళి రామలక్ష్మణుల పరిస్థితిని చూపించమని అదేశించాడు.

నేడింద్ర జిత్తుచే నేలకు వచ్చి
పోడిమి చెడిన యా భూపాలునునికి..... 2463

త్రిజట, దానవస్త్రీలు జానకిని పుష్పకవిమానమెక్కించి యుద్ధభూమిలో పడిపోయిన రామలక్ష్మణులను సీతకు చూపించగా సీత మనస్సు తీవ్ర విషాదంలో మునిగి పలువిధాలుగా శోకించి, మూర్చిల్లి పడిపోయింది. ఆ సమయంలో సాటి స్త్రీ పడుతున్న బాధలను చూసి, చలించిన త్రిజట విషణ్ణవదనంతో ఆమెను ఓదార్చింది.

రాముని కోకకీడు రాదునీవలె
నీ మెయి శోకింప నిందీవరాక్షి..... 2573

పంకజానన! నిను భామ వంశజుడు
నలిదోడుకొని పోవు! నమ్ము నామాట!..... 2519

తిరిగి పుష్పక విమానంలో సీతను అశోకవనంలో దించింది. త్రిజట విభీషణుల వంటి మనస్తత్వం కలది. మరియు సౌమ్యురాలు కూడా ఈమె తన ప్రభువు ఆజ్ఞను శిరసావహించి ఎదైన పని అప్పగించిన దాన్ని తూచ తప్పకుండా లోపం లేకుండా చేయగల యోగ్యురాలు. మంచి కొంచమైన మరచిపోకూడదు. మంచి పని చేసిన వాళ్ళను కూడా మరచిపోకూడదు. కావున త్రిజట రాక్షసస్త్రీ అయినప్పటికి విశేషమైన నైతిక విలువలు గల మానవత్వం కలది విభీషణ సరమల, కూమార్తె అయి నందువల్లనే మైథిలిపట్ల సానుభూతిని, గౌరవమును చూపించింది. కావున రావణుడు త్రిజటను సీతాదేవి దగ్గర కాపలాగా ఉంచాడు అని చెప్పవచ్చు. ఏది ఏమైనప్పటికి త్రిజట పాత్ర రామాయణంలో ఒక కలికితురాయి వంటిది.

ఆధారగ్రంథాలు :

1. పూర్వగాథాలహరి : శ్రీవేమూరి శ్రీనివాసరావు వెంకట్రామ్ & కో.
2. రంగనాథ రామాయణం : గోనబుద్ధారెడ్డి రాయల్ అండ్ కో పబ్లిషర్స్ & బుక్ సెల్లర్స్, కడప.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (3) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

గద్దర్ జీవితం సాహిత్య ప్రస్థానం

- మందెల భాస్కర్, పరిశోధక విద్యార్థి, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

ఆ పదానికి వివరణ అక్కరలేదు. ఆయనకు పరిచయం అక్కర్లేదు. గద్దర్ తెలుగు నేలలోనే కాదు, దేశం నలుమూలలా.. పరిచయం వివరణ అక్కరలేని నామవాచకం. జానపద పల్లెగానం చైతన్యం నిండిన గీతంగా పరిణామం చెంది రగల్‌జెండాగా రెపరెప లాడుతున్న విప్లవగీతానికి పర్యాయపదం గద్దర్. తల్లి కడుపులోంచి బయటపడ్డ మరుక్షణం చిలకరించిన నీటి తుంపరలతో కెవ్వున వేసిన కేక.. డెబ్భై ఏండ్లుగా ఇప్పటికీ ఆగలేదు. బుర్రకథ విఠల్‌రావు. విస్తరించి వికసించి ప్రజాయుద్ధ నౌకగా సాంస్కృతిక సైనికునిగా జన సామాన్యానికి బతుకుబాట చూపుతూ, విముక్తి బాటలు వేస్తూ పాటకి పల్లకి కట్టి సామాజిక విప్లవోద్యమాలకు పాటను పతాకగా చేసిన గద్దర్.

మెదక్ జిల్లా తూప్రాన్ అచ్చమైన తెలంగాణ పల్లె. అంటరానివాడలో పుట్టాడు. నాయన పేరు గుమ్మడి శేషయ్య, అమ్మ లచ్చువమ్మ. 1948లో గాంధీ చనిపోయిన తెల్లారి పుట్టాడు. నాయన తాపీ మేస్త్రీ. మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌కు పోయి చిన్నచిన్న కాంట్రాక్టులు చేసే టోడు. మిలింద్ విద్యాలయ భవన నిర్మాణంలో పని చేస్తున్నప్పుడే గద్దర్ తండ్రి అంబేద్కర్‌ను చూసిండట. అంబేద్కరంటే ఆయనకు ఎనలేని ప్రేమ. బుద్ధిజం అంటే అచంచల విశ్వాసం. గద్దర్ వాళ్ళ అమ్మ పొద్దునలేస్తే పాలం పనులకు కూలీకి పోమేది. గద్దర్‌కు నాయన చైతన్యాన్ని, అమ్మ మానవీయతను నూరి పోశారు.వాళ్ళ అమ్మ నుండి పాలతో పాటుగా పాటనూ వారసత్వశక్తిగా పొందినప్పటికీ, ఏడవ తరగతిలో గురువు శేషారెడ్డి సాంస్కృతిక కళా రంగంలో గురువు శంకరశర్మ ఇద్దరూ గద్దర్‌ను పాట గానిగా, ఆటగానిగా తీర్చిదిద్దారు. శేషారెడ్డి ఆర్యసమాజిస్టు, ఆయన నుంచే మత్తు పదార్థాలకు దూరంగా ఉండటం, మహిళలను గౌరవించటం విలువలుగా అబ్బినై. గద్దర్ ఏడవ తరగతిలోనే అంబేద్కర్ బుర్ర కథ చెప్పాడు. అప్పటి నుండి గద్దర్‌ను వాళ్ళ ఊరిలోని ప్రజలంతా బుర్రకథ విఠల్ అని పిలిచేవారు.

ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాలకు సమీపంలో ఉన్న హోటల్‌లో పనిచేసుకుంటూ చదువుకున్నాడు. హైదరాబాద్‌లో ఆటకు, పాటకు విరామం వచ్చింది. ఈ క్రమంలో ఎక్కడో ఏదో కోల్పయిన అనుభూతి అతడిని వెంటాడింది. అక్క, బావ మహారాష్ట్రలో ఉండేటోళ్లు. బావ దళిత్ పాంథర్స్ సాహిత్యం కవిత్వం పంపేటోళ్లు. వాటన్నింటిని గద్దర్ చాలా ఆసక్తితో శ్రద్ధగా చదువుతుండే వాడు. అప్పుడే మన తెలుగు పేపర్ నిండా నక్సల్‌బరి, శ్రీకాకుళ పోరాటం ఎట్లుంటదో తెలుసుకున్నాడు. ఈ ప్రపంచంలో అందరికంటే. అత్యున్నత మానవతా మూర్తులు ఎదుటి ప్రాణికి హాని తలపెట్టని సహజజీవులు వాళ్లు. ఆదివాసీలు పార్టీని ప్రాణపదంగా ప్రేమిస్తారు. ప్రాణంకన్నా ఎక్కువగా చూసుకుంటారు. ఆదివాసీలకు అవసరమైందని ఎవరు ఏదిచ్చిన వారు ముట్టుకోరు. పార్టీ చెబితేనే వారు తీసుకుంటారు.

తొంభైలో నిజాం కళాశాల మైదానంలో లక్షలాది మందితో నిర్వహించిన బహిరంగ సభతో నాట్యమండలి మళ్లీ సాంస్కృతి సైన్యంగా తనదైన కార్యాచరణతో ప్రజల్లో పనిచేయడం ప్రారంభించింది. చారిత్రాత్మకమైన వరంగల్ రైతుకూలీ సంఘం మహాసభలు విప్లవోద్యమంలో ఓ మైలురాయి. అందుబాటులోకి వచ్చిన ఆధునిక సాంకేతిక టెక్నాలజీతో వందలాది పాటల క్యాసెట్లు, సీడీలు జన నాట్యమండలి విడుదల చేసింది. తొంభైయవ దశకమంతా పౌరహక్కుల సంఘం, జననాట్యమండలి ఊరూరా విప్లవ బీజాలు నాటాయి.రాడికల్ విద్యార్థి , యువజన సంఘాల

గ్రామాలకు తరలండి 'క్యాంపెయిన్‌తో' మాస్‌లైన్ (ప్రజాయుద్ధ పంథా) ఆచరణలో పదునెక్కి అద్భుత ఫలితాలు సాధించింది. ఎనభైవ దశకంలో విప్లవ విద్యార్థి, యువజన, రైతుకూలీ సంఘాలు ఊరుఊరా సంఘటితం అయినాయి. ఉద్యమం 'జగిత్యాల జైత్ర'గా మొదలైన గోదావరి దాటి మహారాష్ట్రలోని చిరోంచా తాలుకా (దండకారణ్యం)లోకి దండు (దళం)గా కదిలింది. పెద్ది శంకర్ , గజ్జెల గంగారాం అమరులై దండకారుణ్య ఉద్యమానికి బాటలు వేసినారు. పెద్ది శంకరన్న , పొరెల్లి, పోంగో... రావాన ఉయ్యాలో.. అనే పాట వచ్చింది. ఎనభైవ ఆరంభంలోనే ఇంద్రవెల్లి మారణకాండ జరిగింది. 'రగల్ జెండా బ్యాలే' పుట్టింది. ఎన్‌కౌంటర్ హత్యలు నిత్యకృత్యమయ్యాయి. దొంగ ఎదురుకాల్పులల్లా కనుమూసిన బిడ్డల్లారా పాటపుట్టింది. అధికారంలోకి రావడానికి దేశభక్తులన్న ఎన్.టి.రామారావు ఆట,మాట, పాట బంద్ అన్నాడు. ఈ నిర్బంధ పరిస్థితుల్లోనే జననాట్యమండలి కూడా అజ్ఞాతవాసంలోకి వెళ్ళాల్సిన దుస్థితి దాపురించింది.

1985 తరువాత ఎన్.టి.ఆర్. నిర్బంధ విధానాల కారణంగా అజ్ఞాత జీవితం అనివార్యం అయింది. మళ్ళీ చెన్నారెడ్డి అధికారంలోకి వచ్చేదాకా ఐదేండు ఏ. ఐ. ఎల్. ఆర్.సి కార్యక్రమాల్లో భాగంగా దేశావ్యాప్తంగా విప్లవ సాంస్కృతికోద్యమాన్ని నిర్మించటం కోసం తిరిగాడు. ఆ క్రమంలోనే పది నెలలు దండకారణ్యంలో ఉన్నాడు. దండకారణ్యంలో రూపుదిద్దుకుంటున్న నూతన మానవున్ని చూసాడు. వారినుంచి మానవీయతను ఎంతో నేర్చుకున్న సహజసిద్ధంగా మనిషి ఎంత మానవీయంగా ఎక్కడా చూసినా ఏ చోట విన్నా జె.యన్. యమ్. పాటలే. డెంభైల నుంచి రెండు దశాబ్దాలు విప్లవ సాంస్కృతిక సైనికుడిగా తన వంతు ఏ పాత్ర వహించినా ఎన్ని పాటలు పాడినా రాజ్యం అతడిని ముట్టడానికి సాహసించలేదు. అందుకు గద్దర్‌కు ప్రజల్లో ఉన్న ఆమోదం, ప్రేమానురాగాలు కావచ్చు. కాని... ఎప్పుడైతే గద్దర్ నోట తెలంగాణ నినాదం వచ్చిందో సీమాంధ్ర వలసవాదులకు వణుకుపుట్టింది. తమ పునాదులు కదులుతున్నాయని రాజ్యం పంజా విసిరింది. ఏకంగా తెలంగాణ వాదాన్ని గానాన్ని అంతం చేయాలని గద్దర్ గుండెలో తుపాకీ గుండ్లు దించింది. గద్దర్‌తో ఉద్యమానికి ఊపిరిపోసింది ఉద్యమ ప్రజా సంఘాలే. ఇది చారిత్రాత్మకమైన సత్యం. దీని కాదన్న వాడిది ప్రాస్వదృష్టి, వక్రబుద్ధి తప్ప మరేమీ కాదు. దానికి ఉద్యమ ప్రజా సంఘాలు, ఎదుర్కొన్న నిర్బంధాలు, త్యాగాలే సాక్ష్యం.అయితే తెలంగాణ ఉద్యమాన్ని ఈ నమాజ విముక్తికోసం సాగుతున్న ఉద్యమంలో అంతర్భాగం చేయటంలో ఎక్కడో లోపం జరిగింది. రాష్ట్ర సాధన కోసం త్యాగాలతో పనిచేసినా విప్లవ, ప్రజా సంఘాలు సాధించిన తెలంగాణలో ఫలాలు అనుభవించడంలో చివరిబంతిలో కూడా లేము. ప్రజల ఆకాంక్షల తెలంగాణ ఆవిష్కరించబడలేదు. దీనికి ఎవరినో నిందించాల్సిన పనిలేదు. ఉద్యమ సంఘాల భవిష్యద్దర్శన, వ్యూహం, ఎత్తుగడల లోపమే. మరోవూపు రాష్ట్ర సాధనోద్యమంలో గమనం, గమ్యం పట్ల కేసిఆర్‌కు ఉన్న స్పష్టత ప్రజాసంఘాలకు కొరవడింది. పార్లమెంటరీ రాజకీయాల్లో రాష్ట్రసాధనకు అవసరమైన వ్యూహాలు ఎత్తుగడలలో కేసిఆర్ విజయం సాధిస్తే... త్యాగాలు చేసిన ప్రజాసంఘాలు వ్యూహం ఎత్తుగడల్లో వెనుకబడి ఓడిపోయాయి. ఇదంతా ఉద్యమాల ప్రగతిశీల, నిస్వార్థత, కార్యాచరణ లేమీకాదు. సామాజిక పరిస్థితులను అర్థం చేసుకోవడంలో, అన్వయించుకోవడంలో ఆచరణాత్మక కార్యాచరణను ఎంచుకోవడంలో లోపం.

గద్దర్ డెంబై ఏండ్ల జీవితంలో అరవై ఏండ్లుగా పాటే జీవితంగా ఉన్న ఓ సాంస్కృతిక సైనికుడు. నిర్బంధంలో నిశ్శబ్దాన్ని ఛేదించడం కోసం 470 కిలోమీటర్ల దూరం 'సాంస్కృతిక శాంతియాత్ర' చేసినాడు. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం ఇప్పుడు పల్లెలు ఎలా ఉన్నయ్, ఏమనుకుంటున్నాయ్.. తెలుసుకోవడం కోసం పల్లె దర్శనం చేసినాడు. వరంగల్ మెదక్ జిల్లాలోని కొన్ని పల్లెలు దర్శించి ప్రజల మనోభావాల్ని తెలుసుకున్నాడు. ఇప్పటి

దాకా ఆరువందల పాటలు రాసి, పాడాడు. లక్షలాది ప్రదర్శలిచ్చాడు. కోట్లాదిమంది కోరస్ ఇచ్చారు. కుల ఉత్పత్తి విధానం ఉన్న భారతీయ సమాజ విముక్తికోసం మార్క్సిజం జ్ఞానసిద్ధాంతం వెలుగులో.. అంబేద్కర్, పూలే ఆలోచనల అండదండలతో విముక్తి పోరాటాలు సుసంపన్నం కావాలి. ఆ దిశలో అతడి ప్రయాణం కొన సాగుతూనే ఉంటుంది. అమరుల త్యాగాలు అతడిని వెన్నంటి నడిపిస్తాయి. ధిక్కార స్వరాలకు దిక్సూచిలైన పోతన, పాల్కురికి సోమన, వేమన, రామదాసు వలె ఎప్పటికీ గద్దర్‌ది ధిక్కారస్వరమే. అతడిది అధికార పక్షం కాదు. ప్రజల ఆకాంక్షలకు తావులేని అధికార, ప్రతిపక్ష గొడవలు అతనికి అవసరంలేదు. ఎప్పటికీ అతనిది ప్రజలపక్షమే. ప్రజల ఆశలు, ఆకాంక్షలే అతడి గొంతుక. వారి కోసమే ఆటా.. పాట. సాంస్కృతిక సైనికుడంటే తుపాకీ పట్టుకొని పాటలు పాడటం కాదు. సాయుధ పోరాటమంటే యాంత్రికంగా తుపాకులు పట్టుకోవటం కాదు. నిర్దిష్ట సమాజంలో ప్రజలు తమ జీవితాల మార్పుకోసం సమాజాన్ని మార్చుకోక తప్పదని తెలుసు కోవటం. మార్పుకోసం ప్రతి ఒక్కరూ తమదైన పద్ధతిలో ఉద్యమంలో భాగస్వాములవడం. ఈ అర్థంలో సాంస్కృతిక సైనికులు ప్రజల ఆలోచనలను సాయుధం చేయాలి.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (3) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ఆధునిక తెలుగు కవిత్వంలో మినీకవిత

– డా॥. ఎన్. అంబర్ సింగ్, అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం, గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల - నిజామాబాదు.

కవిత్వం అనంతమైన ఆకాశంలా విశాలమైనది. అలాగే పరమాణువంత సూక్ష్మమైంది కూడా. ఏ కొలమానాలకు కట్టుబడనిది కవిత్వం. దోషరహితమై, గుణయుక్తమై, సమాజగతమై ఉండేదే కవిత్వం. ఆ కవిత్వం ఈ విధంగానే ఉండాలి అనుకోవడం మూర్ఖత్వం. వాస్తవానికి ఏ కొలతలు లేనిదే కవిత్వం. వాదాలు, ధోరణులు, భావజాలాలు, రూపాలు ఇవ్వన్నీ పక్కనబెడితే, చదివిన వెంటనేగానీ విన్న వెంటనేగానీ పాఠకుల్ని, శ్రోతల్నీ అలరించేదే నిజమైన కవిత్వం. దానికి పరిమాణాలతో పనిలేదు. ఒకవేళ పనిగట్టుకొని కవిత్వాపంక్తుల్ని కత్తిరించడమో, అతికించడమో చేస్తే అది కృతకమౌతుంది తప్ప కవిత్వం కాలేదు.

కవిత్వంలో ఒక్క వాక్యమైనా సరే రసాత్మకంగా ఉండాలంటాడు విశ్వనాథుడు. 'వాక్యం రసాత్మకం కావ్యం'. మమ్మటుడు కవిత్వాన్ని నిర్వచిస్తూ దోషాలుండరాదని అంటాడు కానీ విశ్వనాథుని దృష్టిలో రసానుభూతికి తావున్నప్పుడు ఆ కావ్యంలో దోషాలున్నా దాని కావ్యత్వానికి ఎలాంటి హాని ఉండదు. రసాత్మకమైన ఒక వాక్యమైనా సరే అది కావ్యంతో సమానం. వాస్తవానికి కవిత్వ ప్రేమికులెప్పుడూ కవిత్వానికే దాసోహంటారు తప్ప వాళ్ళకు ప్రక్రియలతో పనిలేదు. 'టీ' ఇష్టపడేవాడికి 'టీ'ని కప్పులోగానీ, గ్లాసులోగానీ ఏ పాత్ర దొరకనప్పుడు చెంబులో ఇచ్చినా పుచ్చుకుంటాడు తాప దాన్ని వద్దనడు. వాడికి 'టీ' మీదనే మమకారం ఉంటుంది పాత్ర మీద కాదు. అలాగే కవితా ప్రేమికులకు కవిత్వం పట్లనే ప్రేమ ఉంటుంది. అది ఒక వాక్యమైనా సరే, దీర్ఘ కవిత్వమైనా సరే.

తెలుగునాట అనాది నుంచి అనేక రూపగమైన ప్రక్రియలలో కవిత్వం వచ్చింది. ఎన్ని ప్రక్రియలొచ్చినప్పటికీ అందులో కవితాత్మ ఉన్నప్పుడే వాటిలో కవితాత్మ ఉన్నప్పుడే అవి పాఠకులకు చేరువయ్యాయి. ప్రక్రియ ఏదైనప్పటికీ నాణ్యత కలిగిన కవిత్వమే నాలుగు కాలాలపాటు నిలిచింది. లఘుకవితారూపానికి మార్గదర్శకంగా నిలిచిన ప్రాకృత ముక్తక కావ్యం 'గాథాసప్తశతి' మొదలుకొని శతకం, చాటువు లాంటి వైవిధ్యభరితమైన లఘుకవితారూపాలను తెలుగువారు ఆదరించారు.

ఆధునిక తెలుగు కవితా చరిత్రలో మైలురాయిగా నిలిచిపోయింది మినీకవిత. మినీకవిత ఇచ్చిన ప్రేరణతో మరో రెండు లఘు కవితారూపాలు విశేషమైన వ్యాప్తిని పొందాయి అవి 1.హైకూ, 2.నానీలు. ఈ రెండు తెలుగునాట విశేషమైన వ్యాప్తిని పొందాయి. మినీకవిత, హైకూ, నానీలు ఆధునిక లఘుకవితారూపాలైనప్పటికీ నిర్మాణపరంగా వేటికదే ప్రత్యేకం. ఇవి లఘుకవితారూపాలైనప్పటికీ ముక్తక లక్షణాలు కలిగి ఉండడం వల్ల ఇవి అపారమైన వస్తు విస్తృతిని పొందగలిగాయి.

మినీకవిత :

'మిని' అనే ఆంగ్ల పదానికి 'చిన్న' అని అర్థం. 'కవిత' అనేది మన పదం. 'చిన్నకవిత' అనే పదమే మిశ్రమభాషా ఫలితంగా వాడుకలో 'మినీకవిత' అయ్యింది. 1970 లలో పురుడు పోసుకున్న ఈ స్వరూపం 1975-85 ప్రాంతాలలో విరివిగా రాయబడింది. అనేకమంది యువకవులు దీన్ని అనుసరించారు.

"ఎన్ని గజాలు/ రాశాడన్నది కాదు/ ఎన్ని నిజాలు/ చెప్పాడన్నది ముఖ్యం.

- "ఆరుద్ర"

పుటుక నీది/ చావు నీది/ బ్రతుకంతా దేశానిది.

-"కాళోజీ"

తను శవమై/ ఒకరికి వశమై/ తనువు పుండై/ ఒకడికి పండై/ ఎప్పుడో ఎడారై/ ఎందరికో ఒయాసిస్సై.

- "అలిశెట్టి"

నా దేశం/ రైతు/ హిమాలయ/ తలగుడ్డ/ నిల బడటం మాత్రం/ దరిద్ర సముద్రంలోనే/ అందుకే బెంగాల్/ బిగించిన పిడికిలి.

- "డా. రావి రాంగారావు"

ఇలాంటి ఎన్నో గొప్ప గొప్ప మినీకవితలు ఆధునిక వచన కవిత్వాన్ని పరిపుష్టం చేసాయి.

మొదట ఇది పత్రికలలో స్పేస్ ఫిల్లరుగా ఆవిర్భవించింది. 'మినీకవిత' అనే పదాన్ని మొదటిసారిగా వాడింది ఆనాటి ఆంధ్రజ్యోతి వారపత్రిక సంపాదకులు పురాణం సుబ్రహ్మణ్య శర్మ. సుదీర్ఘత, నానావర్ణనలు, మరీ మితిమీరిన వచన కవిత్వం పాఠకులను అయోమయానికి గురిచేస్తున్న సందర్భంలో వచన కవిత్వంలో సుదీర్ఘ సంక్లిష్టతను దూరం చేస్తూ ఈ చిన్నికవిత రూపాన్ని సంతరించుకుంది. ప్రముఖ విద్యావేత్త, రచయిత జీ.వి. సుబ్రహ్మణ్యం మినీకవితను నిర్వచిస్తూ 'సమకాలీన చైతన్యాన్ని సమీక్షిస్తూ, సద్యస్ఫూర్తిగా ఒక వెలుగు వెలిగి, వివేచనను మెరుపులా జిగేలు మనేటట్లు తళుక్కుమనిపించి, దాన్ని ఆలోచనామృతంగా వర్షించి, భావుకుల హృదయాలను రంజింపజేసేటట్లు అభివ్యక్తీకరించడం మినీకవిత" అన్నాడు. తక్కువ పదాలలో, పాదాలలో ఎలాంటి అక్షర నియమాలు లేకుండా కవిత్వం చెప్పే పద్ధతి ఇది. కవితలో స్పష్టత, ముక్కుసూటిదనం, సద్యస్ఫూర్తి ఉంటాయి.

మినీ కవిత లక్షణాలు :

సంక్షిప్తత :

మినీ అంటేనే చిన్నది అని తెలుస్తుంది కాబట్టి కవిత క్లుప్తంగా ఉండాలి. మినీ కవితకు ఈ సంక్షిప్తత వల్లనే గుర్తింపు వచ్చింది. కేవలం ఈ చిన్ని రూపం ఆనాటి తెలుగు వచన కవిత్వంలో పెను మార్పులను తీసుకొని వచ్చింది. తీసుకున్న వస్తువును బట్టి, రాసే కవి యొక్క ఇమేజరిని బట్టి వీలైనన్ని తక్కువ పంక్తులు ఉండాలి. ప్రారంభంలో మినీకవితకు నిడివి విషయంలో పది నుండి పన్నెండు పంక్తులు అనే నియమం ఏర్పరచుకున్నా ఆ తర్వాత్తర్వాత అది వీగిపోయింది. సంక్షిప్తత ఈ రూపానికి ప్రాణప్రదమని చెప్పొచ్చు.

"పెళ్ళికి/ ముందురోజే/ కన్యాత్వాన్ని కోల్పోయింది/ పదో తరగతి పెళ్ళికూతురు"

ఇది సంక్షిప్తం చేసిన కవిత. పదోతరగతి పరీక్షల పేపర్లు లీకైన సందర్భంలో కవితా ప్రసాద్ రాసిన కవిత ఇది. దీనికి ముందు ఇదే అంశాన్ని ఈ విధంగా రాసాడట. "సీళ్ళు పగులగొట్టుకొని/ పేపర్లెగిరిపోయి / న్యూస్ పేపర్ల మీద వాలినాయ్/ రహస్యంగా తప్పు చేసిన కన్నెపిల్లలా/ రాజకీయ చిరునవ్వు తప్పుకుంటుంది/ నోళ్ళు వెళ్ళబెట్టకు/ పారిపోయిన పరీక్షకేసి". ఇంత దీర్ఘంగా రాసిన కవితను ఆ తరువాత నాలుగు పాదాలలో సంక్షిప్త చేయడం వల్ల కవిత చదువరులను ఆకట్టుకుంటుంది.

వ్యావహారిక భాష :

వచన కవితలో ఉపయోగించినట్టే మినీకవితలో కూడా వ్యావహారిక భాషనే ఉపయోగించాలి. అంటే అక్షరాస్యులైన వారి భాషను కవితలో ఉపయోగించాలి. మినీకవిత ప్రాంభదశలో మాండలిక భాషకు ప్రాధాన్యత ఇవ్వలేదు.

కవిత పేరు లేదా శీర్షిక :

వచన కవిత్వంలో ఉన్నట్టే మినీకవితకు కూడా శీర్షిక ఉంటుంది. ఇది మినీకవిత నిర్మాణాంశం. చాలా మంది కవులు పేరు లేకుండానే రాశారు కూడా. శీర్షిక లేకుండనే కవితలు రాయాడం వల్ల మినీకవితకు వాటిల్లిన నష్టమేమీ లేదు కానీ శీర్షిక ఉంటే కవితకు విలక్షణత వస్తుంది. అయితే శీర్షికలో ఉన్న పదం కవితలో ప్రస్ఫుటించాల్సిన అవసరం లేదు.

కొసమెరుపు :

మినీ కవిత ముగింపు కొసమెరుపు వాక్యంతో

పూర్తవ్వాలి. కవితలోని ఆ పాదం పాఠకుని మనసుపై ముద్రించే విధంగా ఉండాలి అన్నది ముఖ్యోద్దేశం. కవిత చదివిన పాఠకుడు కొద్దిసేపు దాని ప్రాభావాన్ని అనుభవించాలి, మనసును కదిలించగలగాలి.

"తినడానికి/ మూడే రొట్టెలున్నపుడు/ తినేవాళ్ళు/ నలుగురయినప్పుడు/ తనకు ఆకలి లేదనే వ్యక్తి/ తప్ప కుండా అయ్యుంటుంది/ మాతృమూర్తి." వెయ్యినూట పదహార్లు సంకలనంలో జోస్యభట్ల రాసిన కవిత ఇది. ఈ కవితలోని చివరి పాదం మనసును కుదిపేదుస్తుంది. మాతృమూర్తి పట్ల ఆరాధనాభావనను జాగృతపరుస్తుంది.

చమత్కారం :

మినీకవితలో మరో ముఖ్య లక్షణం చమత్కారం. కవితలో చమత్కారం అంతర్గతంగా కలిసిపోయి ఉన్నప్పుడు ఆ కవిత చమక్కే వేరు. పాఠకుడికి సూక్ష్మంలో మోక్షం కనిపిస్తుంది. కవిత యొక్క ప్రయోజనం కూడా నెరవేరుతుంది. వ్యంగ్యమే కావొచ్చు, ధ్వనే కావొచ్చు కానీ అది ఆరోగ్యకరమైన హాస్యాన్ని పండించినప్పుడు పాఠకుడు ఒక ఆహ్లాదానికి గురై కొంతసేపు మైమరచిపోతాడు. తద్వార మినీకవిత ప్రయోజనం సాధించబడుతుంది.

"అతగానికి/ పెళ్ళామే ప్రపంచం/ అందుకే/ ప్రపంచం మీద అలిగి/ పెళ్ళాం మీద అరుస్తాడు". వెయ్యినూట పదహార్లు సంకలనంలో జి.శారద రాసిన కవిత ఇది. పురుషాధిక్య ప్రపంచంలో స్త్రీని తలుచుకోకపోతే ఆ రోజు అట్టే గడచిపోదు పురుషులకు. ఇక్కడ తలుచు కోవడమంటె ప్రేమతో కాదు. అతడు చేసిన పొరబాట్లకు లోకం అతన్ని నిందిస్తే ఆ కోపమంతా ఆలిపై వెళ్ళగక్కి తమ భారం దించుకునే పురుషపుంగవులకు చురక అంటించే విధంగా రాసిన చమత్కారయుక్తమైన కవిత.

అనాటి ప్రముఖకవులందరూ కూడా దీన్ని రాసినవారే. ఆరుద్ర, అలిశెట్టి ప్రభాకర్, డా.రావి రంగారావు, చంద్ర సేన్, డా. రాధశ్రీ, కవితా ప్రసాద్, ఆచార్య భావన్, రావెళ్ళ శ్రీనివాసరావు, జి.శారద, వై.శివకుమార్, రాపర్తి శంకర్, మాధవీ సనార, ఎస్. శరత్ జ్యోత్స్నారాణి మొదలైనవారు మినీకవితను వ్యాప్తి చేశారు.

1975 నుండి 1985 మధ్య కాలాన్ని ఆధునిక తెలుగు కవిత్వంలో మినీకవితా యుగంగా పరిగణిస్తారు విమర్శ కులు. మినీకవిత ఎంతోమంది పాఠకులను తనవైపు తిప్పుకున్న మాట వాస్తవమే అలాగే ఇంకెంతోమంది చేత కలం పట్టించిన మాటకూడా ఒప్పుకోవాల్సిందే.

భావకవిత్వం వచ్చిన కొత్తల్లో అది ఎదుర్కొన్న వ్యతిరేకత, దుర్విమర్శ అంతా ఇంతాకాదు. మినీకవిత విషయంలో కూడా అనాటి పండితలోకం నుండి అది తీవ్రమైన వ్యతిరేకతకు గురైయ్యింది. అయినా ఆ ఒడుదుడుకులను తట్టుకొని ఒక రూపగతమైన లఘు కవితా ప్రక్రియగా చరిత్రలో నిలబడింది. దీన్ని ఒక ఉద్యమంలాగా తీసుకొనిపోయేంత మందిని తనవైపు తిప్పుకోగల్గిన ఘనత దీనికే చెల్లింది. లఘు కవితా రూపంగా పరిణమించిన మినీకవిత తరువాతి కాలంలో వచ్చిన ఎన్నో లఘు కవితా ప్రక్రియలకు తోవచూపిం దనడంలో ఎటువంటి సందేహం లేదు.

ఆధార గ్రంథాలు :

1. రావి రంగారావు మినీ కవితలు - ఒక పరిశీలన - చిత్రపు కిరణ్మయి. 2009.
2. వెయ్యినూట పదహార్లు, డా.రావి రంగారావు. 2006 సాహితీ మిత్రులు, మచిలీపట్నం.
3. మినీకవిత, డా.రావి రంగారావు. 2007 సాహితీ మిత్రులు, మచిలీపట్నం.
4. https://te.wikipedia.org/wiki
5. https://eemaata.com/em/issues/200601/30.html
6. https://te.wikipedia.org/wiki అలిశెట్టిబిప్రభాకర్
7. ఆధునిక తెలుగు కవిత్వంలో లఘుకవితా ప్రక్రియలు 2669
8. ఆధునిక నూతన కవితాప్రక్రియ http://www.navatelangana.com/article/darvaaja/702351

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (3) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తిరుమల గారి మణిపుష్పకం – పతాక దర్శనం

– డా॥. అంజిలన్న, గెస్ట్ లెక్చరర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆత్మకూరు, తెలంగాణ.

పతాక దర్శనం :

'పతాక దర్శనం' కవితను పరామర్శించే ముందుగా భారతీయ మువ్వన్నెల జెండాకు ఉండే అర్థం, పరమార్థాలను వివరిద్దాం.

కాషాయవర్ణం :

జెండాకు ఉంటే మూడు రంగులలో పైది కాషాయ వర్ణం. ఈ రంగు త్యాగానికి, విరాగానికి చిహ్నం. కాషాయ వర్ణమంటే వైరాగ్యంతో సన్యాసం బుచ్చుకొమ్మని దాని అర్థం కాదు. పరిపాలకులైన వారు ఆశ్రితుల పట్లకాని బంధువుల పట్లకాని మమతానురాగాలు ఉండకుండా నిష్పాక్షికంగా ఉండాలని దాని అర్థం. అంటే కుటుంబ సభ్యుల పట్ల, బంధువులపట్ల ఆప్యాయతలు, అనుబంధాలు తెంచుకొమ్మని కాదు దాని అర్థం. బంధువులలో గాని, స్నేహితులలోగాని, కుటుంబ సభ్యులలో గాని ఎవరైనా దేశద్రోహ నేరం చేస్తేగాని, అన్యాయం, తప్పుడు పనులు చేస్తేగాని వాళ్ళను బంధువులనే దృష్టితో చూడకుండా నిష్పాక్షికంగా చూడాలని, వారు చేసిన తప్పులకు సరియైన శిక్షలు వేయటంలో వెనుకంజ వేయరాదని, తమ పలుకుబడిని ఉపయోగించి పోలీసు వ్యవస్థపై కాని, న్యాయ వ్యవస్థపై గాని, ఒత్తిడులు తెచ్చి విడిపించరాదని దాని భావం. కాషాయవర్ణానికి త్యాగమనే అర్థముందని చెప్పుకున్నాం. త్యాగమంటే స్వాతంత్ర్యం సంపాదించటం కోసం మన పూర్వీకులు ధన, మాన, ప్రాణాలు అర్పించారు. ఇప్పుడు అంతపెద్ద త్యాగాలు అవసరం లేదుగాని లంచాలు, ఆశ్రిత పక్షపాతాలు, స్కాములు వదిలేస్తే అదే పెద్దత్యాగంతో సమానం. అయినా త్యాగం కొంతదాకా ఇప్పటికీ కొంతమంది పాలకులలో ఉండ కుండా బోలేదు. వారు రాష్ట్రం కోసంగాని, దేశంకోసంగాని ఎప్పుడూ ఆలోచిస్తూనే ఉంటారు. ఏ పథకాలు ప్రవేశ పెడితే ప్రజలు అభివృద్ధి చెందుతారో అని దానికోసం నిరంతరం కృషి చేస్తూ ఉంటారు. ఒక్కోసారి వాళ్ళ కుటుంబ విషయాలు కూడా పట్టించుకోకుండా రాష్ట్ర ప్రజలకోసం, దేశప్రజల కోసం, బడుగువర్గాల కోసం కృషి చేసేవాళ్ళు ఉన్నారు. అదంతా సేవకిందే వస్తుంది. అదే జండాలోని ఒక వర్ణమైనటు వంటి కాషాయవర్ణం బోధిస్తోంది.

తెలుపు :

మధ్యలో ఉండే వర్ణం తెలుపు. అందులో ధర్మచక్రం కూడా ఉంది. తెలుపు శాంతికి సంకేతం. నిర్మలానికి సంకేతం. యశస్సుకు సంకేతం. అన్ని మతాలను సమాదర దృష్టితో చూడాలి. దేశంలో హింస ప్రజ్వరిల్లకుండా చూడాలి. ధర్మ పరిపాలన ఉండాలి. పాలకులొకటే ధర్మ ప్రవర్తనతో ఉండాలని కాదు దాని అర్థం. దేశంలో ఉండే ప్రజలు కూడా ధర్మ ప్రవర్తనతో ఉండాలి. సత్ప్రవర్తనతో మెలగాలి. తెలుపురంగుకు ఇంకొక అర్థం కాంతి, ఋజుమార్గం. కాంతి ఎప్పుడూ ఋజుమార్గంలోనే ఉంటుంది. మన నడవడి ఋజుమార్గంలో ఉండాలి. వక్రమార్గం అవలంభించకూడదు. తెలుపు జ్ఞానానికి సంకేతం. నలుపు అజ్ఞానానికి సంకేతం. అందువల్ల తెలుపును జండా మధ్యలో పెట్టారు. తెలుపు వెలుతురుకు సంకేతం అని చెప్పకున్నాం. సంకేతమే కాదు వెలుతురు ఎప్పుడూ తెలుపుగానే ఉంటుంది. తెలుపు రంగు కీర్తికి కూడా సంకేతమే. ఎప్పుడైతే వెలుతురు వస్తుందో అప్పుడు చీకటి ఉండమన్నా ఉండదు. అలాగే ఎప్పుడైతే జ్ఞానం వస్తుందో అజ్ఞానం అక్కడ ఉండమన్నా ఉండదు. తెలుపును కీర్తితో పోలుస్తారు. కీర్తికి యశశ్చంద్రికలని కవి సమయంకూడా ఉంది. కీర్తి ఎలా వస్తుంది! స్వచ్ఛమైన పరిపాలన, లంచాలు లేని పరిపాలన, స్కాములు లేని పరిపాలన, ఆశ్రితపక్షపాతం లేని

పరిపాలన చేసినప్పుడు మాత్రమే అది సాధ్యం. కేవలం పరిపాలకులు అయినంత మాత్రాన కీర్తిరాదు. ఆ పరిపాలన స్వచ్ఛమైనదిగా ఉంటేనే వస్తుంది. దానికెంతో సంయమనం, నిగ్రహం కావాలి. దాన్ని అమలు చేయటం అంత సులభం కాదు. అధికారం చేతికి వచ్చినప్పుడు అందినంత అందుకుందామనే బుద్ధి పొర్లటం సహజం. కానీ నిగ్రహశక్తికి అలవాటు పడ్డవాళ్ళకు అది అంత కష్టం కాదు. అందువల్ల ప్రయత్నించాలి. మనసు దృఢపరచుకుంటే సాధ్యం కానిది ఏదీ లేదు. అప్పుడు శుభ్రమైన తెల్లని కీర్తి దిగంతాలకు వెళుతుంది. కీర్తి అంటే దేశ విదేశాలకూ, ప్రపంచాని కంతటికీ మనపేర్లు ప్రాకటం కాదు. పేరు ప్రాకటాని కేముంది! ఏ దుర్మార్గం పని చేసినా కూడా పేరు ప్రపంచమంతా ప్రాకవచ్చు. దానిదే ముంది ! ఆ ప్రాకటంలో ఏజాబితాలో ప్రాకినాము అనేది అసలైన విషయం. శ్రీ కృష్ణ చరితం చదివినప్పుడు శిశుపాల, జరాసంధ, కంస, నరకాసురాదుల్లాంటి దుష్టులు కూడా వస్తారు. రామచరితం చదువుతున్నప్పుడు రావణాసురాదుల్లాంటి దుర్మార్గులూ వస్తారు. భారతం చదువుతున్నప్పుడు ధృతరాష్ట్ర, దుర్యోధనాదుల్లాంటి వ్యక్తులూ వస్తారు. అయితే మంచి జాబితా కింద ఎవరిని వేసుకుంటాం చెడ్డ జాబితాకింద ఎవరిని వేసుకుంటాం అనేది ప్రధానం . అలాగే భారతదేశ చరిత్ర , ఆంధ్రప్రదేశ్ చరిత్రలు చదివేటప్పుడు నాటినుంచి నేటిదాకా ఎంతో మంది వ్యక్తులు స్వాంతత్ర్యం కోసం పోరాడిన వారితో మొదలుకొని నేడు పరిపాలన చేస్తున్న వ్యక్తులదాకా వస్తారు. ఇప్పటి వ్యక్తులు ఎంతమంది స్వచ్ఛమైన పరిపాలకులుగా మిగులుతారన్నది ప్రశ్నార్థకమే. కాబట్టి పాలకులు తాము స్కాములు, లంచాలు పుచ్చుకున్నవారి జాబితాలో పడకుండా జాగ్రత్త వహించాలి. అన్నిటికంటే కాలం గొప్పది. కాలం గతిలో నీవు చేసిన మంచి, నీ కీర్తిగా మారి నీ వెంట ఉంటుంది. ప్రజల హృదయాలలో ఉంటుంది. ప్రపంచమంతటా అన్ని దిక్కులకూ వ్యాపిస్తుంది. అంతేకాని తాత్కాలికమైన జీవితం కోసం శాశ్వత మైన యశస్సును దూరం చేసుకోవద్దని ఆ తెల్లని రంగు మనకు బోధిస్తోంది. ఆ బోధనను మనం విందాం, చూద్దాం, అమలు చేద్దాం.

ధర్మచక్రం :

ఇక మధ్యలో ధర్మచక్రం ఉంది. అది సద్ధర్మాన్ని బోధిస్తుంది. సత్యాన్ని బోధిస్తోంది. అంటే సత్యం, ధర్మం ఉండాలని చెబుతోంది. నిజం నిప్పు లాంటిది. దాన్ని గుడ్డలో దాచి పెట్టడానికి వీలు లేదు. ధర్మాన్ని నీవు రక్షిస్తే, ధర్మం నిన్ను రక్షింస్తుంది అనే వేదంలోని మాటను ఆ ధర్మచక్రం మనకు బోధిస్తోంది. ధర్మమంటే కొలమానమేమిటి? విద్యార్థి ధర్మం చదువుకోవటం, ఉపాధ్యాయుల ధర్మం విద్యార్థులకు బోధించటం. ఉద్యోగస్తుల ధర్మం వాళ్ళ విధిని క్రమం తప్పకుండా నెరవేర్చటం. ప్రభుత్వ వైద్యులు తమ రోగులను సానుభూతితో పరశీలించి , పరీక్షించి రోగాల పీడలనుంచి రక్షించటం. ఇంజనీర్లు కాంట్రాక్ట్ పనులను పరిశీలించి, సిమెంట్ - ఇసుక సరియైన నిష్పత్తిలో ఉన్నాయో లేదో చూడటం మొదలైన పనులను కచ్చితంగా చేయటం. పరిపాలకులు ప్రజలకు మంచి పరిపాలన అందించటం. పాలకులు అంటే ప్రభుత్వం కల్పించన సౌకర్యాలను సుఖంగా అనుభవించటం ఒక్కటే కాదు. నీతీ నిజాయితీగా తమ విధినిర్వహణలను చేయటం పాలకుల ధర్మం. ఇలా ఎవరి కర్తవ్యాన్ని వాళ్ళు విధిగా లొసుగులు లేకుండా చెయ్యటమే, చేసుకోవటమే ధర్మం. అలా చేస్తే అప్పడది దేశ పజలకు ఉపయోగపడుతుంది. ఇలాంటి ధర్మాన్నే జండా మధ్యలో ఉండే ధర్మచక్రం మనకు బోధిస్తోంది.

ఆకుపచ్చరంగు :

ఇక మూడవది ఆకుపచ్చ రంగు. దేశం ఎప్పుడూ పచ్చదనంతో కళకళలాడుతు ఉండాలని దాని భావం . ఆ రంగు అహింసను బోధిస్తుంది. రక్తపాతం లేకుండా అందరూ కలిసి మెలిసి ఉండి కళకళలాడుతూ ఉండండి అని చెబుతోంది. ఆకుపచ్చదనం ఆనందానికి సంకేతం. సస్యశ్యామలంగా దేశం ఉండాలి. సుభిక్షంగా ఉండాలి.

దారిద్ర్యాన్ని పారద్రోలాలి. మనుషులు ఈర్ష్య- అసూయల చేత, రాగ-విద్వేషాల చేత ఒకరికొకరు పాశవికంగా నరుకులాడుకోవడం, హత్యలు, దోపిడీలు, దౌర్జన్యాలు, మానభంగాలు, అవమానాలు చేసుకుంటూ బ్రతుకవద్దని ఆ ఆకుపచ్చరంగు మనకు బోధిస్తోంది.

ఇన్ని అర్థాలను చెప్పే ఆ పతాకానికి మనం సెల్యూట్ చేస్తున్నాం. సెల్యూట్ చేసినంత మాత్రాన దాన్ని దర్శించినట్లూ కాదు, గౌరవించినట్లు అంతకంటే కాదు. ఆ పతాకం మనకు ఏమి బోధిస్తోందో వాటన్నిటినీ ఆచరిస్తే మనం నిజంగా గౌరవించినట్లే. మువ్వన్నెల ఈ జాతీయ పతాకాన్ని ఇన్ని గౌణార్థాల్లో రూపొందించిన వారు మన ఆంధ్ర రాష్ట్రానికే చెందిన కీ.శే. పింగళి వెంకయ్య గారే కావటం మనందరికీ అదొక గర్వకారణం.

భారతదేశపు జాతీయ పతాకాన్ని ఈ అర్థాల్లో తిరుమల గారు దర్శించారు కాబట్టే 'పతాకదర్శనం' పేరిట పద్యఖండికనే రచియించారు.

> సాహసవంతులై విజయసంపద నందగ నుద్య మించి, వ్యా
> మోహధనాధికారముల ముళ్ళను ప్రక్కకు నెట్టి, ఆత్మయ
> జ్ఞాహవనీయ వహ్నివలె భాసిలు భారత భారతీపభ్రా
> వ్యూహ విహార వీరుల ప్రయోగమె యాగము కాదె స్వేచ్ఛకున్ (పతాక.1)

భారతదేశపు స్వేచ్ఛా పతాకం విజయగర్వంతో రెప రెపలాడటానికి మన పూర్వీకుల స్వంతంత్ర సమర యోధులే కారణం. తెల్లవాళ్ళ పరిపాలన నుంచి భారత దేశపు సంకెళ్ళను విడిపించి, విజయం పొందాలని సాహసవంతులై ఉద్యమించారు. సంసార బాంధవ్య వ్యామోహాలను, ప్రక్కకు నెట్టారు. ధనం, అధికారాలను ముళ్ళకంపలాగా చూసి వాటిని త్యజించివేశారు. ఒక ప్రక్క కుటుంబ సభ్యులకు దూరంకావడం అంటే అంత సలభమైన పనేమీ కాదు. బాంధవ్య వ్యామోహాలుంటే స్వాతంత్ర్య సమరంలో పాల్గొనలేరు. అది ఎంత పెద్ద త్యాగమో ఒక్కసారి వాళ్ళ స్థానాల్లోకి వెళ్ళి ఊహించండి. కేవలం బాంధవ్యాలే కాదు. మరికొంతమంది ధనాన్ని త్యాగం చేశారు. ఇంకా కొంతమంది బ్రిటిష్ ప్రభుత్వంలో చిన్న ఉద్యోగాలు మొదలుకొని పెద్దహోదా గల ఉద్యోగాల దాకా చేసే వాళ్ళు ఉన్నారు. అటువంటి ఉద్యోగాలను కూడా వాళ్ళు వదలుకొని దేశ స్వాతంత్ర్య సమరంలో త్యాగనిరతితో పాల్గొన్నారు. ఆ ప్రభుత్వ పదవులను ముళ్ళ కిరీటాలలాగా భావించి వాటిని ప్రక్కకు నెట్టి, ఆవల విసిరివేసి జాతీయయోద్యమంలో పాల్గొన్నారు. ఎంతోమంది ఆహవనీయాగ్ని వలే స్వాతంత్ర్య సమరమనే యజ్ఞంలో తమ్ముతాము బలి అర్పించుకున్నారు. త్రేతాగ్నులలో ఆహవనీయాగ్ని ఒకటి (మిగిలినవి గార్హపత్యాగ్ని, దక్షిణాగ్ని) ఎంతోమంది ఇటువంటి వీరుల వ్యూహాలే, ప్రయోగాలే, వాళ్ళ ప్రయోగాల ఫలితాలే స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు, భారత భారతీ ప్రభలు. వాళ్ళత్యాగాల వల్లనే భారతభారతి కాంతి కిరణాలను వెదజల్లగల్గింది.

ఈ పద్యంలో 'హ' కారప్రాస స్వతంత్రసమరయోధుల సాహసాన్ని, వాళ్ళ ఉత్సాహాన్ని, వాళ్ళ కుటుంబ సభ్యులిచ్చిన ప్రోత్సాహాన్ని సూచిస్తోంది.

> ఉద్యమాగ్ని కుండమున విద్యుక్తధర్మ
> బుద్ధి ఆస్తిసాస్తులు ధారబోసి, ' బోసి
> నవ్వు ' వెనుకహింసా మంత్ర నర్మపటిమ
> ఒక్కరొక్కొక్క సింహమై ఉరకలేదె ! (పతాక.2)

జాతీయ ఉద్యమమనే అగ్నిగుండంలో తమ విద్యుక్తధర్మమని భావించి, ఎందరో సద్బుద్ధితో ఆస్తి పాస్తులను ధారబోశారు. బోసినవ్వుల గాంధీజీని అనుసరించి అహింసామంత్రాన్ని పటిష్ఠంగా పఠిస్తూ ఒక్కొక్కరు ఒక్కొక్క సింహమై ముందుకు ఉరికారు. మళ్ళీ వెనక్కి మాత్రం చూడలేదు. తమ కుటుంబం వాళ్ళు ఏమవుతారో అన్నదాన్ని పట్టించుకోలేదు. వ్యష్టి కుటుంబానికి ప్రాధాన్యమివ్వలేదు. సమిష్టి కుటుంబాలకు ప్రాధాన్యమిచ్చారు. అందుకే స్వాతంత్ర్యాన్ని తెచ్చారు.

కులభేదంబుల? జాతివాదముల? సంకోచాత్మ
విత్తంబులా?
కులుషంబౌ మతమౌఢ వర్తనములా? గాఢాభి
మానంబులా?
అలనాడా మహనీయ వర్గమున లక్ష్యంబందు
నేముండె సం
కెల లూడంగల త్యాగ మొక్కటియ గా కీ భారతో
ర్వీస్థలిన్. (పతాక.3)

ఆనాడు ఆ మహనీయత్యాగమూర్తుల లక్ష్యంలో ఏముంది ! కులభేదాలు లేవు. జాతివాదాలు లేవు. సంకుచిత మనస్తత్వంతో వ్యక్తిగత ధనార్జన ధ్యేయంలేదు. మతమౌఢ్యాలు (మతభేధాలు) ఏ మాత్రమూ లేవు. మానమూ, అభిమానమూ లేదు. వాళ్ళ లక్ష్యమల్లా కేవలం భారతదేశపు సంకెళ్ళు ఊడగొట్టాలన్నదే . ఆ త్యాగ మొక్కటి తప్ప మిగిలిన విషయాలను వాళ్ళేమాత్రమూ ఆనాడు పట్టించుకోలేదు.

ఏమయిపోయె నాడు మనణించిన వీరుల చిత్తశు
ద్ధి?!? స్వే
చ్ఛామయకేతన ప్రభలె ఛాయలు గట్టె క్షుదార్త
వేదనా
సీమల వోలె దేశ జనజీవితముల్ కనుపించసాగె, ధ
ర్మామల కార్యనిష్ఠ కుటిలాత్ముల నార్పరగుల్కొనన్
వలెన్. (పతాక.5)

అంతకష్టపడి సంపాదించిన స్వంతంత్ర భారతదేశం ఈనాడు ఏవైపోయింది? వీరుల చిత్తశుద్ధి ఏవై పోయింది? అని బాధాతప్త హృదయంతో కవి ప్రశ్నిస్తు న్నాడు, ఆశ్చర్యపోతున్నాడు, కోలుకోలేకపోతున్నాడు. ఎందు కంటే దేశనాయకులమని, ప్రభుత్వ అధినేతల మని చెప్పుకుంటూ దేశాన్ని దోచుకుంటున్నారు. లెక్క పెట్టలేనన్ని స్కాములకు నిలయం భారతదేశమయింది. హౌసింగ్‌స్కామ్, టెలికామ్‌స్కామ్, బోఫోర్స్‌స్కామ్, షేర్లస్కామ్, హవాలాస్కామ్, టాన్సీస్కామ్ (భూములు కాజేయడం), గ్రాస్ స్కామ్ (గడ్డి కూడా తిన్నారు), యూరియాస్కామ్, శవపేటికల స్కామ్, స్టేషనరీ స్కామ్, స్కాలర్‌షిప్ స్కామ్ మైదలైన స్కాములెన్నో చేసి దేశ ద్రోహులుగా మిగిలిపోయారు. శిక్షలు మాత్రం ఏ ఒక్కరికీ పడకపోవడం విచిత్రం. ఇంతేకాక క్రికెట్ మ్యాచ్‌ల ఫిక్సింగ్ స్కాములాంటి వింతస్కాములు కూడా వీళ్ళ పుణ్యాన వెలిశాయి. స్వాతంత్ర్య సమరయోధులు బ్రతికి ఉంటే ఇప్పుడు నిజంగా ఆత్మహత్యలు చేసుకోవలసి వచ్చేది. దురదృష్టవంతులు పాపం! ఒకరిద్దరు ఇంకా బ్రతికిన పాపానికి ఇదంతా కళ్ళారా చూస్తూఉన్నారు. వాళ్ళ మనస్సుల బాధ వర్ణనాతీతంగా ఉంటుంది. భారతదేశం స్కాములు, లంచాలలో ప్రపంచదేశాలలో ఎనిమిదవ స్థానములో నిలచిందని ఒక పత్రిక సంపాదకీయం కూడా ఇటీవల వ్రాసిందిందుకే. స్వతంత్ర సమరానికి గాంధీ, నెహ్రూ, వల్లభభాయ్ పటేల్ మైదలైన కొంతమంది నాయకులు ఉండి, సమరయోధులను ముందుకు నిడి పించి, భారతదేశానికి స్వాతంత్ర్యం తేవడానికి సరి పోయారు. కానీలంచాలూ, స్కాములూ భారతదేశంలో పోగొట్టడానికి అన్నాహజారేలలాంటి వేలమంది సంఘ సంస్కర్తలు ఒకవేళ నడుంకట్టినా కూడా పోగొట్టలేరేమో మరి! అంత బాగు చేయలేనంతగా కుళ్ళిపోయింది. ఇన్ని అవకతవకల వల్ల మన స్వేచ్ఛా పతాకపు ప్రకాశాలు ఛాయలు కట్టిపోయాయి. అంటే ఒత్తులు కరడు గట్టిపోయినపుడు ప్రకాశం తగ్గిపోతుంది. దేశంలోని జనాలు ఆకలి బాధలతో అలమటిస్తున్నారు. రైతులు ఋణాల ధాటికి తట్టుకోలేక ఆత్మహత్యలే శరణ్యమనుకొని జీవితాలు మధ్యలోనే చాలించుకుంటూన్నారు.

కుటిలపు ప్రజానాయకులకు బుద్ధి చెప్పడానికి, వాళ్ళ ఆగడాలను అరికట్టడానికి మరొక్కసారి ప్రజలు చైతన్యం కావలసివస్తోంది. ధర్మమైనటువంటి, నిర్మల మైనటువంటి కార్యనిష్ఠను నెలకొల్పడానికి మరొక్కసారి పూనుకోవలసి వస్తున్నది. ప్రజలకు అవకాశముండేది. ఒక్కఓటు మాత్రమే. మరి ప్రజలు ఏ పార్టీకి పట్టం కట్టినా అన్నీ ఇంచుమించు ఒకేలాగా ఒకదాన్ని మించి ఇంకొకటి

స్కాములూ, లంచాలలో పోటీపడుతుంటే వెర్రి వెంగళప్పలై ఊరకే చూస్తూ ఉండటమే ఈనాడు ప్రజలవంతు అయ్యింది. దుర్యోధనుడు ధర్మరాజుతో వైరం పెట్టుకున్నందువల్ల పరిపాలన మాత్రం అతనికంటే ధర్మంగానూ, నీతిగానూ, సుభిక్షంగానూ, నల్లక్షణంగానూ పరిపాలించాడు. అతను మంచిపరిపాలన అందించడంలో ధర్మరాజుతో పోటీ పడ్డాడు, నెగ్గాడు. అత్యాచారాలు, స్కాములు చేయడంలో ప్రజలను పీడించటంలో కాదు. ధర్మరాజు కంటే సత్పరి పాలన సాగించటంతో ధర్మరాజే ఆశ్చర్యపోయాడు (చూ. భారవికిరాతార్జునీయం - ప్రథమ సర్గ) అదే పని మన నాయకులు స్కాములు, లంచాలలో పోటీ పడుతున్నట్లుగా మంచి పరిపాలన అందించడంలో పోటీ పడవచ్చు కదా! అంటే అదిమాత్రం కుదరదంటారు, మాకేంబట్టింది ఆపని చెయ్యడానికంటారు.

ఒకటియ? రెండ? మూడ? పదులొప్పగ యేండ్ల గతించిపోయినన్
రకములు రాజకీయముల రంగులు పొంగులు మారుగాని, భి
క్షుక హృదయాలె, భావముల క్షోభలె, బానిస పల్కు జోతలే
ప్రకటితమౌను గాని , పరిపాలన వెల్గుల నారబోసెనే ?!? (పతాక.6)

ఒక దశాబ్దమా ! రెండు దశాబ్దాలా ? మూడు దశాబ్దాలా స్వాతంత్ర్యం వచ్చాక అయిదు దశాబ్దాలు దాటిపోయాయి. పలురకాల రాజకీయ పార్టీలు పుట్లు పుట్లు పుట్టుకొచ్చాయి. వాటి రంగులూ, హంగులూ, మారిపోయాయి గాని దేశం సుభిక్షంగా ఉండటం మాట అటుంచి, భిక్షకుల హృదయాలకంటే దయనీయమైన స్థితిలో ఉంది. ఆర్తనాదాలతో కూడిన అరపులు, బానిస బ్రతుకుల కంటే అధ్వాన్నమైన బ్రతుకులు గడుపుతున్న మనషులూ ఇంకా అధికంగా కనిపిస్తూ ఉంటే ఈ పరిపాలనలు స్వచ్ఛమైన పరిపాలనలు అనాలా ? వెల్గుల పరిపాలనలు మావి అని చెప్పుకుంటూ ఉంటే ఓహో మేమే చీకటిలో ఉన్నాం. మీరు మాత్రం వెలుగు పరిపాలనే పరిపాలిస్తున్నారులే అని ప్రజలు సరిపెట్టుకుంటున్నారు.

చేయుచున్నది గోరంత చేయనున్న
దేమొ కొండంత కాగ సంతృప్తి యేమి ?
ధీర గౌరవ వాక్యమే తృప్తి విధము
భూరి నిస్వార్థమే పరిష్కార పథము (పతాక.7)

అసలు పాలకులు దేశాన్ని అభివృద్ధి చేయలేదా అంటే చేశారు. కాని యెంత? కొంత మాత్రమే. వారు తినగా మిగిలింది కొంత చేసుంటే చేసుంటారు. దాన్ని కాదనలేదు. చేసింది గోరంత చేయవలసిసింది కొండంత ఉంటే ఇంక సంతృప్తి యెక్కడ ఉంటుంది! దీనికి పరిష్కారమే లేదా అంటే ఎందుకు లేదు? ఉంది. ఎన్నికల ప్రచారంలో ప్రజలకు మీరు చెప్పిన వాగ్దానాలను, వారికిచ్చిన ధైర్యాన్ని, గౌరవమైన వాక్యాన్నే మీరు పాటించి చాలా నిస్వార్థంగా పని చేయటమే దానికి పరిష్కార మార్గం అంటున్నాడు కవి. ఒక్క పది సంవత్సరాలు అలా పరిపాలించి చూడండి. భారతదేశం దారిద్ర్యం, తక్కిన అన్ని అవలక్షణాలూ మాయమైపోయి వద్దువద్దన్నా సుభిక్షంగా పతాకపు ఆకుపచ్చ వర్ణపు అర్థంలాగా నిత్యమూ కళకళలాడుతూ ఉండటం తథ్యం.

ఆ ఆశతోనే ఓ పతాకమా ! భారతమాత వై కనిపించు మాకు అంటున్నాడు కవి.

చీకటి ఆర్పెడు బ్రతుకుల
ఆకలి నార్పంగ దక్కు ఆహారమటుల్
ఓ కేతనమా ! ధర్మ ప
తాకమా ! కనుపించు ! భారతధాత్రివి నీవై !!
ఏటి కొక్కపరి యెగురుటేమి వరుస !
పూట పూట నీ ప్రజ వెల్గు పాటకాగ
ఎగురలేవె ! మువ్వన్నెల నెగసి యెగసి
ధర్మచక్రగతి భరతధాత్రి తిరుగ !! (పతాక.7,8)

ఏడాది కొక్కసారి మాత్రమే ఎగురటమే కాదు పూటపూటకూ నీ ప్రజలు వెలిగిపోయేటట్లుగా యెగురలేవే

పతాకమా! అన్నాడు కవి. ప్రజలు వెలగాలంటే వాళ్ళ కష్టాలు పోవాలి. వాళ్ళ చీకటి బ్రతుకులు పోవాలి. అప్పుడు కదా వాళ్ళు వెలుగుతారు. చీకటిపోయి వాళ్ళలో వెలుగు రావాలనే కవి ఆకాంక్షిస్తున్నాడు. మూడు వన్నెలు నింగిలో యెగసి యెగసి భరతభూమి, అందులో ఉండే ప్రజలం దరూ పాలకులతో సహా మొదట చెప్పుకున్న మువ్వన్నెల అర్థాలను అనుసరించేటట్లుగా ధర్మబద్ధంగా నడిచే టట్లుగా తిరుగుతూ రెపరెప లాడుమని పతాకాన్ని కోరుకున్నాడు కవి. ఈ దృష్టితో తిరుమలగారు పతాకాన్ని దర్శించారు.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (3) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలుగు కావ్య యుగములో అన్యదేశ్య ప్రయోగాలు

– డా॥. చింతల రాకేశ్ భవాని, సహాయ ఆచార్యులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హయత్ నగర్, రంగారెడ్డి జిల్లా.

తెలుగు సాహిత్య చరిత్రలో మహాభారత కవులైనటు వంటి నన్నయ, తిక్కన, ఎర్రన్న యుగాలు వీటి మధ్యలో శివకవులు నన్నెచోడుడు, పాల్కురికి సోమనల కాలం శివకవి యుగం దాటిన తర్వాత వచ్చిన యుగాన్ని కావ్య యుగమని సాహిత్య చరిత్రకారులు నిర్ణయించారు. ఈ కావ్య యుగానికి శ్రీనాథుడిని నాయకుడిగా భావించారు. సంస్కృత కావ్యాలను తెలుగులోకి అనువదించడంతో పాటు సంస్కృత భాషా పదాలను తెలుగు విభక్తులతో యధాతథంగా వాడడంలో శ్రీనాథుడు విశేష ప్రజ్ఞ చూపించాడు. ఈ శ్రీనాథుని యుగం క్రీస్తుశకం 1400 - 1500 మధ్యకాలం అని చరిత్రకారులు భావిస్తున్నారు. శ్రీనాథుడు నానా దేశాలను సందర్శించి ఆయా రాజులను కీర్తించి వాళ్ల చేత ప్రశంసింపబడి సత్కారాలు అందు కున్నటువంటి కవిసార్వభౌముడు. సమకాలీన కవులను సైతం అత్యధికంగా ప్రభావితం చేసిన సాహితీమూర్తి. శృంగార నైషధము, భీమేశ్వర పురాణము, కాశీఖండము, హరవిలాసము, శివరాత్రి మహాత్యము శ్రీనాథుని కవితా పాండితీ గరిమకు నిదర్శనాలు. ఇవే కాక ఇంకొన్ని రచనలు మరియు అనేక చాటువులు శ్రీనాథుని పేరుతో చలామణిలో ఉన్నవి. ఈ చాటు పద్య సాహిత్యం అంతా శ్రీనాథుని రచన అని రూఢీగా మనం చెప్పలేము కానీ శ్రీనాథుని శైలిలో సాగే ఆ పద్యాల సౌందర్యాన్ని మాత్రం మనము ఆనందించగలం.

శ్రీనాధ యుగంలో తొలిభాగంలో విన్నకోట పెద్దన, మడికి సింగన, కొలని గణపతిదేవుడు, నిశ్శంక కొమ్మన, పేరంరాజు జక్కన్న, అనంతుడు, వెన్నెలకంటి అన్నయ్య సాహిత్య సృజన చేశారు. మలిభాగంలో బొమ్మెర పోతన, ప్రౌఢకవి మల్లన, కొఱవి గోపరాజు, గౌరన, పిల్లలమర్రి పినవీరభద్రుడు, దూబగుంట నారాయణకవి, బైచరాజు వేంకటనాథుడు, దగ్గుపల్లి దుగ్గన, నంది మల్లయ, ఘంట సింగన రచనలు సాగించారు వీరే కాకుండా అనేక మంది కవులు శ్రీనాథుని కావ్య యుగంలో పరిఢవిల్లారు.

అన్య దేశాలలో కొన్ని పదాలు పార్సీ మొదలైనటు వంటి అనేక భాషల ప్రభావం ప్రత్యక్షంగానో పరోక్షంగానో తెలుగు భాషపైన ఉంది అని చెప్పవచ్చు. అయితే ముందుగా ఆ పదాలు మరాఠీ భాషలో ప్రవేశించి కొంత మార్పులు పొంది ఆ తర్వాత తెలుగులోకి వచ్చాయి.

కావ్యయుగము నాటికి ఉర్దూ భాష వ్యవహారంలో ఉన్నట్టు మనకు కనిపించదు. కావ్య యుగము నాటికి తెలుగుకు హిందీ భాషతో లేదా ఉర్దూభాషతో సంబంధం ఉన్నట్టు ఎటువంటి ఆధారాలు గోచరించడం లేదు. కానీ పక్కనే ఉన్నటువంటి మరాఠ్వాడా నుంచి తెలుగు ప్రాంతాలకు సంబంధాలు ఉన్నట్లు చారిత్రకంగా ఇక్ష్వాకుల కాలం కంటే ముందు నుండే ఆధారాలు దొరుకుతున్నవి. తెలుగు మరాఠి భాషలు పక్కపక్కన ఉన్నటువంటి భౌగోళిక ప్రాంతాలలోని భాషలు. శాత వాహనుల కాలంలో తెలుగు ప్రాంతం మరాఠీ ప్రాంతం వందేళ్లకు పైగా ఒకే రాజ్యంలో కలిసి ఉన్నవి. ఒకే పరిపాలన కింద మనుగడ సాగించినవి. ఆ తర్వాత కూడా అనేక రాజవంశాల కాలంలో ఏక పరిపాలన కింద కొనసాగినవి. యాదవ రాజుల పరిపాలన కాలంలో మరాఠ్వాడా వైభవంగా విలసిల్లి అభివృద్ధి చెందింది. యాదవ రాజులకు ఓరుగల్లు రాజులకు మధ్య గల రాజకీయ సంబంధాలు చారిత్రక విదితాలు.

బహమనీ సామ్రాజ్యం విచ్ఛిన్నం అయ్యేదాకా మరాఠ్వాడా, తెలంగాణ ప్రాంతం ఒకే ఏలుబడిలోని ప్రాంతాలు. మరాఠీ భాష, ఆ భాష మాట్లాడే ప్రజలు 'ఆరెము', 'ఆరె' అనే పేర్లతో తెలుగులో వ్యవహరింప

బడినట్లు మధ్యయుగాల నుండి అనేక ప్రమాణాలు కనిపిస్తున్నవి. పండితారాధ్య చరిత్రలోని 'ఆరె' వరుస నడకలు సుప్రసిద్ధమైనవి "ఆరెలు గన్నడీల రవలు దెలుగులు దన బిరుదందియ దగిలి కొలువ నెగడి.."నవాడు సనదవ్రోలి వెన్నయ మంత్రి. ఈ వెన్నయ వెలనాటి చోడ వంశీయుడగు గొంకరాజు యొక్క మంత్రి, 13వ శతాబ్దం నాటి వాడు .

తెలుగు సీమలో రెడ్డి(మునసబు లేక పటేల్), కరణము(పట్వారి), వెట్టి, తలారి మొదలైనటువంటి 12 మంది గ్రామ ఉద్యోగులను 'బారాబలూతి' వ్యవహరించే వారు. మరాఠిలో బారా అంటే 12 బలూతి అంటే గ్రామ ఉద్యోగుల హక్కు అని అర్థాలు. తెలుగువారు కొంత మంది తమ పేర్ల చివరలో పెట్టుకునే రావు మరాఠీలో నుండి వచ్చినదే. ఆరె మరాఠీల కథ, మాయల మరాఠీ కథ తెలుగు వాళ్లకు సుపరిచితమైన కథలే. తెలుగు మరియు కన్నడిగుల ఉగాది, మరాఠీల ఉగాది ఓకే నాడు జరుపుకోబడతాయి. ఇంకొకటి తెలుగులతోపాటు మరాఠీలను పంచ ద్రావిడులుగా పరిగణిస్తారు. ఇంకా చిన్న చిన్న పోలికలు అనేకం ఉన్నాయి. ఇవి చరిత్రలో కొన్ని ముఖ్యమైన అంశాలు. అనాదిగా అవిచ్ఛిన్నమైన సమీప సంసర్గ సంబంధం వలన ఈ రెండు ప్రాంతాల లోని వ్యవహార భాషలు పరస్పరం ప్రభావితమై ఉంటాయి అని చెప్పడంలో ఎటువంటి వివాదం లేదు. తొలినాళ్లలోనే ఆదాన ప్రదానాలలో మహారాష్ట్రీ ప్రాకృతం ప్రముఖ పాత్ర వహించింది అని చరిత్ర చెబుతున్నది. మహారాష్ట్రీ ప్రాకృతం నుండి ఉద్భవించిన మరాఠీ భాష 12వ శతాబ్దం నాటికి సాహిత్య స్థాయి అందుకున్నది కనుక తెలుగు పదాలు ఎన్నో మరాఠీ వాళ్ళ వాడుకలో వ్యవహరింపబడి నిఘంటువులలోకి ఎక్కినవి. కవి పండితుల సమ్మతి కూడా పొందినవి. సాహిత్య స్థాయిని అందుకున్నవి.

నన్నయ నన్నెచోడుడుల రచనలలో కొన్ని అన్య దేశ్యాలుగా భావింపబడుతున్నా వాటిని పూర్తి స్థాయి అన్యదేశ్యాలుగా భావింప పరిగణించలేము. తిక్కన నాటికి త్రాను అనేటువంటి స్పష్టమైన అన్యదేశ్య పదం కనిపిస్తున్నది. వాణిజ్యపరంగా త్రాసు అతి ముఖ్యమైన వస్తువు. భాషల సంసర్గం మొదటి దశలో ఇటువంటి స్పష్టమైన అర్థం ఇచ్చే పదాలే ముందుగా స్వీకరించ బడ్డాయి. ఆ పదాల యొక్క ఉపయోగం అధికంగా ఉండటం వలన అవి భాషలో శాశ్వతంగా స్థిరపడి పోయాయి. అన్య దేశ్యాలలో మూడు వంతుల పదాలు స్పష్టమైన అర్థాన్ని ఇచ్చేవే.

అన్యదేశ్యాలకు సంబంధించి శ్రీనాథుడు మొదటి వాడు కాకపోయినా ముఖ్యమైనటువంటివాడు. అనుకున్న అర్థం సిద్ధించడం కోసం అవసరమైనటువంటి పదాలను ఉపయోగించడంలో శ్రీనాథుడు సిద్ధహస్తుడు. పాత మాటలను పరిహరించడం, కొత్త పలుకుబడులను స్వీకరించడం కవి సంప్రదాయం. నూతన విషయాలను పాఠక ప్రసన్నంగా చెప్పడం కోసం అనువైన పదాలను ఉపయోగించడం అర్థ స్ఫూర్తికి ఆవశ్యకం.

పల్నాటివీరచరిత్రలో 'అసలు' అనే అరబీ పదం వాడబడింది. "అమ్మ నీ యల్లుని నసలేనేరుంగ ఎ రీతి దెలియదు నే యుపాయంబు"(పల్నాటి వీరచరిత్ర). అసలు అంటే మూలము, మొదలు. మరాఠీలో అసల్, పారసీ భాషలో అస్ ల్ అంటే మూలము లేక వాస్తము. చేసిన సేవలను మెచ్చి ఇచ్చే బహుమతిని 'ఈనాం' అనడం కద్దు. ఇది కావ్యాలలో కూడా ప్రయోగింప బడింది. "కరిమయూర మరాలికలకు నొయ్యార మీనామిచ్చి"(వరాహపురాణం, 4-159). మరాఠీలో ఇనామ అంటే బహుమతి, పారసీలో ఇన్ ఆమ్ అంటే బహుమతులు.

అచ్చ తెలుగు పదాలను సైతం సంస్కృత సమాసాలలో ప్రయోగించడం శ్రీనాథుని రచనా శైలిలో ఒక విశేషం. 'కైవారము, హేరాళము' మొదలైన సంస్కృతేతర పదాలను సంస్కృత సమాసాలలో ప్రయోగించాడు. "...కలిభూపాలుని యొద్ది పాఠకులమీకైవార

దుర్భాషణంబులకుంగాని యతండు మెచ్చండు.'' (శృంగార నైషధం. 7-89), ''ఆవేళను గంధర్వులు - కైవారపదానుసార కమనీయముగా బ్రావేశిక ధ్రువాగానావళుల బరిఢవించిరి. : (హరవిలాసం. 6-9). ఇక్కడ 'కైవార' శబ్దము సంస్కృత సమాసంలో ప్రయోగింప బడినది. మరాఠీలో 'ఖంగార్' అంటే నాశనము, శిథిలము. మూలం పారసీలో 'కంగర్' అంటే మొండి పట్టుదలబీ మోటుతనము. తెలుగులో 'కంగారు' అంటే కలవరము, మనోవ్యథ. ''వెంగలి విత్తయి తిరుగుచు గంగారై చెడక'' అని భాగవతం(9-583)లో ప్రయోగింపబడింది. ''...కటి మండలము మీద వజ్రాల కమరు గర్వంబు ''(కాశీ ఖండము. 3-240), ''....వజ్రాల కమరు నిల్పి'' (కాశీఖండము. 7-148) అంటూ శ్రీనాథుడు 'కమరు' అనే పదాన్ని వడ్డాణం అనే అర్థంలో వాడాడు. మరాఠీలో, పారసీలో 'కమర్' అంటే నడుము అని, 'కమర్ బంద్' అంటే వడ్డాణం అని అర్థం.

'కాకితము' పారసీలోని 'కాఘజ్', మరాఠీలోని 'కాగద్' పదం నుండి ఉద్భవించింది. దీని అర్థం కాగితం. దీన్ని ప్రయోగిస్తూ శ్రీనాథుడు ''పారసి భాష వ్రాసినన్ - కన్నులన్ పండువై యమరు కాకితమందలి వర్ణ పద్ధతుల్'' (భీమఖండం. 1-74) అని రాశాడు. ''.... చారులు దియ్య కూరలు బచ్చడులుం గిచ్చడులును.''లో మరాఠీ 'ఖిచడీ', పారసీ 'కిచ్ రీ'ని కిచ్చడి అని ప్రయోగించాడు.''అన్నపు ఖర్చున కాకుపోకలకు ఈ నున్నదేమైన ఇపుడే యిప్పింపు'' అని పారసీ పదం 'ఖర్చ్'ను ప్రయోగించాడు. ''ఖుసి మీరన్ సురధాణి నిండు కొలువై కూర్చున్నచో''(హరవిలాసం. పీఠిక,22) అంటూ పారసీ పదం ఖుసీ (ఖుషీ)ని ప్రయోగించాడు. ఇవే కాక గంజాయి, కుల్లా, గలబా, గస్తు, గాగరా, గోహరి, గుల్లాము, చబుకు, చవుక, చాడి, చావడి, చౌక మొదలైన పదాలను అన్య దేశాలను ప్రయోగించాడు శ్రీనాథుడు.

శ్రీనాథుని పద్ధతి అనంతర అనేక మంది కవులకు ఆదర్శమై వివిధ అన్యదేశ్యాలు తెలుగు సాహిత్యంలో చేరిపోయాయి. తెలుగు భాషా వ్యవహారంలో కూడా విడదీయరానంతగా ప్రజల మాటలతో పెనవేసు కున్నాయి.

ఆధార గ్రంథాలు :

1. భాష చారిత్రక వ్యాసావళి - ఆచార్య తూమాటి దోణప్ప
2. తెలుగు భాషా చరిత్ర - ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి
3. తెలుగు భాష వికాసము - ఆచార్య గంటిజోగిసోమయాజి

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (3) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలుగు కథల్లో రాజకీయ జీవితం

– డా॥. శంకర్ అనంత, కిమ్టీ కాలనీ, తార్నాక, హైదరాబాద్.

గ్రామీణ వాతావరణంలో ఒకప్పుడు నెలకొని ఉన్న ప్రశాంత, నిర్మల, నిరాడంబర స్నేహ వాతావరణం ఇప్పుడు కన్పించదు. ప్రశాంత జీవన సరోవరాలకు ప్రతిరూపాలుగా విలసిల్లిన గ్రామసీమలు - నేడు కలుషిత, కల్లోల సాగరాలుగా దర్శనమిస్తున్నాయి. ఆప్యాయతలతో, అనురాగాలతో కలసి మెలసి సహజీవనం చేసిన గ్రామీణుల మధ్య నేడు అంతులేని కక్షలు, కార్పణ్యాలు చోటు చేసుకున్నాయి. గ్రామాలలోని నిర్మల, నిరాడంబర వాతావరణం ఇంతగా కలుషితం కావడానికి ప్రధాన కారణం-గ్రామసీమల్లోని రాజకీయాలు.

ప్రజాస్వామ్య జీవన విధానం ప్రసాదించిన ఎన్నికలు, వాని ద్వారా లభించే అధికార పదవులు, వ్యవస్థ అందించిన పెత్తందారీ దౌర్జన్యాలు, మానవుల్లోని స్వార్థ ప్రవృత్తి, పెరిగిన ధర వ్యామోహం - ఇవన్నీ కలిసి గ్రామసీమల్ని అరాచకం వైపు నడిపించాయి. గ్రామాల్లోని ప్రశాంతతను భగ్నం చేశాయి. గ్రామీణుల మధ్య నెలకొనివున్న చక్కని స్నేహ వాతావరణాన్ని నాశనం చేశాయి.

గ్రామసీమల్లోని అధికార, అనధికార పదవుల కోసం పోటీలు పడుతున్న పెత్తందారీ వర్గాలు గ్రామాలను పార్టీల పేరుతోను, మతాల పేరుతోను, వర్గాల పేరుతోను విభజించి పచ్చని గ్రామీణ వాతావరణంలో 'ఎన్నటికీ ఆరని చిచ్చును' రగిలిస్తున్నారు. భూస్వామ్య వర్గం తమ అధికార దాహంతో, స్వార్థచింతనతో గ్రామీణ ప్రశాంతతకు భంగం కలిగించటంతో పాటు ఎందరో అమాయక నిరుపేద గ్రామీణులను ఈ కలుషిత రాజకీయ ఊబిలోకి బలవంతంగా దించి వారిని బలిపశువులను చేసి, వారి జీవితాల్ని నాశనం చేస్తున్నారు. కుళ్లిన ముఠా రాజకీయ చితిమంటల్లో ఇరుకున్న ఎన్నో గ్రామాలు రావణకాష్ఠాలుగా తయారయ్యాయి. గ్రామసీమల్లో నెలకొన్న ఇలాంటి విష రాజకీయ వాతావరణాన్ని నేపథ్యంగా చేసుకొని, కుటిల రాజకీయ సర్పదృష్టలు జీవితాన్ని స్వీకరించి ఎందరో కథకులు చక్కని కథలు రచించారు.

జమీందారీ వ్యవస్థ రద్దయి, ప్రజాతంత్ర జీవితం ప్రారంభమౌతున్న దశలో గ్రామీణ సామాజిక జీవితంలో చోటు చేసుకున్న రాజకీయ వాతావరణాన్ని, ముఠా తత్వాన్ని నేపథ్యంగా తీసుకుని చిత్రించిన కథ వేలూరి శివరామశాస్త్రి రచించిన 'అరాచకం'. జమీందారీ వ్యవస్థను సమూలంగా ఎదిరిస్తున్న సంస్కరణవాద దృష్టితో చట్ట పరిధిలో వున్న జమీందారీ దుర్మార్గపు విధానాలను ఈ కథలో కన్పిస్తారు. జమీందారీ విధానం రద్దవుతున్న సమయంలో అలాంటి చారిత్రక మార్పును తమ అవసరాలకు అనుగుణంగా మార్చుకోజూస్తున్న అవకాశవాద, స్వార్థ, ధనిక వర్గాల, ప్రజల సొమ్మును పంచుకొని తినడంలో వాటాలు కుదరక తమలోతాము తన్నుకుంటున్న గ్రామీణ పెత్తందారీ వర్గాలు, వాళ్ళు నడుపుతున్న రకరకాల రాజకీయపు ఎత్తుగడలు - ఈ కథలో రచయిత చక్కగా విశ్లేషించాడు. ధనబలంతోపాటు, జమీందారీ వర్గాలలో పలుకుబడి కలిగిన గ్రామీణ ఉన్నత వర్గ నాయకులు స్వార్థచింతనతో అమాయక గ్రామీణ ప్రజలను బలిపశువులను చేయడమే కాదు - వారి జీవితాలతో చెలగాటాలాడటం కూడా ఈ కథలో కన్పిస్తుంది. స్వాతంత్ర్యానంతరం ఘోరంగా కలుషితమైన గ్రామీణ రాజకీయ వాతావరణానికి తగిన పునాదులు 'అరాచకం' కథలో చక్కగా కన్పిస్తాయి.

త్రిపురనేని గోపీచంద్ 'పిత్రార్జితం' కథ మొదటి ప్రపంచ యుద్ధ కాలంలోని రాజకీయ వాతావరణ ప్రభావంతో సాగిన రచన. ప్రపంచవ్యాప్తంగా వర్తమాన

దేశాల్లో జపాన్ పట్ల పెరిగిపోయిన వ్యతిరేకత ఈ చిన్న కథకు ఇతివృత్తం. సరైన అవగాహన, స్పష్టమైన చైతన్యం కలిగిన ఒక కుటుంబం చుట్టూ సాగిన కథ ఇది. జపాన్ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా నిలబడిన ఒక కుటుంబంలోని కుటుంబ సంబంధాలను, ఆస్తిపాస్తుల వ్యవహారాలలోను సంభవించిన పరిణామాలను కథకుడు ఈ కథలో చాలా చక్కగా చిత్రించాడు.

జపాన్ సామ్రాజ్యవాద ధోరణులకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న తమ రాజకీయ పార్టీకి తన ఆస్తిపాస్తులను స్వచ్ఛందంగా విరాళమిచ్చిన చైతన్యవంతుడైన ఒక యువకుడు ఈ కథలో కేంద్రబిందువు. ఆ యువకుని ఆశయాన్ని మనస్ఫూర్తిగా సమర్థించినవారు అతని భార్యాపిల్లలు. రాజకీయ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనడానికి ఆస్తిని ఆటంకంగా భావించే ఆ యువకుని మనస్తత్వాన్ని, రాజకీయ జ్ఞాన పరిణితిని, భవిష్యత్తు పట్ల గల అచంచల విశ్వాసాన్ని రచయిత ఈ కథలో స్పష్టంగా చిత్రించాడు. రాజకీయాలు స్వార్థపరుల ప్రగతికి సోపానాలుగా మారిన నేటి పరిస్థితులలో - ఒకప్పటికి నిస్వార్థ, త్యాగ రాజకీయాలను రచయిత ఈ కథ ద్వారా పాఠకులకు పరిచయం చేశాడు.

గ్రామాలలో మునసబులు దుర్మార్గాలతో, దౌర్జన్యాలతో ప్రవర్తించే తీరుతెన్నులు, వారి దుర్మార్గాలకు ఎదురయ్యే ప్రతిఘటనలు, ఇవన్నీ క్రమంగా ఘర్షణలకు దారి తీయటాలు, పర్యవసనంగా గ్రామసీమల్లోని ప్రశాంతత కరువై ఉద్రిక్త వాతావరణం నెలకొనటం, గ్రామీణ రాజకీయ, సామాజిక వాతావరణం కలుషితం కావటం - ఇదీ గ్రామ సీమల నేటి స్థితి. ఈ స్థితిగతుల నేపథ్యంగా వచ్చిన చక్కని కథ మా గోఖలే వ్రాసిన 'మునసబు కచేరీలో మనిషి'.

అర్థబలం, అధికారబలం గల మునసబులు ప్రజా రంజకంగా గ్రామ పాలన చేయటం-ఎక్కడో తప్ప సంభవించని అరుదైన విషయం. స్వార్థం పెరిగిన గ్రామీణ పాలకవర్గంలో కాముకత్వం కూడా చోటు చేసుకున్నప్పుడు జరిగే విష పరిణామాలకు చక్కని అక్షర రూపం ఈ కథ, మునసబుల దుర్మార్గాలను, దౌర్జన్యాలను సంఘటితంగా, వివేకంగా ప్రతిఘటించే యువకులు - గ్రామీణ అభ్యుదయ శక్తులకు పెట్టని కోటలు. ఈ కథలో రచయిత అలాంటి యువశకర్తులను చిత్రించటం ద్వారా అభ్యుదయ దృక్పథాన్ని, సామాజిక పరిణామ క్రమాన్ని బలపరిచాడు.

గ్రామీణ రాజకీయ వ్యవస్థ యొక్క స్థూల రూపాన్ని రచయిత ఈ కథలో చిత్రించాడు. అర్థ, అధికార బలాలు కలిగిన పెత్తందారీ వర్గాలకు ప్రతినిధి మునసబు కాగా, ప్రజాబలం, చిత్తశుద్ధి కలిగిన, బృందానికి నాయకుడు యువకుడు ఆదిశేషు, అన్యాయానికి, న్యాయానికి మధ్య పోరాటం ప్రారంభమయింది. ఈ పోరాటం గ్రామ రాజకీయ వ్యవస్థకు మూల రూపం. ఈ రాజకీయ పోరాటాలు సరైన అవగాహనతో అర్థవంతమైన ఆర్థిక పోరాటాలుగానూ మారగలవు లేదా వర్గదురహంకారాలతో, కులమత వైషమ్య కుత్సిత భావాలతో కేవలం కక్షలు, కార్పణ్యాలుగా రూపుదిద్దుకోనూ గలవు.

స్వాతంత్ర్యానంతరం మన దేశ రాజకీయ వ్యవస్థలో సంభవించిన విలువల పతనాన్ని, పరిణామాన్ని చక్కగా విశ్లేషించిన కథ ముద్దుకృష్ణ వ్రాసిన 'నా మంత్రి'. భారత స్వాతంత్ర్య సముపార్జన కోసం బ్రిటీష్ వారి నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాడి - స్వాతంత్ర్యానంతరం స్వతంత్ర భారతదేశంలో మంత్రి పదవినిలంకరించిన ఓ కాంగ్రెస్ వాది దృక్పథంలో వచ్చిన మార్పును ఈ కథ సూచిస్తుంది. సామాన్య ప్రజానీకం అందించిన ఓట్ల బలంతో మంత్రి పదవిని అలంకరించిన వ్యక్తి - ఆ ప్రజలనే మరచి ధనవంతులతోను, అధికారులతోను పారిశ్రామికవేత్తలతోనూ మమేకం చెందడాన్ని చూసి భరించలేని నిజమైన నిస్వార్థ స్వాతంత్ర్య యోధుడు తట్టుకోలేక తల్లడిల్లిన దయనీయమై దృశ్యాల్ని రచయిత ఈ కథలో పొందుపరిచాడు. తమ స్వార్థం, ధనవంతుల పరమార్థం తప్ప - సామాన్య ప్రజానీకం యొక్క స్థితిగతుల్ని

పట్టించుకోని మంత్రుల వాస్తవ స్థితిని రచయిత ఈ కథలో చక్కగా ఆవిష్కరించాడు.

గ్రామీణ సామాజిక వ్యవస్థలో గ్రామ మునసబు, కరణం, పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు - ఈ ముగ్గురూ మూడు రకాలైన - అధికారులకు కేంద్ర బిందువులు. గ్రామాల్లో ఈ శక్తులు తమ ప్రబల్యాలను సుస్థిరం చేసుకోవటానికి, పెంచి పోషించుకోవటానికి నిత్యం ఎన్నో 'రాజకీయాలు' నడిపిస్తాయి. ఈ రాజకీయ శక్తులు ఆడే, ఆశించే 'సజీవ రాజకీయ నాటకాలలో' పాత్రధారులు సామాన్యులు. సామాన్యుల జీవితాలను సోపానాలుగా మలచుకొని, ఈ రాజకీయ శక్తులు అధికార పరమపదాన్ని చేరుకుంటాయి.

మధురాంతకం రాజారాం రచించిన 'ముగ్గురు - అత్తగార్లు' కథా నేపథ్యమిదే. గ్రామమే ఓ కుటుంబమైతే - ఆ కుటుంబంలో పెత్తనానికి పోటీలు పడే ముగ్గురు అత్తగార్లు... మునసబు, కరణం, ప్రెసిడెంటు, గ్రామీణ జీవన సౌలభ్యం కోసం ప్రభుత్వం ప్రసాదించిన ఈ పాలక వ్యవస్థ - వాస్తవిక పరిశీలనలో ఎంతగా కుళ్లి, భ్రష్ట పట్టిపోయి, నిర్వీర్యంగా మారిందో రచయిత ఈ కథలో ఎంతో చమత్కారంగా వర్ణించాడు.

గ్రామంలో ఒక రాత్రి హరికథ చెప్పుకోవటానికి వచ్చిన హరిదాసుకు గ్రామంలో ఎదురైన విచిత్ర పరిస్థితిని రచయిత వ్యంగ్య ధోరణిలో, చమత్కారం మేళవించి చిత్రించాడు. తమ తమ అధికారాల చలామణికి, గుర్తింపుకు, 'ముగ్గురు - అత్తగార్లు' ఎంతగా ఆరాట పడుతున్నారో, పోటీపడుతున్నారో రచయిత చక్కగా విశ్లేశించాడు. చమత్కారం, అధిక్షేపణ అంతర్లీనంగా నడచిన ఈ కథ ద్వారా - గ్రామాలలో అధికారం చెలాయించడానికి మునసబు, కరణం, ప్రెసిడెంట్ల మధ్య నడుస్తున్న 'అంతర్యుద్ధాన్ని' - ఆ యుద్ధాన్ని ఎగదోసి 'ప్రత్యక్ష యుద్ధం'గా మార్చటానికి ప్రయత్నిస్తున్న అవకాశవాద వర్గాన్ని కథకుడు పాఠకులకు పరిచయం చేశాడు. ఒకవేళ అలాంటి విపర్యయ పరిస్థితు లెదురైనప్పుడు అనివార్యంగా బలిపశువులుగా మారాల్సిన గ్రామీణుల దుస్థితిని, దురవస్థలను కూడా రచయిత పరోక్షంగా గుర్తు చేశాడు.

అధికార యంత్రాంగంలో అలసత్వం, అవినీతి పెరిగి, అధికారులు, అనధికారులు రాజకీయ నాయకుల పలుకుబడులకు, ఆధిపత్యాలకు అమ్ముడుపోయి, ప్రజల సంక్షేమం మరిచి, పాలకుల సౌఖ్యం కోసం అహర్నిశలు శ్రమించే దుష్ట రాజకీయ సంప్రదాయం బలంగా నెలకొన్న దౌర్భాగ్యపు కాలమిది. ఇట్టి విషమ పరిస్థితులలో నీతి, నిజాయితీ, పట్టుదల, పరిశ్రమలలో నిరంతరం శ్రమించి - తన పరిధిలోనున్న గ్రామాల సత్వరాభివృద్ధికై చిత్తశుద్ధితో శ్రమించి ఎవ్వరూ ఊహించని ఎన్నో సత్ఫలితాలను సాధించిన ఒక ఆదర్శ అధికారి యొక్క అద్భుత కార్యాచరణ నేపథ్యంగా సాగిన కథ బలివాడ కాంతారావు రచించిన 'అభ్యుదయం'.

ప్రభుత్వం ప్రజాక్షేమం కోసం ప్రకటించే ఎన్నో పథకాలు - రాజకీయ సుడిగుండాల్లోనూ అధికార యంత్రాంగంలోని స్వార్థ, అవినీతి బురద గుంటల్లోనూ పడి ప్రజలకు అందటం లేదు. రాజకీయ నాయకులు, అధికారులు, కాంట్రాక్టర్లు, ప్రజాసంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రజలకందకుండా కేవలం కాగితాలకు మాత్రమే పరిమితం చేస్తున్నారు. ఇలాంటి విపర్యయ పరిస్థితులకు వ్యతిరేకంగా ధైర్యంగా ఎదురీది, ప్రజల్లో నిద్రాణమై ఉన్న సంఘటిత శక్తిని జాగృతం చేసి, వారి సంక్షేమ పథకాల్లో వారినే భాగస్వాములను చేసిన ఓ యువ అధికారి జీవితాన్ని కథకులను ఆదర్శవంతంగా ఈ కథలో అక్షరీకరించాడు.

శ్రామిక, కార్మిక వర్గాలు రెండూ తమ శ్రమశక్తి ఆధారంగానే జీవికను గడుపుకునే వర్గాలు. కానీ - కార్మిక వర్గం సుసంఘటితమై ఉండడం వల్ల తమ జీవన స్థితిగతులు మెరుగు పరుచుకోవటానికి సమ్మెలు కట్టగలుగుతారు. యజమానులతోనూ, ప్రభుత్వాలతోనూ పోరాడగలుగుతారు. శ్రామిక వర్గం సుసంఘటితం

కాకపోవడం వల్ల, కేవలం పల్లెలకు మాత్రమే పరిమితం కావటం వల్ల - తమ జీవన పరిస్థితులు చక్కదిద్దు కోవడానికి ఏమి చెయ్యాలో కూడా తెలీని దయనీయ స్థితిలో ఉన్నారు. గ్రామీణ శ్రామిక, రైతాంగ వర్గంలో సరైన అవగాహన, రాజకీయ జ్ఞానం కలిగించి, వారినం దరినీ ఏకోన్ముఖులను గావించిన ప్రధాన సంఘటనలతో రచించబడ్డ కథ డా॥ పులికంటి కృష్ణారెడ్డి 'గోడలకు నోళ్లు'.

గ్రామీణ రైతులందరూ సంఘటితంగా తయారై, పల్లె పల్లెకు కదలి రైతు వాహినిగా మారి - తమ శక్తిని, స్థాయిని, వ్యవస్థలో తమకున్న స్థానాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చిన సన్నివేశాన్ని కథకుడు చక్కగా చిత్రించాడు. గ్రామీణ అభ్యుదయాన్ని అందమైన నినాదాలతో కల్గించే ప్రభుత్వా లకు - తాము పదవిలో కొనసాగటం తప్ప, నిజమైన అభ్యుదయాభిలాష లేదన్న నగ్న సత్యాన్ని ఈ కథ బలంగా నిరూపించింది. నినాదాలు అధికార సింహాసనాలను సునాయాసంగా అధిరోహించటానికి పనికి వచ్చే అందమైన సోపానాలని రచయిత ఈ కథలో తీర్మానించాడు.

పై కథకులేగాక వై.సి.రెడ్డి (ఇంకావా?). ఆర్.వసుంధరా దేవి (మాయ), పి.రామకృష్ణారెడ్డి (ఎలిగే పెద్దోళ్లూ - నలిగే సన్నోళ్లు), సింగమనేని నారాయణ (ఫిరంగిలో జ్వరం), చిలకూరి దేవపుత్ర (ఆయుధం), కాలువ మల్లయ్య (యుద్ధభూమి), తిమ్మనేని అక్కరాజు (మంచీ చెడూ), కె.సభా (బూరగపండు), బోయజంగయ్య (దున్న), డా॥ వి.ఆర్.రాసాని (శనీస్సురుడు), పాలగిరి విశ్వప్రసాద్ (కరవూ వచ్చె - కచ్చలూవచ్చె), కస్తూరి (కాలం కరిచింది), వి.ప్రతిమ (రచపుండు) మొదలైనవారు గ్రామీణ రాజకీయ వాతావరణాన్ని అత్యంత సహజంగా చిత్రించారు.

గ్రామసీమల్లోని రాజకీయ వాతావరణం, ఆ వాతా వరణం అందించిన కాలుష్యమాధారంగా రచించిన కథలు ఈ వ్యాసంలో పరిశీలించబడ్డాయి. ఒకప్పటి గ్రామీణ ప్రశాంతతకు, సమరస భావనకు, అర్థవంతమైన అవగాహనకు, నిరాడంబర నిస్వార్థ జీవన విధానాలకు భంగకరంగా రూపొందిన కుటిల రాజకీయ వాతావరణ దుష్ప్రభావాలను కథకులు ఈ కథల్లో చక్కగా విశ్లేషిం చారు. ముఠా రాజకీయ మారణహోమాల్లో బలి పశువులు అవుతున్న సామాన్య ప్రజల కన్నీటి వెనుక దాగిన జీవన వాస్తవాల్ని కథకులు ఈ కథల్లో పొందుపరిచారు. అధికార పదవీ వ్యామోహాలతో, ధనమదాంధతతో, దుష్ట నికృష్ట రాజకీయాలతో చేస్తున్న దుర్మార్గాల్ని, దౌర్జన్యాల్ని కథకులు తమ కథల ద్వారా వెలుగులోకి తెచ్చారు.

ఆధార గ్రంథాలు :

1. తెలుగు కథానిక స్వరూప, స్వభావాలు - డా॥ పోరంకి దక్షిణామూర్తి.
2. తెలుగు కథానిక - పోలాప్రగడ సత్యనారాయణమూర్తి.
3. జాగృతి కథానికలు - డా॥ శంకర్ అనంత.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (3) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ఆదివాసి ఐక్యతా చైతన్య చిత్రాలు – పాలమూరు జిల్లా కథలు

– ఖు. వెంకటేశ్, పరిశోధక విద్యార్థి, HCU, హైదరాబాదు.

నేపథ్యం :

ప్రకృతి ప్రసవించిన పసిపాపలే ఆదివాసీలు/గిరి జనులు. నాగరికత పులుముకున్న నయవంచకుల మోసాలు తెలియని అమాయకపు అడవిమల్లెలు ఆదివాసి వారు. అడవితల్లి ఒడిలో హాయిగా సేద తీరుతారు. పచ్చపచ్చని ప్రకృతిలో వారు పరిమళించే పువ్వులవుతారు. దండకారణ్యాన్ని కరుణతో చూసే కారుణ్యమూర్తులవు తారు. నల్లమలకు నగుమోములు వాళ్ళు, అనంతగిరి కొండల్లో అంతులేని ఆనందాన్ని అనుభవివించే వాళ్ళు. శ్రీకాకుళం అడవుల్లో చిందులు వేస్తూ, అరకు అందాలను తమ దొసిట్లో ఒడిసిపట్టుకుంటారు. ఆదిలాబాదు అరణ్యాల్లో, ఖమ్మంమెట్టు కొనల్లో శేషాచలం అడవుల్లో హార్స్ లీ హీల్స్ ప్రాంతాల్లో వారి జీవితాలు ఎంతో ఆనందాన్ని అనుభవించాయి. ప్రకృతి కనురెప్పల చాటున ఏ భయమూ లేకుండా సేదతీరారు. అడవి మృగాలలో అన్యోన్యంగా జివిస్తూ, ప్రకృతి సంపదను అనుభవిస్తూ ఏ చీకూచింతా లేకుండా గడిపేవారు.

కానీ నాగరికత అనే మేకతోలు కప్పుకున్న కార్పోరేట్ మనిషి వారి అడవి సంపద మీద కన్నేసాడు. ఆ ప్రకృతి బిడ్డల జీవితాలను చిదిమేస్తున్నాడు. నాగరికత, అభివృద్ధి, సంస్కృతి పేరుతో అడవితల్లి గుండెల్లో చిచ్చుపెడు తున్నాడు. ఇప్పుడు ఆ అడవికన్నా అపూర్వ సంపదతో పాటుగా అడవిలో జీవిస్తున్న ఆదివాసిల జీవితాలు కూడా ప్రశ్నార్థకంగా మారాయి. ఆదివాసిల ఆకలికేకలు, వారి జరిగే దమనకాండ, నిలువుదోపిడి, అన్యాయాలు, అక్రమాలు, అఘాయిత్యాలను ప్రశ్నించెవారు లేకుండా పోతున్నారు. ఆదిమానవులది అరణ్యరోదనే అయింది. ఇలాంటి పరిస్థితులను ప్రశ్నించి, ఆదివాసీలలో చైతన్యం నింపిన రచయితల కథలను మీ ముందుంచడమే ఈ వ్యాస నేపథ్యం.

పాలమూరు జిల్లా కూడా ప్రకృతి అందాలకు నెలవు. పాలమూరులో పరుచుకున్న నల్లమల సౌందర్యం గురించి ఎంత చెప్పినా తక్కువే. అక్కడ జీవించే ఆదివాసి తెగలు లెక్కకు మించి ఉన్నాయి. "పాలమూరు జిల్లా షెడ్యూల్డ్ కులాల జనాభా శాతం 2011లో 17.49, పాలమూరు జిల్లా షేడ్యూల్డ్ తెగల జనాభా శాతం 2011లో 8.99" (తెలంగాణ ప్రాంతీయ భూగోళశాస్త్రం. పుట: 173, 176) ఈ ఆదివాసీలు పాలమూరు పల్లెల్లో కూడా జీవిస్తున్నారు. ఆదివాసీల జీవితాలు వారిపై జరిగే అన్యాయాలు అన్నింటినీ కూడా పాలమూరు రచయితలు/రచ యిత్రులు అందరూ కూడా తమ కలాల ద్వారా, గళాల ద్వారా సాహిత్యంలో చూపిస్తూ వస్తున్నారు. పాలమూరు రచయితలు/రచయిత్రులు అందరూ ఆదివాసీల జీవితా లను చాలా దగ్గరగా ఉండి, వారి ప్రాంతాలకు, వారి ఇళ్ళకు వెళ్ళి వారి సాధక బాధకాలను విని, చూసి చలించినవారె. ఆచలనంలో నుండి ఆదివాసిల పరిస్థిలులను మన కళ్ళకు కట్టినట్టుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారు. ఎంతో మంది పాలమూరు రచయితలు/రచయిత్రులు తమ కథల ద్వారా ఆదివాసీల జీవిత చిత్రణ చేసారు. వారి జీవితాలను తడిమి, వారి పరిస్థితులను అనుభవించి ఆ కోణంలో నుండి కథలను సృష్టించి. ఆ కథలలో వారికి ఒక పరిష్కార మార్గాన్ని చూపించే ప్రయత్నం చేసారు. పోరాటం మనిషిని మనీషిగా చేస్తుందన్న సత్యం ఈ కథలలో ఉంది. ఐకమత్యం అన్నింటికి బలమని నిరూపిస్తుంది. "జల్, జంగల్, జమీన్' అనే నినాదంతో వాటిని సాధించాలని ఈ కథలు నొక్కి చెప్తాయి. అడవిని, నీటిని, భూమిని ప్రకృతి సంపదను

ఆదివాసి వారి జీవితాలను కాపాడుకోవాలంటే ఐక మత్యంతో పోరాడాలి అనే సందేశాన్ని పాలమూరు రచయితలు / రచయిత్రులు వారి కథలలో ఎంతో వివరంగా చెప్పారు. ముఖ్యంగా గడిచిన రెండు దశాబ్దాలలో వచ్చిన కథలను గూర్చి ఆదివాసీ కథా జీవితా లను గూర్చి ఇప్పుడు మనం చూద్దాం.

ఆదివాసీ/గిరిజన ఐక్యతా చైతన్య చిత్రాలు :

ఆదివాసీల/గిరిజనుల జీవితాలను చిత్రించే ప్రయత్నం చేసారు పాలమూరు జిల్లా కథ రచయితలు. ఆదివాసీల మీద వచ్చిన కథలలో ముఖ్యంగా మూడు రకాల అంశాలను మనం గమనించవచ్చు. 1. ఆదివాసిల జీవితం-ఎదుర్కొంటున్న సమస్యలు, 2. నాయకులు అధికారులు, పోలీసులు మొదలైన వారి దోపిడి, అన్యాయాలు, 3. ఆదివాసీలలో చైతన్యం, తిరుగుబాటు, ఐక్యత. ఈ మూడింటిని పాలమూరు జిల్లా కథలలో ముఖ్యంగా ఆదివాసిల కథలలో ఎంతో ప్రభావవంతంగా చిత్రీకరించారు.

ఉదయమిత్ర కథలలో పైన పేర్కొన్న అంశాలన్ని పుష్కలంగా కనిపిస్తాయి. ఎందుకంటే ఉదయవిత్రగారు ఆదివాసిల ప్రాంతాలకు వారి ఇళ్లకు వెళ్ళి వారి పరిస్థితు లను ప్రత్యక్షంగా చూసి చలించిపోయి ఆ అనుభవా లన్నింటిని కథలుగా మార్చిన వ్యక్తి. ఉదయమిత్ర 'దోసెడు పల్లీలు' కథలో పల్లీలు తిన్నందుకు చెంచు మశన్న, చెంచు అడివన్నలను చచ్చేదాకా కొట్టడం, గొల్ల రాజు అధికారానికి నిదర్శనంగా కనిపిస్తుంది. మశన్న దెబ్బలకు తాళలేక చనిపోతాడు. అప్పటిదాకా ప్రశ్నించలేని చెంచు ప్రజల మెల్లెగా ఎదురు తిరగబడతారు. గొల్ల రాజును అధికార దర్బార్ గూర్చి "దొంగవాడే... పోలీసు వాడే" (దోసెడు పల్లిలు పుట:80) అంటారు. ఇంకో తిరుగుబాటు తప్పదంటూ "మరీ అన్నే యమమ్మా... మనసొంటొల్లకు ఏమన్నా అయినా, ఆఖర్కి నర్కి పడేసినా...అడిగే దిక్కులేకపాయె... గీ సర్కారు ఉన్నా ఒకటే... లేకున్నా ఒకటే మనమే ఏమన్న చెయ్యాలె... అందరం పైనలేసుకొని ఈసారి కేసు వేద్దాం ఏమైతే అదైతది అవ్ మల్ల... మనం అడ్డుడు మొదలు పెట్టాలే... చెంచులు కూడా మనుషులే" (దోసెడు పల్లీలు. పుట: 80) ఇందులో ఐకమత్యం, తెగింపు, తిరుగుబాటు స్పష్టంగా కనిపిస్తుంది. చివరి వాక్యం కథలో లంబాడా అమ్మాయి లక్ష్మి (15)పై అత్యాచారం చేసిన అబ్దుల్ పాషా (45) అబ్దుల్ పాషాకు పోలీసులు, డాక్టర్, జర్నలిస్టులు, టీవీ వాళ్ళు, లీడర్లు ఇంకా ఎందరో సహాయపడతారు. వారి అండదండలతో పాషా తప్పించుకుంటాడు. తరువాత ఆదివాసీలంతా కలిసి ఎదురు తిరిగి పోరాటం చేస్తారు.

"స్త్రీలపై అత్యాచారాలు - నశించాలి
దోషుల్ని కఠినంగా శిక్షించాలి, కాదు కాదు ఉరి తియాలి..."
"పోలీసుల నిర్లక్ష వైఖరి - నశించాలి
ఆవాజ్ దో - హమ్ ఏక్ హై"
(దోసెడు పల్లీలు, పుట: 88) అంటూ

చైతన్యంతో అందరూ ఐకమత్యంతో పోరాటం చేయడం కనిపిస్తుంది.

ఇంకా ఉదయమిత్ర డోలీ, రాతి పలక కథలు దండ కారణ్యంలో నివసించే ఆదివాసీల జీవితాలను ప్రతిబిం బిస్తాయి. 'డోలీ' కథలో ఒక తల్లి మోతీ మరణంతో ఒక శిశువుకు జన్మనివ్వడం ఎంత భయంకరంగా ఉంటుందో చిత్రించగా, రాతిపలకలో అరణ్యాలలోకి పారామిల్ట్రి బలగాలు రావడం, విధ్వంసం కనిపిస్తాయి. ఉదయమిత్ర 'క్లీన్ అండ్ గ్రీన్' కథలో లంబాడాల జీవితం, ప్యాక్టరీల వల్ల నది కలుషితమవ్వడం, ప్రజల్లో పిల్లల్లో కూడా తిరుగుబాటు ధోరణి చిత్రించగా, 'గ్యాస్ లైట్' కథలో చెంచుల జీవన స్థితిగతులు, ఊరి మోతుబరి ఆధిపత్యం చూపించగా, చెంచుస్త్రీల తిరుబాటుతో ఈ కథ ముగు స్తుంది. 'దాడి' కథలో కూడా పాలకుల నిర్లక్ష్యం, సమస్యలతో పోరాటం చేసే ఆదివాసీల జీవితాలు కనిపిస్తాయి.

వహీద్‌ఖాన్ కథలలో ఆదివాసీల జీవితాలు ప్రారంభంలో నిస్సహాయంగా ఉన్న మధ్యలో ఆలోచనలు రేకెత్తి ఉత్సాహంగా ముందుకురికి పోరాటంతో, చైతన్యంతో ముగిస్తాయి. ఒక ఉద్యమానికి నాందిగా వీరి కథలు ఉంటాయి. 'బూరిగాడు' బూరయ్య చెంచు పెంటలో ఉంటాడు. ఆ ప్రాంతంలో విలువైన ఖనిజాలు ఉన్నాయని అధికారులు వారిని ఖాళీ చేయమని భయ పెడతారు. అప్పుడు ప్రజలు 'ఈ అడవిని నమ్ముకుని బతికేటోళ్ళం, సావైనా...బతుకైనా.. ఈ చెట్టూ పుట్టే. మేం. పోం." (చారాణా, పుట: 22) అని ఐకమత్యాన్ని చాటారు. ఆ ఉత్సాహంలో బూరిగాడు తను పెంచుకుంటున్న పులుల సాయంతో అధికారులమీద దాడిచేసి తన తిరుగుబాటును ఒక ఉద్యమరూపంలోకి తీసుకువస్తాడు. 'సోమ్లి', 'ఆరని గొంతుక' కథలలో వీధిజనుల అమ్మాయి లను చిన్నతనంలోనే కొనుక్కొని వారిని పడుపువృత్తిలోకి దింపడం, పబ్‌లలో డ్యాన్సర్స్‌గా, సింగర్స్‌గా మార్చడం వారి జీవితాలను చిద్రం చేయడం కనిపిస్తుంది. తరువాత వారిపై జరిగే దాడులకు వ్యతిరేకంగా నిరసనలు, చేయడం తిరగబడ్డం ఈ కథల్లో కనిపిస్తుంది.

"fight for right
Right is life (చారాణా, పుట: 75)
but there is a way
to get a way ... from slavery
fight for right
nothing you loss...
right gives life" (చారాణా, పుట:79)

అంటూ రచయిత బానిసత్వాన్ని తొలగించుకోవటం కోసం యుద్ధం చేయమంటాడు. సోనియా అలాగే యుద్ధం చేస్తుంది. చివరికి పోలీసు తూటాలకు బలౌతుంది. ఈ పరిణామం తమలాంటి ఎందరో ఆడపిల్లలకు మనో ధైర్యాన్ని ఇవ్వగా వారిలో స్ఫూర్తి నింపి చైతన్యాన్ని రగిల్చేదిగా ఉంటుంది.

ఇక్బాల్ రాసిన 'బిజా' కథలో బీజా అనే లంబాడా బాలుని చూట్టూ కథ నడుస్తుంది. చదువుకోవాలనే బీజాకు ఎన్నో కష్టాలు వస్తాయి. కరువువల్ల తన తల్లిదండ్రులు వసల పోతారు. కరువువల్ల ఎంతోమంది ఆకలిచావులు చస్తారు. కాని ప్రభుత్వం అవి ఆకలి చావులు కాదని ఖండిస్తుంది. దీన్ని నిజం చేయడానికి పోలీసుల సాయంతో తండాలు అగ్నికి ఆహుతి చేస్తారు. ఆకలి చావులని నిజం చెప్పినందుకు గుడిసెలు కాల్చారు. ఈ విషయం చెప్తే చంపేస్తారేమోననే భయంతో నోరు మెదపకుండా ఉండి పోయారు తండా ప్రజలు, తరువాత పోలీసులకు ఎదురు తిరుగుతుంది సక్రి. ఈ కథ ప్రారంభంలో తండా ప్రజల కష్టాలు, కరువు, వలసల జీవితాలను చిత్రించాడు. మధ్యలో పోలీసుల, అధికారుల, ప్రభుత్వపు ఆగడాలను వారి చేసే అన్యాయాలను చిత్రించాడు. తరువాత ప్రజల్లో చైతన్యం వచ్చి ఎదురుతిరుగుతారు.

కథా చివరిలో

"తండాలపై దాడులు నశించాలె
ఆకలి సావులన్నీ సర్కారు సావులే
వలస సావులన్నీ సర్కారు హత్యలే
అణగారిన పేదల ఐక్యత వర్ధిల్లాలే
మారాజ్యం మాగ్గావాలె" (కఫన్, పుట: 85)

అనే చైతన్యంతో ప్రజలందరి ఐక్యతతో కథ ముగు స్తుంది. ఇక్బాల్ రాసిన కఫం కథలో తండా ప్రజల వందల ఎకరాల భూమిని సెజ్ పేరుతో దోచుకోవడం అన్యాయం అని ప్రశ్నించిన ప్రజలను జైలుకు పంపడం, అనేక చిత్రహింసలకు గురిచేయడం వంటి ఎన్నో అంశాలను చెప్పాడు. మార్క వెంకటరాములు రాసిన 'ఆపరేషన్ బర్డ్ హంట్' కథ కూడా ఆదివాసీల జీవితాలను అద్భుతంగా చిత్రించిన కథ. ఈ కథను గూర్చి 'దళారి ప్రభుత్వం సామ్రాజ్యవాదుల తొత్తులుగా మారి-భారతదేశ ఖనిజా లను, సంపదలను, వనరులను కొల్లగొడుతూ-తమ జల్, జంగల్, జమీన్ తమకే కావాలని చాలా అద్భుతంగా, ప్రతికాత్మకంగా చిత్రించిన కథ' (జంగిడి, పుట:) అని అల్లం రాజయ్య పేర్కొన్నాడు.

కోట్ల వనజాత తార్నాం కాయి చోరీ కథలో లంబాడా పిల్లల జీవితాలను చిత్రించింది. తండాలలోని అమ్మాయిలను పనిపిల్లలుగా మార్చి వారిని చిత్రహింసలకు గురిచేయడం లాంటి అంశాలను చూపించి లెక్చరర్ పాత్రద్వారా పోలీసులకు చెప్పించి లక్ష్మిని స్టేట్ హోంకి పంపిస్తుంది.

నారాయణ రాసిన ఎర్రదుక్కి కథ చెంచుల జీవితాలను చూపిస్తుంది. పంట పొలాలు చేసుకుంటున్న చెంచుల జీవితాలలోకి కార్పోరేట్ సంస్థలు అయిన డిబీర్స్ సంస్థ ప్రవేశిస్తుంది. యురేణియం తవ్వకాల కోసం పచ్చని నల్లమలను ఎడారిగా మార్చే ప్రయత్నం మొదలు పెడతారు. ఎదురు తిరిగి ప్రశ్నిస్తే పోలీసులు, అధికారుల సహాయంతో చిత్రహింసలు పెట్టి, జైళ్ళలో వేస్తారు. ఈ కథలో వ్యక్తిగా మొదలైన చైతన్యం సమిష్టిగా మారడం కనిపిస్తుంది. ఐకమత్యంతో పోరాటం చేస్తారు. 'ఇప్పుడు ఊరిజనం అభిప్రాయం కాదు. పదూర్ల జనం అభిప్రాయం ఒకటైంది. జనమే నాయకత్వమైంది.

పోలీస్ జులూం నశించాలి!

పోలీస్ జులూం నశించాలి...డిబీర్స్ గోబ్యాక్!

ప్రజాపోరాటాలు వర్ధిల్లాలి!" (ఎర్రదుక్కి, పుట: 69)

అంటూ జనమంతా కలిసి పోరాటం చేస్తారు. ఆదివాసీ/గిరిజనుల జీవితాలకు సంబంధించిన అంశాలు, సంఘటనలు అక్కడక్కడా చిత్రించిన పాలమూరూ జిల్లా కథలు ఎన్నో ఉన్నాయి. ఆ కథల్లో కూడా ఆదివాసీల జీవితం, పోరాటం లాంటి అనేకాంశాలు ఉన్నాయి.

ముగింపు:

ప్రకృతిపైన అడవులపైన ఆదివాసీల జీవితాలపైన జరిగుతున్నటువంటి దమనకాండను అడ్డుకోవాలి. ఇలాంటి తరుణంలో ఆదివాసీలకు అండగా నిలవాల్సిన బాధ్యత అందరిమీదా ఉంది. ప్రతి పౌరుడు ప్రకృతిని, అడవిని, ఆదివాసీలను కాపాడవలసిన బాధ్యతను గుర్తించాలి. ప్రభుత్వాలు, నాయకులు అధికారులు ప్రజలు అందరూ ఆ దిశగా అడుగులు వేయాలి. "ఆదివాసులు ఆర్యులు భారతదేశంలో ప్రవేశం దగ్గర నుండి పోరాడుతూనే ఉన్నారు. ఆదివాసీ పోరాటాలు ప్రజాస్వామిక విప్లవాన్ని కలగంటున్నారు." (దోసెడు పల్లీలు, పుట: 15) అని అల్లంరాజయ్య చెప్పిన మాటలు అక్షర సత్యాలు.

ఉపయుక్త గ్రంథసూచి :

1. ఇక్బాల్, 2011, 'కఫన్', పాలమూరు ప్రచురణలు: మహబూబ్‌నగర్.
2. ఉదయమిత్ర, 2006. 'అమ్మను జూడాలె', పాలమూరు ప్రచురణలు: మహబూబ్‌నగర్
3. ఉదయవిత్ర, 2017. 'దోసెడు పల్లీలు'. పాలమూరు ప్రచురణలు: మహబూబ్‌నగర్
4. నారాయణ, ఎమ్. 2017. 'ఎర్రదుక్కి', పాలమూరు ప్రచురణలు: మహబూబ్‌నగర్
5. పద్మజ, ఎస్. (సంపా.). 2016, 'తెలంగాణ ప్రాంతీయ భూగోళశాస్త్రం'. తెలుగు అకాడమి: హైదరాబాదు.
6. వనజాత, కోట్ల. 2014. 'ఇత్తు'. స్పృహ సాహితి సంస్థ: హైదరాబాదు
7. వహీద్‌ఖాన్, 2017. 'చారాణా'. తెలంగాణ సాహితీ ప్రచురణలు.
8. వెంకటరాములు, మార్క, 2011. 'జంగిడి'. పాలమూరు ప్రచురణలు : మహబూబ్‌నగర్.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (3) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

సాకిరేవు కతలు – పుస్తక సమీక్ష

– బొప్పాని సీతారాములు, అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం, ఏ.బి.వి.ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జనగామ.

మనిషి తన చుట్టూ ఉన్న ప్రపంచంలో తాను, విన్నవీ, చూసినవీ, అనుభవించినవీ ఎన్నో అనుభవాలను, అనుభూతులను ప్రతిబింబించేదే కథ, కథ శ్రవణా నందాన్ని కల్గిస్తుంది, కథ వినగానే మనిషికి ఊరట కల్గుతుంది, తృప్తినిస్తుంది, అనేక చమత్కారాలు, వ్యంగ్యం జ్ఞానాన్ని కలుగలపిన నిర్మితమవుతుంది కథ సమయస్ఫూర్తిని రక్తికట్టించే గుణం కథకు ఉంటుంది, తాతయ్య, నానమ్మలు పిల్లలు గోలచేసినప్పుడు అనేక కథలు చెబుతుంటారు, సాహసవీర గాథలు పురాణ పురుషుల కథలు చెబుతుంటారు, ముందు కథ అనే ప్రక్రియ జానపద కథారూపంలోనే మొదలైందని చెప్పాలి, సామాజిక సృహాను కలిగించే కథలు, భారతీయ సంస్కృతి, ఆచారాలను ఉటంకించే కథలు కూడా అనేకం ఉన్నాయి, ఇందులో కులాలు, మతాలకు చెందిన కథలు కూడా ఉన్నాయి, కుల కథలు, కులాల మధ్య అంతరాలకు తెలియపరచే కథలు సామాజిక చైతన్యాన్ని రగిలిస్తాయి.

మంచి కథకు ఉండవలసిన లక్షణాలు :

మంచి కథకు తప్పనిసరిగా ఉండవలసిన నాలుగు లక్షణాలు : క్లుప్తత, అనుభూతి ఐక్యత, సంఘర్షణ, నిర్మాణ సౌష్టవం ముఖ్యమైనవి.

మూరిశెట్టి గోవింద్ 'సాకిరేవు కతలు' పేరుతో 20 కథలు రాసి కథా సంపుటి వేశాడు కథలనీ, రామయలసీమ మండలికంలో చిత్తూరు యాసలో సాగుతాయి. పూర్వ కాలంలోని గ్రామాలలోని ప్రజల జీవితం తెలుసు కోవాలన్నా ప్రతీ కుటుంబంలోని సాధక బాధకాలు దగ్గరగా వినాలన్నా అవకాశం ఉండేది అతికొద్ది మందికి మాత్రమే అలా కుటుంబంలో ఒక సభ్యుడిలాగా ఆత్మీయంగా కలిసుండే వారిలో చాకలి కూడా ఒకరు. రచయిత తెలివిగా చాకలి పాత్రలోకి పరకాయ ప్రవేశం చేసి తన కథల ద్వారా ఆనాటి పల్లే జీవనాన్ని, పండుగలు పబ్బాలను ఆచార వ్యవహారాలను సామెతలు జాతీయా లను అద్భుతంగా చెప్పగలిగాడు, రచయిత తను చిన్నప్పటి నుండి ఇప్పటివరకు చూసిన పల్లెలు ఎలా వుండేవి తనకు ముందుతరం అంటే యాభై, అరవై యేండ్లకు పూర్వం తన పెద్దల కాలంలో ఎలా వుండేవి అన్న విషయాలను వెనక్కెళ్ళి చెప్పడం అలా ఆ తరం ఈతరం కలిపి రచయిత ప్రత్యేకత అని చెప్పవచ్చు, సాకిరేవు బండ బట్టలకున్న ఎంతటి మురికినైనా వదల గొట్టి శుభ్రం చేస్తుంది. ఈ సాకిరేవు కథలు మనిషిలోని మాలిన్యాలను తొలగించి మంచిగంథం పూయిస్తాయి. ఈయన తన ప్రతి కథనూ కళ్లకు కట్టినట్లు పాత్రలు మనముందే నడచి వెళ్లుతున్నట్లు మనతోనే మాట్లాడు తున్నట్లు సహజంగా రాయడం బాగుంది ఆ రోజులో అన్ని మాటలకు ఎంత లోతు అర్థాలుండేవి అనడానికి ఆయన కథలో మచ్చుకు కొన్ని ''చదివినోడికంటే చాకలోడు మేలు'' ''ఇంటికి ఇల్లాలు దొంతికి కడప'' '' మోకాటి లోతు నీళ్లుంటే మోలలోతు కూరు'' ఇలా కథలలో సందర్భోచితంగా నిండుదనాన్ని చేకూర్చే మాట లతో రచనను సాగించారు, ఆయన చెప్పకున్నట్లు ఈ కథలు పాత్రలూ అన్నీ సజీవాలు, యదార్థంగా జరిగిన సంఘటనలే ఈ కథలలో చాలా పదాలు చాలా విషయాలు ఇప్పటి మన పిల్లలకే తెలియవు. అలాంటిది ఇంకో రెండు తరాలు దాటితే పూర్తిగా అర్థంకానివైపోయి మాయమైపోతాయి, మనం ఈ తరానికి గోవింద్ కథలను చేర్చగలిగితే ఆనాటి గ్రామ వ్యవస్థ ఎంత పటిష్టంగా వుండేది మనిషి ఎంత విలువలతో నిజాయితీగా సంతోషంగా బతికేవాడు అన్న విషయం తెలుస్తుంది.

రచయిత ఆనాటి నుండి వ్యవస్థలో కులాల పేరుతో మడిపడివున్న వృత్తులు ఎలా ధ్వంసమైపోతున్నాయి తద్వారా ఈనాటి వరకు భృతి కోల్పోతున్న వారి బాధలను చక్కగా చెప్పాడు, ప్రస్తుతం కార్పోరేట్ సంస్థలు రాజకీయులు కుల వృత్తులను ధ్వంసం చేసి వృత్తులను కాజేసి కులపిచ్చిని మాత్రం జనానికి రుద్ది అబ్బిపొందుతున్న తరుణంలో ఈ పుస్తకం తేవడం సమంజసం. ఆ రోజుల్లో పల్లెల్లో కులాలతో సంబంధం లేకుండా అత్తా ! మామా! పిన్ని ! చిన్నానా ! కోడలా! అల్లుడా ! బావా ! బామర్ధి ! అని వరసలు పెట్టి పిలుచుకునే గొప్ప ఆత్మీయతను రచయిత ప్రతి కథలోనూ చక్కగా చెప్పాడు, సాకిరేవు కథలు చదువుతుంటే మనం ఆనాటి మనుషుల సాహచర్యలో మునిగి అనురాగ ఆప్యాయతలలో తడిసి ముద్దవుతాము.

గంగమ్మ తిర్నాళ్ళు :

రాయలసీమ ప్రాంతో శతాబ్దం క్రితం గ్రామీణ ప్రాంతంలో ఉండే సామాజిక పరిస్థితులకు అద్దం పట్టింది ఈ గంగమ్మ తిర్నాళ్ళు కథ గురప్ప అనే రజకుడు తన స్వగతాన్ని తెలుపుతున్నట్లుగా కథ నడుస్తుంది. రెడ్లు, బలిజలు మొ॥లగు భూస్వామ్య కుటుంబాల పెత్తనం, వ్యవసాయ పనుల్లో రైతులు నిమగ్నమైన తీరు చక్కగా వివరించాడు రచయిత రాయలసీమ యాసలో ముఖ్యంగా చిత్తూరు మాండలికంలో కథ నడుస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో మాట్లాడే పల్లె పదాలు, తడవలు, చిట్టుడుకు నీళ్ళు, యలబారేస్తిమి, పలకమీద, ఉబ్బలోడు, మొరవాణి, మేర మొ॥లగు రాయలసీమ గ్రామీణ పదాలు పరిచయం చేయబడ్డాయి.

రచయిత గురప్ప అనే (రజకుడు) పాత్ర ద్వారా రజక వృత్తిదారుల కష్టాలు గ్రామంలోని పెద్దవాళ్ళ (పెద్ద కులస్తులు) దగ్గర ఎలా అనిగిమనిగి బయపడుతూ ఉండేవారో చెప్పడం జరిగింది. పొరుగూరిలో గంగమ్మ తిరునాళ్ళు జరుగుతుందని ఊళ్ళ తోటీల ద్వారా చాటింపేసినప్పటికీ ఊరిపెద్ద మొగిలయ్య గురప్పను పిలిచి గ్రామంలోని వారందరికీ రాత్రి ఊళ్లో దేవుడి ఉరేగింపు ఉంటుంది. అందరినీ ఇల్లు శుభ్రం చేసుకొని, టెంకాయలు సిద్ధం చేసుకోమ్మని చెప్పమని పుర మాయిస్తాడు. అంతేకాకుండా ఊళ్ళోని పెద్దమనుష్య లందరినీ తన ఇంటికి పిలవమని చెబుతాడు. ఇదంతా గురప్ప పని కానప్పటికీ, ఆనాటి భూస్వామ్య కులాల వారి మాటకు ఎదురు చెప్పే ప్రసక్తే ఉండేది కాదు గురప్ప భార్య చిట్టుడికి నీళ్ళు అందించినప్పుడు అది తాగుతా ఉంటాడు, అప్పుడే రామప్ప అనే స్నేహితుడు " ఒరేసాక లోడా .....ఒరే సాకలోడా " అంటూ దూరం నుండే గట్టిగా కేకలేస్తూ పిలుస్తున్నాడు, అది చూసి గురప్పకు కోపం వచ్చి రామప్ప పై విసుక్కుంటాడు, ఈ మాటల ద్వారా ఆనాటి కులాంతరాలు ఏ విధంగా ఉండేవో తెలుస్తుంది, నిమ్న కులస్తులను హేలనచేసి మాట్లాడటం, వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడటం ఆనాటి నిత్యకృత్యం. రామప్ప, గురప్ప కు స్నేహితుడు కాబట్టి ఆయనపై తన కోపాన్ని అసహనాన్ని వెళ్లగక్కాడు, కాని ఇతర భూస్వామ్య కుటుంబాల వారు, అగ్ర కులస్తులు ఏమని పిలిచినా భరించాల్సిందే. ఆనాడు తరునాళ్ళ సందర్భంగా ఉర్లోని ఊరేగింపుకై వస్తున్న దేవుని వెంట మెళగాళ్లుగా మాదిగవారు ఉన్నారు, వారు గజ్జెకంటి ఆడుతూ, పాడుతూ దేవున్ని తీసుకువస్తున్నారు, ఇది గ్రహించిన గ్రామస్తులు పొరుగురి మాదిగ వారితో మేళం వద్దని, తమ ఊరి తోటి (మాల) వారితో మేళం వాయించాలని పట్టుబట్టాడు. ఇదులో ముఖ్యంగా రెడ్డి, బలిజ వారున్నారు, గ్రామ పెద్ద మొగిలయ్య నాయకత్వంలో వీరు మాదిగమేళాన్ని వ్యతిరేకించారు, రెండు గ్రామాల వారికి కొంత వాగ్వాదం జరిగి మాదిగ వారు మాల వాళ్ళు కొట్టుకునేందుకు సిద్ధమయ్యారు, ఈ పరిస్థితిని గమనించిన నరసయ్య అనే పెద్ద మనిషిగా పొరుగురు యర్మరెడ్డి కుండ్రిగ సర్పంచ్ పాపిరెడ్డిని కేకేసి పాపిరెడ్డి మామా .... అని పిలిచి .....ఇద్దరూ కలిసి మాట్లాడుకొని సమస్యను పరిష్కరించారు. రెండు గ్రామాలోని రెడ్లు,

బలిజలు కాసేపట్లనే అంతా ఒక్కటై ఒకరినొకరు కౌగిలించుకున్నారు, వరుసలు పెట్టి పిలుచుకున్నారు, ఇది గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పెద్దలపట్ల ఉండే గౌరవం అనవచ్చు. మరోకపక్క రెండు ఊర్లకు చెందిన మాల, మాదిగలు మాత్రం ఈ భూ స్వామ్య వర్గాల పంతాలకు బలియ్యేవారు, వారు ఎడమోహం, పెడ మోహం పెట్టుకొని వెళ్లిపోయేవారు.

ఈ వ్యవహారం అంతా కూడా నిమ్న కులస్థులైన మాల, మాదిగలను బాధించేది, అనాడు ఉన్న కట్టు బాట్లు, అంటరానితనం వంటి దురాచారాలను తెలియ జెప్పేది ఈ కథ. "మడికయ్యల్ని మడకల్లో కుతికలకాడికి దున్నేసి గెనాలకు అడుసు పెట్టేని తలికి, అద్దాల మాదిరిగా మెరిసిపోతా, పై నుండే తెల్లమబ్బులు నీళ్ళల్లో కనబడతా ఉంది" ఈ కథలో వరినాట్లకు ముందు పొలంలోని నీరు ఏ విధంగా ఆకాశాన్ని ప్రతిబింబిస్తుందో రచయిత ఆ దృశ్యాన్ని బాగా వర్ణించాడు, ఈ కథలో "రెడ్డోచ్చె మొదలాయే" "మనసులో గుద్దులాటేందుకు" "కరవమంటే కుప్పకు కోపం-వదలమంటే పాముకు కోపం" "ఉడుంకేందుకులే ఊళ్ళో పెత్తనం" "మట్టి గుర్రాన్ని నమ్మి నీళ్ళలో దిగిపోయినట్లైపోయి" అనే సామేతలు చక్కగా సందర్భానుసారంగా ప్రయోగించబడ్డాయి. కథంతా రాయలసీమ మాండలికంలో నడుస్తూ అనాటి గ్రామీణ జీవనాన్ని కళ్ళకు కట్టినట్లు చూపించాడు రచయిత, గ్రామాలలోని కుల వ్యవస్థ, సామాజిక అంతరాలు, కట్టుబాట్లు, ఆదిపత్య దోరణులను తన పాత్రల ద్వారా వ్యక్తీకరించాడు రచయిత .. మూరిశెట్టి గోవింద్.

తిరుమల శనోరాలు :

చిత్తూరు జిల్లాలో తిరుపతి వెంకటేశ్వరుని పేరుపై వర్షాకాలంలో ఒక నెలలో 3, 5 శనివారాలలో ఉపవాసం ఉండడం, ఆ నెలంతా మాంసం ముట్టకుండా పప్పన్నం తినడం ఒక అనవాయితీ, ప్రజలందరూ ఆ నెలకు ఆరు మల నెల అని పిలుచుకోవడం చూడవచ్చు. తిరుమల నెలలో శనివారాలు, ఇళ్లను శుభ్రం చేసుకోవడం, అలుక్కో వడం ముగులేసుకోవడం, మొత్తంగా వర్షాకాలం కాబట్టి ఇల్లు చిత్తడిగా ఉండకుండా శుభ్రం చేసుకోవడం జరుగు తుంది. ఈ కాలంలో వాతావరణంలో మార్పుల వల్ల ఊళ్ళో చాలా మందికి జ్వరాలు, జలుబులు రావడం ఊళ్ళో ఉన్న పరమానందం పంతులు దగ్గర సూదులు వేయించుకోవడం మాతర్లు మింగడం చూస్తే సీజనల్ వ్యాధుల వల్ల గ్రామాలు ఎలా వనికి పోతాయో చూడ వచ్చు, అదే విధంగా ఈ రోగులకు గురవయ్య లాంటి కొందరు భూతవైద్యులు గాలిసోకిందని, సందులని, ఎదోనొప్పని మంత్రాలేస్తూ నాటువైద్యం చేసే వారు కూడా ఉన్నారు, గ్రామీణ ప్రాంతాల్లోని మూఢ నమ్మకాలకు అద్దం పడుతుంది ఈ పరిస్థితి. అశాస్త్రీయ మైన వైద్యుడు పరమానందం పంతులు దగ్గర వైద్యం చేయించుకోవడం కూడా ప్రమాదమే. ప్రజలందరూ త్వరగా జ్వరాలు తగ్గి కోలుకోవాలని, గ్రామం సుభిక్షంగా, సురక్షితంగా ఉండాలని గ్రామ పెద్ద మొగిలయ్య అదరూ ఆ నెల 3, 5 శనివారాలలో గోవిందలు పెట్టుకోవాలని ఆదేశించడం ప్రజలంతా ఇండ్లు శుభ్రం చేసుకొని సాయంత్రం నుండి గోవిందలు పెట్టుకోవడం, అందరూ కలిసి ఒక్కొక్క ఇల్లు తిరుగుతూ గోవిందా ... గోవిందా ... అంటూ గోవిందలు పెట్టడం రాయలసీమ జిల్లాల్లో తిరుమలేశుని పూజించే ప్రాధాన్యాన్ని తెలియజేస్తుంది. గోవిందలు పెట్టడానికి నీటికోసం కమ్మాలోల్ల బాయిలోకి దిగి ఒక్కక్కరూ ఒక్కో పెట్టుపై నిల్చోని ఆ లోతైన బావిలో అడుగున ఉన్న నీళ్లను పైకి అందించడం చూస్తే రాయమలసీమ నీటి కరువును చక్కగా అర్థం అవుతుంది అందరూ కలిసి కట్టుగా నీళ్లందించుకోవడం గ్రామ జనం ఐక్యతను చాటుతుంది.

గోవిందలు పెట్టుకున్న రోజు రాత్రి గురప్ప ఆయన స్నేహితులంతా వారింట్లో కూచోని పండగ అనుభవాలు చెప్పుకుంటూ ఉంటే దగ్గర్లో వారాదయ్య పెండ్లాం లచ్చిమి పురిటినొప్పులు పడుతూ మూలగడం వినిపించి అటుగా

వెళ్లడం , వారేమో ఆసుపత్రికి వెళ్లకుండా మంత్రసానిని తీసుకొచ్చి కాన్పు చేసే ప్రయత్నం చేయడం పై పెచ్చు మాకు ఆనుపత్రి అచ్చిరాదనడం, లచ్చిమి అత్త అక్కమ్మకు దేవుడు పూని, పూనకం ఊగుతూ లచ్చిమి ప్రసవించకపోవడం పిల్ల అడ్డం తిరగడానికి కారణం ఆ తిరుమలేశుడని మొక్కు తీర్చకపోవడమేనని చెప్పడం చూస్తే ఆ నాటి గ్రామీణులు మూఢనమ్మకాలు, పూనకాలను ఎంతగా నమ్మేవారో తెలస్తుంది. ఇలాంటి విశ్వాసాల వల్ల ప్రాణాల మీదకి తెచ్చుకోవడం జరుగు తుంది. వైద్యం పైన అవగాహన లేకపోవడం చూడవచ్చు, ఇలాంటి సంఘటనలే బాలింత మరణాలకు శిశు మరణాలకు దారితీస్తాయి, ఆ రోజున రజకుడైన గురప్ప ఇళ్లిళ్లు తిరుగుతూ అందరం గోవిందలు పెట్టుకోవాలని, గ్రామ పెద్ద మొగిలయ్య మాట చెప్పడం, రాత్రికి ఊరంతా తిరిగి ప్రతీ ఇంట్లోంచి పరమాన్నంన, అరిసెలు, పప్పు తెచ్చుకోవడం వంటి హడావుడితో తీరికలేకుండా గడి పాడు గురప్ప, గ్రామాల్లో జ్వరాలు పట్టి పీడిస్తున్న ప్పుడు వైద్యం చేయించుకోకుండా ప్రజలు మూఢ విశ్వాసాలను నమ్మడం, ప్రమాదాలను కొని తెచ్చుకోవడం ఈ ''తిరుమల శనోరాలు'' కథలో చూడవచ్చు.

మా ఊళ్ళో పెద్ద పండగ :

ఈ కథలో సంక్రాంతి పండుగ సంధర్భాన్ని రచయిత చక్కగా వివరించాడు, ఆనాటి పల్లెల్లో ఎక్కువగా మట్టిగోడలో నిర్మించిన యిల్లు, మిద్దెలు, పూరిండ్లు అధికం, సంక్రాంతి పండగ రాయలసీమలో పెద్ద పండుగగా చెప్పవచ్చు ఈ పండుగ 3, 4 రోజులు జరుగు తుంది. ఇందులో ప్రధాన పాత్రదారి అయిన గురప్ప రజకవృత్తిలో భాగంగా పండగ ముందు రోజు నుండే విశ్రాంతిలేకుండా పండుగ పనులలో తలమునకలై ఉన్నాడు, ముందురోజే ఊరంతా బట్టలుతకడం ఇస్త్రీ పెట్టడం తప్పేది కాదు, గ్రామస్తులంతా ఇండ్లకు సున్నాలు వేసుకోవడం ఎర్రమన్నుతో అలుక్కోవడం గోడలపై పట్టీలు వేసుకోవడం, ఇండ్లు పేడతో అలుక్కో వడం వంటివి ముందే చేసుకుంటారు, ఒకప్పక్క చలి మరోపక్క కాల్ని పంటచేలపై, పశువులపై చల్లుకోవడం రాయలజీమ సంప్రదాయం ఈ కథ ఆనాటి సంక్రాంతి సంబరాలను కళ్ళ ముందుంచింది అని చెప్పవచ్చు.

వసంతాలు కథ :

మూరిశెట్టి గోవింద్ గారి కథాసంపుటి ''సాకిరేవు కథలు'' నుండి ఈ వసంతాలు కథను పరిశీలించడం జరిగింది, ఈ కథ రజక కుల వృత్తికి ఆత్మగౌరవాన్ని తెలియజేస్తుంది. పూర్వం సుమారు 100 సం॥రాల కంటే ముందు తెలుగు ప్రాంతాల్లో ముఖ్యంగా రాయలసీమ మాండలికంలో పాత్రలు మాట్లాడుతున్న తీరు ఆ నాటి గ్రామ ప్రజల మధ్య ఉన్న ఆప్యాయత, అనురాగాలను రచయిత చక్కగా వివరించాడు, ఈ కథంతా రజకుడైన గురప్ప తన స్వగీతాన్ని, తన అనుభవాలను మనకు చెబుతున్నట్లుగా కవి వివరించాడు, గురప్ప అనే రజకుడు గ్రామంలో వృత్తి పనిలో బాగా పేరుతెచ్చుకున్నవాడు, తనకు బట్టలు తెల్లగా ఉతికి, ఇస్త్రీ చేయడం అంటే బాగా ఇష్టం, ఎవరైనా సరే బట్టలు బాగా ఇస్త్రీ చేశావని అంటే చాలు గురప్పకు ఆ రోజంతా ఆనందమే తన శ్రమనంతా మరిచిపోతాడు, ''తెల్లారి పొద్దుపుట్టి బారెడిక్కుంటుంది, అమ్మలక్కలు ఊరి ముందర కమ్మాలోళ్ళ బాయిలో కడవల్లో నీళ్ళు తెచ్చుకుంటూ ఉండేవారు అనే గురప్ప మాటలతో కథ ప్రారంభమవు తుంది, కథ మొత్తం రాయలసీమ మాండలికంలో సాగు తుంది, గ్రామీణ జీవనాన్ని ప్రతీబింభించే సామెతలు, జాతియాలు, ఎత్తిపొడుపు మాటలు అనేకం ఉన్నాయి, కథ మొత్తం పెళ్ళి తంతు చుట్టూ సాగుతుంది, గురప్ప రజక వృత్తిలో భాగంగా గ్రామంలోని యాజమాని సంజీవయ్య కూతురు పెళ్ళికి ఏర్పాట్లు చేయడం మొదలు వివాహ అనంతరం కార్యక్రమాల వరకు సంప్రదాయ బద్ధంగా రజకులు చేసే ప్రతీ పనిని తెలియజేస్తుంది ఈ కథ.

ఆనాటి సమాజపు పెళ్ళిల్లలో వియ్యాలవారిని స్వాగతించే సమయంలో భోజనాల సమయంలో బంధు

వర్గాల పరిచయాలు, పరిహాసాలు, పెళ్ళిల్లు ప్రతీ ఘట్టంలో ఇరువర్గాల వారు ఒకరినొకరు ఆట పట్టించడం, మోసపుచ్చుతూ వినోదాన్ని పంచడం వంటి అనుభూతులు ఆనాటి సమాజంలో పెళ్ళిల్లో ఉండే ఆచారాలను, ఆనందాలను కళ్లముందు ఉంచింది ఈ కథ. పెళ్లిల్లో వాడే వస్తువులు, ఆరిమేని కుండలు, సన్నాయిలు, దివిటీలు, కాలినడకన పెళ్ళికి వియ్యాలవారి ఊరికి బయలు దేరడం వెళ్లేదారిలో పాటలు పాడుకుంటూ హాస్యోక్తులు మాట్లాడుకుంటూ నడక ప్రయాణం, పాతకాలపు పెళ్ళి ఆచారాలను వివరించాడు రచయిత రజకులు రోజంతా పనిచేస్తే, వచ్చేది బుక్కెడు అన్నం మాత్రమే అని రజకుల దీన స్థితిని గేలిచేశాడు, సాకిరేవులో బట్టలు సొడుబెట్టడం, ఉతికి గంజిపెట్టడం మొదలు ఇస్త్రీ చేసే వరకు రజకుల వృత్తి నైపుణ్యాన్ని, వృత్తిపట్ల గల గౌరవాన్ని, అంకితభావాన్ని గురప్ప పాత్ర ద్వారా రచయిత చక్కగా వర్ణించాడు. రాయలసీమ పెళ్ళిల్లలోని వంటకాల గురించి, పెళ్ళింట్లో పడుచు కుర్రవాళ్ళ కొంటే చెష్టల గురించి రచయిత కళ్ళకు కట్టినట్లు వివరించారు, పెళ్ళి కొడుకు వారు ఆకు, వక్కా, సున్నం కలిపి తాంబూలం ఇచ్చే బదులు కొంటేగా ఆకు, వక్కతో పాటు, నామం ఉండును, ఆకుపై రాసి ఇచ్చి అమ్మాయి వంక వారిని ఆటపట్టించడం, అమ్మాయి వారింటికి అబ్బావాళ్ళు వెలితే, చాపకింద రాగులు ఏరిసి చాపజారి కింద ఉండేటట్లు చేసి అబ్బాయి వాళ్ళను ఆటపట్టించడం వంటివి ఈ కథలో ఆనాటి పెళ్ళిల్లు ఎంత ఆహ్లాదకరంగా, కన్నుల పండుగా జరిగేనో తెలియజేశాడు రచయిత, చివరగా వీడ్కోలు సమయంలో పసుపు నీళ్ళు ఇరువర్గాలు చల్లుకోవడం దీన్నే 'వసంతాలు' అంటారు, బాగా ఆసక్తికరంగా జరిగింది, అందరి బట్టలు పసుపు రంగుతో తడిసి ముద్దయినాయి.

ఆధారగ్రంథాలు :

1) సాకిరేవు కతలు - మూరిశెట్టి గోవింద్
2) కథాశిల్పం - వల్లంపాటి వెంకటసుబ్బయ్య
3) కథానిక స్వరూప స్వభావాలు - పోరంకి దక్షిణామూర్తి.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (3) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

జ్ఞాన సృష్టిలో మాతృభాష : సాంకేతికత

– డా॥. గట్ల ప్రవీణ్, సహాయ అధ్యాపకులు, భాషాశాస్త్ర విభాగం, ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్,
బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం, వారణాసి.

ప్రస్తుత పత్రం జ్ఞాన సృష్టిలో మాతృభాషల పాత్ర, దానికి సాంకేతికత ఎలా తోడ్పడుతుందో చర్చిస్తుంది. ఈ పత్రంలో హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయంలో అభివృద్ధి చేసిన తెలుగు భాషాపకరణాలు, తెలుగు పదజాలిక, ఇండోవర్డనెట్ ప్రాజెక్టు (పద జాలికలు), భారతీయ భాషల సమాంతర భాషానిధి ప్రాజెక్టుల గురించి చర్చిస్తుంది. ప్రపంచమంచా వ్యాపించి ఉన్న తెలుగు వారందరూ కూడా అంతర్జాలంలో తెలుగుని విరివిగా వాడాలి. మనం కొనుగోలు చేసే ప్రతీ వస్తువు మీద తప్పకుండా తెలుగులో అచ్చు వేయాలని కంపెనీలను ప్రశ్నించాలి. తెలుగులో వస్తువుల పేర్లు అచ్చువేయని కంపెనీలను బహిష్కరించాలి. అలాంటి వాటిని తెలుగు వారు కొనడం మానేయాలి. మాతృభాష లలో జ్ఞాన సృష్టి జరగాలి. దానికి సాంకేతిక తోడ్పడాలి.

ముఖ్యాంశాలు : మాతృభాష, అంతర్జాలం, భాషాకరణాలు, భాషానిధి.

మాతృభాష ప్రాముఖ్యత, మాతృభాషలో జ్ఞాన సృష్టి :

మాతృభాష చిన్నతనంలో ఒక నిర్దిష్టమైన వాతావరణం లో పుట్టి పెరిగి తల్లిదండ్రుల ద్వారా పరిసరాల ద్వారా భాషార్జన చేస్తారు. దానికి ఆధునిక భాషాశాస్త్రంలో భాషార్జన అంటారు. ఇది శిశువు పుట్టినప్పటి నుండి నేర్చుకునే భాష. దానిని ఇంటి భాష, ప్రధాన భాష అని కూడా అంటారు. ఆధునిక భాషాశాస్త్రజ్ఞులు భాషాబోధన లో మాతృభాషని ఎల్1 గా, ద్వితీయ భాషని లేక విదేశీ భాషని ఎల్2 గా వ్యవహరిస్తారు. ఈ ఆధునిక సాంకేతిక యుగం లో ప్రతిరోజు కొన్ని వెయ్యిల లక్షల మిలియన్ల పుటలు అంతర్జాలంలో జ్ఞాన సృష్టి జరుగుతున్నది. ఈ జ్ఞాన సృష్టి వివిధ శాస్త్రాలలో జరుగుతుంది. అవి మానవీయ, సామాజిక, సామాన్య, అంతర్జాల పత్రికలు, బ్లాగులు, సామాజిక మాధ్యమాలు, ఇ-విద్య, ఇ-కామర్స్, దిన వార మాస, త్రైమాసిక, వార్షిక ఇ-పత్రికలు, వికిపీడి యన్లు, బ్లాగరులు, చాట్‌రూమ్స్ మొదలైనవి. అంతేకాక అనువాదం అనేది ఒక పెద్ద మహాసముద్రం లాంటిది.

అంతర్జాలంలో తెలుగు పై పూర్వ పరిశోధన :

ప్రపంచంలో 7,117 భాషలు మాట్లాడుతారని ఎత్న లాంగ్ పెర్కొంది. సంధ్య కీలరీ (2020) చేసిన పరిశోధన లో 2011 నుండి 2021 వరకు భారతదేశం లో భారతీయ, ఆంగ్లము భాషల గణాంకాలు తెలియజేసింది. 2016 లో అంతర్జాల వాడుకరులు 175 మిలియన్లు ఉండగా, 2021 కల్లా 199 మిలియన్లకు పెరిగే అవకాశం ఉందని పెర్కొన్నారు. అలాగే 2016 లో అంతర్జాలంలో భారతీయ భాషల వాడుకరులు 234 మిలియన్లు ఉండగా, 2021 కల్లా 536 మిలియన్లకు చేరుకునే అవకాశం ఉందని పెర్కొన్నారు (జులై 7, 2020). ఉమామహేశ్వర రావు గారు తెలుగు భాష-సంగణనం అనే శీర్షికతో పుస్తకాన్ని 2012 లో ప్రచురించారు. ఈ పుస్తకం లో అంతర్జాలంలో తెలుగు భాషాభివృద్ధి అనే శీర్షికతో మూడవ అధ్యాయంలో తెలుగు అంతర్జాలంలో ఎంత మేరకు ఉందో వివరంగా పెర్కొన్నారు (చూ. ఉమామహేశ్వర రావు, జి., 2012, 20-30 పుటలు). హేమలత (2012), రెహ్మానుద్దీన్ షేక్ (2012), వీవెన్ (2012), సీతాపతిరావు (2012), లక్ష్మణ రావు (2012), ననుమాన స్వామి (2012), సత్య నారాయణ, లక్ష్మణరావు (2012), ఝాన్సీ (2012), రత్నాకర బాబు, విజయభాను (2012), పవన్ కుమార్ (2012), కిషోర్ (2012) మొదలైన వారు పరిశోధన పత్రా లను 2012లో అంతర్జాలంలో తెలుగు అనే శీర్షికతో నిర్వ

హించిన రెండవ అంతర్జాతీయ తెలుగు అంతర్జాల సదస్సులో భాగంగా పత్రాలను ప్రచురించారు. ఈ పరిశోధనలన్నీ కూడా అంతర్జాలంలో తెలుగు విస్తృతిని వివరంగా చర్చిస్తుంది.

తెలుగు భాషోపకరణాలు :

అనువర్తిత భాషాశాస్త్ర మరియు అనువాద అధ్యయనాల కేంద్రం(కాల్ట్), మానవీయ శాస్త్రాల విభాగం, హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం వారు తెలుగు మరియు ఇతర భారతీయ భాషలకు ఉపకరణాలు తయారు. అవి లిపి మార్పిడి, తెలుగు పదవిశ్లేషిణి, తెలుగు పదజనకం, తెలుగు పదనిర్ధారకం, తెలుగు వాక్యవిశ్లేషిణి, తెలుగు పద సత్వ నిరూపకం, తెలుగు సంధి విచ్ఛేదకం, తెలుగు సాంఖ్యిక నిఘంటు శోధకం, తెలుగు యంత్రానువాద వ్యవస్థలు, తెలుగు మాండలిక పరివర్తనాలు, తోపాటు వెబ్ క్రాలర్, శాలోపార్సర్ టూల్స్, బాలవ్యాకరణం, తెలుగు అధివ్యాకరణం మొదలైనవి. ఈ తెలుగు సంగణక పరికరాల గురించి మరింత సమాచారం కోసం తెలుగు భాష - సంగణనం అనే పుస్తకాన్ని చూడగలరు (చూ. ఉమామహేశ్వర రావు, జి. 2012). ఈ పరికారాలు ఆధునిక తెలుగు భాషా బోధనకు ఎంతగానో ఉపయోగపడుతాయి. భారతీయ భాషలకు పదవిజ్ఞాన జాలికలు తయారు చేయడమే ఇండోవర్డ్‌నెట్ ప్రాజెక్టు యొక్క ముఖ్యోద్దేశ్యము. ఈ ప్రాజెక్టు 2000 సంవత్సరం లో మొదట హిందీకి పదజాలిక ఐఐటి బాంబే వారు తయారు చేశారు. హిందీ వర్డ్ నెట్, మినిస్ట్రి ఆఫ్ కమ్యునికేషన్ అండ్ ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజి(టిడిఐఎల్), భారతదేశం, మినిస్ట్రీ ఆఫ్ హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్, భారతదేశం ఆర్థిక సహాయంతో చేశారు. ఈ ప్రాజెక్ట్ పూర్తైన తరువాత దీనిని మరో 18 షెడ్యూల్డ్ భాషలకు పదజాలికలు తయారు చేయడానికి విస్తరించారు. అవి అస్సామీ, బెంగాలీ, బోడో, గుజరాతీ, హిందీ, కన్నడ, కశ్మీరి, కోంకణి, మలయాళం, మైతే (మణిపురి), మరాఠీ, నెపాలీ, ఒరియా, పంజాబీ, సంస్కృతం, తమిళం, తెలుగు, ఉర్దూ మొదలైనవి పదజాలికలు జాతీయస్థాయి లో తయారు చేశారు. తెలుగు పదజాలిక ప్రాజెక్ట్, డిపార్ట్ మెంట్ ఆఫ్ ద్రవీడియన్ అండ్ కంప్యూటేనల్ లింగ్విస్టిక్స్, ద్రవిడ విశ్వవిద్యాలయం, కుప్పం వారు నిర్వహించారు. తెలుగు సిన్‌సెట్ డిక్షనరీలో 'పాఠశాల' అనే నామవాచకానికి పాఠశాల, విద్యాలయం, శిక్షణాలయం, బడి, స్కూలు, మదర్సా అనే నానార్థాలను పెర్కొన్నారు. ఆ ఐదు నానార్థాలకు కూడా సిన్సెట్ ఐడి, భాషాభాగం, నానార్థాలు, అర్థము, తెలుగులో, హిందీలో, ఇంగ్లీషులో ఉదాహరణలు ఇచ్చారు. తెలుగు పదజాలికలో 12,078 నామవాచకాలు, 2795 క్రియలు, 5776 విశేషణాలు, 442 క్రియావిశేషణాలు ఉన్నాయి. ఇందులో నాలుగు భాషాభాగాలు కలిపి 21,091 పదాలు ఉన్నాయి. ఈ తెలుగు పదజాలిక ఐఐటి ముంబయి వారి వెబ్ సైటులో ఉచితంగా అందుబాటులో ఉంది. ఇలాంటి పదజాలికలు పదనత్తాక నిరూపణకు, యంత్రానువాద సందర్భంలో అర్థసంధ్గితను నిరూపించడానికి చాలా బాగా ఉపయోగపడుతుంది. భారతీయ భాషల భాషానిధి (ILCI), డిపార్ట్మెంట్ ఆఫ్ ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీ, భారత ప్రభుత్వం వారి ఆర్థిక సహాయంతో ఆచార్య గిరీశ్ నాథ్ ఝా జవహర్-లాల్ నెహ్రూ యునివర్సిటి, న్యూఢిల్లీ గారి ఆధ్వర్యం లో ప్రాజెక్ట్ కొనసాగింది. ఈ ప్రాజెక్ట్ యొక్క ముఖ్యోద్దేశ్యము సమాంతర భాషానిధులను భారతీయ భాషలకు తయారు చేయడమే. ఈ ప్రాజెక్ట్ లో భాగంగా ఆరోగ్యం, పర్యాటకం, వ్యవసాయం, వినోదం క్షేత్రాలలో సమాంతర భాషానిధులను హిందీ, ఆంగ్లము, పంజాబీ, ఉర్దూ, బెంగాలీ, ఒరియా, మరాఠీ, గుజరాతీ, కోంకణి, తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, అస్సామీ, మణిపురి, నెపాలీ, బోడో మొదలైన భారతీయ భాషలకు తయారు చేశారు. ఈ ప్రాజెక్టు రెండు దశల వారిగా కొనసాగింది . ఈ ప్రాజెక్టు 27,000 నిడివిగల పదాల భారతీయ భాషానిధులని తయారు చేశారు. ఈ ప్రాజెక్టులో భాగంగా హిందీని

మూలభాషగా తీసుకొని ఇతర భారతీయ భాషల్లోకి అనువాదం చేశారు. దీనిని సమాంతర భాషానిధి అంటారు. ఇలాంటి భాషానిధులు భారతీయ భాషల నుండి భారతీయ భాషలకు యంత్రానువాద వ్యవస్థలు, ఇతర భాషానువర్తనాలు తయారు చేయడానికి ఉప యోగపడుతాయి.

తెలుగు వికీపీడియా :

బోస్టన్ నగరంలో సమాచార సాంకేతిక నిపుణుడిగా పనిచేస్తున్న వెన్న నాగార్జున గారు తెలుగు వికీపీడియాని 2003 డిసెంబరు 10న ప్రారంభించారు. తెలుగు వికీ పీడియా (తెవికీ)లో చాలా ఎక్కువ మంది సభ్యులుగా చేరి దీనిని అభివృద్ధి దిశలో నడిపిస్తున్నారు. ఈయన పద్మ అనే పేరుతో లిప్యంతరీకరణ ఉపకరణం తయారు చేసి అందుబాటులోకి తెచ్చారు. వికీపీడియా అనేది స్వేచ్ఛా విజ్ఞాన సర్వస్వము. ఇందులో ఎవరైనా వివిధ భాషల్లో విజ్ఞానాన్ని సృష్టించవచ్చు. ఇందులో పొందుపరిచిన సమాచారాన్ని ఎవరైనా ఎక్కడినుండైనా వాడుకోవచ్చు అంతే కాదు వికీ పేజీలలో అవసరమైన చోట మార్పులు చేర్పులు కూడా చేయవచ్చు. ప్రస్తుతం తెలుగు వికీపీడియాలో 73,802 వ్యాసాలున్నాయి . తెలుగు వికీ పీడియా గురించి కొన్ని వాస్తవాలు ఇలా ఉన్నాయి. నేటి వరకు తెలుగు వికీపీడియాలో 2,96,013 పేజీలు, 73,802 వ్యాసాలు, 15,787 దస్త్రాలు, 29,89,49 సంపాదకులు, 1,09,013 వాడుకరులు, 197 నమోదైన వాడుకరులు, 3,48,10,339 పదాల నిడివి కలదు (24 నవంబరు 2021). మెటా-వికీ, కామన్స్, విక్షనరీ, వికీబుక్స్, వికీకోట్, వికీసోర్స్ మొదలైనవి తెలుగు వికీపీడియా సోదర ప్రాజెక్టులు. వికీపీడియా విజ్ఞాన సర్వస్వం అస్సామీ, బోడో, భోజ్పురి, బెంగాలీ, మణిపురి, డోగ్రీ, కోంకణి, గుజరాతీ, హిందీ, కన్నడం, కశ్మీరీ, మైథిలీ, మలయాళం, మరాఠీ, నేపాలీ, ఒడియా, పంజాబి, పాళీ, సంస్కృతం, సంతాలీ, సింధి, తమిళం, ఉర్దూ, ఆంగ్లము, మొదలైన భాషల్లో అందుబాటులో ఉంది.

మన్ కీ బాత్ :

మన్ కీ బాత్ అనేది భారతీయ రేడియో ప్రోగ్రాము. ఈ కార్యక్రమం ఆల్ ఇండియా రేడియో(ఎర్), డిడి న్యూస్, డిడి నెషనల్ లో ప్రత్యక్ష ప్రసారమవుతుంది. ''మన్ కి బాత్'' అను కార్యక్రమాన్ని మన గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్నారు. ప్రతి నెల భారతీయ పౌరులను ఉద్దేశించి గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు మాట్లాడుతారు. మొదటి సారి మన్ కీ బాత్ విజయదశమి సందర్భంగా 2014 అక్టోబరు, 3న మొదలు పెట్టారు. ఇప్పటి వరకు ఎనభై మూడు పైగా ఎపిసోడులు పూర్తి అయ్యాయి. ఈ కార్యక్రమం యొక్క ముఖ్యోద్దేశ్యము దేశ సామాన్య ప్రజలతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు వారి ఆలోచనలను పంచుకోడానికి ఈ వేదిక ఎర్పాటు చేశారు. ప్రధాన మంత్రి మాటలు దూరంగా నివసిస్తున్న గ్రామీణ ప్రాంతాలకు కూడా చేరాలన్నది ఈ కార్యక్రమం యొక్క ముఖ్యోద్దేశ్యము. అందుకే రెడియోని ఎంతచుకున్నారు. ప్రధానమంత్రి గారు ముఖ్యంగా మన్ కీ బాత్ కార్యక్రమం హిందీ లో జాతిని ఉద్దేశించి మాట్లాడుతారు. అయితే గ్రామీణ భారతీయులందరికీ హిందీ రాదు కాబట్టి హిందీయేతర ప్రాంతాలకు కూడా వారి సందేశం చేరాలన్న ముఖ్యోద్దేశ్యముతో ఇతర భారతీయ భాషలల్లో కూడా అందుబాటులో ఉంది. అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, పంజాబీ, మణిపురి, మరాఠీ, మలయాళం, తెలుగు, తమిళం, కన్నడ, ఒరియా, ఉర్దూ, ఆంగ్లము మొదలైన భాషల్లోకి తర్జమా చేసి రెడియో ద్వారా ప్రసారం చేస్తున్నారు. ఈ కార్యక్రమం ప్రాంతీయ మాండలికాలలో కూడా అందుబాటులో ఉంది. పైన పెర్కొన్న అన్ని భాషలలో మన్ కీ బాత్ అందుబాటులో ఉంది. ఇలాంటి సమాంతర పాఠనిధులు భాషోపకరణాలు తయారు చేయడానికి ఉపకరిస్తాయి. మన్ కీ బాత్ హిందీ, అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మణిపురి, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళము,

తెలుగు మొదలైన భారతీయ భాషలతోపాటు, ఆంగ్లములో కూడా అందుబాటులో ఉంది. ఈ రెండు వెబ్సైట్ల ద్వారా www.pmindia.gov.in మరియు www.narendramodi.in మన్ కీ బాత్ ఎపిసోడ్స్ ఉచితంగా పాఠ రూపంలో అందుబాటులో ఉన్నాయి.

ముగింపు :

ప్రతీ రోజు జ్ఞాన సృష్టి తెలుగులో జరుగుతుంది. కానీ అతి తక్కువ తెలుగు వాడుకరులు అంతర్జాలం లో తెలుగులో రాస్తున్నారు. ఆంగ్లముతో పోలిస్తే మనం చాలా వెనకబడి ఉన్నామనిపిస్తుంది. తెలుగు వారందరూ అంతర్జాలం లో విరివిగా తెలుగులో రాయడం మొదలు పెట్టకపోతే సాంకేతికంగా మన మాతృభాష వెనుకబడి పోయినట్లే అవుతుంది. ఉత్పత్తి దారులు తయారు చేసే వస్తువుల మీద మన మాతృభాషలో వస్తువు పేరు, ఉత్పత్తిదారుడి పేరు, వస్తువు ఉపయోగించడానికి సూచించే సూచనలు మొదలైనవి మన మాతృభాషలోనే ఉండాలి. అలా అచ్చువేయని పక్షంలో తెలుగు వినియోగ దారులు ఆ కంపేనీలను బహిష్కరించాలి. తెలుగు వినియోగదారులు అలాంటి కంపెనీలను ప్రశ్నించడం మొదలుపెట్టాలి. మనం మనవైపు నుండి ప్రశ్నించడం మొదలు పెట్టకపోతే మనం మనతో పాటు మాతృభాష కూడా వెనుకపడిపోయినట్టే కాబట్టి బిగ్ బాస్కెట్, ఫ్లిప్ కార్ట్, అమెజాన్, ఇకార్ట్, ట్రావిగో, పేటిఎం, గోఇబిబో, బుక్ మై షో, మేక్ మై ట్రిప్ మొదలైన వెబ్సైట్లు మనం మన దైనందిన జీవితాల్లో వివిధ అవసరాలకు వాడుతూనే ఉన్నాం. కానీ మనం ఎప్పుడు కూడా ఈ అనువర్తనాలు మన మాతృభాషలో ఎందుకు లేవు అన్న ఆలోచన మనకు ఎప్పుడు కలగలేదు. అందుకే మన మాతృభాష సాంకేతికంగా వెనుకబడిపోయింది. ప్రపంచమంతా వ్యాపించి ఉన్న తెలుగు వాళ్ళందరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలి. వారి వారి రచనలను, రాతప్రతులను యూనికోడ్ లోనే రాయాలి. అవనింటిని కూడా చదువు కోవడానికి అంతర్జాలంలో అందుబాటులో ఉంచాలి. అప్పుడే మన మాతృభాషైన తెలుగు అంతర్జాలంలో విశ్వవ్యాప్తంగా కనపడుతుంది వినపడుతుంది. అప్పుడే మన తెలుగు దేదీప్యమానంగా వెలుగుతుంది. అప్పుడే మనందరం తెలుగులో వెలుగును చూడగలము. వెలిగే తెలుగుని కూడా తీసుకరాగలము. సాంకేతికంగా అభివృద్ధి చెందిని భాషలు భవిష్యత్తులో నిలదొక్కుకోవడం కష్టమే అని యునెస్కో, భాషానిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఉపయుక్త గ్రంధసూచి :

1. ఉమామహేశ్వరా రావు, జి. 2012. తెలుగు భాష - సంగణనం. హైదరాబాదు: పి.ఎస్.టి.యు.
2. ఉమామహేశ్వరా రావు, జి. వి. ఘ్రీ. (సం.) 2012. అంతర్జాలంలో తెలుగు. రెండవ అంతర్జాతీయ తెలుగు అంతర్జాల సదస్సులో సమర్పించిన పరిశోధన పత్రాల సంకలనం. హైదరాబాదు: సమాచార సాంకేతిక శాఖ, ఆంధ్రపదేశ్ ప్రభుత్వం.
3. హేమలత, పుట్ల. 2015. అంతర్జాలంలో తెలుగు సాహిత్యం. రాజమండ్రి : మానస ఢ మనోజ్ఞ ప్రచురణలు.
4. లక్ష్మణరావు, పి.వి. 2015. అంతర్జాలంలో తెలుగు (పరిశోధన వ్యాస సంకలనం). విజయవాడ: మల్లెతీగ పబ్లీషర్స్.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (3) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

పాల్కురికి సోమన సాహితీ సేవ

– డా॥. ఎం. మునిరత్నం, తెలుగు శాఖాధ్యక్షులు, సర్ త్యాగరాయ కళశాల, చెన్నై, తమిళనాడు.

తెలుగు తోటలో మొదటి కోకిల కంఠమెత్తి, తెలుగు వాళ్ళకోసం, తెలుగు ఛందస్సులో పాటలు పాడింది. ఆ కోకిల పేరు పాల్కురికి సోమనాథుడు, అతడు పాడిన ఛందస్సు పేరు ద్విపద. తెలుగు జాతి అతనికిచ్చిన దివ్యాయుధం ద్విపద. తెలుగు జాతికి అతడిచ్చిన గొప్పకానుక కూడా ద్విపదే. పాల్కురికి సోమనాథుడు పుట్టకపోతే పాడుకొనేందుకు తెలుగు వాళ్ళకే చంధస్సూ ఇంత రాణించేది కాదేమో! ప్రజల కోసం అతడు పుట్టాడు. ప్రజలే అతనిని అమర కవిని చేశారని శ్రీ ఆరుద్ర పాల్కురికి సోమనాథ కవి తెలుగు సాహిత్యానికి చేసిన సేవను కొనియాడారు.

వీరశైవ వాఙ్మయానికి మల్లికార్జున పండితారాధ్యుడు బ్రహ్మవంటి వాడైతే, పాల్కురికి సోమనాథుడు విష్ణువు వంటివాడు. ఇతడు ఉద్భవించి పండితుల సమాధాన పరచే నిమిత్తం సోమనాథభాష్య, రుద్రభాష్యాదులను, సామాన్య ప్రజల ఆదరణకై బసవ పురాణ పండితారాధ్య చరిత్రలను రచించి, విదేశీయులలో కూడా ప్రచారం సాగుటకై కర్ణాటక భాషలో కూడా గ్రంథ రచన చేశాడు. ఈ విధంగా వాఙ్మయ రూపాన వీరశైవ మతానికి నిరుపమానమైన సేవచేసి తన మతానికి ప్రచారం విశేషంగా చేసి ఆ మతం శాశ్వతంగా ఉండేటట్లు చేశాడు.

పాల్కురికి సోమనను వీరశైవులు బసవన, పండితారాధ్యులతో పాటు గురు పీఠంగా గ్రహించి, భృంగి అవతారమని భావించారు. శ్రీనాథ, పోతన, దూర్జటి వంటి మహాకవులు సోమనను అనుకరించారు. ఇంచుమించు ద్విపద కవులందరూ సోమన ప్రభావానికి లోనైనవారే. ఈయన రచించిన ఆంధ్రకావ్యాలు సంస్కృత, కర్ణాటక భాషలలోకి అనువాదం చేయబడ్డాయి. ఇటువంటి గౌరవానికి నోచుకున్న మొదటి తెలుగు కవి ఇతడే.

వైదుష్యం :

సోమన విద్వత్కవి, వీరశైవ లోకానికి ఇతడు ప్రతిష్ట, గొప్ప ప్రతిభావంతుడు. వీరశైవ వాఙ్మయ అంతా ఇతని రచనలపైనే ఆధారపడి ఉన్నది. తెలుగు వాఙ్మయంలోని భాష, భావం, రూపం మొదలైన ప్రతి విషయంలోనూ కొత్తమార్గాన్ని అనుసరించి సోమన తన ప్రతిభను లోకానికి చాటాడు. వివిధ భాషలను అభ్యసించి, వాటిలో గల సౌకర్యాన్ని, గుర్తించి కావ్య రచనకు ఉపయోగించుకొన్నాడు. వైదిక మతాన్ని ఎదుర్కొనటానికి సోమన చతుర్వేద సార, అనుభవసార, రుద్రభాష్య, బసవపురాణ, పండితారాధ్య చరిత్ర, వృషాధిపశతక, బసవరగడ, బసవోదాహరణాదులను రచించి వీరశైవ మతానికి ప్రతిష్ట చేకూర్చాడు. శివభక్తుల కథలను బసవపురాణ, పండితారాధ్యుల చరిత్రలలో ఉపయోగించుకొని ఆ భక్తులను అమరులను చేశాడు.

జైన, బౌద్ధ మతాలు దేశ భాషలలో సులభశైలిలో ప్రచారం చేయటం చేతనే ప్రజాదారణ పొందాయనే పరమ రహస్యాన్ని గ్రహించి తన కావ్యాలను దేశీయ పద్ధతిలో దేశీచ్ఛందమైన ద్విపదలో జానుతెనుగులో అందరికి సులభంగా అర్థమయ్యేటట్లు రాసాడు.

"సత్కృతియవ నూత్న సంగతివరు
దొమ్మిది రసములు దులుకాడు దాని
యిమ్మిడి వర్ణలెసగంగ ద్విగుణ
మగునలంకారంబు అసరారుదాని
ద్విగుణార్థభావముల్ దీటుకొనంగ
దేట తెనుంగున ద్విపద రచింతు
అరూఢ గద్యపద్యాది ప్రబంధ
పూరిత సంస్కృత భూయిష్టరచన
మామగ సర్వ సామాన్యంబుగామి
జానుతెలుగు విశేషము ప్రసన్నతకు"

అని సోమన ప్రజల భాషలో కావ్యం రాయదలచు కొన్నట్లు కంఠోక్తిగా చెప్పాడు.

వీరశైవమత మూలపురుషులైన బసవ పండితా రాధ్యులనే నాయకులను చేసి వారికి దైవత్వాన్ని ఆరోపించి, వారి చరిత్రలను కావ్యరూపంలో రచించి సోమన వీర శైవ మతానికి, తెలుగు సాహిత్యానికి ఎంతో మేలుచేశాడు. బ్రాహ్మణ మత వాఙ్మయానికి వేదవ్యాసుడు ఎటువంటివాడో వీరశైవ వాఙ్మయానికి సోమన అటువంటి వాడని శ్రీ శిష్టా రామకృష్ణశాస్త్రి చెప్పారు.

కులం :

సోమన ఆరాధ్య బ్రాహ్మణుడని కొందరు పండితులు, జంగమ కులస్థుడని మరికొంతమంది తలచారు. అతడు ఏ కులంలో పుట్టినా కులాల కట్టుబాట్లను చేధించి వీరశైవాన్ని అనుసరించాడు. కాబట్టి అతడి కులాన్ని గురించి విశ్లేషణ చేయనక్కర్లేదు.

గురువులు :

గురువులను దైవంగా భావించటం శైవ సంప్రదాయా లకు ఆనవాయితి. సోమన శివదీక్ష నొసగిన గురువు 'గురులింగార్యుడు, కవితా గురువు కరస్థలి విశ్వనాథుడు, మరొక గురువు కట్టకూరి పోతిదేవర.

నివాస స్థలం :

పాల్కురికి సోమన వరంగల్‌కు దగ్గరలో ఉన్న పాల్కురికి (పాలకుర్తి అని వ్యవహారిక పేరు). ఇది పోతన జన్మించిన బమ్మెర గ్రామానికి రెండు మైళ్ళు దూరంలో ఉంది. చిలుకూరి నారాయణరావు గారు పాల్కురికి సోమన కర్ణాట దేశమున గల "హొల్కురికి"లో జన్మిం చాడని తలచారు. కాని పండితులలో సోమన వరంగల్‌కు సమీపంలో ఉన్న పాల్కురికివాడనే అభిప్రాయమే అధికంగా ఉంది.

సోమనాథుని పాండిత్య పామరమున పూర్వము, సమానము, సర్వతోముఖమునై ఇతడు సర్వజ్ఞుడుగా గనిపించుచున్నాడు. (ఆంధ్ర వాఙ్మయ చరిత్ర సర్వస్వము) అయినా అతడు తన పాండిత్యపు బరువును ప్రజలపై మోపక, వారికి మిక్కిలి సన్నిహితమైన భాషలో, ఛందస్సులో రచన చేశాడు. "తెలుగు మాటలనంగ వలదు వేదముల కొలదియజూడుడిలనెట్టులనిన" (బసవ పురాణము) అని తెలుగు భాషను ఎంతో గొప్పగా గౌరవిం చాడు సోమన.

సోమన తన కాలంలో ప్రచారంలో ఉన్న తెలుగు భాషను తన కవితలో సంవృద్ధిగా వాడాడు. అది తెలుగు నిఘంటువులాగా చాలా వరకు ఎక్కకపోవటం నిఘంటు కారుల పరిశీలన లోపం కాని కవి తప్పులేదు.

వీరశైవ మతం తప్ప తక్కిన దర్శనాలు, మతాలు క్షుద్రములని ఎలుగెత్తి చాటటం వలన సోమన తన కవితను శైవేతరులు సరిగా ఆదరించలేదు. తరువాత కవులైన శ్రీనాథ, పోతనలు పూర్వకవి స్తుతిలో ఇతనిని ప్రస్తావించలేదు. మొత్తం మీద తెలుగు దేశపు పొరుగు దేశపు అచ్చపు దేశీయ కథలలో తెలుగు కవిత్వానికే కొత్తరూపు తెచ్చాడు సోమనాథుడు.

ఆధార గ్రంథాలు :

1. ఆరుయుగాల ఆంధ్ర కవిత - శ్రీ ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి
2. ఆంధ్ర వాఙ్మయ చరిత్ర సర్వస్వము - శిష్టా రామకృష్ణశాస్త్రి
3. సమగ్ర ఆంధ్ర సాహిత్యం - ఆరుద్ర
4. తెలుగు సాహిత్య చరిత్ర - ద్వానా శాస్త్రి
5. తెలుగు సాహిత్య సమీక్ష - జి. నాగయ్య

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (3) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

భద్రాచలం మన్నెం కతలు – గిరిజన జీవితం – సామాజిక స్పృహ

– డా॥. పెండ్యాల లావణ్య
అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ,
ఆంధ్రా విశ్వవిద్యాలయం, విశాఖపట్టణం.

– డా॥. బూసి వెంకటస్వామి
అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ,
ఆంధ్రా విశ్వవిద్యాలయం, విశాఖపట్టణం.

అంగలకుర్తి విద్యాసాగర్ గారు గిరిజనుల జీవితాన్ని అర్థం చేసుకుని వాళ్ళలో మమేకమై ఎన్నో వాస్తవ అనుభవాల్ని కథల రూపంలో మలిచారు. భద్రాచలంలో సాగర్ గారు ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా పనిచేస్తూ అనుక్షణం వారి కష్టసుఖాల్లో పాలుపంచుకున్నారు. వీరి కథల్లో వాస్తవాన్ని చొప్పించారు. 'భద్రాచలం మన్నెం కతలు' సంపుటిలో మొత్తం కథలు 18 ఉండగా అన్ని కథల్లోను వాస్తవ సంఘటనల్ని చిత్రించారు.

విద్యాసాగర్ వృత్తి రీత్యా ఐఎఎస్ అధికారైనా ప్రవృత్తి రీత్యా సాహిత్యాభిలాషి. వారి రచనలన్నింటిలోనూ సమాజం, బడుగు బలహీనవర్గాల అభివృద్ధికి ఏదో చేయాలన్న తపన కనిపిస్తుంది. ప్రాజెక్ట్ అధికారిగా ఉంటూ గిరిజన ప్రాంతాలు తిరుగుతూ ప్రజల యోగ క్షేమాలు తెలుసుకునేవారు. అనుక్షణం గిరిజనుల సంక్షేమం కోసం తపన పడేవారు. చిన్ననాటినుండే కథలు, కవితలు వ్రాయటం ప్రారంభించారు. వారి అభిరుచికి తగ్గట్టుగా సాగర్ గారికి గిరిజన వాతావరణం అనుకూలించింది. వీరు పుట్టి పెరిగిందంతా అరివేముల గ్రామం. అక్కడి పచ్చని వాతావరణాన్ని ప్రతిరోజు ఆస్వాదిస్తూ కవితలు రాసేవారు. చిన్నతనంలో బడికివెళ్తూ ఉన్న సమయంలో వర్షానికి పూరిగుడిసెలు చెల్లాచెదురై పడిపోయాయి. అదృశ్యం సాగర్ గారిని కదిలించింది. సామాన్యుని జీవితం ఒక కవితా వస్తువుగా మారింది. కవితారూపం సంతరించుకుంది. శోకం నుండి శ్లోకం పుడుతుందనే వాక్యం అక్షరసత్యంగా సాగర్ గారి జీవితంలో చోటుచేసుకుంది.

"ఆగకుందేవాన
నిర్భాగ్య జీవుల కన్నీళ్ళలాగా
ఆగనందేవానా"

ఇలా వర్షాధార కవిత అలవోకగా సాగిపోయింది. సాగర్ గారు మొదటి కవితలోనే ఎంతో సామాజిక స్పృహ, దళితవాదం, పేదల కన్నీళ్ళు, దగాపడ్డ జీవితాలు దర్శనమిస్తాయి. సాగర్ గారు తీరిక దొరికినప్పుడు సాహిత్య పరమైన అంశాలపైన దృష్టి కేంద్రీకరించేవారు. సాగర్ గారు భద్రాచలం ప్రాజెక్ట్ అధికారిగా తాను ఎదుర్కొన్న సంఘటనలను అనుభవాలను అక్షరబద్ధం చేస్తూ 'భద్రాచలం మన్నెంకతలు' రచించారు. అందులో గిరిజనుల అవస్థలు, ఏవిధంగా గిరిజనేతరుల వలన మోసపోతున్నారో అన్ని కోణాలను పరిశీలించి పరిశోధించి పాఠ్య హృదయాల్ని హత్తుకునే విధంగా భద్రాచలం మన్నెం కతలు రచించారు. కవిత్వరూపంలో రాస్తే అది కొంత మందికే అర్థమౌతుంది. అదే కథల రూపంలో రాయడం వలన అందరికి అర్థమై అక్కడి గిరిజనుల సాధక బాధలు మిగిలినవారు తెలుసుకోగలుగుతారని వీరి విశ్వాసం.

'భద్రాచలం మన్నెం కతలు' తర్వాత 'మనిషోకడే విడిగా మనలేడు', కవితా సంపుటి ఇందులో పర్యావరణం, ఆదివాసుల సమాజ హక్కులు, అటవీ సంరక్షణ మొదలగు అంశాలను రచించారు. మనిషి ఉనికి, గుర్తింపు ప్రధానాంశాలుగా వ్రాసిన కవితల సంపుటి 'అసలు సంతకం' ఆడవాళ్ళు ఆదివాసులు, బహుజనులు, దళితులు మొదలగు వర్గాల ప్రజల గుర్తింపు కోసం చేస్తున్న పోరాటాల యొక్క అక్షర రూపమే 'అసలు సంతకం', అందమైన విశాఖపట్టణాన్ని మరొక కోణంలో

చూపించిన కవితా సంపుటి విశాఖా.. విశాఖా.. గ్లోబలైజేషన్‌పై వ్రాసిన కవితా సంపుటి 'నగరానికి వచ్చిన నాగళ్ళు'

సాగర్ గారి రచనలు సమాజంలోని ప్రతి మనిషి యొక్క ఉనికిని తలపిస్తున్నాయి. సమాజంలోని అవక తవకలను క్షుణ్ణంగా అవగతం చేసుకున్నారు. కాబట్టే గిరిజన సమాజంలోని సామాజిక సమస్యల అంచుల వరకు వెళ్ళి వారి జీవనాల్ని, స్థితిగతులను అర్థం చేసు కున్నారు. సాగర్ గారు గిరిజనుల అభివృద్ధికి ఎంతో ప్రయాసపడ్డారు. వారి అభివృద్ధినే లక్ష్యంగా పెట్టు కున్నారు. ఏవిధంగానైన సాగర్ గారి రచనలు సమజా మనుగడకు ఉపయోగపడుతున్నాయి.

ఇటూ కిన్నెరసాని - అటూ కిన్నెరసాని :

గిరిజన ప్రాంతాలలో వర్షాకాలం ప్రారంభమైందంటే గ్రామాల్లోకి వెళ్ళటం చాలా కష్టం. గోదావరికి కోపం వస్తే భద్రాచలంలోని గ్రామాల మీద తన రౌద్రరూపాన్ని ఎలా చూపిస్తుందో వాస్తవ గాధని యథాతథంగా ఇతివృత్తంగా చిత్రించారు.

గోదావరి వరదల కారణంగా జన జీవనం స్తంభించి పోయింది. వరద సహాయక చర్యల నిమిత్తం అన్ని ప్రాంతాలను పర్యవేక్షిస్తూ రచయిత, అధికారక బృందం 'జిప్సీ'లో పాములేరు చేరుకున్నారు. 'జిప్సీ'లో ముందుకు వెళ్ళే ప్రసక్తి లేక రచయిత అధికారిక బృందమంతా కాలినడకన వాగులను దాటుకుంటూ, ఎక్కడ ఎంత లోతుంటుందో తెలియని స్థితి. కాళ్ళతో రోడ్డును తడుముకొంటూ పారపాటున రోడ్డు అనుకొని గుంటలో పడిపోయి మెడలోతు నీళ్ళలో ఈదుకుంటూ ముందకు సాగారు, దారి మధ్య చిరుజల్లులతో ముందకు సాగుతూ చీకటిపడే సమయానికి 'ఉప్పేరు' చేరుకున్నారు. ఉప్పేరు నుండి చూస్తే భూర్గంపాడు, భద్రాచలం ప్రాంతమంతా కన్పిస్తుంది. భూర్గంపాడు వద్ద గోదావరి, కిన్నెరసానితో కలిసి అజేయంగా వరద ప్రవాహం కన్పిస్తుంది. వరద ప్రవాహానికి ముందకు వెళ్ళే ప్రసక్తి లేక శ్రీధరవేలేరుపాడు గ్రామ సర్పంచి వద్ద ఆ రాత్రికి బస చేశారు.

కార్యదీక్షలో ఎదురైన అవరోధాలను అధిగమించి ప్రాణాలను సైతం లెక్కచేయక గిరిజనులకు వరద సాయం అందించారు.

ఈ కథంతా ఆపదలో ఉన్న గిరిజనులకు వరద సహాయ కార్యక్రమాలను అందించడానికి అధికారులు ఎంతగా శ్రమిస్తారో, వరదను సైతం లెక్కచేయక వృత్తిలో ఎదురైన అవరోధాలను అధిగమించి ముందుకు సాగి ప్రాణాలకు తెగించి గిరిజనులకు అండగా నిలిచారు.

రోడ్డు మీద లాంచీ! ఆకాశవాణి నందిగామ!! :

భద్రాచలం గిరిజన ప్రాంతాలకు ఆలవాలం. ఈ ప్రాంతంలో వరదలు రావడం వలన జననష్టం, ప్రాణ నష్టం జరుగుతుంది. వరద సహాయ కార్యక్రమాల్లో రెవెన్యూ శాఖ ఎంత శ్రమ కోర్చి, ప్రాణాల్ని పణంగా పెట్టి ప్రజలకు సేవ చేస్తారో తెలిపే యదార్థ గాధకు అక్షర చిత్రం ఈ కథ.

నిజానికి రోడ్డు మీద లాంచీ! నందిగామాలో ఆకాశ వాణి కేంద్రం ఉంటుందా! ఇక్కడ ఉందనే సమాధానం. ఎలా ! అదే ఈ కథ. వరదొచ్చింది, పెల్లుబికింది, ఊరు వాడ, వాగూవంక, మిన్నూ, మన్ను ఏకం అయితే నడిరోడ్డుపై నీరు నిలిస్తే లాంచీ తిరుగుతుంది. ఎక్కడా సమాచార వ్యవస్థ లేకుంటే అక్కడ హ్యామ్, రేడియో సెట్టు పని చేస్తే అదే ఆకాశవాణి. ఇక్కడ రెండూ వచ్చాయి.

1986వ సంవత్సరంలో గోదావరి వరదల వల్ల కూనవరం ప్రాంతంలో వరద వచ్చి రెండంతస్థుల భవనాల్ని కూడా ముంచేశాయి. రెండంతస్థుల భవనాల మీదగా లాంచీలు వెళ్ళాయి. ఇది ఊహకు అందనిదైనా వాస్తవము కాని వాస్తవం. ఈ ప్రాంతంలో మహీంద్రా జీపుల రచయిత 'హ్యామ్' రేడియో సెట్ ఆపరేటర్ శ్రీనివాస్. ఇంకా ఇతర అధికారులు కూనవరం సమీపం లోని నందిగామ ప్రాంతానికి వెళ్ళారు, దారిలో జీపు

నీళ్ళల్లో ఇరుక్కుపోవడం, నెట్టుకొంటూ ఊరుదాకా చేరటం విచిత్రమైన అనుభూతి. కష్టాల్లోను, బాధల్లోను సాటి మానవున్ని ఆదుకోవాలనే కార్యదీక్ష ఇక్కడ వీళ్ళను పనికి సమాయత్తం చేసింది. నందిగామ చేరుకొని 'హ్యామ్' సెట్ ఆపరేటర్‌గా అనుభవం సంపాదించిన శ్రీనివాస్ రేడియో సెట్ తయారు చేశాడు. వెంటనే విజయవాడ ఆకాశవాణి కలెక్టర్ ఆఫీస్‌కి రేడియో సంకేతాలందాయి. అప్పటికే తప్పిపోయిన నాగయ్య అనే గ్రామస్థుడి ఆచూకి కోసం రేడియోల్లో తెలియచేడం జరిగింది. ఉదయాన్నే 'నాగయ్య' చనిపోయాడనే వార్త భద్రాచలానికి పంపించడం జరిగింది. ఈ బాధతో కార్యక్రమం నందిగామ "లివింగ్ ఫ్రమ్ కూనవరం" అని ముగిసింది.

మనలో మాట :

గిరిజనులకు భూమి ప్రధానమైన ఆస్థి. వ్యవసాయమే వాళ్ళకు అత్యంత ప్రధాన జీవనాధారం. ఈ సూక్ష్మమైన అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ఇద్దరు అధికారుల మధ్య జరిగిన యదార్థ సంఘటనే ఈ కథలోని ప్రధాన ఇతివృత్తం.

గిరిజన సంక్షేమశాఖకు సంచాలకులుగా ఉన్న శాస్త్రి పాల్వంచలోని ఐ.టి.డి.ఏను సందర్శించారు. ప్రాజెక్ట్ అధికారైన రచయితకు శాస్త్రికి సంభాషణలు కలిసాయి. గిరిజనుల శాశ్వత పరిష్కారానికి మార్గం కనిపెట్టాలని రచయిత ఆలోచన చేశాడు. చదువు అన్ని రకాల అవాంతరాలను రూపుమాపుతుందని రచయిత బలమైన విశ్వాసం. అందుకు మెరికల్ లాంటి వాళ్ళను చదివించి ఉపాధ్యాయులుగా చేయాలని ఆలోచన చేసి శాస్త్రి గారి చెవిలో వేశారు. దానికి నిర్ద్వందంగా వద్దని కొట్టిపారేశారు. రచయిత నొచ్చుకున్నారని కొంచెంసేపు తరువాత శాస్త్రి గారే గిరిజనులకు భూమేకదా ఆధారం. భూమికి నీరేకదా ప్రాణం. అలాంటప్పుడు వాళ్ళకు మోటారు పంపుసెట్లు ఉచితంగా ఇస్తారు. పైగా ఎంతకాలమని ఇలా భరిస్తారు. అయితే ఇక్కడ పరిష్కార మార్గం కూడా ఉంది. గిరిజనులు వ్యవసాయం చేసే పద్ధతిలో 'పోడు' వ్యవసాయం ఒకటి. దీని వలన నష్టాలే ఎక్కువగా ఇవి వర్షాధార పంటలు కాబట్టి దీన్నే మోటారు పంపులేసి నీళ్ళందించి వ్యవసాయం చేస్తే పంటలు పుష్కలంగా పండుతాయి. భూమిని, భూమికి నీళ్ళను వాటితోపాటు ఫలసాయాన్ని అందించే మొక్కలను ఇచ్చినట్లయితే గిరిజనుల జీవితం బాగుపడుతుంది. పర్యావరణ సమతుల్యత ఏర్పడుతుంది. గిరిజన జీవితాల్లో వెలుగు పంట పండుతుందన్నారు.

ఈ కథలో గిరిజనుల 'పోడు' వ్యవసాయం దానికి వాళ్ళకు చేయవలసిన సహాయం గురించి వివరించారు. అయితే వాళ్ళకి చదువునింపే ప్రక్రియ ఎందుకు కూడదన్నాడో శాస్త్రి మాటల్లోనే "చదివించి ఉద్యోగం ఇవ్వడం కేవలం ఒక వర్గంలోనే ఆగిపోతే వారి సహజమైన వ్యవసాయం చేస్తూ రాత్రివేళ చదివిస్తే అది రెండు రకాలుగా ఉపయోగపడుతుందని ఇక్కడ శాస్త్రి మాటల్లో మనం ఏకీభవించవచ్చు.

చెట్టుకింద ఆఫీసు :

గిరిజన తెగల్లో వెనుకబడిన తెగ 'కొండరెడ్లు' వీరి అభివృద్ధి నిమిత్తం వారి పరిసరాల్లో ఉపయోగపడే విధంగా ప్రభుత్వ కార్యాలయం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. ఈ సంకల్ప ఇతివృత్తమే చెట్టు కింద ఆఫీసు.

నాగరిక ప్రపంచానికి దూరంగా ఉన్న కొండరెడ్లను అభివృద్ధి పరచాలన్న సంకల్పంతో ప్రభుత్వం తరపున ఒక కార్యాలయాన్ని వారి పరిసరాల్లో ఏర్పాటు చేయాలని రచయిత మిగిలిన సిబ్బంది జీడిగుప్ప వెళ్ళారు. కొండారెడ్డి నాయకుడైన మూర్ల రాజిరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటైంది. కొండరెడ్లు ఆఫీసుల చుట్టూ తిరగడానికి ఇష్టపడరు. అదే ఆఫీసు వాళ్ళ గూడెం మధ్యలోనే ఉంటే వాళ్ళకు శ్రమ తగ్గుతుంది. ప్రభుత్వం మీద గౌరవం పెరుగుతుంది. ఇవన్నీ ఆలోచించిన మీదట రచయిత కొండరెడ్లతో మాట్లాడుతూ ఆఫీసు ఎక్కడ

పెడితే బాగుంటుందన్నప్పుడు "చెంట్టు క్రిందనే ఆఫీసు పెడితే సరిపోతాది కదా!" అన్నారు. నిజానికి ఇది తమాషాగా అన్నా గిరిజనులు వారి జీవితాలు చెట్ల క్రిందనే ఎలా గడిచిపోతున్నాయే చెప్పే మాటల్లో ఇదొకటి. అయితే ఈ మాటే వచ్చిన ఆఫీసులందరికి ప్రేరణ అయింది. అది రెండు నెలల తరువాత అక్కడే ఒక ఆఫీసు ఏర్పాటైంది.

ఈ కథ చెట్టు కింద ఆఫీసు అనే మాట అదేదో ఎద్దేవ (గోల) చేసినట్టు, లేదా తక్కువ చేసినట్టనిపించవచ్చు అని గిరిజన బ్రతుకుల్లో ప్రభుత్వం నూతన కాంతులు వెలిగించాలంటే వాళ్ళతో మమేకం కావాలి. గిరిజన జీవితాలు గౌరవంగా ఎదగాలంటే ప్రభుత్వం అండ దండలు అవసరం. కాగితాలకు పరిమితం కాకుండా ప్రజలతో మమేకమైన ఏ అధికారి అయిన, ప్రభుత్వమైనా వారి జీవితాల్లో వెలుగు నింపినవారౌతారు. ఇక్కడ స్పష్టంగా కన్పించేది అదే. చెట్టు కింద ఆఫీసు పెట్టండి సారూ...! అన్న మాటలో ఎన్ని రకాల అర్థాలున్నాయో వెతికిన కొద్దిగా కన్పిస్తాయి.

వాడు రెడ్డి వచ్చినాడా :

గిరిజనులు తమ అభివృద్ధికి కృషి చేసే అధికారులను ఎంతో ఆత్మీయంగా చూసుకుంటారు. తమ నచ్చు బాటును తెలియజేసే ఇతివృత్తమే 'వాడు రెడ్డి వచ్చినాడా'.

ప్రసాద్‌రెడ్డి కొండరెడ్ల, తరపున ప్రత్యేకాధికారిగా నియమించబడ్డాడు. ప్రసాద్‌రెడ్డి అనునిత్యం కొండరెడ్ల అభివృద్ధికి కృషి చేశాడు. తన హయాంలో కొండరెడ్డి గ్రామాలను వృద్ధిచేసి ఎన్నో సదుపాయాలు కల్పించాడు, కొండరెడ్ల గ్రామాల్లో చింతగండిని ప్రాజెక్ట్ అధికారి ఇంకొంతమంది అధికారులు పర్యవేక్షించారు. అయిఏత చింతగండికి వెళ్ళిన ప్రాజెక్ట్ అధికారైన రచయితను ఎవరు గుర్తించలేదు. మిగిలిన అధికారులు పెద్దదొర వచ్చాడని చెప్పిన "వాడు' మారెడ్డి రాలేదా అని ప్రసాద్‌రెడ్డి కోసం ఎదురు చూశారు. రచయిత మనసులో అమాయక గిరిజనుల మనస్సు ఎంత స్వచ్ఛమైంది. తమకోసం పాటుపడే ఎంత చిన్న అధికారినైన ఆప్యాయంగా ఆత్మీయంగా చూసుకుంటారు. పెద్ద అధికారిముందైన తమ నచ్చుబాటును ధైర్యంగా తెలియజేస్తారు. కొంచెం సేపటి తరువాత ప్రసాద్‌రెడ్డి రాగానే ఎక్కడెక్కడో ఉన్న గ్రామస్థులంతా చుట్టూ చేరారు. ప్రసాద్‌రెడ్డి చింతగండి గ్రామాల్లోని ప్రజలు వాళ్ళ సాధక బాధలను తెలియ జేశాడు. తగు పరిష్కారాలను త్వరగా అందించవలసిందిగా విన్నవించాడు.

ఈ కథలో 'వాడు' అనే పదం ఎంతో ఆత్మీయంగా గౌరవంగా వాడే ప్రయోగం. ఆటవిక జాతుల్లో ఎవరు ఏకొద్ది అభివృద్ధికి పాటుపడిన గ్రామాలకి గ్రామలే తరలివచ్చి వాళ్ళతో ఆత్మీయంగా ఉంటారనేది ఇక్కడ సారాంశం. కొండజాతి గిరిజనులు అసలే పేదలు వాళ్ళకు తిండికి, బట్టకు నాగరికతకు దూరమైన మనుషులు. అయితే ఇక్కడ వాళ్ళకు సాయం చేసిన ప్రభుత్వాధికారి వచ్చినప్పుడు కోడికూర చేసి వడ్డించడం కొసమెరుపు.

కొండకు కట్టెలు మొయ్యమంటారా... సారూ! :

కొండరెడ్లు, కోయలు నాగరిక ప్రపంచానికి దూరంగా దట్టమైన అడవుల్లోను, ఎత్తయిన కొండలపై నివసిస్తు న్నారు. ఇలాంటి వాళ్ళకు బాహ్య ప్రపంచం చూపించి బ్రతుకు తెరువుతోపాటు, బ్రతుకు నేర్పు కూడా చూపించాలన్న ఉద్దేశ్యమే "కొండకు కట్టెలు మొయ్య మంటారా.. సారూ"! ఇతివృత్తం.

కొండరెడ్లు, కోయల ప్రధాన జీవన వృత్తి బుట్టలల్లడం, కొండలపై ఉండే వెదురు పుల్లలను సేకరించడంలో కొండరెడ్లు, కోయలు అడ్డదిడ్డంగా వెదురును కొట్టడం వలన వెదురు చెట్లు త్వరగా తరిగిపోతాయని ఫారెస్టు అధికారులు వెదురు కొట్టడాన్ని నిషేధించారు. అయితే గిరిజనులకు ఈ విషయం రుచించలేదు. ఎందుకంటే కోయలు, కొండరెడ్లు కొండలపైనే ఉండటంతో ప్రక్కనే ఉన్న వెదురును కొట్టుకొని బుట్టలు అల్లి సంతల్లో అమ్మి తమకు కావల్సిన నిత్యావసర సరుకులను తెచ్చుకొనేవారు.

ఫారెస్టు డిపోల నుంచి తీసుకొమ్మని సలహా ఇచ్చింది. దీనితో కొండరెడ్లు, కోయ తెగల నాయకురాలు చంద్రమ్మ కొండకు కట్టెలు మొయ్యమంటారా.. సారూ! అంటూ అధికారులను ఆలోచింపచేసేలా ప్రశ్నించింది. చంద్రమ్మ కూటూరు సర్పంచ్ కూతురు. చంద్రమ్మ వాదనతో ఏకీభవించిన అధికారులు కొండకు కట్టెలు మొయ్యడం అర్ధరహితంగా భావించి కొండరెడ్లు తమ పరివాహక ప్రాంతాలలోని వెదురుకొట్టుకోవచ్చన్నారు.

చంద్రమ్మ ప్రశ్న గిరిజన సీమల్లో 'ఫారం' ఏర్పాటుకు అంకురార్పణ అయింది. ఎంతోమంది నిరుద్యోగుల జీవనభృతికి దోహదపడింది. కొండరెడ్లు, కోయల ఉపాధి నిమిత్తం అడవిలో శిక్షణా శిబిరాన్ని ఏర్పాటుచేసి యువ గిరిజన దంపతులను వ్యవసాయ రంగంలోని అధునాతన పద్ధతులను నేర్పించడం, నాయకత్వ లక్షణాలను ప్రబోధించడం ప్రధానాంశాలుగా నేర్పించేవారు. తరువాతి కాలంలో ప్రభుత్వానికి ప్రతినిధులుగా తయారౌతారనే ఉద్దేశ్యంతో కార్యరూపం దాల్చారు. 'పోడు' కొట్టడం వలన నష్టాలు చెప్పడం, వెదురు బొంగులు ఏ విధంగా కొట్టాలి అనే అంశాలను కూడా వివరించి చెప్పేవారు. గిరిజనులకు చదువులేదన్న మాటేకాని వారు జీవితానికి సరిపడ జ్ఞానాన్ని చదివేశారు. వీరు పలికే ఒక్కొక్కమాట జీవిత సత్యాన్ని తలపిస్తుంది.

ఇద్దరుండాల... సారూ :

గిరిజనుల నమ్మకాలు వేరు, వారి ఆచార వ్యవహారాలు వేరు, వారి నమ్మకాలను మన నమ్మకాలతో, వారి ఆచారాలను మన ఆచారాలతో పోల్చడం సరికాదు. ఇద్దరు భార్యలుండడం తప్పుకాదు సరికదా అవసరమని నమ్ముతారు గిరిజనులు. ఇద్దరు భార్యల ఇతివృత్తమే 'ఇద్దరుండాల.... సారూ!'

గిరిజనుల ప్రధాన సమస్య నిరుద్యోగం, నిరుద్యోగ పరిష్కార నిమిత్తం ఐ.టి.డి.ఎ వారు 72 ఎకరాల్లో పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహించింది. గిరిజనులు సతీ సమేతంగా పనిచేసే విధంగా ప్రణాళికను తయారుచేసి ప్రారంభించారు. ఈ శిక్షణలో భాగంగా ప్రతి ఒక గిరిజన కుటుంబానికి రెండున్నర ఎకరాల భూమిని ఇచ్చి సాగు చేసే విధంగా వ్యవసాయ రంగంలోని అధునాతన పద్ధతులను తెలియజేసేవారు. శిక్షణా శిబిరాన్ని రచయిత సందర్శించారు. సంబంధిత అధికారి గిరిజన దంపతుల్ని వరుసగా కూర్చోబెట్టారు. ఒక యువకుడు మాత్రం ఇద్దరు స్త్రీల మధ్య కూర్చున్నాడు. దానికి రచయిత యువకుడితో నీ భార్య పేరేంటన్నారు. వెంటనే అతడు పెద్దదానిదా, చిన్నదానిదా అని ఎదురు ప్రశ్నించాడు. రచయిత ఇద్దరు భార్యలున్నారా అంటూ సంధిగ్ధాన్ని వ్యక్తం చేశాడు. అవును సారూ! వేటకు వెళ్ళినప్పుడు ఒకతి తోడుగా ఉంటే, ఇంకొకతి ఇంటిని, పిల్లల్ని చూసుకుంటుందని ధైర్యంగా చెప్పాడు. అతని సమాధానానికి రచయిత ఏమనాలో తెలియక మౌనంగా చిరునవ్వు నవ్వుకుంటూ "మనిషిని మనిషి వంచించనంత వరకూ, మనిషిని మనిషి హింసించనంత వరకు ఏ ఆచారమూ! ఏ నమ్మికా తప్పుకాదు! ఒక జాతి నమ్మకాలు, ఆచారాలు తప్పు, ఒప్పు అని చెప్పడానికి వీలులేదు. అయినా ఈ సంప్రదాయం తప్పు, ఆ ఆచారం ఒప్పు అని చెప్పడానికి మనం ఎవరమంటూ వెళ్ళిపోయాడు.

గిరిజన సమాజంలో బహు భార్యత్వం సర్వసాధారణం ఒక్కొక్కరికి ఇద్దరు లేదా ముగ్గురు భార్యలుండటం సంప్రదాయంగా భావిస్తారు. అది మన నాగరిక ప్రపంచానికి తప్పుగా తోస్తుంది. మనుషులు పుట్టాకే సంప్రదాయాలు పుట్టాయి కాని, సంప్రదాయాలు పుట్టాక మనుషులు పుట్టలేదు.

ప్రొఫెసర్ హేమండార్ఫర్ :

గిరిజనులను అభివృద్ధి పథంవైపు నడిపించిన వారిలో స్వదేశీయులతోపాటు, విదేశీయులు కూడా ఉన్నారు. వారిలో ప్రొఫెసర్. హేమండార్ఫర్ గారు తన భార్యతో కలిసి గిరిజనులకు ఎన్నో ఉపయోగకర కార్యక్రమాలను తెలియజేసే ఇతివృత్తమే 'ప్రొఫెసర్ హేమండార్ఫర్'.

'క్రిష్టాఫ్‌వన్ ఫెరర్ హేమండార్ఫ్' ఆస్ట్రియా దేశంలో వియన్నా నగరంలో సంపన్న కుటుంబంలో జన్మించారు. 'లా'లో డిగ్రీ చేసి 'మతం' ప్రత్యేక అధ్యయనంగా అభ్యసించి ఐరోపా ఖండానికి చెందిన మతాలను అధ్యయనం చేయాలని ఆదిమ జాతుల మతాలను పరిశోధనాంశంగా ఎన్నుకున్నారు. అదే సమయంలో 'బెట్టి'ని వివాహం చేసుకొని పరిశోధన నిమిత్తం భారత దేశం వచ్చేశారు. ఆయా ప్రదేశాలను తిరుగుతూ హేమండార్ఫర్ దంపతులు పాల్వంచ చేరుకున్నారు. అక్కడి నుండి నిరంతరం గిరిజనుల శ్రేయస్సుకు తమ వంతు కృషిని అందించారు. సూదిమళ్ళ గ్రామంలో కొండపైన ట్రైనింగ్ స్కూలును ప్రారంభించి గిరిజన పిల్లలకు ఉచిత విద్యను అందించారు. ఒకవైపు తమ పరిశోధనకు సంబంధించిన కార్యక్రమాలను చూసుకుంటూ మరొకవైపు సామాజికంగా గిరిజనుల కొరకు తీవ్రంగా కృషి చేశారు. అలా పాటుపడి రచించిన గ్రంథమే 'ది రెడ్డీస్ ఆఫ్ ది బైసన్ హిల్స్ - ఎస్టడీ ఇన్ ఏ కల్చరేషన్'. హేమండార్ఫర్ భార్య బెట్టి కూడా భర్తతో పాటే అడవులు, కొండలు, గూడాలు, వాగులు, వంకలు దాటుకుంటూ, భర్త అభిరుచే తన అభిరుచిగా భావించి మనసా వాచా కర్మణా సముఖత చూపించింది. అటువంటి హేమండార్ఫర్ 50 ఏళ్ళ తరువాత తిరిగి తాను అభివృద్ధి పరిచిన గ్రామాలను చూడాలని వచ్చి ఎక్కడ అభివృద్ధి జరగక పోవడం చూసి కలత చెందారు. భార్యతో కలిసి తిరిగిన ప్రదేశాలను, ఎదుర్కొన్న సమస్యలను కష్టాలను సుఖాలను గుర్తు చేసుకుంటూ ఇన్నేళ్ళ తరువాత తన రోజుల నాటి వ్యక్తులను చూడగలిగినందుకు ఆయన కళ్ళలో ఉబికిన ఆనంద బాష్పాలు, ఇప్పుడు తనతోలేని బెట్టి జ్ఞాపకాలతో విషాదాశ్రువులుగా మారి అంతలోనే కళ్ళలో ఇంకిపోయాయి.

భూమికోసం :

భూమి పోతుందని తెలిసినా భూమిని వదిలి పెట్టుకోలేకపోవడం దానికోసం ప్రాకులాడ్డం గిరిజనుడి రక్తంలోనే ఉంది. భూమి సమస్యను ఇతివృత్తంగా మలచిన కథే 'భూమికోసం'.

గిరిజన సీమల్లో ఉండే మొత్తం సేద్యపు భూమిలో యాభై శాతం భూమి గిరిజనేతరుల చేతుల్లో ఉంది. వారసత్వంగా గిరిజనులకు సంక్రమించిన భూమిని గిరిజనేతరులు పలు మార్గాల్లో ఆక్రమించుకుంటున్నారు. గిరిజన సీమల్లోనే పరిశ్రమలు వస్తాయి. వాటివల్ల గిరిజనుడికి భూమిపోతుందే తప్ప ఒరిగేదేమీ లేదు. సొంత భూమిలోనే కూలీవాడిగా పనిచేస్తూ తన భూమే కదా అని ఆనందిస్తాడు. భూమి పోగొట్టుకున్న వారిలో మల్లమ్మ కూడా ఒకతి. రచయిత మల్లమ్మను భూమి పోయిన కారణాలు తెలుసుకుంటూ అసలు భూమి సమస్య ఎలా ఏర్పడిందన్న వివరాలను మల్లమ్మ నుండి తెలుసుకోవడానికి సమావేశం ఏర్పరించాడు. మల్లమ్మ నుండి తెలుసుకోవడానికి సమావేశం ఏర్పరిచాడు. మల్లమ్మ తన గోడును విన్నవిస్తూ అప్పుడు అధికారంలో ఉన్న అధికారులు ఊరు బాగు చేయించాలని, నీళ్ళ యద్ధడి బాగా ఉండడం వలన నీళ్ల బావులు తవ్వించాలని, పక్కా ఇల్లు నిర్మిస్తామని మమ్మల్ని నమ్మించి మా భూములన్నీ వేలి ముద్రలు వేయించి మరి తీసుకొన్నారు. ఎన్ని సంవత్సరాలైన అభివృద్ధి జరగలేదు, అడిగే దిక్కు లేక మౌనంగా ఉండిపోయామని వాపోయింది. పేదవాడికున్న కాస్త భూమి ఎప్పుడు పోయినా, ఎలా పోయినా పోయే పద్ధతి మాత్రం ఒక్కటే. ప్రభుత్వాధికారులు అప్పటి అధికారం కోసం చేసిన వాగ్దానాలను నెరవేర్చక పోగా గిరిజనులను నమ్మించి మోసం చేసి వాళ్ళ భూముల్ని అన్యాయంగా తీసుకున్నారు. ఎన్ని మోసాలు చేసిన అమాయక గిరిజనులు మళ్ళీమళ్ళీ వారినే నమ్ముతుంటారు. ప్రభుత్వాధికారులకి ఎదురు తిరిగే ధైర్యంలేక తమ బాధను కడుపులోనే దాచుకుంటారు. వీరి అమాయకత్వానికి సమాధానం లేదనిపిస్తుంది. రచయిత ఎక్కడైన పరిష్కారం దొరుకుతుందేమోనని ఆలో

చించాలనుకున్న తరుణంలో సమాధానం దొరకలేదు కాని పాల్వంచ నుంచి బదిలీ అయ్యారు.

శాపలు దాగితే సెరువెండుద్దా... సారూ? :

గిరిజనాభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో పథకాలు రూపొందించింది. అలా ఏర్పాటు చేసి ఐ.టి.డి.ఎ (ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డవలప్‌మెంట్ ఏజెన్సీ) సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో గిరిజన కోయ స్త్రీలు తమ జీవనానికి కావలసిన జీవనభృతిని గురించి వివరించే ఇతివృత్తమే "శాపలు దాగితే సెరు వెండుద్దా... సారూ?"

పండ్ల తోటల్లో పనిచేసే కోయజాతి స్త్రీలు జీవనభృతి నిమిత్తం ఐ.టి.డి.ఎ అధికారైన రచయితను కలిసి తమ సాధక బాధలను విన్నవించి తమకు 'లోను' ఇప్పించ వలసిందిగా కోరారు. 'లోను' ద్వారా కొంతమందికి గేదెలను, ఇంకొంత మందికి మొక్కలను, మిగిలిన వారికి గొర్రెలకు బదులు మేకల్ని ఇవ్వమన్నారు. అందుకు అధికారి మేకల వలన అడవి త్వరగా తరిగి పోతుందని ఫారెస్టువాళ్ళు మేకల పెంపకాన్ని నిషేధించారన్నారు. అందుకు పున్నమ్మ అనే స్త్రీ బాగా చెప్పావు సారూ! ఫారెస్టోళ్ళు వచ్చిన తర్వాత పుట్టాయా మేకలు తాత ముత్తాతల కాలం నుంచి మేకలు లేవా, అవి అడవిలో మేయడం లేదా, ఇప్పుడు మేకలు తినేదానికి అడవి తరిగిపోతుందంటే చాపలు తాగే నీటికి చెరువు ఎండి పోతుందన్నట్టుందని చక్కని లోకోక్తితో తిప్పికొట్టింది.

వాస్తవాన్ని గమనిస్తే 'చేపలు తాగే నీటి వలన చెఱువు ఎండిపోతుందన్న వాక్యం ఎంత అవాస్తవమో, మేకల వలన అడవి తరిగి పోతుందనేది కూడు అంతే. ఈ వాదనను చదువులేని పున్నమ్మ సుతిమెత్తని మాటలతో గట్టిగా మందలించింది. కొందరు గిరిజనుల మాటలు గమనిస్తే బుద్ధి కుశలతను విద్య అంత ముఖ్యం కాదేమో అనిపిస్తుంది అతి సున్నితమైన విషయం కోయజాతి స్త్రీ ఒక్క మాటలో కొట్టిపారేసింది.

ఆ..... తొమ్మిది నెలలు :

గిరిజన ప్రాంతాలలో తీవ్రమౌతున్న సమస్య నిరుద్యోగం. పాల్వంచ ఐ.టి.డి.ఎ తరపున ప్రభుత్వం 200 ఏకోపాధ్యాయ పాఠశాలలను ఏర్పాటు చేసి ఎంతోమంది గిరిజనులకు ఉద్యోగావకాశాలు కల్పించిన ఇతివృత్తమే "ఆ..... తొమ్మిది నెలలు".

చదువుకున్న ఎంతోమంది నిరుద్యోగ గిరిజన యువకులు ఐ.టి.డి.ఎ కార్యాలయం చుట్టూ ఉద్యోగాల కోసం తిరుగుతున్నారు. ఇటువంటి వారి ఉపాధి నిమిత్తం ఐ.టి.డి.ఎ ప్రాజెక్ట్ అధికారైన రచయిత ప్రణాళికను తయారుచేశారు. అందులో భాగంగా 200 ఏకోపాధ్యాయ పాఠశాలలను తెరిపించి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించారు. దీని ఫలితంగా గిరిజన చిన్నారులను విద్యావంతులుగా తీర్చిదిద్దవచ్చనే తలంపుతో రచయిత రచయిత స్వయంకృషి, దీక్షా పట్టుదలతో పై అధికారులను ఒప్పించి పాఠశాలలను తెరిపించారు.

అదేవిధంగా కొండరెడ్ల అభివృద్ధి నిమిత్తం ప్రత్యేక సెంటరును జీడిగుప్పలో ఉగాది పర్వదినాన ప్రసాద్‌రెడ్డి మండలాధికారిగా నియమించి ప్రారంభించారు. ప్రాజెక్ట్ అధికారిగా పదవిలో ఉన్న తొమ్మిది నెలలు గిరిజనుల అభివృద్ధికి అహర్నిశలు రచయిత శ్రమించారు. వారి కృషి ఫలితంగా గిరిజన చిన్నారులకు సొంత ఊళ్ళోనే చదువు నేర్పించి, నిరాశ నిస్పృహలో మునిగిపోయిన గిరిజన యువకులకు ఉపాధిలో భాగంగా 200 ఏకోపాధ్యాయ పాఠశాలలను ఏర్పాటు చేయటంలో ప్రభుత్వం సఫలీకృతమైందని చెప్పవచ్చు.

కోయకన్నె :

ఒక మోసగాడిని నమ్మి మోసపోయిన కోయకన్నె జీవిత కథ. భార్య బిడ్డలున్న ఆ విషయం దాచిపెట్టి మరొక స్త్రీని నమ్మించి తల్లిని చేసిన వంచితుని చరిత్ర ఇది.

గిరిజన కోయ జాతికి చెందిన స్త్రీ రాజమ్మ, నవ నాగరికతకు చెందిన చదువుకున్న బాలకృష్ణ ఐ.టి.డి.ఎ వారు స్థాపించిన ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయుడిగాను, వార్డనుగాను బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. తనకు

పెళ్లయిన విషయాన్ని దాచి పెట్టి రాజమ్మతో ప్రేమ సరాగాలు సాగించి తల్లిని చేశాడు. గూడెం వారికి ఈ నిజం తెలిసి బాలకృష్ణను పెళ్ళి చేసుకొమ్మని నిలదీశారు. రెండు సంసారాలు మోసే సత్తా తనకు లేదని కావాలంటే రాజమ్మ కూతురి పేర కొంత డబ్బును డిపాజిట్ చేస్తానని ఒప్పుకున్నాడు. అందుకు గూడెం ప్రజలు, రాజమ్మ అందరూ ఒప్పుకోగా రాజమ్మ కూతురి పేరు మీదుగా బ్యాంకులో కొంత డబ్బు డిపాజిట్ చేశాడు.

ఈ విధంగా డబ్బుతో తనకున్న బంధాన్ని, ప్రేమను తెంచుకొని రాజమ్మకు దూరమయ్యాడు. బాధ్యత వదిలించుకున్నాడు. కాని రాజమ్మ భర్త అండలేకుండా కేవలం ఆ కాస్త డబ్బుతో బిడ్డను ఎలా పెంచుతుంది. తండ్రి స్థానాన్ని ఎలా భర్తీ చేస్తుంది. ఎక్కడైనా అన్యాయమై పోయేది స్త్రీయే. చదువుకున్న చదువు లేకున్న, నాగరికులైన గిరిజనులైన ఎవరికైన జరిగే అన్యాయం ఒక్కటే. మగవాడి దౌష్ట్యానికి ఆడది బలి కావడమే స్త్రీకి ఉన్న అమాయకత్వం పోయినవాడు, స్త్రీ అబలకాదు, సబల అని నిరూపించకున్న నాడు మగాడు మోసం చేయడానికి ముందకు రాలేడు. అలాంటి పరిస్థితి ఎప్పుడొస్తుందా! అని రచయిత సమాజాన్ని ప్రశ్నిస్తున్నాడు.

కూసున్న కొమ్మ కొట్టుకుంటామా.... సారూ! :

గిరిజనులు అడవిని నరికి నాశనం చేస్తున్నారని నాగరీకుల అపోహ. తమ బాధలను ఎవరితో చెప్పుకోవాలో తెలియని గిరిజనుల సందేహాల వ్యక్తీకరణే "కూసున్న కొమ్మకొట్టుకుంటామా సారూ!" ఇతివృత్తం.

ప్రభుత్వం అడవులను అభివృద్ధి పరిచే నిమిత్తం మొక్కల పెంపకాన్ని చేపట్టింది. ప్రతి గిరిజన గ్రామంలో మొక్కల పెంపక కార్యక్రమాన్ని ఐ.టి.డి.ఎ ఆధ్వర్యంలో ప్రారంభించారు. నర్సరీల పెంపకాన్ని కోయ యువకులనే ఎంపిక చేసి 40 రోజులు గరిమెళ్ళపాడులో శిక్షణ తీసుకున్నవారు ఎవరి గ్రామాల్లో వాళ్ళు నర్సరీల పెంపకం మొదలుపెట్టారు. ఇవి ఆశించిన దాని కంటే రెట్టింపు ఫలితాన్నిచ్చాయి. అభివృద్ధి పథంలో నడుస్తున్న వసంత వాడను రచయిత సందర్శించారు. కోయలు లెక్కలేనన్ని చెట్లు కొట్టి అడవిని తరిగిపోయేలా చేస్తున్నారు. ఇలా చేయటం వలన భవిష్యత్తులో ఒక్క చెట్టు కూడా మిగలదని నర్సరీ పెంపకందారుడికి అర్థమయ్యేలా చెప్పసాగారు. దానికి నర్సరీ బాగుచేస్తున్న గిరిజనుడు 'మేము అడవిలో పుట్టి పెరిగాము. కూర్చున్న కొమ్మ కొట్టుకునేంతడి వెర్రివాళ్ళంకాదు. ఒక్క కోయలే చెట్లు కొట్టడం లేదు. అసలు నాన్‌ట్రైబ్ (గిరిజనేతరుడు) కొట్టె చెట్లతో పోలిస్తే కోయలు కొట్టె చెట్లు చాలా తక్కువ. ఇన్ని చెక్‌పోస్టులున్న నాన్‌ట్రైబ్ (గిరిజనేతరుడు) లారీలకు లారీలు చెట్లు నరికించి సరఫరా చేస్తున్నాడు. అదే మేము పొట్టకూటికోసం పోడు కొడితే ఫారెస్టు వాళ్ళు కేసులు పెడతారు. ఇక్కడే పుట్టి పెరిగినవాళ్ళు దొంగలుగా మారారు. ఎక్కడి నుండో వచ్చి చెట్లు నరికి, మిల్లులు పెట్టి మొద్దులు చేసి పట్నం తరలించే వాళ్ళు దొరలుగా చలామణి అవుతున్నారు. మాకేమో మొక్కలు పెంచండని చెప్తారు. నాన్‌ట్రైబ్‌కి (గిరిజనేతరుడికి) ఎవరు చెప్తారు సార్ చెట్లు నరకవద్దని అంటూ తన ఆవేదనను వ్యక్తం చేశాడు.

చీకటి మండలం :

గిరిజనుల్లో ఆత్మవిశ్వానం పెంపొందించాలని ప్రభుత్వం ఎన్నో ప్రణాళికలను ప్రవేశ పెడుతున్నది. కానీ అవి ఆశించినంతగా గిరిజనుల అవసరాలను తీర్చలేక పోతున్నాయి. కానీ అవ ఆశించినంతగా గిరిజనుల అవసరాలను తీర్చలేకపోతున్నాయి. గిరిజనేతరుల ప్రాబల్యం వలన గిరిజనులు మోసపోతున్నారు. అమాయక గిరిజనులకి అండగా ఏర్పడ్డ పోరాట దళాలు కోకొల్లలు. అటువంటి పోరాట దళ నాయకుడే 'బాటన్న' బాటన దళంతో రచయిత సాగించిన చర్చంశమే "చీకటి మండలం" ఇతివృత్తం.

రచయిత ప్రాజెక్ట్ అధికారిగా గ్రామాలకి గ్రామాలు తిరుగుతూ ప్రజల యోగక్షేమాలు తెలుసుకొంటూ చెట్టిపల్లి చేరుకున్నారు. అక్కడ ఆశ్రమ పాఠశాలను పరిశీలిస్తుండగా

పోరాట దళానికి చెందిన బాటన్న రచయితను కలిశాడు. ముందే రచయిత బాటన్న గురించిన విషయాలు తెలుసు కోవడం వలన అతనితో తుపాకి పట్టుకోవడం నేరం కదా ఎందుకు పట్టుకున్నారన్నారు. బాటన్న తుపాకి చేతిలో లేకపోతే పనులు సరిగా సాగవయ్య. అన్యాయానికి విరుద్ధంగా పట్టిన తుపాకిని వదలడానికి మనస్కరించదు. ఈ అమాయక గిరిజనులు కొంతలో కొంతైన ఆనందంగా ఉండగలుగుతున్నారంటే దానికి కారణం తుపాకి అటువంటి తుపాకి పట్టుకోవడం తప్పెలా అవుతుం దన్నాడు. రచయిత అన్యాయం జరిగితే పోలీసులున్నారు, చట్టం అంటూ ఒకటుందన్నారు. బాటన్న నవ్వి పోలీసోళ్ళు సరిగా విదులు నిర్వర్తిస్తే మా లాంటి వాళ్ళు పుట్టకొక్కులాగా ఎందుకు పుట్టుకొస్తారు. న్యాయంగా ఉంటే మా అవసరం ఎవరికి ఉండదు. న్యాయం ఎక్కడ జరుగుతుంది ఎటు చూసిన అన్యాయమే కనిపిస్తుంది. అన్యాయానికి విరుద్ధంగా నా పోరాటం సాగుతుందన్నారు. 'చీకటి మండలం'గా పేరొందిన చెట్టిపల్లి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా జరపాలని ప్రణాళిక లను, తయారు చేసి రాతపూర్వకంగా రచయితకు అంద జేశాడు. చివరిగా బయలుదేరే సమయంలో బాటన్న మీతో ఎందుకు మాట్లాడుతున్నామంటే! చెప్పిన మాట వినే వాళ్ళు, పని చేసేవాళ్ళుంటే మా కష్టాలు చెప్తాము. లేకుంటే దౌర్జన్యమే గతి. అధికారులంతా ఎవరి పనులు వాళ్ళు మంచిగా చేసుకుంటూపోతే తిరుగుబాటుదారులే ఉ ండరంటూ చిరునవ్వుతో వెళ్ళిపోయాడు.

ప్రశ్నల శర్మ గారు :

గిరిజనుల శ్రేయోభిలాషి బి.డి.శర్మ గారు కొండరెడ్ల ఉపాధి నిమిత్తం సూచనలను అందించే ఇతివృత్తమే "ప్రశ్నల శర్మ గారు".

శర్మ గారు ఐ.ఎ.ఎస్ అధికారి. గిరిజనుల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. పదవీ విరమణ చేసిన గిరిజను లకు తమ సేవలను అందించారు. అందులో భాగంగా గిరిజనుల అభివృద్ధికి ఏర్పాటు చేసిన సెమినార్‌లో రచయిత శర్మ గారిని కలిసి పాల్వంచ పరిధిలోని గిరిజన గ్రామాల్ని సందర్శించవలసిందిగా కోరారు. కోరిన విధంగా శర్మ గారు పాల్వంచలోని పూసుకుంట, కటుకూరు గ్రామాలను సందర్శించి గరిమెళ్ళపాడు చేరుకున్నారు. గరిమెళ్ళపాడులో 72 ఎకరాల్లో ఫారం ఏర్పాటు చేయ బడింది. పచ్చని ప్రకృతిని చూసి శర్మగారు ఫారం ఏర్పాటుకు భూమేలా వచ్చిందన్నారు. రచయిత గిరిజనులు సాగుచేయలేని భూముల్ని సేకరించి ఫారంను ఏర్పాటు చేశామన్నారు. దీపం కింద నీడ లాగా గిరిజనుల భూములే స్వాధీనం చేసుకొని అందులోనే కూలీలుగా ఉంటున్నారని ఎవరి భూముల్ని వారికి ఇచ్చేయమని కోరారు. కొండరెడ్లు కోయల నుద్దేశించి వారి ఉపాధి నిమిత్తం వెదురు బుట్టలను సింగరేణి కాలరీస్‌కి అమ్ముకొమ్మని సలహా ఇచ్చారు. ఇలా అమ్మడం వలన గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. గిరిజన యువ దంపతు లకు నాయకత్వ లక్షణాలను ప్రబోధిస్తూ వ్యవసాయ రంగంలోని అధునాతన పద్ధతుల్ని తెలియజేయటం వలన ఎవరి గ్రామాలకి వాళ్ళు నాయకత్వం వహించి ప్రభుత్వానికి ప్రతి నాయకులుగా ఉంటారని చెప్పిన శర్మ గారి సూచనలకు రచయిత ఇంత చక్కని సూచనలను ఎంత సులభంగా తేల్చి చెప్పారు. అందుకే శర్మ గారికి గిరిజనులు సొంతమనిషిగా భావించి ఆరాధిస్తున్నారని మనసులో ఆనందపడ్డారు.

బతకనిస్తారా..... సారూ? :

ప్రభుత్వ కార్యాలయాల్లో చిన్న ఉద్యోగులు పనులు చేయకుండా సామాన్య జనాన్ని ఎలా ఇబ్బందుల పాలు చేస్తున్నారో తెలియజేసి ఇతివృత్తమే "బతకనిస్తారా.... సారూ?".

సున్నం సిరియప్ప తన గ్రామంలో ప్రభుత్వం తరపున బావిని త్రవ్వించారు. అయితే మండలాధికారి బావి పనులు చేసి కూడా డబ్బులివ్వడం లేదు. దానితో సిరియప్ప ఐ.టి.డి.ఎ అధికారికి తన గోడు విన్నవించాడు. సిరియప్ప బాధను అర్థం చేసుకున్న (అధికారి) రచయిత

బావి పనులు చూసిన మండలాధికారే డబ్బులిస్తాడు నువ్వు ఇక్కడికెందుకొచ్చావన్నాడు. సిరియప్ప చిన్న ఉద్యోగులు మాట వింటే పెద్దవాళ్ళు మీ దగ్గరికి వచ్చేవాళ్ళం కాదు. వాళ్ళకి పనిమీద శ్రద్ధ లేదు, మీకు తీరికలేదని వాపోయాడు. ఇంతలో మడకం బాబూరావు వచ్చి రచయితతో చేపల చెరువు నీళ్ళు లేక ఎండి పోతుందని పక్కనే ఉన్న చెరువు నుండి నీళ్ళు తీసుకోవడానికి మండలాధికారి ఒప్పుకోవడం లేదని తన గోడు విన్నవించాడు. ఇద్దరి సమస్యలు విన్న రచయిత ఇంత గట్టిగా నాతో మాట్లాడుతున్నారు కదా! ఇదే మాట తీరును మీ మండలాధికారులతో మాట్లాడి మీ పనులు చేసుకోవచ్చన్న అధికారితో ఇంత గట్టిగా మాట్లాడితే మమ్మల్ని బతకనిస్తారా... సారూ! ప్రభుత్వ కార్యాలయాల్లో తిరగడం కష్టమౌతుంది, పైగా అధికారులు పెద్దసారుకి మామీద చెప్పావు కదా! నీ పనులన్ని ఆయనే చేస్తాడు లేపో అని తరిమేస్తాడు. రెండింటి చెడతాము. పెద్దసార్లు వస్తుంటారు పోతుంటారు. కాని చిన్న ఉద్యోగులు ఎప్పుడు ఇక్కడే ఉంటారు. వాళ్ళతో గొడవెందుకులే అని ఊరుకుంటాము. ఇద్దరి సమస్యలు ఒక్కటే. అది మండలాధికారులు సరిగా తమ కర్తవ్యాన్ని నిర్వహించకుండా ప్రవర్తించడం. ఇక్కడనే కాదు. ఎక్కడైనా ఇదే పరిస్థితి. దీనికి పరిష్కారమే లేదనిపిస్తుంది. ఏదయితే ఏంటి సిరియప్ప బావికి పైకం లభించింది. అదేవిధంగా బాబూరావు చేపల చెరువుకి నీళ్ళు లభించాయి. అయితే రచయితకి ప్రభుత్వ హయాంలో ఎక్కడ లోపముందో అర్థం కాకుండా పోయింది.

నా మొకం మల్లొచ్చింది సారూ! :

గిరిజనులు దట్టమైన అడవుల్లోను ఎత్తైన కొండలపై తమ నివాసాలను ఏర్పర్చుకున్నారు. అనునిత్యం క్రూర మృగాల బారిన పడుతుంటారు. క్రూర మృగమైన ఎలుగు బంటి కొట్టడంతో తీవ్రంగా గాయపడిన ముసలివాడి మొహం తిరిగి ఎలా వచ్చిందో తెలియజేసే ఇతివృత్తమే "నా మొకం మల్లొచ్చింది సారూ!".

యానంబైలుకు సమీపంలోని మారుమూల గ్రామానికి చెందిన ముసలివాడు అల్లుడితో కలిసి అడవిలో కట్టెలు కొట్టే సమయంలో ఎలుగ్గొడ్డు దాడి చేసింది. ముసలివాడి మొఖం ఒకవైపు చితికిపోయింది. పసరు మందు వేసినా ఫలితం లేకుండా పోయింది. ఐ.టి.డి.ఎ అధికారైన రచయితను ముసలివాడు అతడి భార్య అల్లుడు ముగ్గురు కలిసారు. పరిస్థితి చూసి స్పందించి పట్నం పంపించారు. ముసలివాడి భార్య ధైన్యంగా అయ్యా! ముసలాడి మొకం మల్లొచ్చిద్దాని అడిగింది. అందుకు రచయిత పట్నంలో పెద్ద డాక్టర్లు ఉంటారు. వాళ్ళు త్వరగా నయం చేస్తారని ఓదార్చి కొంత డబ్బిచ్చి పంపారు. కాని వారం తిరగక ముందే ముసలివాడు అతని భార్య వచ్చేశారు. రచయిత మధ్యలోనే వచ్చేస్తే మొఖం ఎలా వస్తుందన్నారు. ముసలివాడి భార్య దేశంకాని దేశంలో అక్కడ ఎవరు తెలిసిన వాళ్ళు లేరు, మందులు అవసరమై నేను బయటకి వెళితే ముసలివాడ్ని చూసేవాళ్ళు లేరు. బెడ్డులేదని కింద పడుకోబెట్టారు. దేశం కాని దేశంలో చావడం కంటే సొంత ఊళ్ళోనో చావడంమేలని వచ్చామయ్యా అన్నారు. రచయిత మీతో ఉండేందుకు ఒక మనిషిని పంపుతాను ఉదయాన్నే బయలుదేరండని చెప్పారు. కాని ఉదయాన్నే ముసలివాడు, అతని భార్య కనిపించలేదు. ఆరు నెలల తరువాత ఉలవనూరు గ్రామ గిరిజన సదస్సులో పాల్గొన్న రచయితకు ఒక వృద్ధుడు కలిశాడు. ఆ వృద్ధుడు రచయితతో నా మొకం మల్లొచ్చింది సారూ! అన్నాడు. రచయిత గుర్తుపట్టి క్షేమసమాచారం తెలుసుకొన్నారు. చూసుకునే వాడుంటే అన్నీ తిరిగివస్తాయి బాబు. నా భార్య చాకిరి, దేశం కాని దేశంలో డాక్టర్ గారి శ్రద్ధ వలన నేను ఈ రోజు మీ ముందు నిలబడ్డాను. గవర్నమెంటుకు మా మీద శ్రద్ధ ఉందయ్య, చచ్చేవాడిని బతికించారంటూ రచయిత చేతులు పట్టుకొని ఆనంద భాష్పాలతో తన ఆనందాన్ని వ్యక్తం చేశాడు.

కొండెక్కి దిగిన కొండరెడ్ల సెంటరు :

కొండరెడ్ల అభివృద్ధికి ప్రభుత్వం ఐ.టి.డి.ఎ తరపున

కొండరెడ్ల సెంటరును ప్రారంభించింది. కొన్ని పరిస్థితుల దృష్ట్యా సంవత్సరం తిరగకుండానే మూసివేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొండరెడ్ల సెంటరును తిరిగి తెరిపించేలా చేసిన ఇతివృత్తమే "కొండెక్కి దిగిన కొండరెడ్ల సెంటరు".

ఐ.టి.డి.ఎ అధికారులు కొండరెడ్ల క్షేమం కోసం జీడిగుప్పలో కొండరెడ్ల సెంటరును ఏర్పాటు చేశారు. దానికి ప్రత్యేకాధికారిగా ప్రసాద్‌రెడ్డిని నియమించారు. సెంటరు ఏర్పాటు చేయటం వలన కొండరెడ్లు లాభాన్ని పొందారు. ఎందుకంటే కొండరెడ్లు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగడానికి ఇష్టపడరు. అటువంటి వారిని నాగరిక ప్రపంచంలోకి తీసుకురావాలనే ఆకాంక్షతో ప్రభుత్వం కొండరెడ్ల సెంటరు ఏర్పాటు చేసింది. కాని సంవత్సరం తిరగకుండానే ఇంత అభివృద్ధి పథంలో నడుస్తున్న సెంటరును మూసేయటం కొండరెడ్ల నాయకులు సహించలేకపోయారు. కొండరెడ్లలో గిరిజన అభ్యుదయ సంఘ సభ్యులు కొంతమంది, కొండరెడ్లలో గిరిజన అభ్యుదయ సంఘ సభ్యులు కొంతమంది, కొండరెడ్ల నాయకుడైన మాజీ ఎమ్మెల్యే మూర్ల రాజిరెడ్డి అందరు కలిసి కొండరెడ్ల సెంటరును ఎత్తివేయ కూడదంటూ ఐ.టి.డి.ఎ అధికారికి సిఫార్సు చేశారు. అయితే రచయిత సెంటరు తీసేయటం నాకు ఇష్టం లేదు. మీ ప్రయత్నం మీరు చేయండన్నారు. సభ్యులందరు ముక్తకంఠంతో సెంటర్ను తీసేయ కూడదని ధర్నాలు చేస్తాం, ప్రభుత్వం కిందకి దిగివచ్చేలా చేస్తాం అని అక్కడి నుండి వెళ్ళిపోయారు. ఆఖరి ప్రయత్నంగా రచయిత ప్రభుత్వానికి ఘాటుగా 'లేఖ' రాశారు. నెల రోజులు గడచీ గడవకుండానే కొండరెడ్లు సెంటరును మూసివేసేది లేదని ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. కొండరెడ్ల సమిష్టి కృషి ఫలితంగా కొండరెడ్ల సెంటరు తిరిగి తెరవబడింది.

ముగింపు :

'భద్రాచలం మన్నెం కతలు' కథలల్లో నాగరిక జీవితానికి ఆటవిక జీవితానికి గల బేధాలు ఈ ఇతివృత్తాలు తెలియజేస్తాయి. వీటితోపాటు వారి ప్రకృతి జీవితంలో మమేకమయిన విధానం కనిపిస్తుంది. కేవలం ఇతివృత్తం పనిచేయడం ఒక ఎత్తయితే ఆయా కథలకున్న సామాజిక, ఆర్థిక నేపథ్యం తెలుసుకుని రచన చేయడం మరో ఎత్తు. ఇందుకోసం ఆయా గ్రంథాలు, ఆటవిక, జీవనశైలికి సంబంధించిన గ్రంథాలు స్వీకరించి ఆ వివరాలు ఈ కథల్లో పొందుపరిచారు. అందువల్ల ఈ విభాగంలోని ఇతివృత్తాలు కేవలం సంక్షిప్త కథ మాత్రమే కాకుండా ఆ కథకు పూర్వం గల చరిత్ర ఆయా సందర్భాల సామాజికత తెలుస్తుంది.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (3) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

హోసూరు తాలూకా జానపద సాహిత్యం – ఒక అధ్యయనం

– ఐ. విమల, తెలుగు విభాగం, బెంగుళూరు విశ్వవిద్యాలయం, బెంగళూరు.

హోసూరు తాలూకా జానపద క్రీడలు :

'క్రీడ' అంటే ఆట అని అర్థం. ఈ పదం సంస్కృతం నుండి వచ్చింది. మనిషి పుట్టినప్పటి నుండి ఆట పాటలు సహజంగానే అలవాటు చేసుకుంటారు. తల్లి దగ్గర మొదట నేర్చుకుంటారు. మనసుకు ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉన్నప్పుడు ఏదో ఒక ఆటను ఆడడం మానవుని సహజ లక్షణం. అందులోను జానపదుడు మొదట తన సంతోషం కోసం ఏదో ఒక ఆటను ఆడడం, అది అందరికి నచ్చి దానిని జానపద క్రీడగా గుర్తించడం జరిగింది. ఇలాగే చాలా క్రీడలను వారికి వారే నేర్చుకొని వాటినే అనుసరించడం జరిగింది.

ఉదా : గాలిపటం ఒక దారం కట్టి ఎగురవేస్తే దారం క్రింద ఉంటుంది. ఒక కాగితం ముక్క గాలిలో తేలుతుంది. ఒకరు పాటిస్తే దాన్నే అందరూ పాటించడం అదే జానపద క్రీడగా మారడం జరిగింది.

నిర్వచనం :

"play is a form of expressive behaviour common among all human beings and magifested overfly in all cultures"

- by ***Robert A Gerorges.***

జానపదుడు తనను తాను రక్షించుకోవడానికి, ఆత్మ రక్షణకై ఎన్నో రకాలైన విద్యలను నేర్చుకున్నాడు. అందులో కొన్ని వినోదాన్నిచ్చేవి. అవి జానపద క్రీడలుగా మారి, తరతరాలుగా ముందు తరాలకు కూడా కొన సాగడం జరిగింది.

ఒక్కొక్క దేశంలో ఒక్కొక్క క్రీడ పుట్టింది.

ఉదా : భారతదేశంలో పాచికలు, పేకాట. చీనాలో, పోలో (గుర్రాలపై బంతి ఆట) ఆటను పర్షియన్లు, క్రికెట్ ఇంగ్లాండ్ మొదలైనవి. మన భారతదేశంలో హిందూ సంప్రదాయాలో బిడ్డ పుట్టినప్పటి నుండి ఆటలు - పాటలు నైసర్గికంగానే లభిస్తాయి. తల్లి నుండే అన్ని విద్యలు, క్రీడలు సంక్రమిస్తాయి. కాస్త పెద్దవాడు కాగానే వీధిలోకి పరుతెత్తుతాడు. వీధిలో పిల్లలతో రకరకాల ఆటన్ని ఆడుతారు.

సాధారణంగా ఏదేని ఒక క్రీడని వినోదం కోసం కూడా ఆడవచ్చిని standard dictionary of Folkloreలో చెప్పబడింది. సహజ చేష్టలనుండి కూడా క్రీడలు పుట్ట వచ్చు అని డా॥. వడ్లా సుబ్రహ్మణ్యం గారి అభిప్రాయం. ఆటకి క్రీడకీ చాలా వ్యత్యాసం ఉంది. పోటీ లేనంత వరకూ దాన్ని ఆట (play) అనవచ్చు. పోటీ ఉన్నప్పుడు గెలుపు ఓటములు తప్పవు. అలా ఆడే ఆటలను క్రీడలుగా భావించవచ్చు. ఆటలకీ నియమ నిబంధన లుండవు. కాని క్రీడకు అన్ని కట్టుబాట్లు, నిబంధన లుంటాయి.

R.S. Boggs ఆటల్ని క్రియా సంబంధిత వర్గంలో చేర్చాడు. జానపద విజ్ఞానాన్ని కొన్ని గ్రూపులుగా వర్గీకరిస్తూ 'సి' గుంపులో ఈ క్రీడల్ని చేర్చాడు. సి. 500 నుండి సి. 580 గుంపులో ఈ క్రీడలను చేర్చి వాటి వివరాలను చెప్పబడింది. జానపద విజ్ఞానానికి సంబంధించిన కళలను శాబ్దిక కళలు (Verbal Arts) శాబ్దికేతర కళలు (Non-verbal Arts), సమాహార లేక మిశ్రమ కళలు (Mixed Arts) అని విభజించడం జరిగింది. జానపద క్రీడలలో ఒకే రకమయిన లక్షణాలను మనం గమనించవచ్చు.

జానపద క్రీడల వర్గీకరణ :

Games may be discused according to the season in which they are played. According to the participants etc.. standard dictionary of Folklore.

క్రీడల స్వభావాదుల్ని బట్టి 'ఆటల్లో పాల్గొనేవాళ్ళు లింగ బేధాన్ని బట్టి, ఆటల్లో ఉపయోగించే

క్రీడాసాధనాలను బట్టి క్రీడల్ని వర్గీకరించవచ్చని చెప్పవచ్చు.

ఉదా : 1. పిల్లలు ఆడేవి, 2. పెద్దలు ఆడేవి, 3. స్త్రీలు ఆడేవి, 4. పురుషులు ఆడేవి, 5. ఇంట్లో ఆడేవి, 6. బయట ఆడేవి, 7. ఎవరైనా ఆడేవి.

ఇలా క్రీడలను పలువురు పలు రకాలుగా వర్గీకరించారు. వారిలో ముఖ్యమైనవారు నేదునూరి గంగాధరం గారు, టేకుమళ్ళ కామేశ్వరరావు, శ్రీ నిలా జంగయ్య గారు మొదలైనవి. పూర్వ పరిశోధకులు క్రీడల గురించి చాలా గ్రంథాలు రచించారు. వాటిలో క్రీడా స్వభావాన్ని గురించి కూడా వివరించారు. అందులో కొన్ని ముఖ్యమైనవి క్రింద వివరించడం జరిగింది. హోసూరు ప్రాంతంలో తెలుగు, కన్నడ భాషలు ఎక్కువమంది మాట్లాడుతారు కాబట్టి ఆటల పేర్లు కూడా రెండు భాషల్లో ఉంటాయి.

కొన్ని ఆటలు అందరికి అన్ని ప్రాంతాలకి సంబంధించినవి అయినా అవి వేరు వేరు ప్రాంతాలలో పలు పేర్లతో, పద్ధతులతో వ్యవహరించబడుతున్నాయి. హోసూరు తెలుగు రచయితల సంఘం అధ్యక్షులు డా॥ ఎన్. వసంత్ గారు హోసూరు ప్రాంతంలోని ముఖ్యమైన ఆటలను సేకరించి ఒక పుస్తకంలో భద్ర పరిచారు. అందులోంచి కొన్ని క్రీడలను క్రింద వివరించడం జరిగింది.

హోసూరులో నేను సేకరించిన కొన్ని ఆటలు :

హోసూరు ప్రాంతంలో, చుట్టుప్రక్కల గ్రామాలలో కొన్ని ఆటలను సేకరించడం జరిగింది. ఆకాలంలో ఉన్న ఆటలు కొన్ని ఇప్పుడు పూర్తిగా మరుగునపడ్డాయి. హోసూరు మాండలిక భాషలో, హోసూరు యాసలో ఈ ఆటలను వివరించారు. నేను ఆంధ్రప్రదేశ్ తెలుగులోనికి మార్చి వ్రాయడం జరిగింది. ఆటలు నజీవంగా ఉండాలంటే ఉపాధ్యాయులు కాస్త ఈ ఆటలపై దృష్టి పెట్టి పిల్లల చేత ఆడిస్తే మంచిది.

జల్లికట్టె ఆట (చిల్లి కోలాట) :

ఈ ఆటలో 'జల్లి' అంటే ఒక జానెడు అంత పొడవు బ్రొటన వేలంత లావుగా ఉంటుంది. ఈ కట్టెను రెండు ప్రక్కలా చెక్కడం జరుగుతుంది. ఒక పెద్దకట్టె ఒక మూరెడు పొడవు ఉంటుంది. మట్టిలో గుంత త్రవ్వి ఆ గుంటపై జల్లిని అడ్డంగా పెట్టి, కట్టెతో పైకి విసరతారు. అది ఎక్కడ పడితే అక్కడ నుండి గుంట పైకి విసరాలి. గుంట దగ్గర్లో పడితే వారు ఆట నుండి తప్పుకోవాలి లేదా పైకి విసిరినప్పుడు (క్యాచ్) పట్టుకొంటూ అప్పుడు కూడా తప్పుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ జల్లి గుంటకు దూరంలో పడితే అక్కడినుండి కట్టెతో కొలుస్తారు.

ఈ ఆటలో పదే పదే ఒక మాటను అంటుంటారు. అది 'సుదాంతల్ తబుకు, తబుల్ కట్‌కల్' అని దీని అర్థం మాత్రం తెలీదు. పిల్లలందరూ అంటుంటారు. జల్లి కట్టెను కొలిచినప్పుడు ఎవరు ఎక్కువ సంఖ్యలో పొందుతారో ఆ జట్టు గెలిచినట్టు. ఈ ఆటను మగపిల్లలు, ఎక్కువగా, ఆడపిల్లలు తక్కువగా ఆడుతారు.

గోళీలాట :

గోళీలను సీసాలతో తయారు చేస్తారు. గోళీలాటను పందెం కాసి ఆడుతారు. ఈ ఆటలో ఎన్నోరకాలున్నాయి. గోళీలు ఏటు జాండు ఆట. గోళీలను పేర్చి మధ్య వేలితో కొడతారు. గోళీలు పొడవుగా అమర్చి మూడడుగుల దూరం నుండి కొట్టాలి. ఎన్ని గోళీలు బయటొస్తే అన్ని వాళ్ళవే. గోళీలు గుందాట ఒక గుండ్రని ఆకారంలో పెట్టి గీత బయటికి కొట్టాలి. ఎన్ని గెలిస్తే పందెం కాస్తారు. గెలిస్తే ఒక గోళీకి బదులుగా ఎక్కువ గోళీలు వస్తాయి. ఈ ఆటను మగ పిల్లలు మాత్రమే ఆడతారు.

గెజ్జె పిచ్చుకలాట:

గెజ్జె పిచ్చుకలు ప్రకృతి సిద్ధంగా చెట్లకు కాస్తాయి. వాటిని విడిపించి పిల్లలు ఆటలు ఆడటానికి ఉపయోగిస్తారు. ఒక గుండ్రని ఆకారంలో గెజ్జె పిచ్చుకల్ని ఉద్దీగా పోస్తారు. ఒక 5, 10 అడుగుల దూరంలో ఒక

గీత గీస్తారు. అక్కడి నుండి ఆ గుండ్రంలో ఉన్న పిచ్చల్ని ఒక పెద్దదైన సీసము గుండు అంటే పెద్ద గోళీతో కొడితే ఆ గుండ్రము నుండి ఎన్ని బయటకి వస్తే అన్ని గెలిచినట్లు ఇలా ఎన్ని పిచ్చలైన గెలువవచ్చు. ఎక్కువ గెలిచిన వారు ఆటలో గెలిచినట్లు. ఆటను మగ పిల్లలు మాత్రమే ఆడతారు.

గాజు - వొప్పులు ఆట :

పగిలిపోయిన గాజు ముక్కలను చిన్న చిన్నవిగా చేసు కొని ఆడ పిల్లలు గాజొప్పులాట ఆడుతారు. రంగు రంగుల గాజు ఒప్పులను తీసుకొని రెండు చేతుల్లో పట్టుకొని పైకి విసిరి ఒక చేయి వేళ్ళపై నిలబెట్టుకుంటారు. చేయిపైన కొన్ని ముక్కలు నిలబెట్టి ఉంటాయి. కొన్ని క్రింద ఉంటాయి. పందెం కాసిన వ్యక్తి చేతిపైన ఒక గాజును చూపిస్తుంది, అదే గాజును పట్టుకొని మిగతా గాజుల్ని క్రింద పడేయాలి. అలా చూపించిన గాజును క్రింద పడేస్తే ఆటలో ఓడిపోయినట్లు, పట్టుకుంటే గెలిచినట్లు. ఈ ఆటను ఆడపిల్లలు మాత్రమే ఆడుతారు.

చెమ్మ చెక్క ఆట :

ఆడ పిల్లలు చేతులందరూ క్రింద పెట్టి గుండ్రంగా కూర్చుంటారు. 'చెమ్మ చెక్క చారడేసి మొగ్గ, అట్లు ఏయంగా ఆరగించంగా, ముత్యాల చెమ్మ చెక్క ముగ్గులేయంగా రత్నాల చెమ్మ చెక్క రంగులేయంగా' అంటూ పాట పాడుకొంటూ ఆడుతారు. పాట చివరిలో ఎవరి చెయ్యి చేస్తే వారు బొర్లా పెట్టిన చెయ్యిని తిప్పి వేస్తారు. ఇలా అందరి చేతులు త్రిప్పిన తరువాత వెనక్కి పెట్టుకుంటారు. చివరిగా ఎవరి చెయ్యి మిగిలితే వారు ఓడినట్లు. ఇలా గ్రామాలలో చిన్న పిల్లలు సరదాగా ఆడు కుంటారు. ఈ ఆటను ఆడపిల్లలు మాత్రమే ఆడుతారు.

లగోరి :

లెగ్గు లెగో లెగ్... లెగ్గు లెగో లెగ్ అంటూ చెండును తీసుకొని పిల్లలందరూ వీధిలోకి వచ్చి చిన్నచిన్న రాళ్లను ఒకటిపై ఒకటి అమర్చుతారు. గుండ్రముగా గీతగీసి దానిలోపల రాళ్లను అమర్చి ఒక జట్టు ఇంకొక జట్టుపై పందెం కాస్తారు. బంతి ఎవరి చేతిలో ఉంటే వాళ్ళు ఆ రాళ్ళను కొడతారు.

గుండ్రం నుండి చెల్లా చెదురైన రాళ్ళను మళ్ళీ ఒకదాని మీద ఒకటి పేర్చుతారు. అప్పుడు ఎవరి చేతికి బంతి దొరికితే వాళ్ళ రాళ్లను పేర్చి వారిని కొట్టవచ్చు. దెబ్బలను తప్పించుకొని తొందరగా రాళ్ళను అమర్చినట్లయితే వాళ్ళే గెలిచినట్లు.

ఒంగు దూకుడు ఆట :

పిల్లలందరూ వరసగా నిలబడి వంగి ఉన్నప్పుడు మరొకరు వచ్చి అందర్ని దూకి వెళతారు. దూకడానికి కాక క్రిందపడితే వారు ఆట నుండి తప్పుకోవాల్సి ఉంటుంది. అందర్ని దూకి వస్తే వారు గెలిచినట్లు ఈ ఆటలో పిల్లల ప్రతాపాలు చూపించుకొంటారు. వరుసగా అందర్ని దూకి గెలిచిన వాళ్ళను పిల్లలు పొగుడుతారు. ఈ ఆటను మగపిల్లలు మాత్రమే ఆడుతారు.

గోనెసంచి ఆట :

ఒక నూలు గోనె సంచి తీసుకొని దాని లోపల దిగి నడము వరకు పూర్తిగా గోనెను చుట&ఇట ఒక దారంతో కడుతారు. వరుసగా పదిమంది, ఐదుమంది గోనెల కట్టుకొని నిలుస్తారు. 10 అడుగుల, 20అడుగుల దూరంలో గీత గీస్తారు. గోనెలో ఎగురుకుంటూ, గెంతుతూ ఎవరైతే క్రింద పడకుండా, ఆ గీతను తొక్కు తారో వారు గెలిచినట్లు. ఈ ఆటను ఆడ, మగ పిల్లలిద్దరూ ఆడుతారు. ఈ ఆట చాలా వినోదంగా ఉంటుంది.

బొంగరాలాట :

చెక్కతో బొంగరాన్ని తయారు చేస్తారు. ఒక గుండ్రపు ఆకారాన్ని గీచి అందులో బొంగరాలను ఆడిస్తారు. దీన్ని దారం చుట్టి ఆడిస్తారు. గ్రామంలోని పిల్లలు ఇంట్లో చిరిగిన బట్టలతో పలుచగా దారాన్ని తయారు చేసు కుంటారు. వేగంగా దారం చుట్టి పైకి ఎత్తుకొని చేతిలోకి పట్టుకోవాలి. చివరిగా పైకి ఎత్తినవారు బొంగరాన్ని గుండ్రంలో పెట్టాలి. ఆ బొంగరాన్ని అందరూ

బంగరాలతో కొడతారు. ఇలా మగ పిల్లలు మాత్రం ఈ ఆటను ఆడుతారు.

పుల్లలాట (కదిలే ఆట) :

ఇది కట్టెపుల్లలతో ఆడే ఆట. ఒక దోసిటి నిండా వెదురు బొంగులోంచి చీల్చిన సన్నని పుల్లలను తీసుకొని పైనుంచి క్రిందకి విసరాలి. ఒకటి మీద ఒకటి ఉద్దీగా పడతాయి. మెల్లగా ఒక కడ్డీని తీసుకొని దాని సహాయంతో అన్ని పుల్లలను ఒకదానిని ఒకటి తగలకుండా ప్రక్కకు తీయాలి. ఒకవేళ ఒక కడ్డీకి మరో కడ్డీ తగిలితే వారు ఓడినట్లు. తరువాత వేరేవాళ్ళు ఆడతారు. ఈ ఆటను మగ, ఆడ పిల్లలిద్దరూ ఆడుతారు.

అచ్చనరాళ్ళు ఆట :

ఈ ఆటను తమిళంలో 'అచ్చంగల్ ఆట' అని అంటారు. ఇది అచ్చనరాళ్లు పాదాల ఆట ఇందులో చాలా రకాలున్నాయి. అవి అచ్చనరాళ్ల జల్లిడి ఆట, పాయ్యి ఆట, ఎండ్రకాయ ఆట, తక్కిడి ఆట, గూడాట, తాట్టండ్లు ఆట. అచ్చనరాళ్ళు పాదాల ఆటను నేలమీద కూర్చొని కాళ్ళని పాడువుగా చాపి రెండు చేతులు మొక్కే మాదిరిగా రెండు అరికాళ్ళని ఎదురెదురుగా ఆనిచ్చి పెట్టుకుని రవంత, కొంచెం ముంద్రకు కాళ్లని ఈడ్చి రెండు పాదాలపై నాలుగు వైపులా నాలుగు రాళ్ళు పెట్టాలి. రాళ్ళు పక్కన పడకుండా ఒక్కొక్క రాయిని కాళ్ళ మధ్యలోకి తోయాలి. పైకి ఒక రాయిని విసరాలి. ఆ రాయిని పట్టుకొనే లోపల ఒక్కొక్క రాయిని తోయాలి. ఇలా చేసినవారు ఆటలో గెలుస్తారు. రాళ్ళు గనుక ప్రక్కకు పడితే ఓడిపోయినట్లు. ఈ ఆటను ఆడపిల్లలు మాత్రమే ఆడుతారు.

సూది దారం ఆట :

ఆ ఆటను చిన్నా, పెద్దా, ఆడ, మగ అందరూ ఆడతారు. సూదికి దారం ఎక్కిస్తూ వేగంగా అందరికన్నా ముందు ఎవరైతే గీత గీసిన చోటుకు చేరుతారో వారే గెలిచినట్లు. ఈ ఆటను ఆడితే చాలా నరదాగా ఉంటుంది. తెలివి పెరుగుతుంది. శరీర వ్యాయామం అవుతుంది.

కళ్ళ గంతలాట (కణ్ణాముచ్చాలు) :

ఒక పెద్ద గుండ్రపు ఆకారాన్ని నేలపై గీచి దాని లోపల పిల్లలందరూ నిలబడుతారు. ఒకరు కళ్ళకు గంతలు, బట్ట కట్టుకొని వారిని ముట్టాలి. గీత నుండి బయటకి వచ్చిన వారు ఔట్. లేదా బట్టకట్టుకొన్న వ్యక్తి చేతికి దొరికినా ఔట్. ఇలా ఒకరి తరువాత ఒకరు ఔట్ అయినవారు కళ్ళకు బట్ట కట్టుకొని అందర్ని ముట్టాలి. ఈ ఆటను కన్నడలో 'కణ్ణాముచ్చాలు' ఆట అని అంటారు. అనేక రకాలలో ఈ ఆటలు ఆడుతారు. ఒరుసగా పిల్లలు నిలబడి ఒకరు కళ్ళు మూసుకొని నిలబడిన వారి పేర్లు చెప్పాలి. వారు తారుమారుగా నిలుస్తారు. వారిని గుర్తుపట్టి పేర్లు చెప్పాలి. 'వీరి వీరి గుమ్మడి పండు వీరి పేరేమి' అని పాడుతారు. మరొకవిధంగా పిల్లలందరూ దాక్కుంటారు. ఒకరు వెళ్ళి అందరిని వెతకాలి. దీనిపేరు దాగుడు మూతలు. ఈ ఆటను ఆడ, మగ పిల్లలు ఆడతారు.

కోతి కొమ్మాట :

ఈ ఆటను మానుల క్రిందే ఆడుతారు. చింతచెట్టు, కానుగ చెట్టు, మామిడి చెట్టు మొదలైన చెట్ల క్రింద ఆడుతారు. ఒక గుండ్రని ఆకారం వేసి అందులో అందరూ నిలబడుతారు. చేతుల ఒకరిపై ఒకరు వేసి చివరగా చేతులు వేసిన వారు ఔట్ అవుతారు. వారు క్రింద గుండ్రం లోపల నిలబడాలి. మిగతా పిల్లలు చెట్టు పైకి ఎక్కాలి. వారు జూట్ అని చెప్పగానే క్రింద ఉన్న పిల్లవాడు చెట్టెక్కి వారిని ముట్టాలి. ముట్టే లోపల అందరూ దిగి, తప్పించుకొని అతని చేతికి చిక్కకుండా గుండ్రంలోపల చేరాలి. చేరినప్పుడు ఎవరినైనా ముడితే వారు ఔట్. ఎందరు దొరక్కపోతే మళ్ళీ మళ్ళీ ఆటను ఆడాల్సి ఉంటుంది. ఇలా అడడానికి ముఖ్యంగా చెట్టు ఎక్కడం తెలుసుండాలి. ఈ ఆటను ఊరి బయట మఱ్ఱి చెట్ల దగ్గర చాలా వరకు పిల్లలు ఆడుతారు. మగ పిల్లలు మాత్రమే ఆడుతారు.

చదరంగం :

ఈ ఆటను మహాభారతంలో కౌరవులు, పాండవులు రాజ్యం కోసం ఆడినట్లు మనం పురాణ ఇతిహాసాలలో చదువకున్నాం. ఈ ఆటను పాచికలతో, పావులతో ఆడుతారు. 1, 2, 3, 4, 5, 6, 7, 8 ఇలా పాచికలపై రంగు చుక్కల్ని పెడతారు. ఎన్ని చుక్కలు పడితే అన్ని అంకెలు. మగవాళ్ళు మాత్రమే ఈ ఆటను ఆడతారు. చదరంగం గెలవడం చాలా కష్టం. పందెం లేకుండా ఆడరు. జీవితమే ఒక చదరంగం అనే నానుడి కూడా ఉంది.

అష్టా చమ్మా (గట్టా బారాట) (చౌకాబారాట) :

ఈ ఆట కూడా ఇంచుమించు చదరంగం లాంటిదే అని చెప్పవచ్చును. ఆకని ఈ ఆటకు పాచికలు వేరుగా ఉంటాయి. చింతపిక్కలతో, ఆముద గింజలతో లేక కానుగ గింజలతో ఆడుతారు. 1, 2, 3, 4, 8 పడే విధంగా దాయాలు చేసుకుంటారు. దీనినే కన్నడంలో గట్టా చారా, చౌకాబారాట అంటారు. హోసూరు ప్రాంతంలో ఘట్టాట అంటారు. ఈ ఆటను చిన్నా, పెద్దా, ఆగ, మగ వారందరూ ఆడుతారు. ఈ ఆట ఆడేందుకు ఒక పలకపై గాని, అట్ట ముక్కపై గాని గీస్తారు. చుట్టు దాయాలు తిప్పకుంటూ అడ్డంగా గీతలు గీసిన గడులలో చేర్చుకొంటూ కాయకొట్టి లోపలికి నుగ్గి మధ్యలో ఉన్న ఇంటిలోకి ఎవరైతే మొదట చేరుతారో వారు గెలిచినట్లు.

మేక పులి ఆట :

ఈ ఆటలో 4 పులుల 16 మేకలు ఉంటాయి. వరుసగా మేకల్ని తింటూ వస్తుంది పులి. అంటే వాటికి బదులుగా రాళ్ళు లేక ఏవైనా గింజలు పెట్టుకొని ఆడుతారు. పులికి దొరకకుండా మేకలు తప్పించుకోవాలి. అన్ని అయిపోతే పులి గెలిచినట్లు. ఈ ఆటను మగవారు మాత్రమే ఆడుతారు.

హోసూరు ప్రాంతంలో ఇంకా చాలా ఆటలు ఆడుతారు. పిల్లలు పాఠశాల తరువాత ఇంట్లో, చేనులో పనులు చేసుకుంటూనే గ్రామ పిల్లలు అన్ని ఆటలను ఆడేవారు. అవి..

మూట్లాట, చెందాట, చెన్నామన్నాలు ఆట, మలగంబము ఆట, కుంటి ముట్టే ఆట, మూడురాళ్లాట, తువ్వాలు ఆట, తీళ్లతీగ ఆట, జీర్జింబాట, రంగులాట, జారే బండాట, బొమ్మ బొరుసు ఆట, కసువు పువ్వు ఆట, చింత గింజలాట, చూరు చెండాట, కాలు చెండాట, రాయిమన్ను కనువు ఆట ఏతం దూతం ఆట, ఈడ్సులాట, ఉట్లాట, జమీను ఆట, రాజారాణి ఆట, దొంగ పోలీసు ఆట, సరిబేసి ఆట, చేతుజోడి ఆట.

హోసూరు ప్రాంతంలో ఆడే ఆటలు వసంత్‌గారు హోసూరు మాండలిక భాషలో చాలా సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. చిన్నప్పుడు ఇన్ని ఆటలు ఆడేవాళ్ళం. కాని ఈ తరం పిల్లలు ఈ ఆటలను పూర్తిగా మర్చిపోయారు. వాళ్లకి నేర్పవలసిన బాధ్యతలు మనపై ఉన్నాయంటే తప్పుకాదు.

ముగింపు :

ఆధునిక కాలంలో జానపద అంశాలకి ప్రాధాన్యత ఇవ్వడం గమనార్హమైనది. మన తెలుగు సంస్కృతిలో ఒక ముఖ్యమైన భాగమే వినోదం అని చెప్పవచ్చు. ఆటలు చాలా వినోదాన్ని ఇస్తాయి. జానపద క్రీడలు రానురాను మరుగున పడిపోతున్నవి. వాటిని సేకరించి ముందు తరాలకు అందిస్తే అవి ఇంకా సజీవంగా ఉంటాయి. కొన్ని ఆటలు అన్ని ప్రాంతాలలోను పరిచయమైనవిగా ఉంటాయి. హోసూరు ప్రాంతంలో చాలామంది తెలుగు రచయితలు పాటలు, ఆటలు, వంటలు, భాష, కథలు ఇలా ఎన్నో పుస్తకాలు వ్రాశారు. వీటి ద్వారా హోసూరు ప్రాంతం గురించి చాలామందికి తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది. పెరుగుతుంది అది గొప్పదైన విషయం. కొన్ని ఆటలను ఒకే పేరుతో వివిధ రీతులలో ఆడుతారు. ప్రక్కనే ఉన్న ఆంధ్ర, కర్నాటకలో కూడా ఒకే ఆటను మరో విధంగా ఆడవచ్చు లేదా అదేవిధ:గా ఆడవచ్చు. గ్రామాలలో ఉండే పిల్లలు ప్రతి వస్తువుతోను

ఏదో ఒక ఆటను ఆడుతారు. ఆటలు ఆడడం వల్ల శరీరానికి, బుద్ధి, ఆరోగ్యానికి మంచిది. శ్రమ కూడా తగ్గుతుంది. ఉత్సాహం పెరుగుతుంది. పాఠశాలలో ఉపాధ్యాయులు పిల్లలకి ఆటలు నేర్పాలి. ఈ విధమైన ఆటలను హోసూరు ప్రాంతంలో ఆడుతారని తెలుసు కోవడం జరిగింది.

ఆధార గ్రంథ సూచి :

1. హోసూరు కథలు, అగరం వసంత్, ఆటాడుకుందాం.. రా.., జనవరి, 2016.
2. జానపద విజ్ఞానాధ్యయనం, డా॥. జి.ఎస్. మోహన్, 2001.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (3) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

Terrain analysis of Golconda fort

- *Dr. Meesala Ramakrishna*, Assistant Professor of History, Manipur University.

Abstract :

Terrain analysis is an important component in the fort's studies, and playing a key role in understanding the civil engineering technology of the past. Recent developments in the field of Terrain analysis have led to a renewed interest in studying forts. However, these rapid changes in studying forts civil engineering skills in construction of the Golkonda fort played vital role in security and safety under various dynasties from themedieval India. So far, however, there has been no research about the terrain analysis of Golkonda fort. This paper will examine the terrain analysis of Golkonda fort. The paper has been organized in the following way, historical background of Golkonda and Terrain analysis of Golconda fort.

Key words : Terran, Fort, Golkonda, Engineering, Construction

Historical Background of Golkonda fort :

The Golkonda fort originally know as Mankal Golkonda fort from the times of its origin during Kakatiya dynasty as part of western defenses along the lines of Kondapalli fort. The fort underwent several constructional changes from the reign of Rani Rudrama Devi to Qutb Shahi's. The fort was renovated by Pratap Rudra, Musunuri Nayakas and Bahmani Sultans. Under the Bahmani Sultanate onwards Golkonda slowly rose to prominent strategical fort and in the Sultan QuliQutb-ul-Mulk (1487-1543) appointed a governor of Telangana as the Golkonda fort as seat of governmentaround 1501. When the Bahmani rule gradually weakened Quli formally became independent in 1538, establishing the Qutb Shahi dynasty based in Golkonda. The civil engineering skill are observed from the construction of city and fortress on a granite hill at 120 meters height surrounded by massive battlements. The fort was initially as mud fort and under Qutb shahis, over a period of 62 years it was expanded with massive fortification by using the granite in construction around 5KM in circumference under the first three Qutb Shahi rulers.Later the expansion was taken 7KM outer wall encloses the city. It gained itslegacyas capital up to 1590 and then capital was shifted to Hyderabad. The development of fort and expansion stuck with the attack of Mughal emperor Aurangzeb. The fort finally fell into ruin in 1687, after a eight year long siege by Mughals.

Terrain analysis of Golconda fort :

The fort of Golkonda is of the premier forts of south India and one easily sees two major structural enclosures in Golkonda. The outer perimeter with a series of concentric walls and gateways that was part of the town of Golkonda with habitational settlements on a north-south axis. The habitational settlements are marked by the prevalence of residences, bazars, and workshops in addition to other public places like burial grounds and open grounds for religious gathering out the religious structures, both Hindu and Muslim but predominantly Muslim.

The outer perimeter is entirely located on flat land which gives ease of communication. One is mistaken to see that Golkonda is at a very high altitudinal point. In the range of 1900 meters above sea level and the heights point

with a large part of the structure being in the range of 1700-1800 meters.

However, there are other places in the vicinity which are having higher elevation but, on a plateau, and therefore not immediately revealing to the naked eye. One may wonder at how such a large population both inside and outside the fort had met their needs for water. It is only when one links the nearby locations that are of a very high altitude at a distance of thirteen kilometers can one locate the source of water which is the Durgamcheru.

The entrance to the main fortified section is on flatland and therefore to prevent susceptibility to attack the fortified wall takes a sharp turn at a degree of 90 to reveal two large doors. This strategy was to slow down the march of the ferocious elephants that were often used to break open the doors by battering logs or by using their head. Therefore, the gate is at a very precarious angle that will slow down the elephant and also render it to attack from the position of the wall above. As one enters the fort the awesome gate reveals fine work of stucco which is part of the Golkonda tradition whose best example is the paigah tools, the medallions on this stucco are at a height of fifty feet and they reveal medallians with portraiture depicting mythical and semi historical personalities from the Persian tradition that underscore the development of a persianite culture in Golkonda. As one proceeds after crossing the gate, one of the wonders of Golkonda it becomes immediately palpable. The acoustic marvel is achieved by simple method where one clap is immediately audible only to the person on top of the bastion that is located at the distance of 300 meters above and at a distance of around 1.5 km if one were to use these steps. On the right side of the entrance are the bath houses or the human with provision for heating water and circulation of water connecting the waste water to taps.

The large amount of alter is supplied at different levels through the wells and then lifted to the higher reaches by the means of the Persian wheel or *arhatta*. The source for the water from Durgamcheru is transferred to Golkonda by a simple use of gravitation which is not visible easily as the undulating terrain over a very vast distance tapers down gently to bring the water via underground channels. At the lower level one also sees a small jail and armory. The present-day structure is divided as entrance and exit making the whole tour of the complex a circular trip. Whereas the same was not part of the original plan. This is revealed by constant additions and the most marked are prevalence of new series to house caravneers and others like soldiers.

Most of the structures are in a grid like square manner and this is punctuated only by the deviations that follow in normal course of the hill. We also see the steps are in the range of three meters of breath and very steep indicating the use of horses frequently and points to the design keeping in mind the cavalry.

The interior palace reveals fine work of stucco and has two remarkable features that make it architecturally distinct the first one is the use of the acoustic devices like the pillars and plasters to convey signals and sounds within the palace complex by intricate method of concave and convex reflection of sounds reveals itself in the mastery where messages could be easily passed by an observer without revealing

his identity to the king and super ordinate authority at a higher level who faced the audiences. The second important part of the palace architecture is the asymmetry that seems to be deliberate. Here the super ordinate personality whose full view is visible to the audience is afforded protection by the asymmetrical positioning of the throne not below the centre of the arch but at a considerable distance right side. Whereas the audience for the person as granted to speak in front of the durbar was directly in front of the line of kerb stone of the arch. The quick reflexes of the would be assassin who would have hurled any concealed weapons would not harm the king as the line of action was not straight and therefore the probability of hitting the upper part of the body was considerably deviated. The lower part of the body would not be exposed to assault as it was covered by a wall.

The descent from Golkonda also houses open grounds and religious structures like mosques and temple. This mosque unlike the mosques at the lower level is smaller but well ornamented showing that they were for the elite use and whose clientages were same.




Fig No. 1 Golkonda fort



Fig No 2 Golkonda upper fort




Fig No 3 Golkonda fort




Fig No 4 Golkonda fort




Fig No 5 Golkonda fort




Fig No 6 Golkonda fort




Fig No 7 Golkonda fort

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (3) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

History, Data and Flood : On 1924 Flood of Kerala

- Dr Sebastian Joseph
Assistant Professor, Department of History, UC College, Aluva, Kerala, India.

- Meenu Jacob
Assistant Professor, Department of History, S H College, Chalakudy, Kerala, India

Abstract :

In the proposed paper an attempt is made to examine the Great Flood of 1924, popularly called 'thonnutty onpathile vellappokkam' which had occurred in the erstwhile native state of Travancore. The Flood left a deep impact on the socio-economic history of the state and also affected the conditions in the nearby area of the adjoining states. As waters rose, schools and churches were turned into shelters for people who rendered homeless. Besides the government, various agencies like religious, community and political organisations were involved in rescue and relief. Social relations of castes were redefined, even if temporarily, by the flood. The present study is inspired by the new mode of narrative history covering the larger scenes of flood in the Travancore using variety of archival sources

Key words : Great Flood, Reports, Press Notes, Autobiographies, Memory

Introduction :

